అనుదినం... జనస్వరం

www.navatelangana.com


నవతెలంగాణ

ఆదివారం 17-3-2024 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 76 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + వెబ్‌లో (సోపతి) వెల : 8.00



ఎలక్టోరల్ బాండ్లతో బీజేపీకి భారీ విరాళాలు



- 2019లో లోక్‌సభ ఎన్నికలకు ముందు రూ. 1,700 కోట్లు ఎన్‌క్యాష్
- 2024 ఎన్నికలకు ముందు రూ. 202 కోట్లు సమకూర్చుకున్న వైనం
- ఐదేండ్లలో పలు రాజకీయ పార్టీలు ఎన్‌క్యాష్ చేసుకున్న మొత్తం రూ. 12,769 కోట్లు
- ఇందులో సగభాగం కాషాయ పార్టీదే వివరాలు 13లో

అన్నీ అవినీతి మరకలే..! 3లో..

అపరిమిత విరాళాలకు గేట్లు తెరిచిన మోడీ ప్రభుత్వం

ఈడీ కస్టడీకి కవిత



నా అరెస్ట్ కట్టుకథతో కూడినది..న్యాయ పోరాటం చేస్తా : కవిత

- ఉత్తర్వులు విడుదల చేసిన రౌస్ ఎవెన్యూ కోర్టు
- స్పెషల్ జడ్జి నాగ్‌పాల్ ముందు కవితను హాజరుపరిచిన ఈడీ అధికారులు
- సుమారు 3 గంటల పాటు సాగిన వాదనలు

వివరాలు 5లో

ఏపీ భవన్ విభజన

- ఏపీకి 11 ఎకరాలు
- తెలంగాణకి 8 ఎకరాలు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఏపీ భవన్ విభజన ఎట్టకేలకు వీడింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య భవన్ ఆస్తులను విభజిస్తూ కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేసింది. ఏపీకి 11.536 ఎకరాలు కేటాయించగా, తెలంగాణకు 8.245 ఎకరాలు కేటాయించింది. ఏపీకి కేటాయించిన 11.536 ఎకరాల్లో 5.781 ఎకరాల్లో ఉన్న గోదావరి బ్లాక్, స్వర్ణముఖి బ్లాక్, అలాగే నర్సింగ్ హాస్టల్‌లో 3.359...13లో

కవిత అరెస్టు పొలిటికల్ డ్రామా

అది మోడీ, కేసీఆర్ ముందస్తు స్క్రిప్ట్

- పార్లమెంటు ఎన్నికల్లో సానుభూతి కోసమే..
- కూతుర్ని అరెస్టు చేస్తే తండ్రి స్పందించడా...?
- ఈసారి మోడీ- ఈడీ కలిసేవచ్చారు
- పార్లమెంట్ ఎన్నికలు మాకు రిఫరెండమే...: మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి



3లో..

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు ఓ పొలిటికల్ డ్రామా అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కొట్టిపారేశారు. పార్లమెంటు ఎన్నికల్లో సానుభూతి కోసం బీఆర్ఎస్, అవినీతిపై చర్యలు తీసుకున్నాం అని చెప్పుకుని ఓట్లు రాబట్టుకోవాలని బీజేపీ పడుతున్న తాపత్రయం, ఆడుతున్న నాటకాలు తప్ప దీనిలో ఇంకేం లేదని తేల్చిచెప్పారు. 3లో..

విశాఖ ఉక్కును ఇంచు కూడా కదిలించలేరు

హక్కుల కోసం తెలుగువారంతా ఏకమవుదాం : సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు



సార్వత్రికానికి సై

దేశవ్యాప్తంగా ఏడు విడతల్లో ఎన్నికలు.. షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ

- ఏప్రిల్ 19న తొలిదశ, జూన్ 1న ఏడో దశ
- జూన్ 4న కౌంటింగ్

సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. దేశవ్యాప్తంగా 543 లోక్‌సభ స్థానాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకూ కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) షెడ్యూల్ ప్రకటించింది. ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీలకు ఒకే దశలో ఎన్నికలు జరుగుతాయి. ఒడిశా అసెంబ్లీకి మాత్రం నాలుగు దశల్లో పోలింగ్ జరుగుతుంది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఏడో దశల్లో కొనసాగే ఈ ప్రక్రియలో జూన్ 4న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉంటుందని సీఈసీ తెలిపింది. దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. 5లో..

రాష్ట్రంలో...

తెలంగాణలో మొత్తం 17లోక్‌సభ స్థానాలతోపాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి మే 13న పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ, 26న నామినేషన్ల పరిశీలన, 29 వరకు ఉపసంహరణకు గడువిచ్చింది. జూన్ 4న కౌంటింగ్ జరుగుతుంది.

బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇసుర్రాళ్ల మధ్య నలుగుతున్న తెలంగాణ



- కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేండ్లుంటే సర్వనాశనమే
- బీజేపీని గెలిపిస్తే ఆకాంక్షలను నెరవేరుస్తాం
- ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి అధికారం మాదే : నాగర్‌కర్నూల్ బీజేపీ విజయ సంకల్ప బహిరంగ సభలో ప్రధాని మోడీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్, కాంగ్రెస్ అనే రెండు ఇసుర్రాళ్ల మధ్య తెలంగాణ నలిగిపోతున్నదనీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేండ్లు ఉంటే సర్వనాశనమే అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విమర్శించారు. తెలంగాణ ప్రజలు బీజేపీని అశ్వీరదిస్తే మూడోసారి అధికారంలోకి వస్తామనీ, అప్పుడు ఇక్కడి ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామని హామీనిచ్చారు. తెలంగాణ దక్షిణ భారతదేశానికి ముఖద్వారమని చెప్పారు. పదిరోజులు మీతో ఉంటే తెలుగు మాట్లాడుతానన్న ఆశ ఉందన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నల్లగొండ ...13లో

ఎన్నికల వేళ కరీంనగర్‌లో కలకలం

- బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ హోటల్‌లో రూ. 6.65కోట్లు పట్టివేత
- అకౌంట్స్ రూమ్‌లో దాచిన డబ్బు కార్టన్ల వెలికితీత
- ఎన్నికల ఫండేనంటూ పొలిటికల్ వర్గాల్లో చర్చ వివరాలు 11లో..
- సొంత పార్టీ మనిషి నుంచే ఇన్ఫర్మేషన్ లీకైందంటూ గుసగుస
- నగదును ఐటీ అధికారులకు అప్పగించిన పోలీసులు

బీఎస్పీకి ఆర్ఎస్ బైబై

మాజీ సీఎం కేసీఆర్‌తో భేటీ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ (ట్విటర్) వేదికగా వెల్లడించారు. కొత్త మార్గంలో ప్రయాణించాల్సిన సమయం వచ్చిందనీ, అందుకు పార్టీని వీడటం తప్ప మరో అవకాశం లేకుండాపోయిందని 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ పోస్ట్ పెట్టిన కొద్దిసేపటికే ఆయన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావును ఆయన నివాసానికి వెళ్లి కలిశారు. తన రాజకీయ భవిష్యత్ గురించి చర్చించారు. లోక్‌సభ ఎన్నికల పొత్తులో భాగంగా నాగర్‌కర్నూల్, హైదరాబాద్ లోక్‌సభ స్థానాలను బీఎస్పీకి కేటాయిస్తున్నట్టు శుక్రవారం బీఆర్ఎస్ ప్రకటించిన విషయం ...13లో



వడగండ్ల వర్షం

పొట్టదశలోనే వరికి తీవ్ర నష్టం

నవతెలంగాణ-విలేకరులు

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం నుంచి మేఘాలు కమ్ముకోగా.. సాయంత్రం వేళ ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. సిరికొండ, రామారెడ్డి, మద్నూర్ తదితర మండలాల్లో వడగండ్ల వాన హడలెత్తించింది. అరగంటపాటు భారీ వర్షం కురవడంతో జనజీవనం అతలాకుతలమైంది. వడగండ్ల వాన రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. వరి పాలు పోసుకునే దశ, పొట్ట దశలో ఉండటంతో దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. సిరికొండలో ...13లో

పేదలపై పోలీసుల దౌర్జన్యం

పారా మిలిటరీ సహాయంతో గుడిసెల తొలగింపు

- గుడిసెవాసులపై పిడిగుద్దులు.. మహిళలకు గాయాలు
- సీపీఐ(ఎం) నాయకుల అరెస్ట్
- నాయకుడు చుంచు విజేందర్‌ను ఈడ్చుకెళ్లిన పోలీసులు
- బచ్చన్నపేటలో ఉద్రిక్తత





నవతెలంగాణ-జనగామ

పేదలు ఇండ్ల కోసం చేస్తున్న భూపోరాటంపై పోలీసులు దౌర్జన్యం ప్రదర్శించారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను బలవంతంగా తొలగించారు. నిరుపేదలపై విచక్షణారహితంగా దాడి చేశారు. అడ్డుకున్న మహిళలపై పోలీసులు పిడిగుద్దులు గుద్ది గాయపరిచారు. నాయకులను ఈడ్చుకెళ్లారు.

జనగామ జిల్లా బచ్చన్నపేట గోపాల్ నగర్‌లోని సర్వేనెంబర్ 174లో ఉన్న ప్రభుత్వ భూమిలో నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారు. శనివారం ఉదయం పోలీసులు పారా మిలిటరీ బలగాలతో గుడిసెవాసులను చుట్టుముట్టారు. పేదలందరూ ఎర్రజెండాలు చేతపట్టి గుడిసెలు వేస్తున్న క్రమంలో పోలీసులు కర్కశంగా ప్రవర్తించారు. మహిళలపై మగ పోలీసులు పిడిగుద్దులు గుద్దారు. భయాందోళనకు గురిచేసి పేదలను చెల్లాచెదురు చేసే ప్రయత్నం చేశారు. అక్కడున్న సీపీఐ(ఎం) నాయకులు ఏడుగురుని పోలీసులు అరెస్టు చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు చుంచు విజయేందర్‌ను ఈడ్చుకెళ్లారు. ఈ క్రమంలో మహిళలు అడ్డురాగా, తోపులాట జరిగింది. వారిపై పోలీసులు పిడిగుద్దులు గుద్దారు. మిలిటరీ బలగాలతో గుడిసెవాసులను తోసేసి ఈడ్చుకుంటూ లాక్కెళ్లి పోలీసు వాహనంలో పడేశారు. సీపీఐ(ఎం) నాయకులను నర్మెట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గుడిసెవాసులను బలవంతంగా అక్కడి నుంచి పంపించినా తిరిగొచ్చి అదే భూమిలో గుడిసెలు వేశారు. దీంతో మరోసారి ...6లో

డిజైన్ పాలసీకి కేరళ సర్కారు ఆమోదం

- సోషల్ ఇన్‌ఫ్రా, జీవన నాణ్యతను మెరుగుపర్చే లక్ష్యం

తిరువనంతపురం : రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నడిపించటంపై దృష్టి సారించిన కేరళ ప్రభుత్వం రాష్ట్ర రూపకల్పన విధానాన్ని ఆమోదించిం. ఇది ఒక వ్యూహాత్మక చొరవగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. ఇది ప్రణాళికలో నమూనా మార్పుని సష్టిస్తున్నదని వివరిస్తున్నారు. "ఇది ప్రభుత్వానికి నియమాలను రూపొందించటానికి, ప్రోగ్రామ్‌లు, ప్రాజెక్టులను ప్లాన్ చేయటానికి, అమలు చేయటానికి, డిజైన్ సామర్థ్యాలను పెంచటానికి వివిధ ప్రక్రియలను మోషన్‌లో ఉంచటానికి మార్గదర్శకాలను నిర్దేశిస్తుంది" అని పర్యాటక మంత్రి పి.ఎ మహమ్మద్ రియాస్ అన్నారు. గతేడాది జనవరిలో రాష్ట్ర రాజధానిలో మూడు రోజుల వర్క్‌షాప్‌గా ప్రారంభమైంది. పర్యావరణం, రవాణా, కళలు, సంస్కృతి, వ్యవసాయం, ఐటీ, డేటాతో సహా సమాజంలోని ప్రతి స్థాయిలో మార్పును ప్రభావితం చేసే విధానంలో ఇది ముగిసింది.

కేరళను డిజైన్-డ్రివెన్ ఎకానమీగా మార్చాలనే ఆలోచన ఉన్నదని కేరళ అర్బన్ పాలసీ కమిషన్ సభ్యుడు, డిజైన్ పాలసీ డాక్యుమెంట్ తయారీలో కీలక వ్యక్తి అయిన ఆర్కిటెక్ట్, అర్బన్ డిజైనర్ కె.టి రవీంద్రన్ చెప్పారు. "ఇప్పటి వరకు, రాష్ట్రం మొత్తానికి ప్రణాళిక లేదు. ఇది నగరాలు లేదా జిల్లాలకు మాత్రమే ఉంది. డిజైన్ విధానం అనేది డిజైన్‌ను చోదక శక్తిగా భావించే మార్పు. కేరళ తన యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలు, దేశాలకు వెళ్లే పరిస్థితిని ఎదుర్కొంటున్నది. డిజైన్‌ను ప్రజలకు ప్రత్యక్ష అనుభవంగా మార్చటానికి, యువతకు ఉద్యోగాలను సృష్టించటానికి డెలివరీ మెకానిజమ్‌లను ఉంచటంలో ఈ డిజైన్ విధానం పని చేస్తుంది" అని రవీంద్రన్ అన్నారు.కేరళ డిజైన్ పాలసీ జీవితంలోని ప్రతి అంశాన్ని విస్తరించాలని భావిస్తున్నది. రోడ్లు, వంతెనలు, వీధులు, పర్యాటక మౌలిక సదుపాయాలు, బహిరంగ ప్రదేశాలు వంటి భౌతిక, సామాజిక మౌలిక సదుపాయాల రూపకల్పన నుంచి జీవన నాణ్యతను మెరుగుపరచడం వరకు కేరళను గ్లోబల్ డిజైన్ హబ్‌గా మార్చటమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

ఫోన్ ట్యాపింగ్ కేసులో...

- డీఎస్పీకి ఏడు రోజుల పాటు పోలీసుల కస్టడీ



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో నిందితుడు డీఎస్పీ ప్రణీత్‌రావును ఏడు రోజుల పాటు పోలీసు కస్టడీకి ఇస్తూ నాంపల్లి క్రిమినల్ కోర్టు శనివారం ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 17 నుంచి 23వ తేదీ వరకు కస్టడీకిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆదివారం చంచల్‌గూడ జైలులో ఉన్న ప్రణీత్‌రావును పంజాగుట్ట పోలీసులు తమ కస్టడీకి తీసుకోనున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎస్‌ఐబీలో డీఎస్పీగా పని చేసిన ప్రణీత్‌రావు.. కొందరు ప్రతిపక్ష నాయకులు, మరికొందరు పోలీసు అధికారులు, ప్రముఖులకు చెందిన ఫోన్లను అక్రమంగా ట్యాపింగ్ చేశారనే అభియోగంపై పంజాగుట్ట పోలీసులు ప్రణీత్‌రావును అరెస్ట్ చేసిన విషయం విదితమే. కాగా, ఈ కేసులో ఆధారాలను ధ్వంసం చేయటం, రికార్డులను తారుమారు చేయటం వంటి నేరాలకు కూడా ప్రణీత్‌రావు పాల్పడినట్టు పంజాగుట్ట పోలీసులు ఆయనపై అభియోగం మోపారు. ఈ కేసులో మరిన్ని నిజాలను ప్రణీత్‌రావు నుంచి రాబట్టటానికి ప్రణీత్‌రావును తమ కస్టడీకి ఇవ్వాలని పంజాగుట్ట పోలీసులు కోర్టులో వేసిన పిటిషన్‌ను పరిశీలించిన న్యాయమూర్తి.. ఏడ్రోజుల పాటు తదుపరి విచారణ కోసం కస్టడీకిచ్చారు. కాగా, ఈ విచారణలో ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన దశ నుంచి అందుకు ప్రోత్సహించిన ఉన్నతాధికారుల వరకు అసలు నిజాలను రాబట్టటానికి దర్యాప్తు అధికారులు ప్రణీత్‌రావుపై సంధించాల్సిన ప్రశ్నలను సిద్ధం చేసుకొని ఉంచుకున్నారని తెలిసింది. జూబ్లిహిల్స్ ఏసీపీ వెంకటగిరి నేతృత్వంలో ప్రణీత్‌రావును ప్రశ్నించటానికి రంగం సిద్ధం చేసినట్టు సమాచారం.

ప్రసార భారతి కొత్త చైర్మెన్‌గా మాజీ ఐఏఎస్ నవనీత్ కుమార్ సెహగల్

- నాలుగేండ్ల ఖాళీగానే పోస్టు

న్యూఢిల్లీ : నాలుగేండ్లుగా ఖాళీగా ఉన్న ప్రసార భారతి చైర్మెన్ పోస్ట్ ఎట్టకేలకు భర్తీ అయింది. రిటైర్డ్ బ్యూరోక్రాట్ నవనీత్ కుమార్ సెహగల్ ఆ స్థానంలో నియమితులయ్యారు. 70 ఏండ్లు నిండిన తర్వాత 2020, ఫిబ్రవరిలో సూర్య ప్రకాశ్ పదవీకాలం ముగిసింది. దీంతో ఆయన స్థానంలో సెహగల్ వచ్చారు. "సెలక్షన్ కమిటీ సిఫారసుపై రాష్ట్రపతి రిటైర్డ్ ఐఏఎస్ నవనీత్ కుమార్ సెహగల్‌ను నియమించారు. బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆయన నియామకం అమలులోకి రానున్నది. మూడేండ్ల కాలవ్యవధి లేదా ఆయనకు డెబ్బై ఏండ్లు వచ్చే వరకు(ఏది ముందుగా అయితే అది) ఆయన ఆ పదవిలో ఉంటారు" అని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వు పేర్కొన్నది.

దేశ పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ చైర్మెన్‌ను ఎంపిక చేసేందుకు ఉపాధ్యక్షుడు జగదీప్ ధన్‌ఖర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ప్రసార భారతి చైర్మెన్ పదవికి ఎంపిక చేసే ప్యానెల్‌కు రాజ్యసభ చైర్మెన్ కూడా అయిన ఉపరాష్ట్రపతి నేతృత్వం వహిస్తారు. ఈ సమావేశంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్‌పర్సన్ జస్టిస్ రంజనా దేశాయ్ (రిటైర్డ్), సమాచార, ప్రసార కార్యదర్శి సంజయ్ జాజు పాల్గొన్నారు.

అతిథిదేవోభవ భారతదేశ జీవన విధానం

- కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అతిథిదేవోభవ భారతదేశ జీవన విధానమని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని కన్హా శాంతి వనంలో జరుగుతున్న గ్లోబల్ స్పిర్చువల్ మహోత్సవ్‌లో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి తత్వవేత్తలు, మేధావులు స్వయంశోధనకు భారతదేశం వచ్చిన వారిని తమ దేశ వాసులుగా గౌరవించిందని గుర్తు చేశారు. దేశంలోని తత్వవేత్తలు, ఆచార్యులు సమాజంలోని అసమానతలు రూపుమాపేందుకు కృషిచేశారని కొనియాడారు. ఆదిశంకరాచార్య, రామానుజాచార్య, బసవణ్ణ, అరబిందో, దయానంద సరస్వతి, రామకష్ణ పరమహంస, స్వామి వివేకానంద వంటి వారెందరో కషిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్, రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, గ్లోబల్ గైడ్ ఆఫ్ హార్ట్‌ఫుల్‌నెస్ కమలేశ్ డి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ధరణి స్పెషల్ డ్రైవ్‌కు బ్రేక్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌కు బ్రేక్ పడింది. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం విధివిధానాలు, మార్గదర్శకాల మేరకు ఈ స్పెషల్ డ్రైవ్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు భూ పరిపాలన శాఖ ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు, ఇతర రెవెన్యూ అధికారులు ధరణికి సంబంధించి సాధారణ విధులను నిబంధనల మేరకు యధావిధిగా నిర్వహించాలని ఆదేశించారు.

ఏప్రిల్ 25 నుంచి టెన్త్, ఇంటర్ దూరవిద్య పరీక్షలు


- షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పదో తరగతి, ఇంటర్మీడియెట్ దూరవిద్య పరీక్షలు వచ్చేనెల 25 నుంచి మే రెండో తేదీ వరకు జరుగుతాయి. ఈ మేరకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) డైరెక్టర్ పీవీ శ్రీహరి శనివారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ పరీక్షలు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు విడతల్లో జరుగుతాయని వివరించారు.జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు మే మూడు నుంచి పదో తేదీ వరకు ఎనిమిది రోజులపాటు నిర్వహిస్తామని తెలిపారు.

ఓటు వేయటం ఫ్రీ..కానీ ఫెయిర్ కాదు..

- ఎలక్టోరల్ బాండ్లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం
- న్యాయస్థానం తీర్పు కార్పొరేట్ అనుకూల పార్టీలకు చెంపపెట్టు: మాజీ జస్టిస్ బి సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఓటు ఫ్రీగా వేయొచ్చు..కానీ..అది ఫెయిర్‌గా మాత్రం లేదని సుప్రీంకోర్టు మాజీ జస్టిస్ బి సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ' స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికలు, ఎలక్టోరల్ బాండ్ స్కీం' అంశంపై హైకోర్టు సీనియర్ న్యాయవాది జి విద్యాసాగర్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ పౌరులకు ఇష్టం లేని అనేక విషయాలు దేశంలో జరుగుతున్నాయన్నారు. అందులో ప్రధానంగా గోవధకు పాల్పడుతున్నారంటూ చట్ట విరుద్ధంగా వారిపై దాడులు చేయటం, లవ్‌జీహాదీ పేరుతో,బుల్డోజర్ దాడులు ఇత్యాది అనేక చర్యలను చూస్తూ సమాజం భరిస్తుందని చెప్పారు. ఈ వ్యవహారాలు మనకు నచ్చకపోయినప్పటికీ వాటిని ఎదిరించటంలో వెనుకాడుతున్నామన్నారు.ప్రస్తుతం సీఏఏ, ఎన్‌ఆర్‌సీ గురించి ఎక్కువ చర్చిస్తున్నామన్నారు. సుప్రీం కోర్టు ప్రమేయం లేకుండా ప్రభుత్వం నిబంధనలు విడుదల చేయటం తగదని చెప్పారు.

ఈ తరహాలోనే ఎలక్టోరల్ బాండ్ల విషయంలో వచ్చిన తీర్పు ఆహ్వానించదగిందేనన్నారు. ఈ తీర్పు కార్పొరేట్ అనుకూల పార్టీలకు చెంపపెట్టు లాంటిదని చెప్పక తప్పదన్నారు. సీపీఐ(ఎం) పార్టీ మినహా, అన్ని పార్టీలు ఈ వ్యవహారంలో లబ్దిపొందాయన్నారు. ఓట్లు కొనేవారికి ఇంత డబ్బెక్కడిది అనే ప్రశ్న ఓటరుకు రానంత కాలం ఫెయిర్ ఓటు కానే కాదన్నారు. వందల, వేల కోట్లు సహాయం చేసి కొన్ని పార్టీలను అధికారంలోకి రప్పిస్తున్నదీ, కొనసాగేలా చేస్తున్నదీ కార్పొరేట్ కంపెనీలేనని వివరించారు.

ఈ నిజాలు ప్రజల కండ్లల్లో పడకుండా వేల కోట్ల రూపాయిల ఎన్నికల నిధి కూడగట్టుకొనేందుకు చేసిన కుట్రే 'ఎన్నికల బాండ్ స్కీమ్' అని తెలిపారు. ఇది బ్లాక్ మనీని అరికట్టటానికేనని వంక చూపెట్టటం విడ్డూరమన్నారు.

ఎవరెవరు ఏఏ పార్టీకి ఎంత మొత్తం ఎలక్టోరల్ బాండ్ల రూపంలో ఇచ్చారనే వివరాలు ప్రజలకు, ప్రజాసంస్థలకు, చెప్పాల్సిన అవసరంలేదని కేంద్ర ప్రభుత్వం చెప్పడమంటే ప్రజాస్వామ్యం, హక్కులు ఉల్లంఘించట మేనన్నారు. పారదర్శకతలేని ఈ ఎలక్టోరల్ బాండ్స్ నిష్పాక్షిక ఎన్నికలు, ప్రజాస్వామ్య హక్కులను కాలరాశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐటీఈఏ మాజీ ప్రధాన కార్యదర్శి కె వెణుగోపాల్ మాట్లాడుతూ ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో పార్టీ, ప్రభుత్వ విధానాలను కొనుక్కుంటున్నారని చెప్పారు. ఇది చెల్లదని సర్వోన్నత న్యాయస్థానం చెప్పటం హర్షణీయమన్నారు. ఈ విధానాన్ని ఒప్పుకోవటం కుదరదని ఆ నాడే ఆర్‌బీఐ చెప్పిందని గుర్తు చేశారు. ఆర్‌బీఐ, ప్రతిపక్షాలు వద్దన్నా..బిల్లు పాస్ చేశారని తెలిపారు.

ఈ వ్యవహారంలో 50శాతం బాండ్లు బీజేపీకి వచ్చాయంటే..ఆ పార్టీకి కార్పొరేట్లతో బంధం ఎలా ఉందో అర్థం చేసుకోవ చ్చన్నారు. అసలు ఎలక్టోరల్ బాండ్ స్కీం సరైనది కాదని అనేక అభ్యంతరాలను ఆర్‌బీఐ, ఎలక్షన్ కమీషన్లు లేవెత్తినప్పటికీ తమ ఇష్టానుసారంగా ఎలక్టోరల్ బాండ్ స్కీంను ప్రవేశ పెట్టి వేలాదికోట్ల ధనాన్ని కార్పొరేట్ సంస్థలచే కొనుగోలు చేయించి అవి తమకు ఇచ్చేలా చేయటం సిగ్గుచేటని విమర్శించారు. కార్యక్రమంలో ఐలు నాయకులు పార్థసారధి, డీవీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

మహిళలే మహారాణులు

- ఓటర్లుగా వారి సంఖ్యే ఎక్కువ: ఎన్నికల ఏర్పాట్లపై సీఈఓ వికాస్‌రాజ్ సమీక్ష



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకంటే లోక్‌సభ ఎన్నికల సమయానికి (2024 మార్చి 15 నాటికి) మహిళా ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 3 కోట్ల 29 లక్షల 95 వేల 735 మంది ఉండగా, వారిలో పురుషులు 1 కోటి 64 లక్షల 8వేల 319 మంది ఉన్నారు. మహిళా ఓటర్లు 1 కోటి 65 లక్షల 84వేల 687 మంది ఉన్నారు. అంటే పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 1 లక్ష 76 వేల 368 మంది అధికంగా ఉన్నారు. ఇక ట్రాన్స్‌జెండర్ ఓటర్లు 2,729 మంది ఉన్నారు. రాష్ట్రంలో మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, వాటిలో 88 జనరల్ కేటగిరిలో 19 ఎస్సీ, 12 ఎస్టీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇక లోక్‌సభ ఎన్నికల విషయానికి వస్తే రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. వీటిలో 12 జనరల్ స్థానాలు కాగా, 3 ఎస్సీ, 2 ఎస్టీ రిజర్వుడు స్థానాలు ఉన్నాయి. మొత్తం ఓటర్లలో కొత్త ఓటర్లుగా నమోదైన వారు 9 లక్షల 20వేల 388 మంది ఉన్నారు. వికలాంగ ఓటర్లు 5 లక్షల 26 వేల 335 మంది ఉండగా, సర్వీసు ఓటర్లు 15,394 మంది, విదేశీ (ఎన్‌ఆర్‌ఐ) ఓటర్లు 3,401 మంది ఉన్నారు. 96.67 శాతం మందికి ఓటరు గుర్తింపు కార్డులు అందచేశారు.

కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీలో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయగానే, రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ డీజీపీ రవిగుప్తతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల విధులు, సిబ్బంది, తనిఖీలు, నగదు పరిమితులు, స్వాధీనాలు, నిఘా, నిర్వహణ ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించారు. మొత్తం 19,356 ప్రాంతాల్లో 35,356 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో అదనంగా మరో 492 పోలింగ్ స్టేషన్ల అవసరం ఏర్పడుతుందని భావిస్తున్నామని చెప్పారు. 35,356 మంది బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓ) సహా మొత్తం సిబ్బంది 1లక్ష 85 వేల 612 మంది అవసరం ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినందున ప్రజలు, రాజకీయపార్టీలు సహకరించాలని కోరారు.

త్వరలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహిస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే లోక్‌సభ ఎన్నికలు శాంతియుతంగా, సమర్ధ వంతంగా నిర్వహిం చేందుకు సహకారం అందించాలని కోరారు. సమావేశంలో అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ డీఎస్ లోకేష్‌కుమార్, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సర్ఫరాజ్ అహ్మద్, డిప్యూటీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎమ్ సత్యవాణి, అసిస్టెంట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్లు ఏ విజయకిషోర్, సయ్యద్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు వారాల పాటు కాల్పుల విరమణ

- ఖైదీలను విడుదల చేస్తే 42మంది బందీలను విడుదల చేస్తాం
- హమాస్ కొత్త ప్రతిపాదన: 24గంటల్లో 149మంది పాలస్తీనియన్ల మృతి
- రాఫాపై దాడి ప్రణాళికకు నెతన్యాహు ఆమోదం



గాజా : గాజాలో ఆరు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమలు చేయాలంటూ హమాస్ కొత్తగా ప్రతిపాదించింది. ఈ సమయంలో పాలస్తీనియన్ ఖైదీలను విడుదల చేస్తే అందుకు ప్రతిగా తమ వద్ద బందీలుగా వున్న 42 మందిని విడుదల చేస్తామని పేర్కొంది. "ఆరు వారాల పాటు కాల్పుల విరమణకు, ఖైదీల మార్పిడికి ఒప్పందం కుదుర్చుకోవాలి" అని హమాస్ వర్గాలు తెలిపాయి. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవాలని గత కొద్ది వారాలుగా అనేక దఫాలుగా చర్చలు జరిగాయి. కానీ ఫలితం లేకపోయింది. గాజా శ్రేణి నుండి అంటే అన్ని నగరాలు, పట్టణాల నుండి పూర్తిగా ఇజ్రాయిల్ బలగాలు వైదొలగేందుకు, శాశ్వత కాల్పుల విరమణకు దారి తీసేలా ఈ ఒప్పందం వుండాలని హమాస్ భావిస్తోందని పేరు వెల్లడించడానికి ఇష్టపడని హమాస్ అధికారి ఒకరు చెప్పారు.

ఎలాంటి ఆంక్షలు లేకుండా నిర్వాసితులైన గాజా ప్రజలను తిరిగి స్వస్థలాకు వచ్చేందకు అనుమతించాలని కోరుతున్నారు. అలాగే ఒక బందీని విడుదల చేస్తే 20 నుండి 50మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేయాలని పేర్కొన్నారు. గతంలో 100-1 నిష్పత్తిగా ప్రతిపాదించిన దాన్ని ఇప్పుడు కుదించారు. కొత్త ప్రతిపాదన ప్రకారం, తొలుత మహిళలు, పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారిని విడుదల చేయాలని సదరు అధికారి తెలిపారు. అలాగే మానవతా సాయాన్ని కూడా పెంచాలని కోరారు. గతేడాది అక్టోబరు 7న దాడి సందర్భంగా దాదాపు 250మంది ఇజ్రాయిలీ, విదేశీ బందీలను పట్టుకోగా, వారిలో చాలామందిని నవంబరులో వారం రోజులు పాటు అమలైన కాల్పుల విరమణ ఒప్పందం సందర్భంగా విడుదల చేశారు. ఈజిప్ట్, కతార్, అమెరికాలు దీన్ని అమలు చేసే బాధ్యత తీసుకోవాలని అన్నారు.

ఇదిలావుండగా, గత 24 గంటల్లో 149మంది పాలస్తీనియన్లు మరణించారని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. రంజాన్ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా నిన్న అల్ అక్సా మసీదులో వేలాదిమంది ప్రార్ధనలు జరిపారు. ఇజ్రాయిల్ బలగాలు భారీగా మోహరించిన వున్నా ఆంక్షలు అమల్లో వున్నా ప్రజలు ప్రార్ధనలకు హాజరయ్యారు. రాఫాలో సైనిక ఆపరేషన్ చేపట్టేందుకు మిలటరీ ప్రణాళికను ఆమోదించినట్లు ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు. అంతకుమించి ఆ ప్రణాళిక కాల పరిమితిని గానీ ఇతర వివరాలను గానీ వెల్లడించలేదు. అయితే పౌరుల రక్షణకు విశ్వసనీయమైన ప్రణాళికలు లేకుండా రాఫాపై దాడి జరిపితే అది ఆమోదయోగ్యం కాదని అమెరికా పేర్కొంటోంది. నెతన్యాహు ఆమోదించిన ప్రణాళికను తాము చూడలేదని తెలిపింది.

ఏపీకి ఇంకా 3టీఎంసీలు..

- కోటాను మించి వాడుకోలేదు
- తెలంగాణ సర్కారుకు స్పష్టం చేసిన కేఆర్ఎంబీ



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి - హైదరాబాద్

ఉమ్మడి జలాశయాల నుంచి ఏపీ సర్కారు 3టీఎంసీలను వినియోగించుకునే అవకాశ ముున్నదని కష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) స్పష్టం చేసింది. తెలంగాణనే కోటాకు మించి నీటిని వినియోగించుకున్నదని వివరించింది. ఈ మేరకు తెలంగాణకు బోర్డు తాజాగా లేఖను రాసింది. ఉమ్మడి జలాశయాల నుంచి ఏపీ అక్రమంగా జలాలను మళ్లిస్తున్నదని, ఈ నేపథ్యంలో వెంటనే స్పందించి నీటిమళ్లింపును నిలువరించాలని కోరుతూ తెలంగాణ సర్కారు గతంలో బోర్డుకు లేఖను రాసింది. దానిపై బోర్డు తాజాగా స్పందించింది. గత అక్టోబర్‌లో నిర్వహించిన త్రిసభ్య కమిటీ నిర్ణయించిన 45టీఎంసీల్లో ఏపీ ఇప్పటివరకు 41.95టీఎంసీలను వినియోగించుకున్నదని, ఇంకా 3.046టీఎంసీలను ఉమ్మడి జలాశయాల నుంచి వినియోగించుకునే అవకాశమున్నదని బోర్డు వెల్లడించింది. అదేవిధంగా తెలంగాణనే 35టీఎంసీల కోటాకు మించి 4.74 టీఎంసీలను బోర్డు ఉత్తర్వులు లేకుండానే వాడుకున్నదని ఆక్షేపించింది. అదనపు నీళ్ల కావాలంటే ఇండెంట్లను పంపించిన తరువాత త్రిసభ్య కమిటీ సమావేశంలోనే తీర్మానించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. అదేవిధంగా తెలంగాణ తమ దష్టికి తీసుకువచ్చిన క్యారీఓవర్ స్టోరేజీ అంశాన్ని ట్రిబ్యునల్‌కు అప్పగించామని, ఇక తాగునీటి వినియోగంలో 20శాతాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకోవాలనే అంశంపై బోర్డు సమావేశంలో ఏకాభిప్రాయం కుదరని నేపథ్యంలో నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. కష్ణాబేసిన్‌లో నీటికొరతను దష్టిలో పెట్టుకోవాలని సూచించింది. ఇక నీటివినియోగాలకు సంబంధించిన లెక్కలను బోర్డు ఎప్పటికప్పుడు సైట్‌లో అప్‌లోడ్ చేస్తున్నదని, ఇరు రాష్ట్రాలు అందుకు సహకరించాలని కోరింది. అయితే తెలంగాణ మాత్రం పాలేర్, ఊకచెట్టువాగు, కోటిపల్లివాగు, పాకాల సరస్సు నీటి వినియోగ లెక్కలను అప్‌లోడ్ చేయడం లేదని, ఇప్పటికైనా ఆ డేటాను అప్‌లోడ్ చేయాలని తెలంగాణకు బోర్డు ఆ లేఖలో సూచించింది.

తాగునీళ్ల కోసం తుంగభద్ర బోర్డుకు ఏపీ లేఖ

అనంతరం సత్యసాయి జిల్లా తాగునీటి అవసరాల కోసం కేసీ కెనాల్‌కు కేటాయించిన నీళ్ల నుంచి 1.19టీఎంసీలను తుంగభద్ర డ్యామ్ రైట్ బ్రాంచ్ లోలెవల్ కెనాల్‌కు మళ్లించాలని తుంగభద్ర బోర్డుకు ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. అయితే ఏపీ విజ్ఞప్తిపై అభిప్రాయం తెలపాలని కోరుతూ బోర్డు తెలంగాణతోపాటు, ఇతర బోర్డు సభ్యులకు తాజాగా లేఖను రాసింది. ఏపీ కోరిన విధంగా ఒక కెనాల్‌కు కేటాయించుకున్న నీటిని మరో కెనాల్‌కు మళ్లించుకునే అవకాశముందని, అందుకు తుంగభద్ర బోర్డు గతంలోనూ పలు నిర్ణయాలు తీసుకున్నదని ఆ లేఖలో వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఏపీ విజ్ఞప్తిపై 22వ తేదీలోగా అభిప్రాయం తెలపాలని, లేదంటే దానిని అంగీకారంగా పరిగణిస్తామని తుంగభద్ర బోర్డు వెల్లడించింది. ఏపీ విజ్ఞప్తి చేసినవిధంగా కేసీ కెనాల్‌కు కేటాయించిన కోటా నీళ్ల నుంచి 1.19టీఎంసీల నీళ్లను ఆర్బీఎల్ఎల్‌సీకి మళ్లిస్తామని తుంగభద్ర బోర్డు స్పష్టం చేసింది.

కవితను ఈడీ అరెస్ట్ చేస్తే రాష్ట్రంలో ధర్నాలెందుకు !?

- మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్య



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఢిల్లీ మద్యం కేసుకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంబంబంధమేంటని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేస్తే, రాష్ట్రంలో ధర్నాలు చేసి ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. గతంలో చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తూ నిరసనలు తెలిపితే అడ్డుకున్నారని గుర్తు చేశారు. 'అనాడు ధర్నాలు అడ్డుకున్న వారే..నేడు చేయడం విడ్డూరం. ఏపీ అంశాలపై హైదరాబాద్‌లో నిరసన ఎందుకున్నారు.కానీ ఇప్పుడు కవితను ఈడీ అరెస్ట్ చేస్తే రాష్ట్రంలో ఆందోళనలు ఎందుకు చేస్తున్నారు ? ఢిల్లీలో ఈడీ కార్యాలయం ముందు చేసుకోండి..అమాయక కార్యకర్తలను రోడ్లపైకి తెస్తున్నారని' మంత్రి కోమటిరెడ్డి శనివారం మీడియాతో వ్యాఖ్యానించారు.

అన్ని లోక్‌సభ స్థానాల్లో ఒంటరిగా పోటీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 పార్లమెంటు స్థానాల్లో బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ సెంట్రల్ కో ఆర్డినేటర్ మంద ప్రభాకర్ తెలిపారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీతో పొత్తులకు సిద్ధపడినా ఆశించిన స్థానాల్లో సీట్లను కేటాయించలేదనీ, దీనితో బీఆర్ఎస్‌తో పొత్తును తమ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి తిరస్కరించారని వివరించారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఎస్పీని వీడుతున్నట్టు 'ఎక్స్' ద్వారా పేర్కొనడం బాధాకరమన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎంపీ పసునూరి దయాకర్

- కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్‌లో చేరారు. మంత్రి కొండా సురేఖ, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం కొండా సురేఖ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలమేరకు గాంధీభవన్‌లో ఎంపీ పసునూరి దయాకర్‌ను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించామన్నారు. ఎన్నికల సమయంలో టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చాలా మంది మారేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఆ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ వాళ్లను బెదిరించి రానివ్వకుండా చేస్తున్నారని చెప్పారు. తెలంగాణలో ప్రజల అభీష్టంమేరకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. బీఆర్ఎస్‌లో సమస్య వొస్తే ప్రజలు ఎక్కడికి వెళ్లాలో తెలియదన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్యులందరికి అందుబాటులో ఉందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అన్ని కాంగ్రెస్ ప్రభుత్వం 100రోజుల్లో అమలు చేసిందన్నారు. పసునూరి దయాకర్ కాంగ్రెస్ పార్టీలోకి రావడం మంచి పరిణామమన్నారు.

హరీశ్‌రావు వ్యాఖ్యలు అర్థరహితం

- టీపీసీసీ అధికార ప్రతినిధి జ్ఞానసుందర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్, బీజేపీ కలిసి బీఆర్ఎస్ పార్టీపై దాడి చేస్తున్నాయంటూ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అర్ధ రహితంగా మాట్లాడుతున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి జ్ఞాన సుందర్ విమర్శించారు. కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు ఆయనకు లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం సృష్టించిందని విమర్శించారు. 100 రోజుల్లో ఐదు గ్యారంటీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. బీజేపీ గెలిపేస్తే... మనుధర్మం మళ్లీ వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కవిత అరెస్టుకు కేసీఆర్ బాధ్యత వహించాలన్నారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో అధికార ప్రతినిధులు భవానిరెడ్డి, లింగం యాదవ్, రియాజ్, గజ్జిభాస్కర్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. భవాని రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల రాగానే రాష్ట్రాలకు మోడీలు, ఈడీలు వస్తాయన్న కేటీఆర్...మహిళా అధికారిపై దూరుసుగా ప్రవర్తించారని చెప్పారు. లిక్కర్ దందాలో కవిత అరెస్టు అవుతుందని కల్వకుంట్ల కుటుంబానికి ముందే తెలుసన్నారు. లిక్కర్ స్కాంతో సంబంధం ఉన్న వారందర్ని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లింగం యాదవ్ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఆడుతున్న డ్రామాలో భాగంగానే కవిత అరెస్టు అయ్యారని చెప్పారు.

తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా...

- ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం: మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

దేశ రాజధానిలోని ఆంధ్రప్రదేశ్ భవన్ పునర్విభజన చట్టం ప్రకారం పూర్తయినట్టు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఈమేరకు కేంద్ర హోంమంత్రిత్వశాఖ తెలుగు రాష్ట్రాలకు లేఖ పంపినట్టు తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య ఆస్తుల పంపకంలో భాగంగా ఆప్షన్-జీకి ఇరు రాష్ట్రాలు అంగీకరించాయని వివరించారు. ఆస్తుల విభజన వేగంగా పూర్తయ్యేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని గుర్తు చేశారు. నిరంతరం ప్రత్యేక శద్ధతో పనిపూర్తిచేశామన్నారు. కేసీఆర్ సర్కారు పదేండ్లు అధికారంలోకి ఉండి చేయలేని పనిని, మూడు నెలల్లో కాంగ్రెస్ పూర్తి చేసిందని గుర్త చేశారు. ఈ విభజనతో తెలంగాణ భవన్ నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయని అన్నారు. ఢిల్లీలో ఇక తెలంగాణ భవన్ నిర్మాణం పూర్తిచేస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వ వాదనను బలంగా వివరించడం మూలంగా వేగంగా అనుమతులు సాధించినట్టు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా తెలంగాణ భవన్ నిర్మాణం చేస్తామని మంత్రి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.


దానంను కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దు

- గాంధీభవన్ వద్ద కాంగ్రెస్ కార్యకర్తల నిరసన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దంటూ కాంగ్రెస్ కార్యకర్తలు కోరారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కాంగ్రెస్‌ను వీడారని తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చాక మళ్లీ వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. దానంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



అపరిమిత విరాళాలకు గేట్లు తెరిచిన మోదీ ప్రభుత్వం

అన్నీ అవినీతి మరకలే...!

వాటి కోసమే పుట్టుకొచ్చిన కంపెనీలు

సబ్సిడరీల ద్వారా బాండ్లు కొనుగోలు చేసిన బడా సంస్థలు

దాడులు చేయించి సొమ్ము దండుకున్న పాలక పక్షం

న్యూఢిల్లీ : తన ప్రభుత్వానికి అవినీతి ఆరోపణల మరక అంటలేదని ప్రధాని నరేంద్ర మోడీ తరచుగా చెబుతుంటారు. అయితే ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని, చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు ప్రకటించిన తర్వాత ఆయన వాదనలో ఏ మాత్రం నిజం లేదని, ప్రధాని మాటలన్నీ అబద్ధాల మూటలేనని తేలిపోయింది. సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా ఎన్నికల బాండ్ల గుట్టు రట్టయింది. వాటి ద్వారా అత్యధికంగా ఆర్థిక ప్రయోజనం పొందింది బీజేపీయేనని స్పష్టమైంది. ఈ నేపథ్యంలో తనది అవినీతి రహిత ప్రభుత్వమని మోడీ చెప్పుకోవడం హాస్యాస్పదమే అవుతుంది.

2017లో ఎన్నికల బాండ్ల పథకాన్ని ప్రారంభించడానికి ముందు దానిని గురించి పాలకులు ఎన్నో గొప్పలు చెప్పారు. బడా కార్పొరేట్ సంస్థలు కూడా ఈ పథకాన్ని స్వాగతిస్తున్నాయని అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ చెప్పుకొచ్చారు. కాకపోతే రాజకీయ పార్టీలకు విరాళాలు అందించే కార్పొరేట్ సంస్థల గుర్తింపును గోప్యంగా ఉంచాలని అవి కోరుతున్నాయని తెలిపారు. అయితే ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసిన కంపెనీల జాబితాలో ఎక్కువగా ఊరూ పేరూ లేని సంస్థలే ఉన్నాయి. వీటిలో అనేక సంస్థలు బడా కంపెనీలకు బినామీలుగా వ్యవహరిస్తున్నవే. ఇవి తమ నికర లాభాలలో పది నుండి వంద రెట్ల వరకూ వెచ్చించి ఎన్నికల బాండ్లు కొనుగోలు చేశాయి. ఏ కంపెనీ అయినా తన నికర లాభం కంటే వంద రెట్లు ఎక్కువ విలువ కలిగిన బాండ్లను కొనుగోలు చేయగలదా అన్నదే ఇక్కడ ప్రశ్న.

పరిమితులు ఎత్తేసి...

ఎన్నికల బాండ్ల పథకం రాకముందు విరాళాలపై పరిమితి ఉండేది. కంపెనీలు గత మూడు సంవత్సరాల నికర లాభాలలో 7.5శాతానికి మించి విరాళాలు ఇవ్వకూడదు. క్విడ్ ప్రోకోకు అడ్డుకట్ట వేయడానికే ఈ పరిమితిని విధించారు. ఈ విరాళాలను రాజకీయ పార్టీలు, కంపెనీలు తమ పుస్తకాలలో విధిగా నమోదు చేయాల్సి ఉంటుంది. దీనివల్ల పారదర్శకతకు ఎక్కువ అవకాశం ఉండేది. ఎన్నికల బాండ్ల పథకం ఈ పరిమితిని ఎత్తేసింది. కంపెనీలు లేదా వ్యక్తులు అపరిమితంగా విరాళాలు అందించవచ్చు. ఇది అవినీతిని ఆహ్వానించడమే అవుతుంది.

విరాళాలు పొందడానికి ఈడీ, ఆదాయపన్ను సంస్థలను అధికార పక్షం దుర్వినియోగం చేసిందన్నది సుస్పష్టం. తన హయాంలో కంపెనీలు, వ్యక్తులకు చెందిన రూ.1.12 లక్షల కోట్ల ఆస్తులను జప్తు చేయడం జరిగిందని ప్రధాని మోడీ చెబుతారు. అయితే గత పదేండ్లలో ఈడీ పెట్టిన మనీ లాండరింగ్ నిరోధక చట్టం కేసులలో కేవలం 0.5% కేసులలో మాత్రమే శిక్షలు పడ్డాయి.

విరాళాల కోసమే వెలిసిన కంపెనీలు

కంపెనీలు తమ నికర లాభాలతో నిమిత్తం లేకుండా పెద్ద మొత్తంలో పార్టీలకు విరాళాలు అందించడం వెనుక ఆ సంస్థలకు ఉన్న ప్రయోజనాలు ఏమిటి? వాటి ఉద్దేశం ఏమిటి? వీటిలో కొన్ని కంపె నీలు దొడ్డిదారిన రాజకీయ పార్టీలకు విరాళాలు అందించడానికే వెలిశాయంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఇది క్విడ్ ప్రోకో తప్పించి మరొకటి కాదు. ఎన్నికల బాండ్ల కేసు విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్‌కు ఇదే ధర్మసందేహం కలిగింది.

దాడుల తర్వాతే విరాళాలు

ఈడీ, ఆదాయపన్ను అధికారులు దాడులు జరిపిన తర్వాతే పలు కంపెనీలు రూ.300 కోట్ల విలువ కలిగిన బాండ్లను కొనుగోలు చేసి, రాజకీయ పార్టీలకు సమర్పించుకున్నాయని గతంలోనే న్యూస్ మినిట్, న్యూస్‌లాండ్రీ వంటి స్వతంత్ర మీడియా సంస్థలు తమ విచారణల్లో తేల్చాయి. ఎన్నికల కమిషన్ వెబ్‌సైటులో అందుబాటులో ఉన్న సమాచారాన్ని విశ్లేషిస్తే పలు కంపెనీలు ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసి భారీ మొత్తంలో విరాళాలు అందించాయని స్పష్టమవుతోంది. విరాళాలు అందజేసిన కంపెనీలలో ఎన్ని సంస్థలు ఈడీ, సీబీఐ, ఐటీ దాడులకు గురై ఎన్నికల బాండ్లు కొనుగోలు చేశాయన్నదే ప్రశ్న. అనేక చిన్న కంపెనీలు బడా కార్పొరేట్ సంస్థలకు అనుబంధ సంస్థలుగా కొనసాగుతూ బాండ్లు కొనుగోలు చేశాయి. రిలయన్స్ రిటైల్‌కు అనుబంధ కంపెనీలుగా కొనసాగుతున్న లిస్టింగ్ కాని సంస్థలే ఇందుకు ఉదాహరణ.

ప్రచారాస్త్రంగా బాండ్లు

ఎన్నికల బాండ్ల పేరుతో ప్రధాని నరేంద్ర మోడీ పెద్ద దోపిడీ రాకెట్ నడుపుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష పార్టీలు ఈ బాండ్ల బాగోతాన్ని ప్రజల్లోకి తీసికెళ్లే అవకాశం ఉంది. వాస్తవానికి ఎన్నికల బాండ్ల ద్వారా ప్రతిపక్షాలకు కూడా విరాళాలు అందాయి. కానీ బీజేపీకి అందిన విరాళాలలో ఇవి ఐదు నుండి ఇరవై శాతం లోపే ఉన్నాయి. ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే రూ.20 వేలు, అంతకంటే ఎక్కువ మొత్తంలో ఇచ్చిన విరాళాలు మాత్రమే నమోదవుతాయి. వీటిలో 80 నుండి 85 శాతం విరాళాలు బీజేపీ ఖాతాలోనే పడడంతో ప్రతిపక్షాల వాటా మరింత తగ్గిపోయింది.

టెండర్లకు ప్రతిఫలంగా...

తనది అవినీతికి తావులేని పరిపాలన అంటూ మోడీ చెప్పుకున్న గొప్పలు కర్నాటక ఎన్నికల ప్రచార సమయంలోనే తేలిపోయాయి. రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందన్న విమర్శలు వెల్లువెత్తాయి. బీజేపీ పరిపాలనకు '40శాతం ప్రభుత్వం' అని పేరు కూడా వచ్చింది. ఫలితంగా ఆ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కమలదళం పరాజయం పాలైంది. మోడీ పాలనలో అనేక భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ప్రారంభమైన మాట నిజమే.

అయితే వాటి టెండర్లను దక్కించుకున్న కంపెనీలు అందుకు ప్రతిఫలంగా పాలక పక్షానికి పెద్ద మొత్తంలో విరాళాలు అందించాయని ఊరూవాడా కోడై కూసింది.

ప్రభుత్వ భాగస్వామిగా 'వేదాంత'

ఈడీ, సీబీఐ విచారణలు ఎదుర్కొన్న వేదాంత కంపెనీ 2019, 2022 మధ్యకాలంలో రూ.300 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది. ఈ కాలంలోనే ప్రధాని మోడీ గుజరాత్‌లో 'ఆత్మనిర్భర్ భారత్' సెమికండక్టర్ చిప్స్ ప్రాజెక్ట్ ప్రారంభానికి వేదాంతను ప్రభుత్వ భాగస్వామిగా ఎంచుకున్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం ఐదు బిలియన్ డాలర్ల గ్రాంటును ప్రకటించింది. గుజరాత్ శాసనసభ ఎన్నికలకు ముందు దీనిని ప్రారంభించారు.

తీవ్రమైన మనీ లాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ కంపెనీని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో ప్రభుత్వం ఎలా భాగస్వామిని చేసింది? ఈ ప్రాజెక్టులో ప్రభుత్వం రూ.50 వేల కోట్ల పెట్టుబడి పెట్టింది. అయితే ఈ ప్రాజెక్టు నుండి ఆ తర్వాత వేదాంత వైదొలిగింది. టాటాల ఆధ్వర్యంలో పూర్తయిన ఈ ప్రాజెక్టును మోడీ ఇటీవలే ప్రారంభించారు.

ఆ మూడు కంపెనీలు కూడా...



న్యూఢిల్లీ : రాజకీయ పార్టీలకు విరాళాలు అందించేందుకు కామ్నా క్రెడిట్స్ అండ్ ప్రమోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇన్నోసెంట్ మర్కండైజ్ ప్రైవేట్ లిమిటెడ్, రేణుక ఇన్వెస్టిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎన్నికల బాండ్లు కొనుగోలు చేశాయి. ఇందులో ఏం విశేషముందని అంటారా? మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ)లోని నిబంధనలను ఉల్లంఘించి ప్రమాదంలో పడిన బ్యాంకింగ్ యేతర ఆర్థిక సంస్థల జాబితాలో ఈ మూడు కంపెనీలూ ఉన్నాయి. ఈ తరహా సంస్థలపై ఆర్థిక మంత్రిత్వ శాఖ వార్షిక జాబితాలు విడుదల చేస్తూ ఉంటుంది. వాటిలో ఈ కంపెనీలు కూడా ఉండడం గమనార్హం.

ఆయా సంస్థల అనుమానిత ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ఆర్థిక శాఖకు చెందిన ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఎఫ్‌ఐయూ) దర్యాప్తు సంస్థలకు సమాచారాన్ని అందించింది. మనీ లాండరింగ్ ఆరోపణలపై దర్యాప్తు సంస్థలను అప్రమత్తం చేసేందుకు ఈ యూనిట్ 2018లో మొదటిసారిగా 9,491 ఆర్థిక సంస్థల జాబితాను ప్రచురించింది. అందులో ఈ మూడు కంపెనీల పేర్లు చోటుచేసుకున్నాయి. కోల్‌కతాకు చెందిన కామ్నా క్రెడిట్స్ అండ్ ప్రమోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ 2022 జనవరి 4న రూ.5 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది. ఆ తర్వాత నాలుగు రోజులకే ఉత్తరప్రదేశ్, మణిపూర్, పంజాబ్, ఉత్తరాఖండ్, గోవా రాష్ట్రాల శాసనసభ ఎన్నికలకు ఈసీ షెడ్యూలు ప్రకటించింది. ఇన్నోసెంట్ మర్కండైజ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కూడా కోల్‌కతాకు చెందినదే. ఇది 2019 ఏప్రిల్ 12న రూ.25 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది. రేణుక ఇన్వెస్టిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరు 2018, 2019, 2022 సంవత్సరాలలో ఆర్థిక శాఖ ప్రచురించిన జాబితాలలో ఉంది. ఇది 2019 ఏప్రిల్ 12న రూ.5 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది.

నిర్మలమ్మ సందేహాలు



దేశంలో మెగా ప్రాజెక్టులు చేపట్టిన మౌలిక సదుపాయాల కంపెనీల విరాళాల గుట్టును బయటపెట్టడంలో విచారణ సంస్థలు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది. అయితే ఈ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాల్సి ఉంటుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల తన ప్రభుత్వాన్ని సమర్థించుకుంటూ ఓ అర్థం లేని ప్రశ్న అడిగారు. దాడులు జరిగిన తర్వాతే ఆయా కంపెనీలు విరాళాలు అందించాయని మీకు ఎలా తెలుసంటూ ప్రశ్నించారు. దాడులకు ముందే బాండ్లు కొనుగోలు చేసి ఉండవచ్చు కదా అని కూడా సందేహం లేవనెత్తారు. అయితే విరాళాల వ్యవహారంలో బయటపడుతున్న సమాచారాన్ని పరిశీలిస్తే ఆమె వాదనలో ఏ మాత్రం పస లేదని తేలిపోతుంది.

ఎలక్టోరల్ బాండ్లతో ప్రపంచంలోనే అతిపెద్ద దోపిడీ రాకెట్

- **నిధులతో శివసేన, ఎన్సీపీలను విభజించింది**
- **ఇతర రాష్ట్రాల్లో ప్రతిపక్ష ప్రభుత్వాలనూ కూల్చింది: బీజేపీ, మోడీపై రాహుల్ విసుర్లు**



న్యూఢిల్లీ : ఎలక్టోరల్ బాండ్ల అంశంలో ప్రధాని మోడీపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద దోపిడీ రాకెట్‌ను సులభతరం చేసేందుకు కేంద్రం ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని మోడీ ఉపయోగించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ పథకం ద్వారా అధికార బీజేపీ సంపాదించిన నిధులను మహారాష్ట్రలో శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ)లను విభజించటానికి ఉపయోగించారని రాహుల్ అన్నారు. ఈ నిధులను ఇతర రాష్ట్రాల్లోని ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల్చివేయటానికి కూడా బీజేపీ ఉపయోగించిందని చెప్పారు.

ఎన్నికల సంఘం(ఈసీ) తన వెబ్‌సైట్‌లో ఎలక్టోరల్ బాండ్ల కొనుగోలుదారులు, గ్రహీతల వివరాలను ప్రచురించిన ఒక రోజు తర్వాత కాంగ్రెస్ భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా మహారాష్ట్రలోని థానే జిల్లాలోని భివాండిలో విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ పైవిధంగా అన్నారు. "ఎలక్టోరల్ బాండ్లు ప్రపంచంలోనే అతిపెద్ద దోపిడీ రాకెట్. ఇది అవినీతి కుంభకోణం తప్ప మరొకటి కాదు. కాంట్రాక్టు ఇచ్చిన నెలల తర్వాత లేదా సీబీఐ, ఈడీ దాడులు జరిగిన కొన్ని రోజుల తర్వాత, కంపెనీలు అకస్మాత్తుగా బీజేపీకి ఎలక్టోరల్ బాండ్లను ఇవ్వడం ప్రారంభించాయి" అని రాహుల్ ఆరోపణల వర్షం కురిపించారు.

అమిత్ నోట అసత్యాల చిట్టా

- విరాళాలపై తప్పుడు లెక్కలు
- బాండ్ల ద్వారా బీజేపీకి అందింది రూ.8,252 కోట్లు : ఆరు వేల కోట్లేనన్న హోం మంత్రి



న్యూఢిల్లీ : ఎన్నికల బాండ్ల ద్వారా బీజేపీకి అందిన విరాళాలు అక్షరాలా రూ.8,252 కోట్లు. అయితే మొత్తం రూ.20,000 కోట్ల విలువ కలిగిన బాండ్లలో తమకు వచ్చింది రూ.6,000 కోట్లేనని కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం 'ఇండియా టుడే' సదస్సులో తెలియజేశారు. అయితే మంత్రి చెప్పిన ఈ రెండు సంఖ్యలూ తప్పే. ఎస్‌బీఐ అందజేసిన సమాచారం ప్రకారం 2018 మార్చి నుండి ఈ సంవత్సరం జనవరి వరకూ రూ.16,492 కోట్ల రూపాయల విలువైన బాండ్లను రాజకీయ పార్టీలు నగదుగా మార్చుకున్నాయి. వీటిలో అత్యధికంగా రూ.8,252 కోట్ల విరాళాన్ని బీజేపీ తన ఖాతాలో జమ చేసుకుంది. అంటే ఎస్‌బీఐ విక్రయించిన బాండ్ల విలువలో సగం బీజేపీయే సొంతం చేసుకుంది.

ఐటీ, ఈడీ దాడుల తర్వాతే అనేక కంపెనీలు ఎన్నికల బాండ్లు కొనుగోలు చేశాయంటూ వచ్చిన ఆరోపణలను సదస్సులో ఇండియా టుడే పాత్రికేయుడు రాహుల్ కన్వల్ హోం మంత్రి దృష్టికి తెచ్చారు. అయితే దీనికి షా నేరుగా సమాధానం చెప్పలేదు. దానికి బదులుగా బీజేపీని సమర్థించుకునే ప్రయత్నం చేశారు. 'బీజేపీకి సుమారు రూ.6,000 కోట్ల విలువైన బాండ్లు అందాయి. మొత్తం బాండ్ల విలువ రూ.20,000 కోట్లు. మరి మిగిలిన రూ.14,000 కోట్లు ఎక్కడికి పోయాయి?' అని ఆయన ప్రశ్నించారు. బాండ్ల ద్వారా ఇతర పార్టీలు పొందిన విరాళాల సమాచారాన్ని కూడా హోం మంత్రి ఏకరువు పెట్టారు. తృణమూల్ కాంగ్రెస్‌కు రూ.1,600 కోట్లు, కాంగ్రెస్‌కు రూ.1,400 కోట్లు, బీఆర్‌ఎస్‌కు రూ.1,200 కోట్లు, బీజేడీకి రూ.775 కోట్లు, డీఎంకేకు రూ.639 కోట్లు వచ్చాయని వివరించారు. అయితే ఈ గణాంకాలు కూడా తప్పుల తడకలే.

2018 నుండి 30 దశలలో ఎన్నికల బాండ్లు విక్రయించారు. వీటికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎన్నికల కమిషన్ బహిర్గతం చేసింది. 2018 మార్చి 1వ తేదీ నుండి ఈ ఏడాది జనవరి వరకూ 25 పార్టీలు రూ.16,492 కోట్ల విలువ కలిగిన బాండ్లను నగదుగా మార్చుకున్నాయి. వీటిలో బీజేపీకి రూ.8,252 కోట్లు, కాంగ్రెస్‌కు రూ.1,952 కోట్లు, తృణమూల్ కాంగ్రెస్‌కు రూ.1,705 కోట్లు, బీఆర్‌ఎస్‌కు రూ.1,408 కోట్లు, బీజేడీకి రూ.1,020 కోట్లు, డీఎంకేకు రూ.677 కోట్లు వచ్చాయి. కాగా రూ.4,002 కోట్ల విలువైన బాండ్లకు సంబంధించిన సమాచారం తెలియడం లేదు. పార్లమెంటులో తమ పార్టీకి ఉన్న సంఖ్యాబలాన్ని బట్టి విరాళాలు వచ్చాయని షా చెప్పుకొచ్చారు. 'మాకు 303 మంది ఎంపీలు ఉన్నారు. రూ.6,000 కోట్ల బాండ్లు వచ్చాయి. 242 మంది సభ్యులున్న ఇతర పార్టీలకు రూ.14,000 కోట్లు వచ్చాయి. అలాంటప్పుడు ఈ రాద్ధాంతం ఎందుకు?' అని ప్రశ్నించారు. అయితే ఈ వాదనలోనూ వాస్తవం లేదు. పార్లమెంటులో బీజేపీకి మంచి మెజారిటీ ఉన్నప్పటికీ అనేక రాష్ట్రాలలో దాని బలం అంతంత మాత్రమే. అనేక సంపన్న రాష్ట్రాలలో ప్రతిపక్ష పార్టీలే అధికారంలో ఉన్నాయి. మరో ముఖ్యమైన విషయమేమంటే రాజకీయ పార్టీలకు బాండ్ల ద్వారా మాత్రమే విరాళాలు లభించవు. అనేక ఇతర మార్గాల ద్వారా కూడా వాటికి నిధులు అందుతుంటాయి. ఉదాహరణకు 2018-2023 మధ్యకాలంలో ఎన్నికల ట్రస్టుల ద్వారా బీజేపీకి రూ.1,245 కోట్లు వచ్చాయి. కాంగ్రెస్ పొందిన నిధుల కంటే ఇది తొమ్మిది రెట్లు అధికం. ఈ కాలంలోనే బీజేపీకి రూ.3,337 కోట్లు, కాంగ్రెస్‌కు రూ.535 కోట్ల విరాళాలు అందాయి. మొత్తంమీద బీజేపీకి వాస్తవంగా అందింది రూ.12,834 కోట్లు. షా చెప్పిన దానితో పోలిస్తే ఇది రెట్టింపు కంటే ఎక్కువే.



ముడుపుల ఆరోపణలు..

అదానీ, అదానీ గ్రూపుపై అమెరికా విచారణ

న్యూఢిల్లీ : గౌతమ్ అదానీ సహా అదానీ గ్రూపుతో సంబంధమున్న వ్యక్తులు, సంస్థలపై అమెరికా అధికారులు విచారణ జరుపుతున్నారు. ఎనర్జీ ప్రాజెక్టులకు సంబంధించి తమకు అనుకూలంగా వ్యవహరించేందుకు వీరు భారత్‌లోని అధికారులకు ముడుపులు అందించారని ఆరోపణలు వచ్చాయి. 'బ్లూమ్‌బర్గ్ న్యూస్' అందించిన సమాచారం ప్రకారం న్యూయార్క్‌లోని అమెరికా అటార్నీ కార్యాలయం, న్యాయ శాఖకు చెందిన వాషింగ్టన్‌లోని ఫ్రాడ్ యూనిట్ ఈ విచారణకు నేతృత్వం వహిస్తున్నాయి. భారత్‌కు చెందిన పునరుద్పాదక ఇంధన కంపెనీ అజూర్ పవర్ గ్లోబల్ పాత్ర పైన కూడా విచారణ జరుగుతోంది.

అయితే తమ ఛైర్మన్ గౌతమ్ అదానీపై విచారణ జరుగుతున్న సంగతి తెలియదని అదానీ గ్రూపు తెలిపింది. హిండెన్‌బర్గ్ నివేదిక నేపథ్యంలో అదానీ గ్రూపు అమెరికాలోని తన పెట్టుబడిదారులకు చేసిన విజ్ఞాపనలపై పలు అమెరికా సంస్థలు గత సంవత్సరం విచారణ ప్రారంభించాయి. అదానీ గ్రూపుపై వచ్చిన ఆరోపణలను కోర్టు పర్యవేక్షణలో విచారించాలంటూ సుప్రీంకోర్టులో కూడా పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

కవిత అరెస్టు పొలిటికల్ డ్రామా

- అది మోదీ, కేసీఆర్ ముందస్తు స్క్రిప్ట్
- పార్లమెంటు ఎన్నికల్లో సానుభూతి కోసమే..
- పార్లమెంట్ ఎన్నికలు మాకు రిఫరెండమే...
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు ఓ పొలిటికల్ డ్రామా అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కొట్టిపారేశారు. పార్లమెంటు ఎన్నికల్లో సానుభూతి కోసం బీఆర్‌ఎస్, అవినీతిపై చర్యలు తీసుకున్నాం అని చెప్పుకుని ఓట్లు రాబట్టుకోవాలని బీజేపీ పడుతున్న తాపత్రయం, ఆడుతున్న నాటకాలు తప్ప దీనిలో ఇంకేం లేదని తేల్చిచెప్పారు. గడచిన పదేండ్లలో ప్రజలకు ఏం చేశామో చెప్పుకొనే పరిస్థితి మోడీకి లేదనీ, రాష్ట్రంలో కేసీఆర్ ఏం చేశారో ప్రజలకు అర్థం అయ్యిందనీ, అందుకే ఎన్నికలకు ముందు సెంటిమెంట్ డ్రామాకు తెరతీశారని విమర్శించారు. "కూతుర్ని అరెస్టు చేస్తే తండ్రి స్పందించకపోవడం విచిత్రంగా ఉందన్నారు. అలా కాదనుకున్నా ఆమె ఆపార్టీకి చెందిన ఎమ్మెల్సీ. కనీసం పార్టీ అధ్యక్షుడిగా అయినా ఆయన స్పందించాలి కదా" అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌పార్టీ వందరోజుల పాలన సంపూర్ణ తృప్తిని ఇచ్చిందనీ, ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం నిరంతరం కృషి చేశామన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలు కచ్చితంగా తమ వంద రోజుల పాలనకు రిఫరెండంగానే భావిస్తున్నామన్నారు. పదేండ్ల మోడీ పాలన, పదేండ్ల కేసీఆర్ పాలన, వందరోజుల కాంగ్రెస్ పాలన రిపోర్టులన్నీ ప్రజల ముందు ఉన్నాయనీ, ప్రజలు వాటిని చూసి ఎవర్ని గెలిపించాలో నిర్ణయిస్తారని చెప్పారు. సర్వేలన్నీ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ 12 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధిస్తుందని చెప్తున్నాయనీ, అందుకే మోడీ, ఈడీ, కేసీఆర్ కలిసే అరెస్టుల డ్రామాకు తెరలేపారని అన్నారు. గతంలో ఈడీ వచ్చాక మోడీ వచ్చేవారనీ, ఈ సారి మోడీ ఈడీ కలిసే రాష్ట్రానికి వచ్చారనీ, మోడీ కనుసన్నల్లోనే ఈడీ పనిచేస్తుందనడానికి ఇంతకంటే ఉదాహరణ ఇంకేం కావాలన్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నమోదైన మద్యం కుంభకోణం కేసులో కవిత అరెస్టు జరిగిందనీ, మరి పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో అనేక అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న బీజేపీ నేతలు కేసీఆర్‌పై ఎందుకు కేసులు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఈ నాటకం వెనుక రాజకీయంగా కాంగ్రెస్‌ను దొంగదెబ్బ తీయాలనే ఎత్తుగడ ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియనే అవహేళన చేసిన మోడీకి, తెలంగాణ పదాన్ని ఉచ్ఛరించే అర్హత కూడా లేదన్నారు. సాగునీరు, విద్యుత్‌రంగాల వ్యవహారాలపై న్యాయవిచారణకు ఆదేశించామన్నారు. వేలకోట్ల రూపాయల దోపిడీలో బినామీలుగా ఎవరో అనామకుల్ని పెట్టి, వారిని అరెస్టులు చేస్తే సరిపోతుందని తాము భావించట్లేదని స్పష్టం చేశారు. తమకు తీగ దొరికిందనీ, డొంక కదిలిస్తున్నామని చెప్పారు. దేశ సార్వభౌమాధికారాన్నే సవాలు చేసిన కసబ్ వంటి ఉగ్రవాదికి ఉరివేయాలన్నా విచారణ చేసే శిక్షలు వేశారనీ, విచారణ లేకుండా తాము ఎవర్నీ శిక్షించబోమన్నారు. దీనిలో కక్షసాధింపు చర్యలు ఉండవనీ, చట్ట పరిధిలో విచారణ చేసి శిక్షలు వేస్తామన్నారు. కవిత అరెస్టు సమయంలో మాజీ మంత్రి టీ హరీశ్‌రావు చేతులు కట్టుకొని నించున్నారనీ, ఇవాళ ఇట్లైంది...రేపు



ఎట్లయితదో అనే ఆందోళనలో ఆయన ఉన్నారని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతామని బీఆర్‌ఎస్ అధ్యక్షులు కేసీఆర్, బీజేపీ నేత డాక్టర్ లక్ష్మణ్ ఒకే తరహా ప్రకటనలు చేశారనీ, అలాంటి పరిస్థితే వస్తే చూస్తూ ఊరకోబోమని హెచ్చరించారు. ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు బీజేపీతో కలిసి కుట్రలు చేస్తున్నారనీ, అదే జరిగితే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలే ఈ ప్రభుత్వాన్ని కాపాడుకుంటామని భరోసా ఇస్తున్నారని వివరించారు. "ముఖ్యమంత్రిగా నా పని నేను చేసుకుపోతున్నా...ప్రతిపక్షంగా మీరేం చేయాలో చేసుకోండి. బింకాలు, పొంకనాల కోసం మాట్లాడితే నష్టం లేదు. అలాకాకుండా నా కాళ్లలో కట్టెపెట్టి పడగొట్టాలని భావిస్తే, ఆ పరిణామాలు ఏంటో నేనూ చూపిస్తా" అని తీవ్రంగా హెచ్చరించారు.

రాష్ట్రంలో పదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని స్పష్టం చేశారు. తన భాషపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ... "కేసీఆర్ ముఖ్యమంత్రి స్థాయిలో గతంలో తమపార్టీ ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్ రెడ్డిని ఉద్దేశించి ఏం మాట్లాడాడో సోషల్ మీడియాలో పెడతాం... చూడండి...ఆయన అహంకారం ఇంకా అణగలేదు" అని అన్నారు. బీఆర్‌ఎస్ అనేది మోడీ ఏర్పాటు చేసుకున్న ఫ్రంటల్ ఆర్గనైజేషన్ అని ఆరోపించారు. ఎలక్టోరల్ బాండ్లపై పూర్తి వివరాలు వచ్చాక కాంగ్రెస్‌పార్టీగా మాట్లాడతామన్నారు. దేశానికి తొలిసారి దళితుడిని రాష్ట్రపతిని చేసింది కాంగ్రెస్ పార్టీనే అనీ, తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు కూడా దళితుడే అని విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా పనిచేసిన బంగారు లక్ష్మణ్‌కు మూడేండ్ల పదవీకాలం ఉండగా, లక్ష రూపాయల లంచం కేసు పేరుతో ఏడాదిలోనే పదవిలోంచి తప్పించి, అవమానించారని గుర్తుచేశారు. బంగారు లక్ష్మణ్ కుమార్తె తన వద్దకు వచ్చి ఏం చెప్పిందో తాను ఇక్కడ ప్రస్తావించదలుచుకోలేదనీ, వారి కుటుంబానికి గౌరవం ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వ పాపాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని స్పష్టం చేశారు. సమావేశంలో మంత్రులు పొన్నంప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు.

రెండు శాతం కమిషనే ఇవ్వండి

అంతకంటే ఎక్కువ వద్దు

కాంట్రాక్టర్లకు గుజరాత్ బీజేపీ ఎమ్మెల్యే ఆదేశం

అహ్మదాబాద్ : తమది కమిషన్ల ప్రభుత్వమని గుజరాత్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే రమేష్‌భాయ్ చోటూభాయ్ పటేల్ నిస్సిగ్గుగా చెప్పారు. బీజేపీ వ్యవస్థలో రెండు శాతం కమిషన్ల పద్ధతి ఉన్నదని, అంతకంటే ఎవరికీ ఎక్కువ ఇవ్వవద్దని ఆయన ప్రభుత్వ జాబ్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. నవసారి జిల్లాలోని విజల్‌పోర్ ప్రాంతంలో ఓ సరస్సు సుందరీకరణ ప్రాజెక్టుపై జరిగిన చర్చ సందర్భంగా బహిరంగ వేదిక పైనే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తద్వారా కాషాయ ప్రభుత్వంలో అవినీతి జరుగుతోందని అంగీకరించారు. ఈ ప్రాజెక్టుకు నాలుగు కోట్ల రూపాయలు మంజూరయ్యాయని అంటూ రెండు శాతానికి మించి ముడుపులు ఇవ్వవద్దని కాంట్రాక్టర్లకు సూచించారు. పటేల్ ప్రకటనపై కాంగ్రెస్ ఘాటుగా స్పందించింది. బీజేపీ బహిరంగంగానే అవినీతికి పాల్పడుతోందని ఆరోపించింది. గతంలోనూ బీజేపీ ప్రభుత్వంలో అవినీతి జరిగిందని, అయితే ఇప్పుడు ఆ పార్టీ నేతలు దానిని బహిరంగంగా అంగీకరించారని వ్యాఖ్యానించింది.

విశాఖ ఉక్కును ఇంచు కూడా కదిలించలేరు

- హక్కుల కోసం తెలుగువారమంతా ఏకమవుదాం: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు

విశాఖ: ఢిల్లీ నుంచి సుల్తాన్‌లు వచ్చినా.. 'విశాఖ ఉక్కు'ను ఒక్క ఇంచ్ కూడా కదిలించలేరని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. విశాఖలో కాంగ్రెస్ నిర్వహించిన 'న్యాయసాధన సభ'లో ఆయన పాల్గొని ప్రసంగించారు. "విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం షర్మిల నడుం బిగించారు. ఉక్కు సంకల్పంతో సభ పెట్టారు. వైఎస్‌ఆర్ సంకల్పాన్ని నిలబెట్టే వారే ఆయన వారసులవుతారు. ఏపీ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారు. ప్రశ్నించే నాయకుడు లేకే ప్రధాని మోడీ ఏపీని పట్టించుకోవడం లేదు. ఢిల్లీని డిమాండ్ చేసి.. కావాల్సింది సాధించుకునే నాయకత్వం ఇప్పుడు లేదు.



అందుకే పదేండ్లయినా ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేదు.. పోలవరం పూర్తి కాలేదు.

ప్రశ్నించే గొంతుకలు కావాలి.. అని అన్నారు.

బీజేపీ అంటే.. బాబు, జగన్, పవన్. ఇదే మోడీ బలగం. ఎవరు గెలిచినా ఆయనకు మద్దతిచ్చే వారే. ఈ ప్రాంత సమస్యలపై నిటారుగా కొట్లాడే నాయకులు కావాలి. ఏపీ ప్రజలకు కావాల్సింది పాలకులు కాదు.. ప్రశ్నించే గొంతుకలు.

తెలుగువారి హక్కులు కాపాడుకోనేందుకు అంతా ఏకమవుదాం. ఏపీ ప్రజలు కష్టాల్లో ఉన్నారని షర్మిల ఇక్కడకు వచ్చారు. ఎవరో వచ్చి విశాఖ ఉక్కును అమ్ముతామంటే ఊరుకోమని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏపీలో పోరాటం ఎంత కష్టమో ఆమెకు తెలుసు. అయినా.. ఏపీ ప్రజల తరఫున నిలబడే నాయకురాలు షర్మిల. 25 మంది ఎమ్మెల్యేలు, 5 ఎంపీ స్థానాల్లో గెలిపించండి.. చట్ట సభల్లో మీ కోసం పోరాటం చేస్తారు.ఇక్కడ కాంగ్రెస్ లేదని కొందరు అనుకుంటున్నారు.. కానీ, ఈ సభను చూశాక షర్మిలమ్మ ముఖ్యమంత్రి కావడం ఖాయమనిపిస్తోంది. షర్మిల నాయకత్వాన్ని బలపరచండి.. అండగా నేనుంటా. ఆంధ్రప్రదేశ్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.



జనాభా పెరుగుదల, పరిశ్రమల కారణంగా నీటి అవసరం పెరిగింది. దేశంలోని నదులు కాలుష్యం బారిన పడటం వలన నీటి కొరత ఏర్పడుతోంది. వర్షపు నీరును భూమి ఇముడ్చుకొనే శక్తిని కోల్పోతున్నది. ఆ నీటిని నిలువ ఉంచే ఏర్పాట్లనూ మనం చేయలేకపోతున్నాము. కారణంగా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. ఎన్ని బోర్లు వేసినా నీటి లభ్యత కరువై అనేకమంది రైతులు నష్టాలపాలు, కన్నీళ్లపాలు అవుతున్నారు. పట్టణీకరణ నేటి మానవాళికి ప్రమాదంగా మారిందని, అధికోత్పత్తి పేర ప్రకృతి విధ్వంసమూ పెరిగిందని పర్యావరణవేత్తలు, మేధావులు విశ్లేషిస్తున్నారు.

నీరు

సంపాదకీయం

'ఇంకిన అడుగంటిన / చెలిమల దుఃఖాలు
తడిలేని పొడిపొడి / తనువుల తత్వాలు
నీటి యుద్ధాలు, కన్నీటి సంద్రాలు' అంటూ నీరు గురించిన వేదనను వినిపించాడు కవి. మనిషి నీటి జీవి. కన్నీటి జీవి కూడా. మనిషే కాదు, ఈ భూమిపైనున్న జీవులన్నీ నీటిపై ఆధారపడేవే. నీరే లేకపోతే ఈ నేలపై పచ్చదనమే లేదు. జీవిరూపమే లేదు. నీరే మన ఆధారం. కన్నీళ్లు, మానవీయ మనోధారం. ఈ రెండింటికీ కరువొచ్చింది నేడు. జీవనాధారమైన నీటి కోసం మనిషి నిరంతరం సంఘర్షిస్తూనే ఉన్నాడు. నీటి కోసం యుద్ధాలనూ చేస్తున్నాడు. అంతేకాదు యుద్ధాలకు నీటినీ ఉపయోగిస్తున్నాడు. నీటి బాధలు ఎప్పటి నుండో మనను వెంటాడుతూనే ఉన్నాయి. వేసవి కాలమొచ్చిందంటే అది మరింత పెరుగుతుంది. దాహం, దాహం అంటూ ఊళ్లకు ఊళ్లు నీటికోసం పోరాటం చేస్తుంటాయి. మిషన్ భగీరథలు, ఇంటింటికీ మంచినీళ్ల కుళాయిలు అంటూ ఎన్ని పథకాలు అమలుచేస్తున్నా నీటి కొరత మాత్రం తీరటంలేదు. వాస్తవానికి ఈ భూమిలో నీటి జల ఇగిరిపోవటం అసలు సమస్యగా వున్నది. నదుల సజీవత, స్వచ్ఛత కోల్పోవడమూ ప్రధాన సమస్య.


ప్రజల వేసవి తాగునీటి సమస్యను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించటము, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మాత్రమే చేయగలుగుతాము. భూగర్భ జలాలను రక్షించుకోవటం, వాననీటి సంరక్షణ కోసం సరైన వ్యవస్థను నెలకొల్పటం చాలా ముఖ్యమైన విషయాలు. అందుకే ఇటీవల మన హైకోర్టు ప్రభుత్వాన్ని నీటి సంరక్షణ విషయమై హెచ్చరించింది కూడా. వాన నీటి సంరక్షక వ్యవస్థలపట్ల నిర్లక్ష్యంవహిస్తే, బెంగళూరులో నెలకొన్నటువంటి తాగునీటి ఎద్దడి పరిస్థితులు హైద్రాబాద్‌లోనూ నెలకొనే ప్రమాదం ఉందని కోర్టు చెప్పింది. నిబంధనల ప్రకారం ఇంకుడు గుంటలులేని నిర్మాణాలను గుర్తించాలనీ, తెలంగాణ జల, భూ, వృక్ష చట్టం అమలుచేయాలని కూడా ఆదేశించింది. ప్రకృతిని విధ్వంసమొనర్చడమే జరుగుతోంది తప్ప, రక్షించుకోవాలనే ధ్యాసే కరువైంది. వ్యాపార లాభాల కోసం కొండలను, గుట్టలను అన్నింటినీ తవ్వేసి సొమ్ము చేసుకుంటున్నారు. చెరువులను, వాగులను, తమ వ్యాపార లాభాల కోసం రియలెస్టేట్ భూమిగా మార్చేస్తున్నారు. అమ్మేస్తున్నారు. అక్రమమైనింగ్‌లు, క్వారీల తవ్వకాలు, చెట్ల నరికివేత, అడవుల విధ్వంసం యథేచ్ఛగా సాగుతుంటే, ఇంకెక్కడి జలసంపద! భూగర్భ జలాలన్నీ అడుగంటిపోతున్నాయి.

ప్రకృతి సిద్ధంగా దొరికే నీటిని సంరక్షించుకోవటం, నీటి వాడకంలో వృథాను అరికట్టటం, ఈ రెండూ ముఖ్యమైన అంశాలు. పెద్ద పెద్ద నగరాల్లో, పట్టణాల్లో నివసించే ప్రజలు నీటి ప్రాముఖ్యతను గుర్తించరు. నీటిని వృథా చేసేముందు ఆలోచించరు కూడా. ఇండ్లలో కూడా కుళాయి తెరిచి వృథా చేస్తారు. అదే సందర్భంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు నీటి కోసం కిలో మీటర్ల దూరం నడచి వెళుతుంటారు. ఎండాకాలంలో అయితే పిల్లలు పాఠశాలలకు వెళ్లరు. బదులుగా బావులు, వాగుల వద్ద నీటిని తెచ్చేందుకు వెళుతుంటారు. ఇది మనుగడ ప్రశ్న. దేశంలో మంచినీళ్లు దొరకక ఎన్నో అనారోగ్యాలకు ప్రజలు గురవుతున్నారు. నీటిని మనం ఉత్పత్తి చేయలేము. కానీ వృథా చేస్తాము. ఇదొక చైతన్యలేమి సమస్య. ప్రతిరోజూ ఒక కుళాయి నుండి ఒక చుక్క నీటిని నిరంతరం వదిలితే, మొత్తం సంవత్సరంలో లక్ష లీటర్ల నీరు వృథా అవుతుంది. ఒక జత జీన్స్ తయారీకి 11000 లీటర్ల నీరు ఉపయోగిస్తారు. ఇక పరిశ్రమల్లో ఒక కారు తయారుకు దాదాపు 39090 గ్యాలన్ల నీరు అవసరమవుతోంది. భూమిలో 70శాతం నీటితో కప్పబడి వున్నప్పటికీ, అది గ్రహం బరువులో 0.025 శాతమే. నీటిని కలిగున్నందుననే భూమిని 'బ్లూ ప్లానెట్' అంటారు. భూమి మొత్తం నీటిలో 2.5శాతం మాత్రమే మంచి నీటిని కలిగియుంది. అయితే మనం దానిలో ఒక శాతం మాత్రమే ఉపయోగించగలము.

జనాభా పెరుగుదల, పరిశ్రమల కారణంగా నీటి అవసరం పెరిగింది. దేశంలోని నదులు కాలుష్యం బారిన పడటం వలన నీటి కొరత ఏర్పడుతోంది. వర్షపు నీరును భూమి ఇముడ్చుకొనే శక్తిని కోల్పోతున్నది. ఆ నీటిని నిలువ ఉంచే ఏర్పాట్లనూ మనం చేయలేకపోతున్నాము. కారణంగా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. ఎన్ని బోర్లు వేసినా నీటి లభ్యత కరువై అనేకమంది రైతులు నష్టాలపాలు, కన్నీళ్లపాలు అవుతున్నారు. పట్టణీకరణ నేటి మానవాళికి ప్రమాదంగా మారిందని, అధికోత్పత్తి పేర ప్రకృతి విధ్వంసమూ పెరిగిందని పర్యావరణవేత్తలు, మేధావులు విశ్లేషిస్తున్నారు. మానవ తప్పిదాలే ప్రకృతి వైపరిత్యాల రూపంలో మనుగడను ప్రమాదంలో పడేస్తున్నాయని అంటున్నారు. తాత్కాలిక ప్రయోజనాలనే కాకుండా, రేపటితరం కోసం, శాశ్వత ప్రయోజనాల కోసం ప్రకృతి సిద్ధ వనరులను కాపాడుకోవలసి ఉంది. అందులో నీరు అత్యంత ముఖ్యమైనది. మన దాహాలు తీరాలి, నీటి జల ఊరాలి! నీటి సంరక్షణకు ప్రభుత పూనుకోవాలి!

ఎన్నికలకు సన్నద్ధం - వ్యవస్థపై సందేహం

ఎన్నికల నోటిఫికేషన్ వేళ వాటిని నిర్వహించవలసిన ఎన్నికల సంఘమే అనుమానాస్పద స్థితిలో చిక్కుకోవడం భారతదేశంలో ఒక విపరీతం. ఎన్నికల అక్రమాలు, అవతకతవకలు ఒత్తిళ్లు కొత్త కాకపోయినా అసలు ఆ రాజ్యాంగ వ్యవస్థను కాపాడుకోవడమే పెద్దసవాలుగా మారిందంటే మోడీ హయాంలో పరిస్థితి ఎలా తలకిందులైందీ తెలుసుకోవచ్చు.ఈ క్రమంలో సుప్రీంకోర్టు ధర్మాసనం సూచనలు కూడా పెడచెవిన పెట్టడం, ఎన్నికలను ప్రభావితం చేసే నిగూఢ విరాళాల సమస్య ఈ సమయంలోనే ముందుకు రావడం, సాక్షాత్తూ ఒక మాజీ రాష్ట్రపతి ఆధ్వర్యంలో ఎన్నికల మౌలిక సూత్రాలను ఇష్టానుసారం మార్చేసేందుకు రాజ్యాంగేతర తరహాలో సిఫార్సులను ప్రస్తుత రాష్ట్రపతి స్వీకరించడం, ఇందులో ప్రతిదీ ఊహకందని స్థాయిలో జరుగుతున్నది. విడివిడిగా కనిపించే ఈ పరిణామాల మధ్య అగుపించని ఒక అదృశ్య సంబంధం వుంది. ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించి ఎలాటి నిర్దిష్ట నిబంధనలు లేవని సుప్రీంకోర్టు చాలాసార్లు అసంతృప్తి వెలిబుచ్చింది.కానీ మోడీ హయాంలో మిగిలిన రంగాలలో వలెనే ఇక్కడా ఏకపక్ష ధోరణి ముదిరిపోయింది. సిబిఐ, ఇడి, సివిసి వంటి పదవుల నియామకంలో ఆశ్రితులను నియమించి ప్రతిపక్షాలపై ప్రయోగించే ధోరణి పరాకాష్టకు చేరింది.ఎన్నికల సంఘం విషయంలో ఏకపక్ష నియామకాలు జరగకుండా ఒక నియామక ప్రక్రియ నిర్దేశించాలని కోరుతూ ఎడిఆర్(అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్) తరపున 2022లో ఒక పిటిషన్ దాఖలైంది. దీన్ని త్రిసభ్య రాజ్యాంగ ధర్మాసనం విచారిస్తుండగానే సిఇసి అరుణ్‌పాండే పదవీ విరమణ వచ్చింది. ఆ సమయంలోనే అరుణ్‌గోయెల్ అనే కార్యదర్శి తన పదవినుంచి స్వచ్ఛంద పదవీ విరమణ చేయడం, 24 గంటల్లోనే సిఇసిగా నియమించడం జరిగిపోయాయి.



తెలకపల్లి రవి

ఎందుకింత హడావుడి?

సుప్రీంకోర్టు ఒకవైపున విచారిస్తుండగానే ఇంత హడావుడి దేనికని తీవ్ర విమర్శలు వచ్చాయి. సిఇసి పదవీకాలం ఆరేళ్లు. లేదా 65ఏళ్లు నిండడం. ఇందులో ఏ కొలబద్దతో చూసినా గోయెల్ ఎంపికయ్యే అవకాశముండదు.తమముందుకు వచ్చిన నాలుగు పేర్లలోనూ గోయెల్ చిన్నవారు గనక తనను నియమించినట్టు అడ్వకేట్ జనరల్ సమర్థించుకున్నారు. ఈ నియామకాన్ని సవాలు చేస్తూ పిటిషన్ దాఖలైనప్పుడు కేంద్రం అధికారాన్ని ప్రశ్నించలేమని కోర్టు చెప్పింది. అయితే ఎడిఆర్ కేసులో దీనిపై సమగ్ర తీర్పు వస్తుందని కూడా సూచించింది.తీరా ఆ కేసు విచారణకు వచ్చినపుడు ఎజి ఆర్ వెంకట్రామన్ ప్రభుత్వ నిర్ణయాన్ని ఏకపక్షంగా సమర్థించారు. రాజ్యాంగం సిఇసి నియామకంపై ఎలాంటి నిర్దేశకాలు చేయలేదని వాదించారు.ఏమీ చెప్పనప్పుడు మరింత జాగ్రత్తగా వుండాలని ,దీనిపై ఏవైనా మార్గదర్శకాలు ఇస్తామని సుప్రీం కోర్టు చెప్పగా అలా జోక్యం చేసుకోవాలని న్యాయవ్యవస్థకు అధికారం ఇవ్వలేదని కూడా ఆయన అభ్యంతరం చెప్పారు.. జస్టిస్ జోసఫ్ అధ్యక్షతన గల ధర్మాసనం దీనిపై తీర్పునిస్తూ సిఇసి నియామకంలో అనుసరించాల్సిన సూత్రాలపై పార్లమెంటు చట్టం చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఇచ్చిన తీర్పులో న్యాయమూర్తి రాజ్యాంగం సిఇసికి ఎంత ప్రత్యేక స్థానం ఇచ్చిందో అంబేద్కర్ మాటల్లోనే ప్రస్తావించారు. ప్రజాస్వామ్యం అంటేనే ఎన్నికలు సక్రమంగా జరగడమనీ, దానికి ఎన్నికల సంఘం కీలకమని అంబేద్కర్ అప్పట్లో పేర్కొన్నారు. కాగ్ వంటివారితో పోలిస్తే ఎన్నికల సంఘం అత్యంత ముఖ్యం గనకే అందుకు ప్రత్యేక నియామక పద్ధతిని రాజ్యాంగం చెప్పిందనీ, ఇందుకు స్వతంత్రత అనేది కొలబద్ద అని స్పష్టం చేశారు. సిఇసి కార్యనిర్వాహక వర్గానికి లోబడి వుండకూడదనేది కీలకసూత్రం. పార్లమెంటు చట్టం చేసేలోగా కూడా స్వతంత్రత కాపాడేందుకు గాను ప్రధాని ప్రతిపక్ష నాయకుడు, భారత ప్రధాన న్యాయమూర్తిలతో కూడిన కమిటీ రాష్ట్రపతికి సూచలను చేయాలని నిర్దేశించారు.

తీర్పు స్ఫూర్తికి తూట్లు

ఏ తీర్పులోనైనా రెండు భాగాలుంటాయి. ఒకటి ఒబిటర్ డిక్టా, రెండు రేషియో డిసిడెండి. మొదటిది ఆదేశపూర్వకం. తప్పక అమలు చేయాలి. రెండోది ఆ తీర్పునకు మూలమైన స్ఫూర్తి వివరణ. ఈ తీర్పులో కేంద్రం చట్టం చేయాలన్నది ఆదేశమైతే సిఇసి స్వతంత్రత కాపాడాలనేది స్ఫూర్తి.సాక్షాత్తూ ప్రధాన న్యాయమూర్తిని



భాగస్వామిగా చేయడం ద్వారా సుప్రీంకోర్టు తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించింది.అయినా మోడీ సర్కారు పొంతనలేని వాదనలతో కొత్త బిల్లు తీసుకొచ్చింది.చీఫ్ ఎలక్షన్ కమిషనర్,ఇతర ఎన్నికల కమిషనర్ల(నియామక షరతులు, సర్వీసు పదవీ నిబంధనలు) బిల్లు2023 పేరిట వచ్చిన ఈ బిల్లును రాజ్యసభ డిసెంబర్ 12న ఆమోదించింది. ప్రధానమంత్రి అధ్యక్షులుగా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, ప్రధాని నియమించే మరో కేంద్రమంత్రి సభ్యులుగా కమిటీ ఈ ఎంపిక కోసం రాష్ట్రపతికి పేరు సిఫార్సు చేస్తుంది.ఇప్పటికే కార్యదర్శులుగా పనిచేసి పదవీ విరమణ చేసిన వారే ఈ పదవికి అర్హులుగా వుంటారు. అంటే నియమించే కమిటీలో ప్రధాని మాట అమలవుతుంది. నియామకానికి అర్హులైన వారు కూడా ఆ ప్రభుత్వంలో పనిచేసిన వారే అయివుండాలి. ప్రధాన న్యాయమూర్తిని భాగస్వామిగా ఉంచాలని కోర్టు సూచనగా చెబితే దాని బదులు ప్రధాని నియమించే కేంద్ర మంత్రికి సభ్యత్వం కల్పించింది. ప్రతిపక్ష నాయకుడికి నామకా స్థానం కల్పించినా మెజారిటీ వారికే వుంటుందనేది స్పష్టం. ప్రధాన కమిషనరుగా నియమించబడేవారికి సుప్రీంకోర్టు జడ్జిలతో సమానంగా జీతభత్యాలు వుండాలని తీర్పులో చెబితే ప్రభుత్వం మొదట కార్యదర్శి స్థాయి వేతనం మాత్రమే ప్రతిపాదించింది.ప్రతిపక్షాల విమర్శల తర్వాతనే దాన్ని ఆ స్థాయికి చేరుస్తూ సవరణ తెచ్చారు. కమిషన్ సభ్యులకు విధి నిర్వహణలో తీసు కున్న నిర్ణయాలకు గాను కేసులు పెట్టే అవకాశం తొలగింపు అధికారం లేకుండా చేయాలన్న సూచనను కూడా ఆమోదించలేదు. ఒక్క సిఇసికి మాత్రమే సుప్రీంకోర్టు జడ్జిల తరహాలో కేసుల నుంచి రక్షణ కల్పించబడింది. కోర్టుల జోక్యంకన్నా రాజకీయ జోక్యమే ఎన్నికల సంఘానికి సవాలు గనక ఆ ఒత్తిడి ఆలాగేవుంటుందన్న మాట. ఈ విధంగా సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉల్లంఘించి ఎన్నికల సంఘం బిల్లు తెచ్చారని ఎంపీలు విమర్శించగా రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధంకర్ ఆగ్రహించారు. సభలో మనం స్వతంత్రంగా నిర్ణయాలు చేయాలి గాని ఎవరి పెత్తనం మనపై వుండరాదని సూక్తులు చెప్పారు. వాస్తవంగా జరిగింది వేరు.

అయితే ఈలోగా ఏరికోరి నియమించుకున్న కమిషనర్ అరుణ్‌గోయెల్ మార్చి 9న రాజీనామా చేయడంతో కథ కొత్త మలుపు తిరిగింది.ఎన్నికల ఏర్పాట్లు తారాస్థాయికి చేరుతున్న సమయంలో ఆయన సిఇసి రాజీవ్ కుమార్ నుంచి విడగొట్టుకున్నారు. ఆయన రాజీనామా చేయడం, ఆమోదించినట్టు రాష్ట్రపతి గెజిట్ విడుదల చేయడం ఆగమేఘాల మీద జరిగిపోయింది. గతంలో అంటే 2020 ఆగస్టులో అవోక్ లావసా అనే ఎన్నికల కమిషనర్ కూడా రాజీనామా చేశారు.2019 ఎన్నికలలో మోడీ అమిత్‌షాలు ఎన్నికల ప్రచార నిబంధనలను ఉల్లంఘించినందుకు నిరసనగా ఆయన రాజీనామా చేశారు. (తర్వాత ఆయనపై ఐటి తదితర దాడులు జరిగాయి.కొంతకాలానికి ఆయన ప్రభుత్వ అండదండలుండే ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఉపాధ్యక్షుడుగా నియమితుడైనాడు.) మోడీ హయాంలో ఈ విధంగా ఇద్దరు ఎన్నికల కమిషనర్లు రాజీనామా చేయడం అసాధారణమే. ఇందుకు కారణాలు మాత్రం పూర్తిగా రహస్యంగా వుండిపోయాయి..

ప్రతిపక్షనేత చెప్పిన సత్యాలు

ఎన్నికల నోటిఫికేషన్ విడుదల ముందు ఇద్దరు కొత్త కమిషనర్లను నియమించిన తీరు కూడా చాలా అభ్యంతరకంగా వుంది.14వ తేదీన ఈ నియామకానికి నిర్ణయించడానికి గాను ప్రధాని, హోంమంత్రి అమిత్‌షా, ప్రతిపక్ష నాయకుడు అధీర్ రంజన్ చౌదరి సమావేశమైనారు. మాజీ ఐఎఎస్ అధికారులైన సుఖ్‌బీర్ సింగ్ సంధు, జ్ఞానేశ్ కుమార్‌లు నియమితులైనట్టు అధీర్ వెల్లడించారు. దీన్ని వెంటనే అధికారికంగా ధృవీకరించలేదు, వాస్తవానికి ఈ నియమాకం దౌర్జన్య తరహా రిగ్గింగ్ పద్ధతిలో జరిగిందని ఆయన విమర్శించారు.తనకు 212 మంది అధికారుల జాబితాను సమావేశానికి ముందురోజు రాత్రి ఇస్తే ఎలా పరిశీలించగలనని ఆయన ప్రశ్నించారు. ఇక సమావేశానికి పది నిముషాల ముందు ఇందులో పదిమంది పేర్లతో మరో చిన్న జాబితా ఇచ్చి ఎంపిక చేయమని కోరారనీ, ఇందులో మళ్లీ ఆరు పేర్లు ప్రతిపాదించి, మెజారిటీ నిర్ణయంగా పై ఇద్దరినీ ఎంపిక చేశారని వెల్లడించారు.(ప్రభుత్వంముందే నిర్ణయించుకున్న పేర్లనే అక్కడ ఆమోదించినట్టు ప్రహసనం నడిపించారని ఆయన స్పష్టం చేశారు.ఎన్నికల కమిషనర్ల స్థానాలు ఖాళీగా వుండరాదనే ఉద్దేశంతోనే తాను సమావేశానికి హాజరయ్యానని వివరించారు.కనుక అందరూ భయపడినట్టే ఇది పూర్తిగా మోడీ కనుసన్నలలో జరిగిన వ్యవహారం తప్ప ఎంపిక ఏమీ లేదన్నమాట. మరి ఇలాంటి కమిషన్ కీలకమైన ఎన్నికల నిర్వహణ ఏ విధంగా చేస్తుందో చెప్పనవసరం లేదు.

ఇప్పటికే ఓటరు వేసిన ఓటు నిర్దేశించిన అభ్యర్థికే పడుతుంతో లేదో పరిశీలించేందుకు ఉద్దేశించిన వివి పాట్ వివాదం అలాగే వుంది.అసలు ఇవిఎంల పనితీరుపైనే బోలెడు ప్రశ్నలున్నాయి. ఇటీవలనే ఎన్నికల బాండ్లను రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు స్ఫూర్తి అమలు కావలసే వుంది. ఈ బాండ్ల అమ్మకాలు పంపిణీ వివరాలు ఎన్నికల సంఘానికి అందించాలని సంబంధిత స్టేట్‌బ్యాంకును అడిగితే మరింత సమయం కావాలని కోరి అక్షింతలు వేయించుకుంది. అయితే మీరు స్థూలంగా అమ్మిన బాండ్ల వివరాలు ఇస్తేచాలు ఎవరు తీసుకుని ఏ పార్టీకి ఇచ్చారో వెల్లడించనవసరం లేదని సుప్రీం కోర్టుఇచ్చిన వెసులు బాటుతో ఊపిరి పీల్చుకుని జాబితా సమర్పించింది. సుప్రీం అక్షింతలు వేశాక అనివార్యంగా స్టేట్ బ్యాంకు ఇసికి అందజేసిన వివరాలు అరకొరగా వుండటంతో మళ్లీ ఆగ్రహం వెలిబుచ్చాల్సి వచ్చింది. అందిన మేరకు చూసినా బీజేపీ కార్పోరేట్ ప్రాపకం తెలిసిపోయింది. మొత్తం రూ.12వేల కోట్ల పైన బాండ్లు కార్పోరేట్ సంస్థలు కొంటే అందులో ఆరువేల కోట్లపైన బీజేపీకే చేరాయి.కాంగ్రెస్1400 కోట్లు, కమ్యూనిస్టు వ్యతిరేక తృణమూల్ తర్వాత స్థానంలో 1200 కోట్ల వరకూ పొందాయి. అయితే అవినీతిపై పోరాటం అంటూ చిందులు తొక్కే అమిత్ షా 303 మంది ఎంపీలున్న మాపార్టీకి ఈ మాత్రం విరాళం వస్తే ఏం తప్పు?అని ఎదురు దాడి మొదలెట్టారు. ఏమైనా జాతీయ ప్రాంతీయ పాలక పార్టీలన్నీ ఈ ప్రభావంలో వున్నాయి. సీపీఐ(ఎం) పేరే అందులో కనిపించదు.ఇంత ప్రభావం చూపే ధనపుసంచులు, ఇంత తప్పు పద్ధతిలో కమిషనర్ల నియామకం మధ్య విశ్వసనీయత ఏమయ్యేట్టు? ఆగమేఘాల మధ్య నియమితులైన ఇద్దరితో కలసి ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ బృహత్ ఎన్నికల కార్యక్రమం ప్రకటించారు. ఏప్రిల్ 19న మొదలై జూన్ 1న ముగిసే ఈ కీలక సమరం ఫలితాలు జూన్ 4న తెలుస్తాయి. మే 13న జరిగే ఏపీ ఎన్నికల ఫలితాల కోసం మరింత ఉత్కంఠగా ఎదురు చూడాల్సిందే. కాకుంటే ఈ వివాదాస్పద వాతావరణం దాన్ని మరింత పెంచడం తథ్యం. ■

> **ఇటీవలనే ఎన్నికల బాండ్లను రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు స్ఫూర్తి అమలు కావలసే వుంది. ఈ బాండ్ల అమ్మకాలు పంపిణీ వివరాలు ఎన్నికల సంఘానికి అందించాలని సంబంధిత స్టేట్‌బ్యాంకును అడిగితే మరింత సమయం కావాలని కోరి అక్షింతలు వేయించుకుంది. అయితే మీరు స్థూలంగా అమ్మిన బాండ్ల వివరాలు ఇస్తేచాలు ఎవరు తీసుకుని ఏ పార్టీకి ఇచ్చారో వెల్లడించనవసరం లేదని సుప్రీం కోర్టుఇచ్చిన వెసులు బాటుతో పూపిరి పీల్చుకుని జాబితా సమర్పించింది. సుప్రీం అక్షింతలు వేశాక అనివార్యంగా స్టేట్ బ్యాంకు ఇసికి అందజేసిన వివరాలు అరకొరగా వుండటంతో మళ్లీ ఆగ్రహం వెలిబుచ్చాల్సి వచ్చింది. అందిన మేరకు చూసినా బీజేపీ కార్పోరేట్ ప్రాపకం తెలిసిపోయింది. మొత్తం రూ.12వేల కోట్ల పైన బాండ్లు కార్పోరేట్ సంస్థలు కొంటే అందులో ఆరువేల కోట్లపైన బీజేపీకే చేరాయి.**

రాజకీయాలతో సంబంధంలేనిదేమీ ఉండదు..

సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం), దాని భాగస్వామ్య సంఘాలు, ఎనిమిది పర్యాయాలు లోక్‌సభ సభ్యునిగా ఎన్నికైన హన్నన్ మొల్లాను, ఏడాదికిపైగా నడిచిన రైతుఉద్యమంలో కీలక వ్యక్తిగా గుర్తించాయి. భారతదేశంలోనే అతిపెద్ద రైతు సంఘమైన ఆలిండియా కిసాన్ సభకు ఆయన ఆఫీస్‌బేరర్. ఏడాదికాలం పాటు కొనసాగిన నిరసనల్లో 700 పైగా రైతులు తమ ప్రాణాలు కోల్పోయారు. మూడు వివాదాస్పద రైతుచట్టాల్ని రద్దు చేయడంలో ఎస్‌కేఎం విజయం సాధించింది. కనీస మద్దతు ధరను చట్టబద్ధం చేసే మార్గాల్ని చర్చించేందుకు, హామీ ఇచ్చే విధంగా సేకరణ హామీకి ఉద్దేశించబడిన కమిటీని కూడా ప్రభుత్వంతో ఏర్పాటు చేయించింది.
'ఫ్రంట్ లైన్' ప్రతినిధి టీ.కే.రాజ్యలక్ష్మికిచ్చిన ఇంటర్వ్యూలో ఆ ఉద్యమంపై అనేక అంశాలు వివరించారు. విషయ ప్రాధాన్యత రీత్యా దాన్ని పాఠకులకు అందిస్తున్నాం -సంపాదకుడు.

ఫ్రంట్ లైన్: ప్రస్తుత రైతు ఆందోళన దశను మీరెలా చూస్తారు?

హన్నన్ మొల్లా: స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయడానికి ప్రభుత్వం తిరస్కరించినపుడు, దేశ వ్యాప్తంగా ఉన్న 500 రైతు సంఘాలు అక్టోబర్ 2020లో సమస్య ఆధారిత ఉద్యమం ప్రారంభించాయి. మూడు వ్యవసాయ చట్టాల రద్దు తక్షణ సమస్య. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులపై ఆధారపడి కనీసమద్దతు ధరకు చట్టబద్ధ మైన హామీ పొందడమనేది మరో ముఖ్యమైన డిమాండ్. పెట్టుబడి ఖర్చులు బాగా పెరిగిపోతున్నాయి. పెట్టు బడి ఖర్చుల అదుపుకు హామీ ఇవ్వాల్సింది ప్రభు త్వమే. వ్యవసాయం ఇతర పరిశ్రమల లాంటిది కాదు. ఇతర ఉత్పత్తులకు గరిష్టంగా రిటైల్ ధర ఉంటుంది. అంతకుమించి ఎవరూ చెల్లింపులు చెయ్యకూడదు. మేం కేవలం కనీస మద్దతు ధర, సేకరణ హామీ కోసం మాత్రమే అడుగుతున్నాం. ఈ ఏడాది మేం ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్‌ను నిర్వహిం చాలని పిలుపునిచ్చాం, కానీ కొన్ని రైతు గ్రూప్‌లు ముందు కెళ్ళి ఫిబ్రవరి 13న ఢిల్లీ చలోకు పిలుపు నిచ్చాయి.

కనీస మద్దతు ధర కోసం ఒక చట్టబద్ధమైన చట్రం ఏర్పాటు చేయాలనేది మా మొదటి డిమాండ్. ఇది 20 ఏండ్లుగా మేం చేస్తున్న డిమాండ్. భారతీయ జనతా పార్టీ అనేక సందర్భాల్లో, తన ఎన్నికల ప్రణాళికలో సైతం తాను స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తానని చెప్పింది. చట్టాల్ని ఉపసంహరించుకునే తన ఉద్దేశ్యాన్ని ప్రభుత్వం ప్రకటించినప్పుడు మేము తిరిగి ధర్నాకు వెళ్ళాం. పదకొండు



హన్నన్ మొల్ల

రోజుల తర్వాత ప్రభుత్వం మమ్ముల్ని ఒక సమావేశానికి పిలిచింది, అక్కడ ఇతర డిమాండ్లను చర్చించారు. ఏడవ డిమాండ్ - లఖీంపూర్ ఖేరీలో నలుగురు రైతుల మరణంలో పాత్రను పోషించిన



హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా తేనీ ని బర్తరఫ్ చెయ్యాలి.

వ్యవసాయ శాఖామంత్రితో రాతపూర్వకంగా చేసుకున్న ఒప్పందంలో ఆరు డిమాండ్లు భాగంగా ఉన్నాయి. మూడేండ్లు గడిచిపోయాయి కానీ ప్రభుత్వం మాతో చేసుకున్న ఒప్పందం అమలు ప్రక్రియలో ఒక అంగుళం కూడా ముందుకు వెళ్ళలేదు. గతేడాది మార్చి నెలలో రామ్ లీలా మైదానంలో నిర్వహించిన ఒక పెద్ద ప్రదర్శనలో ఈ ఒప్పందం గురించి ప్రభుత్వానికి గుర్తుచేశాం. గవర్నర్ల కార్యాలయాల ముందు 72 గంటల ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిం చాం. జనవరి 26,2023 నాడు దేశ వ్యాప్త ంగా ట్రాక్టర్ల ప్రదర్శనను నిర్వహించాం. ఫిబ్ర వరి 16,2024న మా చివరి కార్యాచరణ గ్రా మీణ బంద్‌ను, ఫిబ్రవరి 26న ట్రాక్టర్ల ప్రదర్శనను నిర్వహించాం, ఈ రెండు కార్యక్ర మాలు కూడా చాలా శాంతియుతంగా జరిగా యి.

కేంద్ర కార్మిక సంఘాలు ఫిబ్రవరి 16 పిలుపుకు మద్దతు పలికాయి. మేమెలాంటి కొత్త డిమాండ్లను అదనంగా చేర్చలేదు. బంతి ఇప్పటికీ కూడా ప్రభుత్వ కోర్టులోనే ఉంది. మా నిరసన విధానం ఎప్పుడూ క్రమశిక్షణతో, ప్రజాస్వామికంగా, శాంతియుతంగానే జరుగుతుంది. మాకు ఒక జాతీయ కమిటీ ఉంది, ప్రతీ మూణ్ణెళ్ళకోసారి ఒక జనరల్ బాడీ సమావేశం జరుగుతుంది. ఎస్‌కేఎం ఒక సజీవమైన ఉద్యమం. అందువల్లనే మేం ప్రజల నుంచి విశాలమైన మద్దతును పొందుతున్నాం.

విభజించు, పాలించు అనే ప్రభుత్వ ఆటతో రైతు ఉద్యమం చీలిపోయిందని మీరు భావిస్తున్నారా?

ఏడాదిపాటు నడిచిన మా నిరసన కార్యక్రమాల తరువాత ఎస్‌కేఎం నుండి ఇద్దరు నాయకులు వెళ్లిపోయారు. వారిలో ఒకరికి ఆర్ఎస్ఎస్‌తో చాలా సన్నిహితమైన సంబంధాలున్నాయి. మాకేమీ అభ్యంతరం లేదు. ఆశ్చర్యకరమైన విషయమేమంటే, ఈ ఇద్దరు నాయకుల ప్రాతినిధ్యంలో ఏర్పడిన కొన్ని విభాగాల గ్రూపులతో సంప్రదింపులు జరపడానికి ప్రభుత్వం సిద్ధపడి, ఎస్‌కేఎం ప్రాతినిధ్యంలో ఉన్న పెద్ద అఖిల భారత కమిటీని అడ్డుకుంది. అఖిల భారత రైతు మరియు కిసాన్ సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 40 మంది మాలో ఉన్నారు. మొత్తంగా 2020-21లో మేం పదకొండుదఫాలుగా ప్రభుత్వం తో చర్చలు జరిపాం. ఆ తర్వాత మూడేండ్ల పాటు మమ్ముల్ని చర్చలకు పిలువలేదు కానీ విడిపోయిన గ్రూపులతో చర్చలు జరిపేందుకు ప్రభుత్వం ముగ్గురు మంత్రుల్ని చండీఘర్ పంపింది. ప్రభుత్వ పన్నాగంలో చిక్కుకోవద్దని మేము ఆ సంఘాల వారిని హెచ్చరిం చాం. అందుకే, ప్రభుత్వ నిబంధనల్ని అంగీకరించిన తర్వాత వెంటనే ఇవ్వజూపిన (ఆఫర్) దానిని వెంటనే తిరస్కరించారు. ప్రాథమిక సమస్యల్ని పరిష్కరించ లేదు. మీడియా కూడా మా శాంతియుతమైన నిరసన విధానాల్ని పట్టించుకోలేదు.

ప్రస్తుత దశకు నాయకత్వం వహిస్తున్న వారు కూడా తమను తాము ఎస్ కేఎంగానే పిలుచుకుంటున్నారు కానీ "రాజకీయేతర" అనే పదాన్ని అదనంగా జోడిస్తున్నారు.

"రాజకీయేతర"గా పిలువబడేది ఏదీ లేదు. అది ప్రజల్ని మోసం చేస్తుంది.ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించే ఒక రాజకీయ అస్తిత్వంతో మేం రాజకీయ రహితంగా ఎలా పోరాడగలం? మా డిమాండ్లే, మా రాజకీయం. కానీ "పార్టీ" రాజకీయం కాదు. ఎస్ కేఎం ఓ రాజకీయ సంస్థ కాదు. ఔను, మేం అప్పటికే అఖిల భారత గ్రామీణ బంద్‌ను నిర్వహించాలని సమిష్టిగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకున్నాం కాబట్టి మేము "ఢిల్లీ చలో" పిలుపుకు దూరంగా ఉన్నాం, ఇది వాస్తవం.

కానీ ఎలాంటి వారైనా నిరసన వ్యక్తం చేసే హక్కును కలిగి ఉండడాన్ని మేం సమర్థిస్తాం. ఒకవేళ ప్రభుత్వం రైతుల పై దాడులు చేస్తే మేము ఖచ్చితంగా ఖండిస్తామనేది కూడా స్పష్టం చేస్తున్నది.

వ్యవసాయాధారిత వ్యవసాయాన్ని నాశనంచేసి, కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సాహించడమే ప్రభుత్వ విధా నం. మూడు వ్యవసాయ చట్టాల్ని ఉపసంహ రిం చుకున్నారు కానీ ఆ చట్టాల సారం మాత్రం బడ్జెట్‌లో యధావిధిగానే ఉంది. వ్యవసాయం లో కార్పొరేట్ పెట్టుబడి 3 శాతం మాత్రమే. అలాంటి కొద్ది మొత్తం పెట్టుబడితో కార్పొరేట్ రంగం మొత్తం అదుపు చేయాలనుకుంటోంది.

("ఫ్రంట్ లైన్" సౌజన్యంతో)

అనువాదం: బోడపట్ల రవీందర్, 9848412451

వైట్ కాలర్ కరప్షన్

పని చేయడానికి లంచం అడగడమే అవినీతి కాదు... జీతం తీసుకుంటూ సక్రమంగా పని చేయకపోవడం కూడా అవినీతే అంటాడు...అమెరికాకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త హెన్రీఫోర్డ్. వందేండ్ల క్రితం చెప్పిన ఈ మాట బ్యూరోక్రసికే కాదు, వ్యవస్థలు, వారిని మేనేజ్ చేసే వర్గాలకు కూడా వర్తిసుంది. కాంట్రాక్టులు పొంది, వాటికి డబ్బులు తీసుకుంటూ పని సక్రమంగా చేయక పోవడం నుంచి మొదలుకుని కంపెనీలు పెట్టి పన్నులు ఎగ్గొట్టే వారు, వారి అవినీతి, అక్రమాలకు అండంగా ఉండే ఉద్యోగస్వామ్యం, రాజకీయ నాయకులు, పార్టీలు కూడా...అవినీతి పరులే! తమ ద్వారా లబ్ది పొందిన వారి నుంచి నేరుగా డబ్బులు తీసుకోకుండా నీకు 'ఇది నాకు..అదినీకు' అనే (క్విడ్ కో ప్రో)విధానంతో ఆస్తులు, షేర్ల రూపంలో ప్రతిఫలం పొందడం గత కొన్నేండ్లుగా ఈ దేశంలో జరుగుతోంది. అయితే సర్కార్లు మారినప్పుడల్లా ప్రత్యర్థులు, వారి పార్టీలు విచారణ ఎదుర్కొంటున్న సంఘటనలు కోకొల్లలు. ప్రతికార రాజకీయాలకు అవకాశం లేకుండా పార్టీలు డబ్బులు పోగేసుకునేందుకు పుట్టిందే ఎలక్టోరల్ బాండ్లు. అధికార బీజేపీ నుంచి మొదలుకుని ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్‌తో పాటు చిన్నాచితక పార్టీలు సైతం అవకాశం ఉన్న ప్రతి చోట నుంచి నిధులు సమీకరించుకున్నాయి. 2017లో ఈ బాండ్లు ప్రవేశ పెట్టినప్పటి నుంచి 15 ఫిబ్రవరి 2024 వరకు దాదాపు రూ.20 వేల కోట్లను బాండ్ల రూపంలో సేకరించాయి. ఈ వైట్ కాలర్ కరప్షన్ నేడు దేశంలో పెద్ద రాజకీయ దుమారానికి తెరతీసింది. ఈ విధానం దేశంలో అవినీతికి లైసెన్స్ ఇచ్చినట్టవుతుందని కన్నెర్రజేసిన సుప్రీంకోర్టు కొరఢా ఝులిపించింది. ఫలితంగా ఎలక్టోరల్ బాండ్ల వివాదం దేశ రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగా లను కుదిపేస్తోంది. ప్రపంచంలోని ఏ దేశ అభివృద్ధికైనా, ఆర్థిక పతనానికైనా ప్రధాన కారణంగా అవినీతి నిలుస్తోంది. ఈ జాడ్యంపై ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 180 దేశాల్లో మొదటి స్థానంలో సోమాలియా నిలవగా, ఇండియా 93వ స్థానంలో ఉంది. 2022లో 85వ స్థానంలో ఉన్న భారత్, ఈ ఏడాది మరింత ముందుకు ఎగబాకింది. వ్యవస్థలను నడిపేవారు...నడిపించే వారు...పునర్నిర్మించే వారందరూ ఈ చట్రంలో బందిలై పోయారు. ఇప్పటికైనా మేల్కొనకుంటే భవిష్యత్‌లో దేశం అవినీతిలో టాప్‌గా నిలుస్తుంది... తస్మాత్ జాగ్రత్త!

- ఊరగొండ మల్లేశం

తోక కత్తిరించినంకగానీ...

తట్టు తాకితేగాని విషయం తెల్వదంట ఎవరికైనా. సరిగ్గా గిప్పుడు బీఆర్ఎస్ నేతల పరిస్థితి చూస్తే ఇట్టే అర్థమవబట్టే. చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు అక్కడ ధర్నాలు చేసుకోండ్రి, ఇక్కడెందుకు అన్నోళ్లు గిప్పుడు కవితను అరెస్ట్ చెయ్యంగనే అప్పుడే రాష్ట్రమంతా బంద్ పెట్టుర్రి, ధర్నాలు చేయుండ్రి, నిరసన చెప్పుర్రి చెవిలో జోర్రీగల మొత్తుకోబట్టే. అందుకు మన మంత్రి ఎంకన్న ఊకుంటడా ఎంటనే అందుకున్నడు..కవితను అరెస్ట్ చేసింది ఈడీ, ఢిల్లీలో పోయి అక్కడ కూకోర్రీ గిడెందుకు? జనాలకు ఇబ్బందులు పెట్టకుర్రీ అంటూ దీర్ఘాలు తీసే. ఈడీ అధికారులతో ఇంగ్లీషుల మాట్లాడిన యువనేతకు ఇప్పుడేం ఏంసేయాలో పాలు పోవట్లేదను కుంటా? ఏకంగా ధర్నాచౌక్‌కే ఎసరుపెట్టి ఇప్పుడు ధర్నాలు చేయుర్రీ, జెండాలు పాతండి అనడం కాకకు తోక కత్తిరించినంకగానీ అర్థంకాలేదు పాపం! మంచిది ఇక ఉంట మరీ. నాకెందుకీ తంట.

- బి.బసవపున్నయ్య

అలిగావా మల్లన్నా..!

కొంతమంది రాజకీయ నాయకులు చెప్పేదానికి చేసేదానికి సంబంధముండదు. అయినా స్టేట్‌మెంట్లు ఇస్తూనే ఉంటారు. నవ్వులపాలవుతూనే ఉంటారు. నేను రాజకీయాల నుంచి తప్పుకుంటా..నిష్క్రమిస్తా అంటూ ప్రకటనలిస్తుంటారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తాజాగా వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనంటూ ప్రకటించి పతాక శీర్షికలకెక్కారు. దీనిపై నెటిజన్లు వెరైటీగా కామెంట్లు గుప్పిస్తున్నారు. వాటిలో కొన్ని నవ్వు తెప్పించేవిగానూ, మరికొన్ని జోకులుగానూ ఉన్నాయి. ఎన్నికల్లో పోటీ చేయనంటూ ప్రజల మీద అలిగారా? లేక బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్‌పై అలిగారా? మల్లన్న. మీరు కబ్జా చేసిన భూముల్లో నిర్మించిన గోడలను సీఎం రేవంత్ సర్కారు కూలగొడు తుంటే భయపడి అలా అన్నారా? ఆ బాధలో మీరేం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు. మీరు పదవి లేకుండా ఉండగలరా? అది మేము నమ్మలా? మీ చేతలకు, మీ మాటలకు ఎక్కడా పొంతన ఉండదు. మీ మాటల్లో సీరియస్ ఉండదు. చివరకు అసెంబ్లీలోనూ పెద్ద కామెడియన్ పాత్ర పోషించితిరి. పూలమ్మినా..పాలమ్మినా..అని పెద్ద జోక్ చెప్పితివి. పూలు, పాలమ్మేటోళ్లు ఎంతో మంది ఉన్నారు. వారంతా వేల కోట్ల రూపాయలు ఎందుకు సంపాదించ లేదు. ఆ ట్రిక్ ఏందో చెప్పండి అంటూ నెటిజన్లు ఎన్నోసార్లు ప్రశ్నలడిగితే ముఖం చాటేశారు. మీరు పోటీ చేయకపోతే ఎన్నికలు ఆగిపోతాయా? భూమి కుంగిపోతుందా? వానలు పడవా? ఇవేవీ జరగవు అంటూ కామెంట్లు పెడుతున్నారు. మీరు ఎన్నికల్లో పోటీ చేయనంత మాత్రాన అభ్యర్థులే దొరకరా?అంటూ జోకులు వేసుకుంటున్నారు.

- గుడిగ రఘు

ఈడీ కస్టడీకి కవిత

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



దేశ వ్యాప్తంగా సంచలనంగా మారిన ఢిల్లీ మద్యం కుంభకోణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సీబీఐ ప్రత్యేక కోర్టు ఈ నెల 23 వరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) కస్టడీకి అప్పగించింది. ఈ మేరకు రౌస్ ఎవెన్యూ స్పెషల్ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి ఎంకె నాగ్‌పాల్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే 23న మధ్యాహ్నం 12 గంటలకు కవితను మరోసారి తమ ముందు హాజరుపరచాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రతి రోజూ కుటుంబ సభ్యులు, న్యాయవాదులను కలిసేందుకు వెసులుబాటు కల్పించింది. అలాగే ఇంటి భోజనం తీసుకునేందుకు అనుమతి ఇచ్చింది. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లోని తన నివాసంలో కవితను అరెస్ట్ చేసిన ఈడీ అధికారులు ఆమెను ఢిల్లీకి తీసుకొచ్చారు. ఏపీజే అబ్దుల్ కలాం రోడ్‌లోని ఈడీ ప్రధాన కార్యాలయం (ప్రవర్తన్ భవన్)లో రాత్రంతా ఆమెను ఉంచారు. శనివారం ఉదయం వైద్య పరీక్షల అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ఆమెను రౌస్ ఎవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టులో స్పెషల్ జడ్జి ఎంకె నాగ్ పాల్ ముందు హాజరుపరిచారు. కవిత అరెస్ట్ కు సంబంధించిన 14 పేజీల రిపోర్ట్‌ను కోర్టుకు ఈడీ అధికారులు అందజేశారు.

దీని ఆధారంగా 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరారు. కవితతో ప్రత్యేకంగా మాట్లాడేందుకు అనుమతివ్వాలని ఆమె తరపు న్యాయవాదులు కోర్టును కోరగా, దీనిపై స్పందించిన జడ్జి నాగ్ పాల్... సీనియర్ అడ్వకేట్ విక్రమ్ చౌదరి, మోహిత్ రావు, మాజీ అడిషనల్ అడ్వకేట్ జనరల్ రామచంద్రరావు, బీఆర్ఎస్ న్యాయ సలహాదారు సోమ భరత్ కుమార్‌కు కోర్టు ఐదు నిమిషాల సమయమిచ్చారు. మధ్యాహ్నం 12:02 నిమిషాలకు వాదనలు ప్రారంభం కాగా దాదాపు 3 గంటల పాటు సుదీర్ఘ వాదనలు కొనసాగాయి. మధ్యాహ్నం 1:30 వరకు వాదనలు కొనసాగగా, ప్రత్యేక న్యాయస్థానం లంచ్ బ్రేక్ ఇచ్చింది. తర్వాత 2 గంటలకు మరోసారి వాదనలు ప్రారంభం కాగా, అరగంట పాటు ఇరు వర్గాల వాదనలు వినిపించాయి. అనంతరం 2:30 నిమిషాలకు వాదనలను ముగిస్తున్నట్లు ప్రకటించిన ధర్మాసనం, 5 గంటలకు ఉత్తర్వులు రిలీజ్ చేసింది. ఇందులో కవితను 7 రోజులు ఈడీ కస్టడీకి అప్పగిస్తున్నట్లు స్పష్టం చేసింది.

కవితది అక్రమ అరెస్ట్, ఈడీ ఉల్లంఘనలకు పాల్పడింది : సీనియర్ న్యాయవాది

తొలుత కవిత తరపు సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరి వాదనలు వినిపించారు. కవిత అరెస్ట్ అధికార దుర్వినియోగమని ఆరోపించారు. 2023 సెప్టెంబర్ 15న సుప్రీంకోర్టులో కవిత పిటిషన్ విచారణ సందర్భంగా... కవితకు నోటీసులు ఇవ్వబోమని, బలవంతపు చర్యలు చేపట్టబోమని ఈడీ తరపు అడిషనల్ సొలిసిటర్ జనరల్(ఏఎస్‌జీ) ఎస్‌వి రాజు ధర్మాసనం ముందు చెప్పారన్నారు. ఈడీకి న్యాయవాది ఎస్‌వి రాజు చేసిన వ్యాఖ్యలను దేశం మొత్తం చూసిందని, వార్తా పత్రికలు కూడా రాశాయన్నారు. కానీ మౌఖికంగా చెప్పిన ఈ మాటలను దర్యాప్తు సంస్థలు కవిత అరెస్ట్‌తో ఈడీ ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించిందన్నారు.

ఇది బ్లాక్ డే గా మిగిలిపోతుంది : అడ్వకేట్ విక్రమ్ చౌదరి

కవిత విషయంలో ఈడీ అధికారులు వ్యవహరించిన తీరు సరికాదని ఆమె తరపు అడ్వకేట్ విక్రమ్ చౌదరి అన్నారు. ఇది ముమ్మాటికీ దేశ చరిత్రలో ఒక బ్లాక్ డేగా మిగిలిపోతుందని తెలిపారు. మరోసారి కౌంటర్‌గా వాదనలు వినిపిస్తూ... ఈడీ అధికారులు రాతలో ఒకటి, మనసులో మరొకటి, చేతల్లో ఇంకోటి చూపుతున్నారని ఆరోపించారు. ఈ కేసులో ఒక చార్జిషీటు, మూడు సప్లిమెంటరీ చార్జిషీట్‌లు దాఖలు చేశారని అన్నారు. 2022లో ఇంటికి వచ్చి కవితను విచారించారని గుర్తుచేశారు. సీబీఐ సాక్షి అంటుందని, ఈడీ నిందితురాలు అంటుందని, ఇంతకీ కవిత సాక్ష్యా, నిందితురాలా? దర్యాప్తు సంస్థలే చెప్పాలన్నారు. ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ (పిఎంఎల్‌ఏ) యాక్ట్ ప్రకారం... సీఆర్‌పీసీ సెక్షన్లు వర్తిస్తాయని, ఈడీ అధికారులు మాత్రం సీఆర్‌పీసీ సెక్షన్లు వర్తించవని విభిన్నంగా వాదిస్తున్నారని అన్నారు.

లిక్కర్ కేసులో కవిత కీలకంగా వ్యవహరించారు : అడ్వకేట్ జోసెఫ్ హుస్సేన్

కవితను చట్ట ప్రకారమే అరెస్ట్ చేసినట్లు ఈడీ తరపు అడ్వకేట్ జోసెఫ్ హుస్సేన్ వాదనలు కొనసాగించారు. కవితపై బలవంతపు చర్యలు తీసుకోమని ఎప్పుడూ సుప్రీంకోర్టులో చెప్పలేదన్నారు. జూలై 20, 2023న విజయ్ మదన్ లాల్ కేసులో నళిని చిదంబరానికి ఊరట వచ్చిందన్నారు. నళిని చిదంబరం కేసులో పది రోజుల వరకు నోటీసులు ఇవ్వమని చెప్పామన్నారు. ఆ వాదనలను కవితకు కన్వినెంట్‌గా మార్చుకున్నారని చెప్పారు. అంతేతప్ప ఎక్కడా సుప్రీంకోర్టు వాదనలకు ఉల్లంఘనలు జరగలేదని వాదించారు. కవిత విచారణలో వాస్తవాలను అంగీకరించకపోవడంతో అరెస్ట్ చేశామని చెప్పారు. లిక్కర్ కేసులో కవిత కీలకంగా వ్యవహరించారు. విజయ్ నాయర్, అరుణ్ రామ చంద్ర పిళ్లై, మాగుంట రాఘవ రెడ్డి, అభిషేక్ బోయిన పల్లి, శరత్ చంద్ర, బుచ్చిబాబులు కలిసి పేపర్లు తయారు చేశారు. ఇందులో 'మేడమ్ కు 33 శాతం' వాటా ఉందని బుచ్చిబాబు, రాఘవలు తమ స్టేట్మెంట్‌లో చెప్పారు. వారి వాట్సాప్ చాట్‌లో ఈ అంశాలున్నాయి. మార్చి 11, 2023లో ఈడీ నోటీసులు అందాక... ఆధారాలు ధ్వంసం చేశారని ఆరోపించారు.

ఇది ఫ్యాబ్రికేటెడ్ కేసు...:కవిత

తనపై పెట్టిందని ఫ్యాబ్రికేటెడ్(కట్టుకథ) కేసు అని, దీనిపై న్యాయ పోరాటం చేస్తానని కవిత అన్నారు. కోర్టు హాల్‌లోకి వెళ్లేముందు మీడియా అడిగిన ప్రశ్నలకు ఆమె పైవిధంగా స్పందించారు. కాగా, విచారణ సందర్భంగా కోర్టు హాల్‌లో స్పెషల్ జడ్జి నాగ్ పాల్ ముందు ఏర్పాటు చేసిన ప్రత్యేక చైర్‌లో కవితను కూర్చోబెట్టారు. కవితకు మద్దతుగా ఆమె భర్త అనిల్, బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ న్యాయ సలహాదారు సోమ భరత్ కుమార్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఏఏజీ రామచంద్ర రావు, ఆమె అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు కోర్టుకు వచ్చారు. కాగా, కోర్టు ఉత్తర్వుల తర్వాత కవితను భారీ సెక్యూరిటీ మధ్య కోర్టు హాల్ నుంచి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కవిత పిడికిలి బిగించి ధైర్యాన్ని చూపించారు. అనంతరం రౌస్ ఎవెన్యూ కోర్టు నుంచి పోలీస్ కాన్వాయ్ మధ్య ఆమెను ఈడీ ప్రధాన కార్యాలయానికి తరలించారు.

గృహజ్యోతికి ఈఆర్సీ ఆమోదం

- ప్రతినెలా 20వ తేదీ డిస్కంలకు సబ్సిడీ చెల్లించాలని షరతు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన గృహజ్యోతి స్కీంకు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (టీఎస్ఈఆర్సీ) ఆమోదం తెలిపింది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ స్కీం ఆమోదం కోసం విద్యుత్ పంపిణీ సంస్థలు దరఖాస్తుచేసుకున్న విషయం తెలిసిందే. గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తామనీ, ఆ ఆర్థిక భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ పంపిణీ సంస్థలకు చెల్లిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. అయితే ప్రతినెలా 20వతేదీ నాటికి డిస్కంలకు ప్రభుత్వం సబ్సిడీ సొమ్మును చెల్లించాలని షరతు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గృహ విద్యుత్‌ను ఇతర అవసరాల కోసం వినియోగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	66,110	▼	10
22 క్యారెట్లు	60,590	▼	10
కిలో వెండి	80,300	▲	300



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	104
రిటైల్ (లైవ్)	రూ.	126
స్కిన్‌తో	రూ.	183
స్కిన్‌లెస్	రూ.	208

సార్వత్రికానికి 'సై'

న్యూఢిల్లీ : ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరగాలని అన్నారు. ఎన్నికల విధుల్లో వాలంటీర్లతో పాటు కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొనకూడదని సీఈసీ స్పష్టం చేసింది. శనివారం నాడిక్కడ విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, సుఖ్బీర్ సింగ్ సంధూలతో కలిసిన ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 85 ఏండ్లు దాటిన వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో పోలింగ్ స్టేషన్‌కు రాలేని స్థితిలో ఉన్నవారు ఇంటి నుంచి ఓటు వేయవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో చిన్నారులను ఉపయోగించుకోవొద్దని సూచించారు. అరుణాచల్, గోవా, సిక్కిం మినహా అన్ని రాష్ట్రాలు, ఢిల్లీ, జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతాల్లో పార్లమెంటరీ స్థానాల అభ్యర్థులు గరిష్ఠంగా రూ.95 లక్షలు ఖర్చు చేసుకోవచ్చని తెలిపారు. ఈ మూడు రాష్ట్రాలు, మిగతా కేంద్రపాలిత ప్రాంతాల అభ్యర్థులకు మాత్రం రూ.75 లక్షల పరిమితి విధించినట్లు పేర్కొన్నారు. ఇక, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాలో అసెంబ్లీ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థులు రూ. 40 లక్షలు, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అభ్యర్థులు రూ.28 లక్షలు ఖర్చు చేసుకోవచ్చని తెలిపారు.

అలాగే ఎలాంటి విద్వేష ప్రసంగాలు చేయకూడదని, కులం, మతం ఆధారంగా ఓట్లు అడగొద్దని రాజకీయ పార్టీలకు సూచించారు. వ్యక్తిగత జీవితం లక్ష్యంగా విమర్శలు ఉండొద్దని, తప్పుదోవ పట్టించే ప్రకటనలకు దూరంగా ఉండాలని అన్నారు. ప్రత్యర్థులను అవమానపరిచేలా సోషల్ మీడియా పోస్టులు పెట్టకూడదని, ప్రచార సమయంలో రాజకీయ పార్టీలు వికలాంగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. నకిలీ సమాచారంతో జాగ్రత్తగా ఉండాలని రాజీవ్ కుమార్ హెచ్చరించారు. పార్టీలు బాధ్యతాయుతమైన సోషల్ మీడియా ప్రవర్తనను కలిగి ఉండాలని, నకిలీ వార్తల మూలకారకులపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



పోలింగ్ ఇలా...

543 స్థానాల్లో 412 జనరల్ కేటగిరీ, 84 ఎస్సీ, ఎస్టీ రిజర్వ్ స్థానాలు ఉన్నాయి. మొదటి దశ(ఏప్రిల్ 19)లో 21 రాష్ట్రాల్లోని 102 లోక్‌సభ స్థానాలకు, రెండో దశ (ఏప్రిల్ 26)లో 13 రాష్ట్రాల్లోని 89 లోక్‌సభ స్థానాలకు, మూడో దశ (మే 7)లో 12 రాష్ట్రాల్లోని 94 లోక్‌సభ స్థానాలకు, నాలుగో దశ (మే 13)లో 10 రాష్ట్రాల్లోని 96 లోక్‌సభ స్థానాలకు, ఐదో దశ (మే 20)లో 8 రాష్ట్రాల్లోని 49 లోక్‌సభ స్థానాలకు, ఆరో దశ (మే 25)లో 7 రాష్ట్రాల్లోని 57 లోక్‌సభ స్థానాలకు, ఏడో దశ (జూన్ 1)లో 8 రాష్ట్రాల్లోని 57 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు.

అరుణాచల్‌ప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, చండీఘర్, డామన్ డయ్యూ, ఢిల్లీ, గోవా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, కేరళ, లక్షద్వీప్, లడఖ్, మిజోరం, మేఘాలయ, నాగలాండ్, పుదుచ్చేరి, సిక్కిం, తమిళనాడు, పంజాబ్, తెలంగాణ, ఉత్తరాఖండ్ ఇలా 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఒకే దశలో పోలింగ్ జరనుంది. అదే విధంగా కర్నాటక, రాజస్థాన్, త్రిపుర, మణిపూర్ నాలుగు రాష్ట్రాల్లో రెండు దశల్లోనూ, ఛత్తీస్‌గఢ్, అస్సాం రాష్ట్రాల్లో మూడో దశల్లోనూ ఒరిస్సా, మధ్యప్రదేశ్, జార్ఖండ్ మూడు రాష్ట్రాల్లో నాలుగు దశల్లోనూ మహారాష్ట్ర, జమ్మూకాశ్మీర్ ఐదు దశల్లో, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. ఆరు దశల పోలింగ్ ఏ రాష్ట్రంలో కూడా లేదు.

ట్రాన్స్ జెండర్స్ 48,044

18-19 ఏండ్ల వయస్సుండి తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే యువత 1.85 కోట్లు.

20-29 మధ్య వయస్సు గల ఓటర్లు 19.74 కోట్లు

85 ఏండ్లు పైబడిన వృద్ధులు 81,87,9999 మంది

వందేండ్లు పైబడిన వృద్ధులు 2,18,442 మంది

వికలాంగులు 88,35,449 మంది.

అందులో 52,65,076 మంది పురుషులు, 35,69,933 మంది మహిళలు, 440 ట్రాన్స్ జెండర్స్.

ఈవీఎంలు : 55 లక్షలు

పోలింగ్ కేంద్రాలు :10.5 లక్షలు

పోలింగ్ అధికారులు, భద్రతా సిబ్బంది :1.5 కోట్లు

అసెంబ్లీలకు..

ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే దశలోనూ, ఒడిశా రాష్ట్రానికి నాలుగు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు లోక్‌సభ తొలి దశ ఎన్నికలతోపాటు ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి లోక్‌సభ నాలుగో దశ ఎన్నికలతోపాటు మే 13న ఒకే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఒరిస్సా రాష్ట్ర అసెంబ్లీకి లోక్‌సభ నాలుగు, ఐదు, ఆరు, ఏడు దశల ఎన్నికలతోపాటు నాలుగు దశల్లో మే 13, మే 20, మే 25, జూన్ 1న పోలింగ్ జరుగనుంది.

నాలుగో దశలో...

175 స్థానాలున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ కాలపరిమితి జూన్ 11న ముగియనుంది. 175 స్థానాల్లో 139 జనరల్ కేటగిరీ, 29 ఎస్సీ, 7 ఎస్టీ రిజర్వ్ స్థానాలు ఉన్నాయి. అలాగే 25 లోక్‌సభ స్థానాలకు 20 జనరల్ కేటగిరీ, 4 ఎస్సీ, 1 ఎస్టీ రిజర్వ్ స్థానాలు ఉన్నాయి. తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు 17 జనరల్ కేటగిరీ, 3 ఎస్సీ, 2 ఎస్టీ రిజర్వ్ స్థానాలు ఉన్నాయి. నాలుగో దశలో ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ, తెలంగాణ లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. రెండు రాష్ట్రాల్లో మే 13న పోలింగ్ జరగనుంది.

సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు..

దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాల్లో 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నిక జరగనుంది. ఈ మేరకు సార్వత్రిక ఎన్నికలతో పాటే ఉప ఎన్నికలు కూడా జరగనున్నాయి. ఏడు విడతల్లో ఆయా రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు జరుగుతాయి. తెలంగాణ కంటోన్మెంట్ స్థానానికి నాలుగో విడతలో మే 13న ఎన్నిక జరగనుంది. ఇక్కడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఈ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే.

ఎన్నికల షెడ్యూల్

ఎన్నికల ప్రక్రియ	తేదీ
నోటిఫికేషన్	: ఏప్రిల్ 18 (గురువారం)
నామినేషన్ల గడువు	: ఏప్రిల్ 25 (గురువారం)
నామినేషన్ల పరిశీలన	: ఏప్రిల్ 26 (శుక్రవారం)
ఉపసంహరణ	: ఏప్రిల్ 29 (సోమవారం)
పోలింగ్	: మే 13 (సోమవారం)
ఓట్ల లెక్కింపు	: జూన్ 4 (మంగళవారం)

లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ

దశ	నోటిఫికేషన్	నామినేషన్ల గడువు	నామినేషన్ల పరిశీలన	ఉపసంహరణ	పోలింగ్
ఒకటి	మార్చి 20	మార్చి 27	మార్చి 28	మార్చి 30	ఏప్రిల్ 19
రెండు	మార్చి 28	ఏప్రిల్ 4	ఏప్రిల్ 5	ఏప్రిల్ 8	ఏప్రిల్ 26
మూడు	ఏప్రిల్ 12	ఏప్రిల్ 19	ఏప్రిల్ 20	ఏప్రిల్ 22	మే 7
నాలుగు	ఏప్రిల్ 18	ఏప్రిల్ 25	ఏప్రిల్ 26	ఏప్రిల్ 29	మే 13
ఐదు	ఏప్రిల్ 26	మే 3	మే 4	మే 6	మే 20
ఆరు	ఏప్రిల్ 29	మే 6	మే 7	మే 9	మే 25
ఏడు	మే 7	మే 14	మే 15	మే 17	జూన్ 1

మొత్తం ఓటర్లు 96.8 కోట్లు

- పురుషులు 49.7 కోట్లు
- మహిళలు 47.1 కోట్లు
- ట్రాన్స్ జెండర్స్ 48,044
- 18-19 ఏండ్ల వయస్సుండి తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే యువత 1.85 కోట్లు.
- 20-29 మధ్య వయస్సు గల ఓటర్లు 19.74 కోట్లు
- 85 ఏండ్లు పైబడిన వృద్ధులు 81,87,9999 మంది
- వందేండ్లు పైబడిన వృద్ధులు 2,18,442 మంది
- వికలాంగులు 88,35,449 మంది.
- అందులో 52,65,076 మంది పురుషులు,
- 35,69,933 మంది మహిళలు, 440 ట్రాన్స్ జెండర్స్

ఈవీఎంలు : 55 లక్షలు పోలింగ్ కేంద్రాలు :10.5 లక్షలు
పోలింగ్ అధికారులు, భద్రతా సిబ్బంది :1.5 కోట్లు

543 కాదు, 544 సీట్లకు పోలింగ్ ?

'అదనపు సీటు'ను వివరించిన సీఈసీ రాజీవ్ కుమార్

న్యూఢిల్లీ : పార్లమెంట్ నియోజకవర్గాలు 543 వుండగా 544 స్థానాలకు ఎన్నికలు ప్రకటించారంటూ ఒక రిపోర్టర్ ప్రశ్నించడం పట్ల చీఫ్ ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటిస్తూ ఆయన చేసిన ప్రసంగంలో అనేక వివరాలు వుండగా, ఒక రిపోర్టర్ మాత్రం ఆసక్తికరమైన అంశాన్ని లేవదీశాడు. వెంటనే రాజీవ్ కుమార్ ఆ వ్యక్తిని అభినందించారు. 544 సీట్లకు ఎన్నికలు ప్రకటించడానికి గల కారణాన్ని వివరించారు.



అదనపు సీటుకు ఎన్నికంటూ ఏమీ లేదని చెప్పారు. అయితే మణిపూర్‌లో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఔటర్ మణిపూర్ నియోజకవర్గంలో ఓటింగ్‌ను రెండుసార్లు నిర్వహిస్తున్నామని చెప్పారు. "మణిపూర్‌లో నెలకొన్న వాస్తవిక పరిస్థితులను కమిషన్ సమీక్షించింది. వేర్వేరు నియోజకవర్గాల్లో నమోదైన పెద్ద సంఖ్యలో ఓటర్లు ఇటీవలి ఘర్షణల కారణంగా వేర్వేరు ప్రాంతాలకు తరలివెళ్లిపోయారు. వివిధ జిల్లాల్లోని సహాయ శిబిరాల్లో వారు ప్రస్తుతం నివసిస్తున్నారు. వివిధ పక్షాలతో కమిషన్ చర్చలు జరిపిన మీదట సహాయ శిబిరాల వద్ద ప్రత్యేక పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం." అని ఎన్నికల కమిషన్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొంది. ఇందుకు సంబంధించి, మణిపూర్‌లో అంతర్గతంగా నిర్వాసితులైన వారు సహాయ శిబిరాల్లో ఓటు వేయడానికి గానూ ఫిబ్రవరి 29న ఒక ప్రత్యేక పథకాన్ని జారీ చేశామని ఆ ప్రకటన పేర్కొంది.

ఏఎస్ఆర్టీయూ స్టాండింగ్ కమిటీ చైర్మెన్‌గా వీసీ సజ్జనార్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ అయిన అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ (ఏఎస్ఆర్టీయూ) స్టాండింగ్ కమిటీ చైర్మెన్‌గా టీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ ఎన్నికయ్యారు. ఢిల్లీలోని ఇండియా హబిటెంట్ సెంటర్‌లో ఏఎస్ఆర్టీయూ 54వ జనరల్ బాడీ సమావేశం జరిగింది. దీనిలో స్టాండింగ్ కమిటీ నూతన చైర్మెన్‌గా దేశంలోని ఆర్టీసీల ఎమ్‌డీలు అందరూ ఏకగ్రీవంగా టీఎస్ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్‌ను ఎన్నుకున్నారు. ఈ పదవీలో ఆయన ఏడాది పాటు కొనసాగుతారు. అలాగే స్టాండింగ్ కమిటీ సభ్యులుగా టీఎస్ఆర్టీసీ చీఫ్ మెకానిక్ ఇంజనీర్(సీఎంఈ) రఘునాథరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సజ్జనార్‌ను ఏపీఎస్ఆర్టీసీ ఎమ్‌డీ ద్వారకా తిరుమలరావుతో పాటు ఇతర రాష్ట్రాల ఆర్టీసీ ఎమ్‌డీలు అభినందనలు తెలిపారు.

మామిడిపై రసాయనాలు

- కృత్రిమంగా పండబెడుతున్న నిందితుల అరెస్ట్
- మామిడిపండ్లు, ఇతర వస్తువుల స్వాధీనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంకా సమయం కాక ముందే మామిడిని కృత్రిమంగా మక్కపెడుతూ మార్కెట్‌లో సరఫరా చేస్తున్న ముఠాను టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.3లక్షల విలువగల మామిడి పండ్లు, తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. శనివారం డీసీపీ రష్మిపరిమళ మీడియాకు వివరాలు వెల్లడించారు. హైదరాబాద్ ఆసిఫ్‌నగర్‌కు చెందిన ఇర్ఫాన్ ఖాన్, ఆఘాపూర్‌కు చెందిన ఎండీ హుస్సేయిన్ మోహింజాయ్ మార్కెట్‌లో 'న్యూ లిబర్టీ ఫ్రూట్ షాప్' 'లక్కీ ఫ్రూట్ షాప్' పేరుతో పండ్ల వ్యాపారం చేస్తున్నారు. రంజాన్ మాసంలో పండ్లకు అధిక డిమాండ్ ఉండటంతో తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి మామిడితోపాటు ఇతర పండ్ల కాయలను తీసుకొస్తున్నారు. కాయలుగా ఉన్నవాటిని ఇథిలీన్‌లాంటి రసాయనాలతో మక్కపెట్టి పండబెడుతున్నారు. వాటిని మార్కెట్‌లో విక్రయించడంపై సమాచారం అందుకున్న సౌత్ వెస్ట్‌జోన్ పోలీసులు ప్రత్యేక నిఘా వేశారు. ఇద్దరిని అరెస్టు చేశారు. రసాయనాలతో కృత్రిమంగా పండ్లుగా మార్చిన వాటిని తినడం ఆరోగ్యానికి హానికరమని డీసీపీ తెలిపారు. ఇలాంటి పండ్లతో చర్మవ్యాధులతోపాటు ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. ప్రజలు అలాంటివి కొనుగోలు చేయొద్దని సూచించారు. కృత్రిమంగా పండ్లను మక్కపెడుతున్న వారిపై ప్రత్యేక నిఘావేశామని, ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల రాస్తారోకో

- రోడ్డుపై ట్రాక్టర్లు పెట్టి నిరసన
- మిల్లర్లు ధర తగ్గించడంపై ఆగ్రహం

నవతెలంగాణ-మిర్యాలగూడ



ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ శనివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని కోదాడ-జడ్చర్ల ప్రధాన రహదారిపై ట్రాక్టర్లు అడ్డుపెట్టి రైతులు నిరసన తెలిపారు. మిల్లర్ల ఆగడాలపై చర్యలు తీసుకోవాలని, పంటకు సరైన ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుమారు గంటకు పైగా రాస్తారోకో చేయడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పోలీసులు జోక్యం చేసుకొని రైతులకు సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. రైస్‌మిల్లర్లు సిండికేటుగా మారి ధాన్యం ధరను పూర్తిగా తగ్గించి రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.

తీవ్ర వర్షాభావం కారణంగా ఈ సీజన్‌లో ఆశించిన మేరకు వరి పంట సాగు చేయ లేదని.. బోర్లు, బావుల కింద పంట సాగు చేసు కుంటే భూగర్భ జలాలు అడుగంటి పోయాయన్నా రు. సక్రమంగా పంటలకు నీళ్లు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అష్టకష్టాలు పడి పంటలు సాగు చేసుకోగా దిగుబడి తగ్గిందని, తీరా పంట అమ్ముకునేందుకు మిల్లర్ల వద్దకు వస్తే ధర తగ్గించి అన్యాయం చేస్తున్నారన్నారు. తొలుత క్వింటాల్‌కు రూ.2700 ధర పెట్టారన్నారు. ఇప్పుడు ధాన్యం రాక పెరగడంతో మిల్లర్లు సిండికేట్‌గా మారి ధరను క్వింటాల్‌కు రూ.2300 నుంచి రూ.2100కు తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు కాయించి చివరికి తమ ఇష్టం వచ్చిన ధర ఇస్తున్నారని, లేదంటే ధాన్యం తీసుకోబోమని బెదిరిస్తున్నారని చెప్పారు. తెచ్చిన ధాన్యం తిరిగి తీసుకెళ్లలేక, ట్రాక్టర్ కిరాయి భరించలేక తక్కువ ధరకే ధాన్యం అమ్ముకుంటున్నామని చెప్పారు. మంచి ధర ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదేశించినా మిల్లర్లు పాటించడం లేదన్నారు. మిల్లుల వద్ద వచ్చిన ధాన్యాన్ని వెంటనే మంచి ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

కుక్కలకు పార్వో వైరస్..

- పాల్తీ తండా గిరిజనుల భయాందోళన
- నియంత్రించాలని అధికారులకు వినతి

నవతెలంగాణ -పెద్దవూర

గ్రామ సింహాలుగా పేరొందిన కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఇప్పుడు ప్రజల పాలిట ప్రాణసంకటంగా మారాయి.. ఆ ప్రాంతవాసులకు నిద్ర లేకుండా చేస్తున్నాయి. కుక్కలు దాడి చేసి గాయపరచడం కాదు.. కుక్కలకు సోకిన వైరస్.. అక్కడప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది.

అక్కడున్న కుక్కలకు పార్వో అనే వైరస్ సోకింది. ఎక్కడ నుంచి వచ్చాయో కానీ పాల్తీతండాలో 70కి పైగా కుక్కలు వున్నాయి. అందులో దాదాపు 30 కుక్కలకు పైగా పార్వో వైరస్ బారిన పడ్డాయి. అవి కరిస్తే.. మనుషులకు కూడా వైరస్ ప్రబలుతోంది. నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం పరిధిలో 26 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో సుమారు 69 నుంచి 100 వీధి కుక్కలు ఉంటాయి. గ్రామాల్లో స్వేచ్ఛగా స్వైర విహారం చేస్తూ, కనబడిన వారిపై దాడి చేస్తున్నాయి. ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు మృత్యువాతపడిన సంఘటనలున్నాయి. కొద్ది రోజుల కిందట కుక్కలు ఆవుదూడను చీల్చి చంపాయి. ఇదిలా ఉంటే కుక్కలకు వైరస్ ఉందని తేలడంతో ఆందోళన నెలకొంది.

పార్వో వైరస్ అంటే..

కుక్కలకు పార్వో అనేది కనైన్ పార్వోవైరస్-2 సీపీవీటు వల్ల వచ్చే రక్తస్రావ గ్యాస్ట్రోఎంటెరిటిస్ యొక్క ఒక రూపం. అయినప్పటికీ, వివిధ జంతువులను ప్రభావితం చేసే ఇతర పార్వోవైరస్‌లు ఉన్నాయి. చాలా అరుదుగా సీపీవీటు నవజాత, ముసలి కుక్కపిల్లలకు సోకినట్లయితే గుండె సంబంధిత లక్షణాలను తెలియజేస్తోంది. పార్వో వైరస్ ప్రబలితే చికిత్స చేయకపోతే 2 నుంచి 3 రోజుల్లో కుక్క పిల్ల చనిపోవచ్చు. కొన్ని కుక్కలకు శరీరంపై బొగ్గలు, చీము, రక్తం కారి ఒక కుక్క నుంచి మకొక కుక్కకు వ్యాపిస్తుంది. అలాంటి కుక్కను కుట్టిన దోమ మనుషులకు కుట్టడం వల్ల వారికి ఈ వ్యాధి ప్రబలుతుంది. ప్రస్తుతం అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. మండలంలోని పాల్తీ తండా గ్రామంలో ఈ వైరస్ వల్ల చాలామంది జ్వరాలు, నొప్పులతో బాధపడుతున్నామని వెంటనే సంబంధిత అధికారులు కుక్కల నియంత్రణ చేయాలని ప్రజలు కోరుతున్నారు.



కుక్కల వల్లే వైరస్ జ్వరాలు వస్తున్నాయి..



మా గ్రామంలో దాదాపు 70 కుక్కలు వున్నాయి. అందులో సగానికి పైగా వైరస్ సోకింది. వాటికి బొబ్బలు, పుండ్లు ఏర్పడి రక్తం, చీము కారుతోంది. కుక్కల ను కుట్టిన దోమలు మనుషులను కుట్టడంతో చాలా మంది వైరస్ జ్వరాలు, నొప్పులతో బాధపడుతున్నారు.

పాల్తీ రఘు.. పాల్తీ తండా

కుక్కలను నియత్రించాలి



కుక్కలు మేక, గొర్రె పిల్లలను చీల్చి చంపుతున్నాయి. మనుషులపై ఎగబడుతున్నాయి. వాహనంపై వెళ్లే వారిపై వెంటాడి దాడి చేస్తున్నాయి. చిన్న పిల్లలు, మహిళల వెంటపడుతున్నాయి. అధికారులు స్పందించి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలి.

నేనావత్ శ్రీను.. పాల్తీ తండా

టెన్త్ పరీక్షలకు సర్వం సిద్ధం

- రేపటి నుంచి 'పది' పరీక్షలు
- **5,08,385** మంది విద్యార్థుల హాజరు
- **2,676** పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభం కానున్నాయి. వచ్చేనెల రెండో తేదీ వరకు ఇవి జరుగుతాయి. ఈ పరీక్షల నిర్వహణ కోసం అధికారులు సర్వంసిద్ధం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా, ఇబ్బందులు రాకుండా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తారు. ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు సబ్జెక్టు మాత్రం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.50 గంటల వరకు జరుగుతుంది. సైన్స్ సబ్జెక్టును రెండు రోజుల పాటు నిర్వహిస్తారు. ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ సబ్జెక్టులను వేర్వేరు రోజుల్లో ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు జరుగుతాయి. అయితే 9.35 గంటల వరకు విద్యార్థులకు గ్రేస్ పీరియడ్‌తో పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఆ తర్వాత అనుమతి ఉండబోదని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులను ఉదయం 8.30 నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. సకాలంలో చేరుకోవాలని విద్యార్థులకు అధికారులు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 11,469 పాఠశాలల నుంచి 5,08,385 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతారు. వారిలో 2,57,952 మంది అబ్బాయిలు, 2,50,433 మంది అమ్మాయిలున్నారు. వారి కోసం 2,676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 2,676 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 2,676 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 30 వేల మంది ఇన్విజిలేటర్లను నియమించారు. విద్యార్థుల హాల్‌టికెట్లను ఇప్పటికే ఆయా పాఠశాలల హెడ్మాస్టర్లకు పంపించారు. www.bse.telangana.gov.in వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుల కార్యాలయంలో కంట్రోల్ రూం 040-23230942ను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతోపాటు పోలీసుల బందోబస్తు ఉంటుంది. పరీక్ష జరిగే సమయంలో ఆ ప్రాంతంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలి. మాల్‌ప్రాక్టీస్‌లను నివారించడం, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు పర్యవేక్షణ కోసం 144 మంది ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను, సమస్యాత్మక కేంద్రాల్లో సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులు, సిబ్బంది మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను తేవడాన్ని నిషేధించారు. హాల్‌టికెట్, ప్యాడ్, పెన్, పెన్సిల్, స్కేల్, షార్ప్‌నర్, ఎరేసర్, జామెట్రీ పరికరాలను మాత్రమే అనుమతిస్తారు. పరీక్షల విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులపై సీసీఏ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటారు.

పేదలపై పోలీసుల దౌర్జన్యం

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులకు గుడిసెవాసులకు వాగ్వివాదం, తోపులాట జరిగింది. ఏదేమైనా ఇక్కడి నుంచి కదిలేది లేదని, గుడిసెలు వేసుకుని తీరుతామని పేదలు బీష్మించుకూర్చున్నారు. దీంతో జనగామ ఏసీపీ దామోదర్ రెడ్డి వారికి నచ్చజెప్పి అక్కడ నుంచి పంపించే ప్రయత్నం చేశారు.

174 సర్వే నెంబర్ భూమి విషయంలోనే రిటైర్డ్ ఎంపీడీవో హత్యకు గురయ్యాడు. ఆ భూమిని ఆక్రమించుకున్న గిరబోయిన అంజయ్య కిరాయి గూండాలతో హత్య చేయించాడనే ఆరోపణలున్నాయి. ప్రస్తుతం అతను జైల్లో ఉన్నాడు. ఆరు నెలలుగా అక్కడ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలు గుడిసెలు వేస్తుండగా.. పోలీసులు తొలగిస్తూ వస్తున్నారు. ఇకపై భయపడేది లేదని పేదలు తెగేసి చెప్పారు. ఈ సందర్భంగా గోపాలపురం గుడిసెవాసుల సంఘం నాయకులు, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు చుంచు విజయేందర్ మాట్లాడుతూ.. అణచివేతలతో భూపోరాటాలను ఆపలేరన్నారు. ఉండటానికి కనీసం ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుంటే పోలీసులు దౌర్జన్యం చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం చెప్పిన దాని ప్రకారమే ఇల్లు లేని నిరుపేదలు ప్రభుత్వ స్థలంలోనే గుడిసెలు వేసుకుంటున్నారని, అలాంటప్పుడు తప్పెట్లవుతుందని ప్రశ్నించారు. తహసీల్దార్ కావాలనే పోలీసులను పిలిపించి మాపై దాడి చేయించారని ఆరోపించారు. పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మహిళలు అని చూడకుండా ఇష్టానుసారంగా చేతులు వేసి తోసేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళా ఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ ఇష్టానుసారంగా గుద్దారన్నారు. గుడిసెలను తాత్కాలికంగా తొలగించినప్పటికీ భూ పోరాటం ముందుకు పోతది తప్ప వెనక్కు తగ్గదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు రామగల్లా అశోక్, వెంకటవ్వ, భూ పోరాట కమిటీ కన్వీనర్ పర్వతం నర్సింలు, అన్న బోయిన రాజు, రాములు రాజవ్వ, మనీ ఎల్లయ్య ఈదమ్మ, శోభ, కరుణాకర్, బాలరాజు, యాదగిరి, నరేష్ తదితరులు పాల్గొన్నారు. అరెస్టు చేసిన నాయకులను సాయంత్రం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.



ప్రతి గడపకూ 'గ్యారంటీ'

- ఇందిరమ్మ రాజ్యంతోనే అభివృద్ధి సాధ్యం
- బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే.. : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ -కూసుమంచి

ప్రతి గడపకూ ఆరు గ్యారంటీ పథకాలు చేరుతాయని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.. ఖమ్మం జిల్లా కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లోని రాజేశ్వరపురం-చెన్నారం-పోలారం- జక్కేపల్లి, జీళ్లచెరువు, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 1వ డివిజన్ కైకొండాయగూడెం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, పలు అభివృద్ధి పనులకు శనివారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడుతూ.. వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. శంకుస్థాపన చేసిన అన్ని రోడ్ల పనులనూ వేసవి కాలంలోనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలందరి దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, పాలేరు నియోజకవర్గ ప్రజలు కోరుకున్న విధంగా తాను గృహ నిర్మాణ శాఖ మంత్రిని అయ్యానని అన్నారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లు కట్టిచ్చారని గుర్తు చేశారు. గడిచిన ప్రభుత్వం మాటలతో కాలయాపన చేసిందని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని, పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీలకు ప్రజలే సరైన బుద్ధి చెప్పాలని అన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమాల్లో రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, హఫీజుద్దీన్, మదాసు ఉపేందర్, బారి వీరభద్రమ్, చెన్నా మోహన్, జూకురి గోపాల్‌రావు పాల్గొన్నారు.



అప్పుడే మోగుతున్న డేంజర్ బెల్స్..

- కరీంనగర్‌లో ఇక ముమ్ముందు కష్ట'మే'
- డెడ్ స్టోరేజీకి ఎల్ఎమ్‌డీ
- 24టీఎంసీల సామర్థ్యం ఉన్న డ్యామ్‌లో ప్రస్తుతం 6 టీఎంసీలే!
- మూడేండ్లలో ఇదే సమయానికి 15 టీఎంసీలకు తగ్గని డ్యామ్ నిల్వ
- రాష్ట్రంలో పలు ప్రాజెక్టుల్లో తగ్గిన నిల్వలు

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

కరీం'నగరానికి' తాగునీరందించే ఎల్ఎమ్‌డీ (దిగువ మానేరు) డ్యామ్ డెడ్‌స్టోరేజీకి చేరింది. 24.034 టీఎంసీల సామర్థ్యం ఉన్న జలాశయంలో ప్రస్తుతం 6.835టీఎంసీల నీళ్లే ఉన్నాయి. 4.5లక్షల జనాభా ఉన్న కరీం'నగర' దాహార్తికి కనీసం 8టీఎంసీలు ఉంటే తప్ప వేసవి ముప్పు నుంచి బయటపడటం కష్టమే. అలాంటిది మధ్యమానేరు నుంచి 3500 క్యూసెక్కుల నీళ్లు వదులుతున్నామని సంబంధిత అధికారులు చెబుతున్నా.. ఎల్ఎమ్‌డీ నుంచి 4500 క్యూసెక్కులు కాకతీయ కెనాల్‌కు వదులుతుండటం గమనార్హం. మూడేండ్లలో ఏనాడూ 15 టీఎంసీలకు తగ్గకుండా నీటి నిల్వ ఉన్న ఎల్ఎమ్‌డీ ఇప్పుడు అడుగంటుతుండటంతో నగర ప్రజల్లో ఆందోళన మొదలైంది. పక్షం రోజుల కిందటే నగరంలో నీటి ఎద్దడి మొదలవగా.. ఇప్పుడు డెడ్ స్టోరేజీకి చేరిన డ్యామ్‌తో ముమ్ముందు కష్ట'మే'నన్న సంకేతాలు కనిపిస్తున్నాయి.

తాగు నీటికి ఎక్కడ కూడా ఇబ్బందులు లేవని, ఇప్పటికే శ్రీరాం సాగర్ నుంచి 3టీఎంసీల నీరు మిడ్ మానేరుకు చేరుకున్నాయని సంబంధిత శాఖ అధికారులు.. ఈనెల 9న రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించిన సమీక్షలో వెల్లడించారు. మధ్యమానేరు (ఎమ్ఎమ్‌డీ)లో 12టీఎంసీల నీళ్లు ఉన్నాయని, దిగువమానేరు (ఎల్ఎమ్‌డీ)లో 7.5టీఎంసీల నిల్వలున్నాయన్నారు. మధ్యమానేరు నుంచి కొన్ని రోజులుగా 3500 క్యూసెక్కుల నీటిని వదులుతున్న అధికారులు తాగునీటి అవసరాల కోసం ఈనెల 11 నుంచి 2 టీఎంసీల నీటిని ఎల్ఎమ్‌డీలో చేర్చుతామని చెప్పారు. వారం కిందటి వరకూ 12టీఎంసీల నీళ్లు ఉన్న మధ్యమానేరులో ప్రస్తుతం 10.88టీఎంసీలే ఉన్నాయి. ఎల్ఎమ్‌డీకి 2 టీఎంసీల నీళ్లు వదిలినట్టు కనిపిస్తున్నా.. దిగువమానేరు నుంచి కాకతీయ కెనాల్‌కు కొద్దిరోజులుగా 4500 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది. దాంతో తాగునీటి కోసం నీళ్లు వదిలినా.. వారం కిందటి వరకూ 7.5టీఎంసీలు ఉన్న డ్యామ్ ప్రస్తుతం 6 టీఎంసీలకు చేరి డెడ్‌స్టోరేజీలో ఉంది.

నగరానికి మొదలైన తాగునీటి ఎద్దడి

స్మార్ట్‌సిటీగా ఎదిగిన కరీం'నగరం'లో ప్రస్తుతం సుమారు 4.5లక్షల మంది జనాభా నివసిస్తున్నారు. శివారు గ్రామాలైన అల్గునూర్, వల్లంపహాడ్, సదాశివపల్లి, పద్మనగర్, రేకుర్తి, సీతారాంపూర్, తీగలగుట్టపల్లిని 2019లో విలీనం చేసుకుని 60 డివిజన్ల మున్సిపల్ కార్పొరేషన్‌గా ఎదిగింది. నగరం మొత్తంగా 16 వాటర్ ట్యాంకులు, సుమారు 60వేల నల్లా కనెక్షన్లు ఉండగా.. రోజువారీగా 66 మిలియన్స్ లీటర్స్ పర్ డే (ఎమ్ఎల్‌డీలు) తాగునీటిని సరఫరా చేస్తున్నారు. అయితే రోజువారీ డిమాండ్‌కు తగ్గట్టుగా ఈ సరఫరా కూడా సరిపోవడం లేదు. పైగా విలీన గ్రామాల్లో నల్లా సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఉండగా.. హైలెవల్ ప్రాంతాల్లో రోజు విడిచి రోజు.. అదీ కొద్దిసేపు మాత్రమే నల్లా నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రధానంగా సరస్వతినగర్, తీగలగుట్టపల్లి డివిజన్లలో ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తుండగా.. హైలెవల్ ప్రాంతాలైన విద్యానగర్, సుభాష్‌నగర్, మంకమ్మతోట, సప్తగిరికాలనీ, మార్కండేయనగర్, చైతన్యపురి, భాగ్యనగర్, బుట్టి రాజారాం కాలనీల్లో రోజు విడిచి రోజు కొద్ది సేపే నీరు సరఫరా చేస్తున్నారు. కోర్టు, విద్యానగర్, రాంనగర్, ఎస్ఆర్ఆర్, అంబేద్కర్‌నగర్ వాటర్‌ట్యాంక్ రిజర్వాయర్ల పరిధిలో నీటి సరఫరాకు ఇబ్బదులు వచ్చేలా ఉన్నాయని సంబంధిత మున్సిపల్ అధికారులు చెబుతుండగా.. మార్చి 6న జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశాల్లోనూ తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్సారెస్పీ నీటిని ప్రభుత్వం విడుదల చేయాలని తీర్మానమూ చేయడం గమనార్హం.

పలు ప్రాజెక్టుల్లోనూ తగ్గిన నీటిమట్టం

ఉత్తర తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ (ఎస్సారెస్పీ) పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు (90.3 టీఎంసీలు) కాగా ప్రస్తుతం 1066.8 అడుగుల (23.26 టీఎంసీల) నీరు నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు. గతేడాది ఇదే సమయానికి ఎస్సారెస్పీలో 1074.10 అడుగుల(37.612 టీఎంసీల) నీరు నిల్వ ఉన్నట్టు తెలిపారు. వివిధ కాలువలకు, ఎత్తిపోతల పథకాలకు 9874 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగుల (17.802 టీఎంసీలు) కాగా ప్రస్తుతం 1394.46 అడుగుల(6.476 టీఎంసీల) నీరు నిల్వ ఉంది. ప్రధాన కాలువలకు 1156 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 74.00 మీటర్లకు గాను 71.12 మీటర్ల నీరు నిల్వ ఉంది. ప్రస్తుతం అన్ని గేట్లను మూసివేశారు. అవుట్ ఫ్లో ఎడమ కాలువకు 60 క్యూసెక్కులు, కుడి కాలువకు 3 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.

513.90 అడుగులకు 'సాగర్' నీటిమట్టం

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం డెడ్ స్టోరేజ్‌కు చేరుకుంటుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు (312 టీఎంసీలు) కాగా ప్రాజెక్టు కనీస నీటిమట్టం 510 అడుగులు. ప్రస్తుతం 513.90 అడుగుల (138.3868 టీఎంసీలు) వద్ద నీరు నిల్వ ఉంది. మరో 3 టీఎంసీల నీరు తగ్గితే రిజర్వాయర్ డెడ్ స్టోరేజీకి చేరుకోనున్నది. ఎస్ఎల్‌బీసీ ద్వారా 1350క్యూసెక్కుల నీటిని మాత్రమే దిగువకు విడుదల చేస్తున్నారు.



నీటి ఎద్దడి ఉందనే అపోహ వద్దు..

నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని ప్రతిపక్షాలు అపోహ సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అలా చేయవద్దన్నారు. ఈ నెల 9న ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన.. తాగునీటి విషయమై ప్రకటన విడుదల చేశారు. ఈ సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా మాత్రమే కేవలం నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచిస్తున్నామని పేర్కొన్నారు. కరీంనగర్‌లో తాగునీటికి ఇబ్బందులు ఉండకుండా చూడాలని పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా సహా కలెక్టర్ పమేలా సత్పతికి సైతం ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు.

- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కవిత అరెస్టుపై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

- రాస్తారోకోలు, ధర్నాలు
- ప్రధాని మోడీ దిష్టిబొమ్మలు దహనం

నవతెలంగాణ- విలేకరులు



ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించాయి. ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం చేశారు.

ఆదిలాబాద్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన ర్యాలీ చేపట్టారు. కలెక్టర్ చౌక్‌లో రాస్తారోకో చేపట్టారు. బీజేపీ దిష్టి బొమ్మను దహనం చేయడానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం బీజేపీ ఫ్లెక్సీని దహనం చేసి కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉట్నూర్‌లో ఐబీ చౌరస్తాలో నిరసన తెలిపారు. మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ మండల పరిధిలోని నేషనల్ హైవేపై రాస్తారోకో నిర్వహించారు. కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు.

ఖమ్మం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సత్తుపల్లిలో ప్రధాన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు.



మధిరలో తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట జెడ్పీ చైర్మెన్ లింగాల కమల్‌రాజ్ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన తెలిపారు. నేలకొండపల్లిలో కోదాడ-ఖమ్మం ప్రధాన రహదారిపై మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో అమర వీరుల స్థూపం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ములకల పల్లిలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పరిధిలోని సాగర్ హైవేపై రాస్తారోకో నిర్వహించారు. ఆమనగల్, కడ్తాల్ మండల కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి, దిష్టి బొమ్మలు దహనం చేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు.

నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో బీఆర్ఎస్ నియోజకవర్గం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు.

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. మిర్యాలగూడలో, నాగార్జున సాగర్‌లోని మాచర్ల -హైదరాబాద్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. దేవరకొండలో రాస్తారోకో చేశారు. మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ను, ప్రముఖ న్యాయవాది గాజుల ఆంజనేయులును పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణతల్లి విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. చివ్వెంల మండల కేంద్రంలో ఖమ్మం -సూర్యాపేట రహదారిపై బైటాయించారు. మునగాల మండల కేంద్రంలో జాతీయ రహదారిపై, కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్‌లో రాస్తారోకోలు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రిన్స్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఆలేరు పట్టణ కేంద్రంలో రాస్తారోకో, యాదగిరి గుట్టలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు.

లెఫ్ట్ ఫ్రంట్ మార్చ్

కోల్‌కతా : వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తుల అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ లెఫ్ట్ ఫ్రంట్ శనివారం కోల్‌కతాలో మార్చ్ నిర్వహించింది. ధర్మతల నుంచి పార్క్ సర్కస్ వరకు ఈ పాదయాత్ర సాగనుంది.

రాష్ట్రంలోని 16 లోక్‌సభ స్థానాలకు లెఫ్ట్ ఫ్రంట్ తన అభ్యర్థులను ప్రకటించింది.

'బంగ్లా బచావో-దేశ్ బచావో' అన్న నినాదాలు హోరెత్తాయి. ఈ ఎన్నికల్లో ' బీజేపీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలను ఓడించండి- ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని, పౌర హక్కులను కాపాడండి' అని ప్రజానీకానికి లెఫ్ట్ ఫ్రంట్ పిలుపునిచ్చింది. అవినీతి, దోపిడీని నిరోధించేందుకు తీర్పు ఇవ్వండి.

పార్లమెంట్‌లో ప్రజల గొంతుకను బలపరిచేందుకు వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తుల అభ్యర్థులను గెలిపించండి అని లెఫ్ట్ ఫ్రంట్ నేతలు కోరారు. పౌరసత్వ సవరణ చట్టం పేరుతో విభజన రాజకీయాలను ఆపాలని వారు డిమాండ్ చేశారు.

రాజ్యాంగ విరుద్ధమైన ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బీజేపీ మనీలాండరింగ్‌కు పాల్పడిందని, ఆ డబ్బు అంతటిని కక్కించాలని లెఫ్ట్ ఫ్రంట్ నేతలు కోరారు.



మోడల్ స్కూల్ టీచర్లను విద్యాశాఖలో విలీనం చేయాలి

- 010 ద్వారా జీతాలు చెల్లించాలి : సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉపాధ్యాయులను పాఠశాల విద్యాశాఖ సంచాలకుల కార్యాలయంలో విలీనం చేయాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. వారికి 010 హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా జీతాలను చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన శనివారం లేఖ రాశారు. రాష్ట్రంలో 357 మోడల్ స్కూళ్లను 2013-14 విద్యాసంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో 194, ఏపీలో 163 మోడల్ స్కూళ్లు భౌగోళికంగా ఉన్నాయని వివరించారు. ఈ పాఠశాలలు 75 శాతం కేంద్ర నిధులు, 25 శాతం రాష్ట్ర నిధులతో ఏర్పాటయ్యాయని తెలిపారు. 2015-16 విద్యాసంవత్సరం నుంచి ఈ స్కూళ్లను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేశారని పేర్కొన్నారు. అప్పటి నుంచి ఈ స్కూళ్ల నిర్వహణ నిధులను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నదని వివరించారు. వాటి సొసైటీ కూడా పాఠశాల విద్యాశాఖ సంచాలకుల కార్యాలయం ఆధ్వర్యంలో ఉంటుందని తెలిపారు. ఏపీ ప్రభుత్వం మోడల్ స్కూళ్లను పాఠశాల విద్యాశాఖ కమిషనరేట్ పరిధిలో విలీనం చేసిందని గుర్తు చేశారు. ఈ స్కూళ్లలో పనిచేస్తున్న ప్రిన్సిపాళ్లు, పీజీటీ, టీజీటీ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా జీతాలిస్తామంటూ ప్రకటించిందని పేర్కొన్నారు. తెలంగాణలోని మోడల్ స్కూళ్లను కూడా పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ పరిధిలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. వాటిలో పనిచేస్తున్న ప్రిన్సిపాళ్లు, పీజీటీ, టీజీటీ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా జీతాలిచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులిచ్చేలా ఆదేశించాలని కోరారు.



ఈడీ కేసుల్లో కేజ్రీవాల్‌కు బెయిల్

న్యూఢిల్లీ : ఈడీ కేసుల్లో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిలు లభించింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో విచారించేందుకు ఎనిమిదిసార్లు సమన్లు జారీ చేసినా హాజరు కావడం లేదంటూ కేజ్రీవాల్ పై ఈడీ ఫిర్యాదు చేయడం, న్యాయస్థానం ఆదేశాల నేపథ్యంలో శనివారం ఆయన ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టుకు హాజరయ్యారు.

ఆయనపై పెట్టిన కేసులు బెయిల్ పొందడానికి అవకాశం ఉన్న సెక్షన్లని న్యాయమూర్తి తెలిపారు. రూ.15వేల పూచీకత్తు, లక్ష రూపాయల ష్యూరిటీపై ఈడీ చేసిన రెండు ఫిర్యాదుల్లోనూ కేజ్రీవాల్ కు కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

పూచీకత్తును సమర్పించి కోర్టు అనుమతితో కేజ్రీవాల్ వెళ్లిపోయారు. సీఆర్‌పీసీ సెక్షన్ 207 కింద పత్రాలను తనకు అందజేయాలంటూ కేజ్రీవాల్ పెట్టుకున్న దరఖాస్తును ఏప్రిల్ 1న కోర్టు విచారించనుంది.

పశుమిత్రలను కార్మికులుగా గుర్తించాలి

- వేతనాలు నిర్ణయించాలి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పశుమిత్రలను కార్మికులుగా గుర్తించాలనీ, వారికి వేతనాలను నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, పశుమిత్ర వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసు మాధవి డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లో పశుమిత్ర కార్మికుల సదస్సు నిర్వహించారు. దీనికి శారద అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పశుమిత్రలు వేతనంగానీ, పారితోషికాలుగానీ లేకుండా పనిచేస్తున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పశుసంపదను కాపాడటంలో పశుమిత్రలదే కీలక పాత్ర అన్నారు. పశువులకు సోకే 12 నుంచి 20 రకాల వ్యాధులను వారు నయం చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పశుమిత్రలకు మోసం చేసిందన్నారు. ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ సదస్సులో సమ్రీన్, ప్రియాంక, విజయ, వీరమ్మ, రాజేశ్వరి, సంధ్య, తార, మెహరాజ్, లలిత, తదితరులు పాల్గొన్నారు.

'నేషనలిస్ట్' హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా అబ్దుల్ కలీం



నవతెలంగాణ - సంతోష్‌నగర్

నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా మహమ్మద్ అబ్దుల్ కలీం ఎన్నికయ్యారు. హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ యాదవ్, ఉపాధ్యక్షులు మహమ్మద్ బాసరత్ ఉల్లా, మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ పాషా, మలావత్ విట్టల్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెగా సిటీ పాఠశాలలో సైన్స్ ఫెయిర్



నవతెలంగాణ - హయత్ నగర్

హయత్‌నగర్‌లోని మెగా సిటీ పాఠశాలలో శనివారం ఘనంగా సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా సిటీ డైరెక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్‌తో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను బయటకు తీయవచ్చు అని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఫెయిర్ అందర్నీ ఆకర్షించిందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ స్వాతి, ప్రిన్సిపాల్ వాసు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'డ్రౌసి డ్రైవింగ్'పై అవగాహనా కార్యక్రమం



నవతెలంగాణ-సిటీబ్యూరో

డ్రంక్ డ్రైవ్‌తో పాటు మరో కారణం వల్ల కూడా చాలా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.. అదే 'డ్రౌసి డ్రైవింగ్'(మగత నిద్రలో డ్రైవింగ్ చేయడం). డ్రంక్ డ్రైవ్ తో పాటు చాలా డేంజరస్ ఈ డ్రౌసి డ్రైవింగ్. దీనివల్ల ఇండియాలో దాదాపు 40శాతం యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. అందుకే కాంటినెంటల్ హాస్పిటల్స్, సైబరాబాద్ పోలీస్ విభాగం వారితో కలిసి....'డ్రౌసి డ్రైవింగ్ ప్రివెన్షన్' పేరుతో ఒక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీసు విభాగంతో పాటు, 50 మందికి పైగా తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఉన్నతోద్యోగులు పాల్గొన్నారు. ఇందులో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.కృష్ణకాంత్, ఆర్టీసీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.శైలజామూర్తి, డాక్టర్ పి.శ్రీనివాస్ డ్రౌసి డ్రైవింగ్ గురించి.. కాంటినెంటల్ హాస్పిటల్స్ ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా మందికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ప్రభుత్వంతో కలిసి రాబోయే రోజుల్లో మరిన్ని చేపడుతామన్నారు. తెలంగాణ ప్రభుత్వ అధికారులతో పాటు.. ఏఎన్జీ ఇన్ఫోటెక్ వైస్ ప్రెసిడెంట్ అరుణ్ బోడ లాంటి పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు చెందిన వాళ్లు ఈ కార్యక్రమానికి వచ్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 15వ తేదీన " వరల్డ్ స్లీప్ డే" మార్చి నెల మొత్తాన్ని -బ్రెయిన్ ఇంజూరీ అవేర్ నెస్" నెలగా జరుపుకుంటున్న సందర్భంగా.. ఈ డ్రౌసి డ్రైవ్ అవగాహనా కార్యక్రమాన్ని ప్రభుత్వ సంస్థలతో కలిసి కాంటినెంటల్ హాస్పిటల్స్ చేయడం తనకు చాలా సంతోషాన్నిస్తుందన్నారు ఫౌండర్ అండ్ చైర్మెన్ డాక్టర్ గురు ఎన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్మ్ నాలజిస్ట్ అండ్ స్లీప్ స్పెషలిస్ట్ డాక్టర్ నళిని నాగళ్ళ, న్యూరోసర్జన్స్ డాక్టర్ అజయ్ రెడ్డి, డాక్టర్ రణధీర్ కుమార్, మెదడు సంబంధిత శస్త్రచికిత్సలు చేసే డాక్టర్లు పాల్గొన్నారు.

మగత నిద్ర అంటే ఏమిటి..?

డ్రైవింగ్ చేస్తూ చేస్తూ..క్షణంపాటు నిద్రలోకి జారుకోవడం వల్ల, వాహనం అదుపు తప్పి.. రోడ్డు మీద జీవితాలు బలవుతున్నాయి. ఇలా కనురెప్పపాటు నిద్రలోకి జారుకోవడాన్నే మగతనిద్ర అంటారు.

వాటర్ ట్యాంక్‌ను కూల్చేయాలి : మల్ రెడ్డి రాంరెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్‌ను వెంటనే కూల్చివేయాలని మల్ రెడ్డి రాం రెడ్డి విజ్ఞప్తి చేశారు. కొత్తపేట న్యూ మారుతినగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో ఉన్న 30 ఏండ్ల కిందటి తాగునీటి ట్యాంక్ వాడుకలో లేకపోవడం వలన శిథిలావస్థకు చేరిన విషయాన్ని దేవాలయం నిర్వాహకులు మల్‌రెడ్డి రాంరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు శనివారం రాంరెడ్డి ఆ వాటర్ ట్యాంక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నెలల కిందటే శిథిలావస్థలో ఉన్న ట్యాంక్ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. వాటర్ ట్యాంక్ పూర్తిగా శిథిలావస్థకు చేరిందని దీనిని కూల్చేయకపోతే పెద్ద ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న ట్యాంక్‌ను వెంటనే కూల్చివేయాలని జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డికి కూడా విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. ఈ పరిశీలనలో కాలనీ అధ్యక్షుడు ప్రెసిడెంట్ మల్లేశం, సెక్రెటరీ కామేశ్వరరావు, దేవాలయం వైస్ చైర్మన్ వి. మురళీధర్ రావు, పి. గోపాలకృష్ణమూర్తి, కృష్ణమూర్తి, చైతన్యపురి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, మంజుల రెడ్డి, బాబు, శరత్ కుమార్, సంతోష్, శివ తదితరులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్‌కు నిధులు మంజూరు



• కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి

నవతెలంగాణ - హయత్ నగర్

మన్సూరాబాద్ డివిజన్‌లోని వివిధ కాలనీలకు రూ.419.02 కోట్ల పై చిలుకు జీహెచ్ఎంసీ నిధులు మంజూరయ్యాయని కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి వెల్లడించారు. డివిజన్ పరిధిలోని తన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యోదయ కాలనీ సంక్షేమ భవన నిర్మాణ పనులకు రూ.58.00 లక్షలు, సీఆర్ఎస్ క్లేవ్ కాలనీ సంక్షేమ నిర్మాణానికి రూ.22.00 లక్షలు, అనిత నగర్ కాలనీ సంక్షేమ భవన నిర్మాణానికి రూ.34.50లక్షలు, వినాయక్ నగర్ కాలనీ సంక్షేమ భవన నిర్మాణానికి రూ.34.50లక్షలు, చంద్రపురి కాలనీలో షటిల్ కోర్ట్ నిర్మాణానికి రూ.5.00 లక్షలు, చంద్రపురి కాలనీ, ప్రగతి నగర్‌లో ఓపెన్ జిమ్ పరికరాలకు రూ.30.50లక్షలు, మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో ఓపెన్ జిమ్ పరికరాలకు రూ.15.80 లక్షలు, హాకీమాబాద్ కాలనీ సీసీ రోడ్డు పనులకు రూ.19.00 లక్షలు, వీరభద్రనగర్ కాలనీ ఎస్సీ స్మశాన వాటికలో బోర్, బాత్రూంల నిర్మాణానికి రూ.2.10 లక్షలు, మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో ఉన్న కొలను లీకేజ్ పునరుద్ధరణ పనులకు రూ.4.00 లక్షలు, రంజాన్ నేపథ్యంలో మసీద్‌ల మెయింటెనెన్స్‌కు రూ.4.40 లక్షలు, ప్రధాన జంక్షన్ల అభివృద్ధి చేయు ప్రాంతాలు ఎల్బీనగర్ చౌరస్తాకు రూ.70.52 లక్షలు, కామినేని చౌరస్తాకు రూ.63.00 లక్షలు, ఆగమయ్య కాలనీలో పార్క్ అభివృద్ధికి రూ.6.00 లక్షలు, శివం హిల్స్ నుండి దుర్గా నగర్ వరకు సీసీ రోడ్డు పనులకు రూ.21.30 లక్షలు, పవన్ గిరి కాలనీ ఫేస్-2 సీసీ రోడ్డు పనులకు రూ.21.50 లక్షలు, వీకర్ సెక్షన్ కాలనీ బ్యాలెన్స్ వర్క్‌కు రూ.6.9 లక్షలు మంజూరైనట్టు వివరించారు. త్వరలోనే కాలనీలల్లో పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యంజాల సురేష్, మునగాల హరీష్ రెడ్డి, కదారి యాదగిరి యాదవ్, పవన్ పాల్గొన్నారు.



మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

నవతెలంగాణ - మీర్ పేట్

మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటి, పురుషులతో సమానంగా పేరు తెచ్చుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా..వివిధ రంగాలలో ప్రతిభను కనబరిచిన మహిళలకు జిల్లా కలెక్టర్ శశాంక్, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌లు శనివారం అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ సగం భాగంగా ఉన్న మహిళలు పురుషులకు తీసిపోని విధంగా మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. మహేశ్వరం మండలం బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న బత్తిన సుజాతకు రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ ఉత్తమ మహిళా అవార్డును అందజేశారు.

'అన్ని పార్లమెంట్ సెగ్మెంట్‌లలో మా అభ్యర్థులు పోటీ'



నవతెలంగాణ - సంతోష్ నగర్

దేశ వ్యాప్తంగా క్రైస్తవుల పట్ల ప్రభుత్వాలు, పార్టీలు అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా అన్ని పార్లమెంట్ సెగ్మెంట్‌లలో నేషనల్ క్రిస్టియన్ బోర్డ్ తరపున అభ్యర్థులు పోటీ చేస్తున్నారని జాతీయ అధ్యక్షుడు జాన్ మస్కు అన్నారు. యాకుత్‌పురా నియోజకవర్గం సంతోష్‌నగర్ డివిజన్ పరిధిలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలో ఒక్కొక్క నియోజకవర్గంలో 100 నామినేషన్లు దాఖలు చేయనున్నట్లు తెలిపారు. క్రైస్తవులను చులకనగా చూస్తున్న రాజకీయ పార్టీలకు గుణపాఠం చెప్తామన్నారు. మతమార్పిడి పేరుతో మా సంఘాలపైన పాస్టర్లపైన దాడి చేయడం, మా ఆస్తులను ఆక్రమించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా ఏ ప్రధాన పార్టీలు గానీ ప్రతిపక్షాలు గానీ నోరు మెదపడం లేదు, దీనికి కారణం చట్టసభల్లో మా క్రైస్తవులు లేకపోవడమే అని అన్నారు. అందుకే ఈ 2024లో ప్రతి నియోజకవర్గంలో వందమంది పాస్టర్లతో నామినేషన్లు వేయిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'జాతీయ లోక్ అదాలత్‌లో 4467 కేసులు పరిష్కారం'



నవతెలంగాణ - హయత్ నగర్

జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 4467 కేసులు పరిష్కారమైనట్టు 14వ అదనపు జడ్జి సల్మా ఫాతిమా, విడవ మదనపు జడ్జి సంకేత్ మిత్ర వెల్లడించారు. వనస్థలిపురం, హయత్ నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధీలలో జరిగిన కేసుల్లో పరిష్కారం కాదలచిన కేసులను శనివారం రాజీ కుదిర్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి సరళా కుమార్, ఏపీపీ అరుణోదయ కుమార్, ఏపీపీ నూతన్, వనస్థలిపురం, హయత్ నగర్, అబ్దుల్లాపురం మెట్టు ఇన్‌స్పెక్టర్లు అశోక్ రెడ్డి, రామకృష్ణ, అంజి రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈ. వేణుగోపాల్, బెంజ్ నెంబర్లు కే. కోటేశ్వర్ రెడ్డి, జి. శ్రీనివాస్ రెడ్డి, ఏ. రామ్మోహన్, హేమంత్, ప్రవీణ్ కుమార్, సతీష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ 24వ వార్డు ఆపిల్ ఎవెన్యూ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరారు. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డికి శనివారం కాలనీ వాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో ఉన్న దోమల బెడదను నివారించాలని కమిషనర్ కోరారు. మాసబ్ చెరువు కింద కాల్వ పారుతుండటం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర ఉన్న నీటి నిల్వల వలన దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కాలనీలో నెలకొన్న మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మాసబ్ చెరువు నుండి వచ్చే నీటి కాల్వను శుభ్రపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆపిల్ ఎవెన్యూ కాలనీ అధ్యక్షులు చెన్నారెడ్డి, గౌరవ అధ్యక్షులు రమణవిశ్వం, ప్రభాకర్ రెడ్డి, సుధాకర్, జగన్మోహన్ రావు పాల్గొన్నారు.

సమయంతో ఓ వైద్యుడి పోరాటం




• ఒమన్ నుంచి వచ్చిన రోగికి అత్యవసర ఆపరేషన్
• కిమ్స్ హాస్పిటల్ వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ నరేంద్రనాథ్ మేడా ఘనత

నవతెలంగాణ-సిటీబ్యూరో

అత్యవసర వైద్యం అంటే సమయంతో పోరాడాల్సి వస్తుంది. నిమిషాల మీద నిర్ణయాలు తీసుకోవాలి. వెను వెంటనే అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు చేయాలి. కిమ్స్ ఆస్పత్రికి చెందిన వాస్క్యులర్, ఎండోవాస్క్యులర్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ నరేంద్రనాథ్ మేడా బృందం సరిగ్గా ఇలాంటి నిర్ణయమే తీసుకుని ఒమన్ నుంచి వచ్చిన ఒక రోగి ప్రాణాలు కాపాడింది. డాక్టర్ నరేంద్రనాథ్ మేడా వివరాలను వెల్లడించారు. "ఈ రోగికి శరీరంలో గుండె నుంచి మంచి రక్తాన్ని ఇతర శరీర భాగలకు తీసుకువెళ్లే, ఉదర భాగంలోని రక్తనాళం (అయోర్టా) వాసింది. దానికి తమ సొంత దేశంలో శస్త్రచికిత్స చేయించుకున్నారు. కానీ ఆ చికిత్స విఫలం అవ్వడం వల్ల అక్కడ రక్తస్రావం మొదలైంది. ఈ విషయమై ఏం చేయాలో తెలియక వివిధ దేశాల్లోని హాస్పిటల్స్, అక్కడి విద్యా బృందాన్ని సంప్రదించగా, ఎలాంటి పరిష్కారం దొరక్క చివరికి కొంత మంది సలహా మేరకు సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రికి వచ్చారు. మేం రోగిని పరీక్షించి, ఈ కేసులో తక్షణం స్పందించాల్సిన అవసరం ఉందని గుర్తించి, వెంటనే చికిత్సకు ఓ ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం. బృహద్ధమని (అయోర్టా) వాచిన చోట స్టంట్ వేయడంతో పాటు మూత్రపిండాలకు వెళ్లే రక్తనాళాల్లోనూ రెండువైపులా స్టెంట్లు వేశాం. దీనివల్ల పాడైన బృహద్ధమని ప్రాంతం భాగవ్వడంతో పాటు రక్తసరఫరాను పునరుద్ధరించగలిగాం. మూత్రపిండాలకు వెళ్లే రక్తనాళాల్లోనూ స్టెంట్లు వేయడంతో, అతడి మూత్రపిండాల పనితీరు దెబ్బతినకుండా చక్కగా ఉంది" అని వివరించారు.

జూ పార్క్‌లో గాలాపాగోస్ తాబేలు ఇక లేదు..

• 125 ఏండ్ల వృద్ధాప్యంతో మృతి..



నవతెలంగాణ - ధూల్‌పేట్

నెహ్రూ జూలాజికల్ పార్క్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన, సందర్శకులను ఆకట్టుకున్న గాలాపాగోస్ జెయింట్ టార్టాయిస్, మగ తాబేలు(125) ఇక లేదు. వృద్ధాప్య తో శనివారం తెల్లవారుజామున మృతి చెందింది. ఈ వార్తను జీర్ణించుకోలేక వన్యప్రాణి ప్రేమికులు, ఎనిమల్ కీపర్స్, అధికారులు కంట తడి పెట్టారు. జూ ఆరంభం మొదలు జూ ప్రవేశానికి ముఖ ద్వారం వద్ద సందర్శకులను స్వాగతి స్తూ చిన్నారులను, పెద్దలను ఆకట్టుకునేది. గత 10 రోజుల నుండి వృద్ధాప్యం తో ఆహారం తీసుకోలేదని జూ వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ (వెట్) డాక్టర్ ఎం ఎ హకీమ్ తెలిపారు. ఆయన నేతృత్వంలోని జూ వెటర్నరీ బృందం 10 రోజుల నుండి చికిత్స అందించామని పేర్కొన్నారు. ఈ తాబేలు పురాతన నివాసులలో ఒకటి అని జంతు ప్రదర్శనశాల ప్రారంభమైనప్పటి నుండి ప్రముఖ ఆకర్షణగా నిలిచిందని అధికారులు తెలిపారు.

- పబ్లిక్ గార్డెన్స్ నుండి..

ఈ తాబేలు పబ్లిక్ గార్డెన్స్ (బాగ్-ఇ-ఆమ్) నుండి 1963లో జూకు మార్చారు. నీటిలో ఉండాల్సిన తాబేలు భూమి పై పాకుతూ అలరించింది.

- పోస్ట్ మార్టం..

రాజేంద్రనగర్‌లోని వెటర్నరీ సైన్స్ కాలేజ్‌లోని పాథాలజీ విభాగం ప్రొఫెసర్, హెడ్ డాక్టర్. డి. మాధురి, డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. స్వాతి, డిప్యూటీ డైరెక్టర్ (వెట్) డాక్టర్ ఎం. ఎ. హకీమ్ పోస్టుమార్టం నిర్వహించారు. రాజేంద్రనగర్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్, పాథాలజీ, శాంతి నగర్ వీబీఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ వై. లక్ష్మణ్, శాంతినగర్ పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి. శంభులింగం, జూ పార్కు అసిస్టెంట్ డైరెక్టర్ (వెట్) డాక్టర్ కే వై సుభాష్‌లు ప్రాథమిక పోస్ట్‌మార్టం నివేదికలో తాబేలు బహుళ అవయవాలు వైఫల్యం చెందడం వల్ల చనిపోయిందని వెల్లడించింది. తదుపరి పరిశోధనల కోసం నమూనాలను రాజేంద్రనగర్ వీబీఆర్ఐ, వెటర్నరీ కళాశాలకు పంపారు.

- ప్రగాఢ సంతాపం..

జూలోని గాలాపాగోస్ జెయింట్ తాబేలు మృతి పట్ల క్యూరేటర్, జూ సిబ్బంది ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

ముగిసిన తెలుగు జాతీయ సదస్సు



నవతెలంగాణ - హయత్ నగర్

'తెలంగాణ అస్తిత్వ పోరాట సాహిత్యం సమాలోచన' అనే అంశం మీద రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ సదస్సు హయత్ నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశానికి విచ్చేసిన ఆచార్య పిల్లల మర్రి రాములు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం దేశీ ప్రక్రియలకు, ఛందస్సు, సంస్కృతీ సంప్రదాయాలకు నిలయంగా పాల్కురికి సోమనాథుని కాలం నుండి ప్రత్యేకతను కలిగి ఉందన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య కాశీమ్ ప్రసంగిస్తూ తెలంగాణ ఉద్యమంలో పాట, ప్రజాసంఘాల పాత్ర కీలకమైన పాత్ర పోషించాయన్నారు.


కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జోత్స్నప్రభ అధ్యక్షతన జరిగిన ఈ ముగింపు సమావేశంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వ ఆచార్యులు బూర్గుల కేశవులు, పొట్టి శ్రీరాములు తెలంగాణ విశ్వ విద్యాలయం ఆచార్యులు రెడ్డి శ్యామల, సేవారత్న నక్క శ్రీనివాస్‌యాదవ్, సదస్సు కన్వీనర్ డాక్టర్ కే.సురేశ్, సదస్సు కో ఆర్డినేటర్ డాక్టర్ చింతల రాకేశ్ భవాని, డాక్టర్ గంజి శశిధర్, సరస్వతి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నోటీసులివ్వకుండా ఇండ్లు ఎలా కూల్చేస్తారు..?

• అక్రమ అరెస్టులు హేయమైన చర్య
• బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుపాన్ రెడ్డి







నవతెలంగాణ- బడంగ్ పేట్

రెవెన్యూ అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇండ్లను కూల్చివేశారు, అడగటానికి వెళ్లిన మమ్ములను పోలీసులు అరెస్టు చేయడం ఏమిటని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుపాన్‌రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ..మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండల్ అల్మాస్‌గూడ గ్రామంలోని సర్వే నెంబర్ 105కు మా పట్టా భూమికి ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 86/1 పోరంబోగు భూమిలో మా పెద్దలు రామిడి అంతిరెడ్డి, ముత్యంరెడ్డి, భిక్షపతి రెడ్డిలు 1994లో గ్రామ పంచాయతీ అనుమతి తీసుకొని మూడు పశువుల పాకలు నిర్మించుకున్నారని తెలిపారు. అంతేకాదు వాటికి కరెంట్ మీటర్లు, ఇంటి నెంబర్లు 9-2/1, 9-2/2, 9-2/3 తీసుకొని ఇంటి పన్నులు కూడా చెల్లిస్తున్నట్టు వివరించారు. 2015వ సంవత్సరంలో అప్పటి తెలంగాణ ప్రభుత్వం 59 జీవో జారీ చేసిందని, ప్రభుత్వ భూమిలో గాని పోరంబోగు భూమిలో గాని కట్టుకున్న ఇండ్లను రెగ్యూలరైజ్ చేసుకోవాలని చెబితే.. అప్పుడు ప్రభుత్వానికి ఒక్కొక్క ఇంటికి రూ.లక్ష, 55 వేల రూపాయలు చెలించి దరఖాస్తు చేసుకున్నామన్నారు. ఏ కారణం చేతనో కానీ ఆ షెడ్లను రెగ్యూలరైజ్ చేయలేదని, తిరిగి 2023 సంవత్సరంలో మరొక్క సారి 59 జీవో ద్వారా అవకాశం కల్పించిందన్నారు. వాటిని అమలు చేయడం కోసం మరొకసారి ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నామని తెలిపారు. శనివారం తెల్లవారు జామున 4-45 నిమిషాలకు బాలాపూర్ మండల రెవెన్యూ అధికారులు, తహసీల్దార్, పోలీస్ సిబ్బంది మాకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా ఇండ్లను కూల్చివేసి, పశువులను రోడ్డుపై వదిలేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై అడగడానికి వెళ్లిన మమ్మలను (రామిడి అంతిరెడ్డి, ముత్యంరెడ్డి, మల్లారెడ్డి, రామిడి తుఫాన్ రెడ్డిలను) అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం ఏంటని ప్రశ్నించారు. ఈ రోజు జరిగిన దుర్ఘటనతో పశువులు నీళ్ళు, మేత లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఈ భూమిలో 35 సంవత్సరాలుగా షెడ్లు నిర్మించుకొని జీవనోపాధి సాగిస్తున్న సంగతి అల్మాస్ గూడ గ్రామస్థులందరికీ తెలుసునని, కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులే కక్షపూర్వకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కవిత అరెస్టును ఖండిస్తూ ధర్నాలు



నవతెలంగాణ - హయత్ నగర్

ఎల్బీనగర్ చౌరస్తాలో నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ నాయకులు శనివారం ధర్నా చేప ట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దాయనంద్ గుప్తా మాట్లాడుతూ సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉండగా.. ఈడి కుట్రపూరితంగా కవితను అరెస్టు చేయడం రాజకీయ కక్ష సాధింపు చర్యగా అభివర్ణించారు. రాజకీయంగా కేసీఆర్‌ను ఎదుర్కొనే ధైర్యం లేక మహిళా నేత కవితను అరెస్టు చేశారని మండిపడ్డారు. అరెస్టులతో బీజేపీ బెదిరింపు చర్యలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఈ ధర్నాలో మాజీ కార్పొరేటర్లు, ఉద్యమకారులు, పలు విభాగాల కమిటీ చైర్మన్లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - సంతోషనగర్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ యాకుత్‌పురా నియోజకవర్గం కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సామ స్వప్న సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్, కురుమగూడ ఉపాధ్యక్షులు ఆమంచి లక్ష్మయ్య, అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా అటెండర్ అదృశ్యం



నవతెలంగాణ-జవహర్‌నగర్

స్నేహితులను కలవడానికి ఇంటి నుండి బయటకు వెళ్లిన మహిళ అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బి ధనలక్ష్మి వాటర్ బోర్డులో అటెండర్ గా పని చేసుకుంటూ జవహర్ నగర్ లోని శాంతి నగర్ లో నివాసం ఉంటోంది. ధనలక్ష్మి భర్త, కొడుకు చనిపోగా కూతురు పెండ్లి చేసుకుని చిక్కడపల్లిలో నివాసం ఉంటోంది. ధనలక్ష్మి ఈ నెల 10న ఆదివారం మధ్యాహ్నం తన స్నేహితులను కలవడానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కల్లు తాగే అలవాటు ఉన్న ఆమె 2-3 రోజుల తర్వాత ఇంటికి తిరిగి వచ్చేదని, ఈ సారి ఇంటికి తిరిగి రాకపోవడంతో బంధువుల ఇంట్లో ఆమె కోసం వెతికినా ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో ధనలక్ష్మి సోదరుడు టమాట గగన్ సింగ్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

- కార్పొరేటర్ బండారు శ్రీవాణి



నవతెలంగాణ-ఉప్పల్

రామంతపూర్ డివిజన్ అభివృద్ధికి పెండింగ్ పనులు పూర్తి చేసేలా నిధులు కేటాయించాలని కోరుతూ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డిని రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సాంక్షన్ అయ్యి పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎన్నికల కోడ్ వచ్చిందని సాంక్షన్ అయిన పనులు, శంకుస్థాపన చేసిన పనులను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పూర్తి చేయాలని కోరారు. జోనల్ కమిషనర్ స్పందిస్తూ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

మతపరంగా ఓట్లను కొల్లగొట్టేందుకే సీఏఏ



- స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరి రావు
- సీఏఏపై చర్చ కార్యక్రమం

నవతెలంగాణ-కాప్రా

మతపరంగా ఓట్లను కొల్లగొట్టేందుకే పాలకవర్గాలు సీఏఏ అమలు చేస్తున్నారని స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరి రావు అన్నారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో సీఏఏ(పౌరసత్వ సవరణ చట్టం) అంశంపై చర్చ కార్యక్రమం జరిగింది. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. చర్చ కార్యక్రమం ప్రారంభిస్తూ ఆయన మాట్లాడారు. పౌరసత్వ సవరణ చట్టం 2019లో చట్టం చేసినప్పటికీ ఇప్పుడు ఎన్నికల ముందు అమలులోకి తీసుకువచ్చారన్నారు. 2019కి ముందు చట్టానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు జరిగాయని గుర్తు చేశారు. ఆ సమయంలో వేల కేసులు, వందల మంది చనిపోవడం జరిగిందన్నారు. కరోనా కారణంగా తాత్కాలికంగా కొంత సద్దుమణిగినా దానిని ఆసరా చేసుకొని నేడు ప్రజల్లో వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు, తద్వారా మతపరంగా ఓట్లను కొల్లగొట్టే విధంగా నేటి పాలకులు వేసిన పాచిక సీఏఏ అన్నారు. మొదటగా శ్రీమన్నారాయణ వ్యాస రూపంలో ప్రజెంటేషన్ చేశారు. భారతదేశం లౌకిక తత్వం పునాదిగా ఏర్పడిందని, దానికి మన రాజ్యాంగం ఎంతో పటిష్టంగా రూపొందించిందని అన్నారు. నేడు సీఏఏ ఏర్పాటుచేసిన కారణం పైకి ఒకటి చెప్పినా అసలు విషయం మతపరంగా ముస్లింలను వేరుపరచడం కోసం చేసిన ఎత్తుగడగా ఉంది అన్నారు. అఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాలలో అణిచివేతకు గురై భారతదేశంలో వచ్చిన ముస్లింలు మినహా మిగిలినవారికి పౌరసత్వం ఇచ్చే చట్టం చేసినట్టు తెలిపారు. ఇలా మత ప్రాతిపదిక మీద విభజించటం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. జయరాజు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని నిర్వీర్య పరచడానికి వేసిన పన్నాగం ఇదని.. భారత ప్రజలందరూ వ్యతిరేకించాలని చెప్పారు. షేక్ షావలి మాట్లాడుతూ అందరికీ సమాన హక్కులు కలిగి ఉండటానికి భిన్నంగా ఈ చట్టం రూపొందించారని ఇది దేశ సమగ్రతకి నష్టకరమన్నారు. దీనిపై ఆందోళనలు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. జయప్రకాష్ మాట్లాడుతూ నేటి పాలకులు ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని ప్రజల్లో రుద్దటానికి ఇటువంటి చట్టాలను పావులుగా ఉపయోగించుకుంటున్నారని అన్నారు. పీబీ చారి మాట్లాడుతూ హిందువుల ఓట్లను కొల్లగొట్టాలని ఈ చట్టం తీసుకొచ్చారని చెప్పారు. అటు నేపాల్ ఇటు శ్రీలంక తదితర దేశాల నుంచి భారతదేశానిక అనేకమంది హిందువులు వచ్చారని.. వారికి ఇది వర్తించదన్నారు. అంటే హిందువులకు కూడా ఇది అనుకూలం కాదు అనే విషయం అర్థం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోమటి రవి, ప్రసాద్ బాబు రాజమల్లు, వెంకట్, శారద వెంకటేశ్వరరావు ప్రసంగించారు. శ్రీనివా సరావు, వెంకట్, శారద, లక్ష్మయ్య, షేక్షావలి, జయప్ర కాష్, ప్రసాద్ బాబు, ఉన్నికృష్ణ, గౌసియా, పిబి చారి, వెంకటేశ్వరరావు, రాజమల్లు, లక్ష్మయ్య, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయా లని జిల్లా ఎన్నికల అధికారి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం భారత ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఆయన వివిధ విభాగాల నోడల్ అధికారులతో సమావేశమయ్యారు. ఎన్నికలకు నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి 25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందనీ, మే 13న పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాల న్నారు. 24, 48, 72 గంటల్లో నిబంధనల మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్, ప్రయివేటు స్థలాల్లో పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, అడ్వర్టయిజ్మెంట్స్, కటౌట్స్ తొలగిం చాలని ఆదేశించారు. 1950 ద్వారా, కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని, "సి" విజిల్ యాప్ ఫిర్యాదులను వంద నిమిషాల్లో పరిష్కారం చేయా లని ఆదేశించారు. ఎంసీసీ టీంలు క్షేత్రస్థాయిలో నిబంధ నలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, నోడల్ అధికారులు, ఎన్నికల సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి తాత్కాలికంగా రద్దు

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతీ సోమ వారం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

పార్క్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ ఈసీ నగర్ పరిధిలో గల తెలంగాణ దశాబ్ది పార్క్ (జెన్ గార్డెన్) పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్క్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి పార్కులను కాలనీ వాసులు వినియోగించుకోవాలని అన్నారు. కాలనీ వాసుల కోరిక మేరకు ఓపెన్ జిమ్ కూడా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తాం



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.శనివారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెం.5లోని బౌద్ధ నగర్ లో మున్సిపల్ జనరల్ ఫండ్స్ రూ.5 లక్షలతో నిర్మించిన పార్క్ ప్రహరీ గోడ, వార్డ్ నెం 18 ఓల్డ్ విలేజ్‌లో రూ. 3. లక్షలతో చేపడు తున్న సీసీ రోడ్డు నిర్మాణం, వార్డ్ నెం. 19లోని అరవింద్‌నగర్ కాలనీలో రూ.13.30 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి, ఓల్డ్ విలేజ్‌లో రూ.3 లక్షలతో చేపడుతున్న డ్రయినేజీ పనికి చైర్ పర్సన్ శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగారం మున్సిపల్‌లో దశల వారీగా ఆయా కాలనీలల్లో అభివద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్ , కౌన్సిలర్ లు అన్నం రాజు లావణ్య శ్రీనివాస్ , సుర్వి శ్రీనివా స్ గౌడ్ , పంగ హరి బాబు , కాలనీ వాసులు పాల్గొన్నారు.



సీఎంను కలిసిన రెడ్డి జేఏసీ నేతలు

నవతెలంగాణ-కాప్రా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో శనివారం తెలంగాణ రెడ్డి జేఏసీ నేతలు పైళ్ళ హరినాథ్ రెడ్డి, డీకే వసంత రెడ్డి, తుమ్మల మధుకర్ రెడ్డి, గోపు జైపాల్ రెడ్డి, అజ్జుల కిషన్ రెడ్డిలు కలిశారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయం, 100 రోజుల పాలన పూర్తి అయిన సందర్భంగా సీఎంకు అభినందనలు తెలిపారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియ, భవిష్యత్తు లక్ష్యాలపై చర్చించారు. రెడ్లలలో నిరుపేద కుటుంబాల సంక్షేమం, ఉపాధి, పేద విద్యార్థులకు విదేశీ విద్య, ఉద్యోగ అవకాశాల కల్పనకు రూపొందించాల్సిన ప్రణాళికలు, విధివిధానాలను వారు సీఎం దృష్టికి తీసుకువెళ్ళారు.

'అన్ని వర్గాలకు నాణ్యమైన విద్య'



నవతెలంగాణ-ఘట్కేసర్

అన్ని వర్గాలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ మేడ్చల్ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం ఘటకేసర్ మండల కేంద్రంలోని గురుకుల విద్యా సంస్థను మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, జెడ్పీ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రా రెడ్డితో కలిసి సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పాలనలో విద్యా వ్యవస్థ పూర్తిగా విచ్ఛిన్నం అయ్యిందన్నారు. రేవంత్ రెడ్డి నేతత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు ఘటకేసర్ లోని గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, గదుల విస్తరణ కోసం రూ.కోటి యాభై లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, బీబ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, ఘట్ కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు, కౌన్సిలర్లు ,యూత్ కాంగ్రెస్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దమ్మాయిగూడా మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి



- చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-కీసర

దమ్మాయిగూడా మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్టు చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శనివారం దమ్మాయిగూడా మున్సిపాలిటీలోని 7వ వార్డులో రూ. 39 లక్షల 70 వేల మున్సిపల్ సాధారణ నిధులతో భూగర్భ మురికి కాలువ నిర్మాణం , సీసీ రోడ్డు నిర్మాణం పనులకు చైర్ పర్సన్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దశల వారిగా ఆయా కాలనీలల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో , మున్సిపల్ కమిషనర్ రాజ మల్లయ్య, స్థానిక వార్డు కౌన్సిలర్ మాదిరెడ్డి పావని రెడ్డి కాలనీ వాసులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ చిలుకనగర్ డివిజన్ అధ్యక్షునిగా ములకలపల్లి రాజేష్

నవతెలంగాణ-ఉప్పల్

కాంగ్రెస్ చిలుకనగర్ డివిజన్ అధ్యక్షునిగా పార్టీ సీనియర్ నాయకులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివద్ధి, బలోపేతం లక్ష్యంగా డివిజన్‌లోని ప్రతీ కార్యకర్తను అందరిని కలుపుకొని ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమంలో అందరినీ మమేకం చేసుకొని కార్యక్రమలు చేస్తానని తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యూత్ నాయకులు పాల్గొన్నారు. తన పదవికి సహకరించిన, కాంగ్రెస్ ఉప్పల్ ఇన్‌చార్జి పరమేశ్వర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

మూడుచింతలపల్లి మండలం అనంతరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండు నర్సింలు శనివారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. సమాచారం అందుకున్న కొల్తూరు మాజీ ఉపసర్పంచ్ జైపాల్ రెడ్డి అనంతారం లోని మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా అంత్యక్రియల నిమిత్తం బాధిత కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.
నవతెలంగాణ-శామీర్ పేట





రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారితో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం అయన హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల అధికారులతో పార్లమెంటు ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం నుంచే పార్లమెంటు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున తక్షణమే పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగులు, వివిధ రకాల ప్రచార సామాగ్రిలు తొలగించాలన్నారు. 24, 48, 72 గంటల్లో తొలగించాల్సిన వాటిని సకాలంలో తొలగించాలని, ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని చెప్పారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈవీఎంల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. సోషల్ మీడియాలో వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి తక్షణమే స్పందించాలన్నారు. ఎన్నికల షెడ్యూల్‌తో పాటు, ఎన్నికల నిర్వహణ వివరాలను మీడియాతో పాటు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. సువిధ ద్వారా ఇచ్చే అన్ని అనుమతులకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి తూచా తప్పకుండా అమలు చేయడం, ఎన్నికలపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం వంటి అంశాలపై దృష్టి సారించాలని కోరారు. అడిషనల్ సీఈవో లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్ పార్లమెంట్ ఎన్నికలకు పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, మల్కాజిగిరి డీసీపీ నిఖిత పంత్, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్లు అభిషేక్ అగస్త్య, విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఏఆర్ఓలు, ఎన్నికల సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కవిత అరెస్టుపై భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు

- పలు చోట్ల బీజేపీ ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం
- ప్రధాని మోడీ,బీజేపీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు







నవతెలంగాణ-కాప్రా

భారత జాగతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టును నిరసిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ దిష్టిబొమ్మను రాధిక క్రాస్ రోడ్డు , మల్లాపూర్ శివ హోటల్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాటాడుతూ ఐటీ, ఈడీ, సీబీఐ లాంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రతిపక్ష పార్టీలను అణచివేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రయోగిస్తోందని విమర్శించారు. అక్రమ కేసులను ఎత్తివేసేంతవరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు, ఉద్యమకారులు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ : కేంద్రంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రతిపక్ష పార్టీల నేతలను ఇబ్బందులకు గురి చెయ్యడమే లక్ష్యంగా బీజేపీ సర్కార్ కుట్రలు చేస్తున్నదని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. వరంగల్ జాతీయ రహదారిపై బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రధాని మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత అనైతిక అరెస్టును ఖండిస్తు, కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని కేడి కలిసి కట్టుగా బీఆర్ఎస్ పై కుట్ర పన్నారని ఆరోపించారు. మోడీ వచ్చే ముందు ఈడీ వస్తుందని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల ముందు బీజేపీ కాంగ్రెస్‌లు బీఆర్ఎస్ పై కుట్రలు పన్నారని, ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల మళ్ళీ బీజేపీ కాంగ్రెస్, బీఆర్ ఎస్ పై కుట్రలో భాగంగానే కవితని అరెస్ట్ చేశారని అన్నారు. బడేమియా - చోటేమియా (బీజేపీ - కాంగ్రెస్) కేంద్రంలో మోడీ, రాష్ట్రంలోని కేడి కలిసి కట్టుగా ఇద్దరూ కలిసి ఆడుతున్న డ్రామా అని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు,బీ.ఆర్.ఎస్ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జవహర్‌నగర్ : ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమని, అరెస్టులతో తెలంగాణ సమాజం భయపడదని ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని బీఆర్ఎస్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్ హెచ్చరించారు. ఆయన ఆధ్వర్యంలో జవహర్ నగర్ ప్రధాన చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యమాల చరిత్ర కలిగిన బీఆర్ఎస్ అక్రమ అరెస్టులకు జంకదని, న్యాయపోరాటం పోరాటానికి సిద్ధమవు తామన్నారు. దర్యాప్తు సంస్థలచే అక్రమ కేసులు పెట్టించి బెదిరింపుల కు దిగితే తెలంగాణ ఆడబిడ్డలు ఉవ్వెత్తున లేస్తారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత క్లీన్ చీట్‌తో బయటికి వస్తుందని న్యాయస్థానాలపై తమకు నమ్మకం ఉందని తెలిపారు. అనంతరం ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేక లలిత యాదవ్, నాయకులు ఆలూరి రాజశేఖర్, రెడ్డి శెట్టి మహేష్, జిట్టా శ్రీనివాస్ రెడ్డి, బండకింది ప్రసాద్ గౌడ్, సుధాకర్ చారి, సింగన్న బాలరాజు పటేల్, సిద్దులు యాదవ్, రమేష్ చారి, నరసింహ యాదవ్, కాసిం, నరసింహులు, పౌలు, జక్కుల భాస్కర్ పటేల్, సతీష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కీసర : ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ నాగారం మున్సిపల్ అధ్యక్షుడు తెల్ల శ్రీధర్ అన్నారు.శనివారం నాగారంలో కవిత అరెస్ట్ కు నిరసనగా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్య గా ఈడి అధికా రులతో కవితను అరెస్ట్ చేయడం సమంజసం కాదన్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్ కౌకుంట్ల అనంత్ రెడ్డి , కోఆప్షన్ సభ్యులు షఫీ , బీఆర్ఎస్ నాయకులు నిమ్మల శ్రీనివాస్ , గండి అంజయ్య గౌడ్ ,సుధాకర్ రెడ్డి ,జగన్మోహన్ రెడ్డి ,శ్రీనివాస్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ : రాజకీయ కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారని బీఆర్ఎస్ నాయకులు కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ రహదారి44 పై బీఆర్ఎస్ మేడ్చల్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు జాతీయ రహదారి పై బైఠయించి నిరసన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ,బీజేపీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టు అప్రజాస్వామికమైన అనైతిక చర్యగా అభివర్ణించారు. నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్,వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, నాయకులు రాజమల్లారెడ్డి,మద్దుల శ్రీనివాస్ రెడ్డి, భాగ్యరెడ్డి,విష్ణు చారి, మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ గౌడ్, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు,గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



పీజీ మహిళా విద్యార్థుల కోసం భోజనశాల



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్‌టీయూ యూనివర్సిటీలో పీజీ మహిళా విద్యార్థుల కోసం ఉత్తమ సౌకర్యాలతో కూడిన భోజనశాలను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కట్టా నర్సింహా రెడ్డి పాల్గొని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ డా. కె. విజయ కుమార్ రెడ్డి, డా. కె. వేంకటేశ్వరరావు, చీఫ్ ఇంజనీర్ డా వెంకటేశ్వర్ రెడ్డి, పలువరు డైరెక్టర్స్, కాలేజ్ ప్రిన్సిపాల్, హాస్టల్ వార్డెన్ డాక్టర్ ఉమా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆంథోనీ హై స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుచిత్రలోని ఆంథోనీ సెయింట్ హై స్కూలులో శనివారం ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. గ్రాడ్యుయేషన్ డే దినోత్సవ సందర్భంగా యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్‌లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో చిన్నారి విద్యార్థుల నృత్య సంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుందర రాజు, ప్రిన్సిపాల్ సరిత విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కవిత అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ నిరసన



నవతెలంగాణ-కూకట్‌పల్లి

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా, కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్‌ల ఆదేశాల మేరకు, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ శ్రేణులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వయంప్రతిపత్తి గల సంస్థలను బీజేపీ పార్టీ రాజకీయ కక్షలు సాధించడానికి వాడుకుంటుందని విమర్శించారు. అయితే ప్రలోభాలు, లేదంటే.. కక్ష సాధింపు చర్యలు అన్న విధంగా బీజేపీ పార్టీ కుళ్లు రాజకీయం చేస్తుందని అన్నారు. కేవలం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తన ఉనికిని కాపాడుకోవడం కోసం మాత్రమే ఈడీ ని వాడుకొని అక్రమ అరెస్టు చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, సీనియర్ నాయకులు నపారి చంద్రశేఖర్, కర్క రవీందర్, తూము మనోజ్, బీఆర్ఎస్ అధ్యక్షులు తూము నిఖిల్, తుకారాం, ప్రధాన కార్యదర్శి తిరుపతి, నర్సింహ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పిలుపు మేరకు కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నెంబర్ 1 గాంధీ విగ్రహం దగ్గర కూకట్‌పల్లి నియోజక వర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా పర్యవేక్షణలో బాలాజీ నగర్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మోడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో సతీష్ అరోరా, బాలాజీ నగర్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, జనరల్ సెక్రెటరీ వెంకటేష్, మాజీ కార్పొరేటర్ పగు డాల బాబురావు, పవన్ కుమార్, రంగ మోహన్, నాగేశ్వరరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌ను నిరసిస్తూ బాలానగర్‌లో ధర్నా...

బాలానగర్: బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్‌కు నిరసనగా బాలానగర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో శనివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దర్శనం శాకయ్య, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాజా, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా విభాగం నాయకురాళ్లు, కార్యకర్తలు భారీ ఎత్తున కాలనీ, బస్తీల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





కుత్బుల్లాపూర్: అప్రజాస్వామ్యిక పద్ధతుల్లో, అనైతికంగా దర్యాప్తు సంస్థలను కీలు బొమ్మలుగా చేసుకొని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కక్ష సాధింపు చర్యలను, ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి హరీష్ రావు పిలుపు మేరకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సూచనల మేరకు షాపూర్ నగర్‌లోని ఉషోద య టవర్స్ వద్ద నిర్వహించిన నిరసన ధర్నా కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రధానమంత్రి మోడీ, దర్యాప్తు సంస్థ ఈడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు జాతీయ పార్టీలు కుట్రలు, కుతంత్రాలు చేస్తూ దేశ ప్రజల సంక్షేమం కోసం పనిచేసే పార్టీలను కూకటి వేళ్లతో పెకిలించి ఆ పార్టీలను లేకుండా చేయాలనే కుటిల ఆలోచనతో కేంద్ర దర్యాప్తు సంస్థలను కీలుబొమ్మలుగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం ఎమ్మెల్సీ కవితను అనైతికంగా అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేండ్ల కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్‌గా తయారుచేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దేశ ప్రజలు "దేశ్ కి నేత కెసిఆర్" అనడం రెండు జాతీయ పార్టీలకు నచ్చడం లేదని కేసీఆర్‌ని ఇబ్బందులను గురిచేసి బీఆర్ఎస్ పార్టీ లేకుండా చేయడానికే శాసన మండలి సభ్యురాలు అయిన ఎమ్మెల్సీ కవిత ఒక తీవ్రవాదిగా, ఉగ్రవాదిగా, దేశద్రోహిగా అరెస్టు చేసి రాత్రికి రాత్రి ఢిల్లీకి తరలించి కేసీఆర్‌ను ఇబ్బందుల గురి చేయాలని చూస్తున్నారన్నారు. ప్రధాని మోడీ కక్ష సాధింపు చర్యలను దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో దొంగ నాటకాలు ఆడుతున్న బీజేపీ- కాంగ్రెస్ పార్టీలకు దేశ ప్రజలు సరైన బుద్ధి చెబుతారన్నారు. ఇప్పటికైనా రెండు జాతీయ పార్టీలు వారి దొంగ నాటకాలను కట్టిపెట్టి ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈడి వంటి దర్యాప్తు సంస్థలను కీలుబొమ్మలుగా మార్చుకొని ప్రధాని మోడీ అవలంబిస్తున్న నిరంకుశ పాలనను నిరసిస్తూ కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు ప్రధాని మోడీ చిత్రపటానికి చెప్పుల దండ వేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్య నాగ నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి, పంచశీలకాలనీలోగల రాజ్యలక్ష్మి పరిశ్రమ అధినేత, సాహిత్య కళాపోషకులు, లయన్స్ క్లబ్ ఆఫ్ గాంధీనగర్ (ఆర్య) వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ .డాక్టర్ చిల్లా రాజశేఖర్ రెడ్డి తన కుమారుడు చిన్నారి చిల్లా ఆర్య నాగ నారాయణ రెడ్డి 14వ జన్మదిన వేడుకలు శనివారం ఇండస్ట్రీ ప్రధాన కార్యాలయంలో పలు పరిశ్రమల యజమానులు, కార్మికులు, వికలాంగుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితి వేత్త, మానస టూల్ టెక్ అధినేత, కవి గాయకులు వాకిటి రామ్ రెడ్డి పాల్గొని చిన్నారి ఆర్య గొప్ప చదువులు చదివి తండ్రి వలె ఉన్నతుడిగా రాణించాలని,కవితారూపంలో మెమెంటో అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ చిల్లా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తన కుమారుడు ఆర్య జన్మదిన వేడుకలు ఇంతటి చక్కటి వాతావరణంలో జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.లయన్స్ క్లబ్ గాంధీ నగర్ (ఆర్య)ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా పేద ప్రజలకు విద్యార్థులకు, వికలాంగులకు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేశామని భవిష్యత్తులో కూడా సేవలు విస్తృతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో పారిశ్రామిక వేత్తలు సాహిత్యాభిమానులు జగదీశ్వర్, డాక్టర్ జయరాం, విష్ణువర్ధన్ రెడ్డి, హేమాద్రి నాయుడు, శాంతి వికలాంగుల సంఘం అధ్య క్షురాలు భ్రమరాంబ, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు సమీర్,రాజ్యలక్ష్మి ఇండస్ట్రీస్ అకౌంటెంట్ లత ,సిబ్బంది జయమ్మ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

మొండికుంట నాలాకు స్పందన




మొండికుంట నాలాను కమ్మేసిన అపర్ణ కన్‌స్ట్రక్షన్

నవతెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ-దుండిగల్

శుక్రవారం నవ తెలంగాణలో ప్రచురితమైనటువంటి మొండికుంట నాలాను కమ్మేసిన అపర్ణ కన్‌స్ట్రక్షన్ వార్తతో కదిలిన దుండిగల్ మున్సిపల్ రెవెన్యూ అధికారులు. దుండిగల్ గండి మైసమ్మ మండలం బౌరంపేట్ పరిధిలోని సర్వే నెంబర్ 244 మొండి కుంట ఈ కుంట విస్తరణ 4 ఎకరాల.20 గుంటలు అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ బడా సంస్థ నిర్మాణదా రులు ఎఫ్‌టిఎల్‌లో పరిధిలో గల నాలా పూడ్చి వేశారు. కొంత స్థలం కలుపుకొని అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ సంవత్సర కాలంగా హెచ్ఎండిఏ అనుమతులు రాకుండగానే కొన్ని షెడ్లు, నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయాన్ని నవతెలంగాణ వార్త ద్వారా వెలుగులోకి తీసుకురా వడంతో.. దుండిగల్ మున్సిపల్, రెవెన్యూ ఇరిగేషన్ ఏ ఈ, సర్వేయర్ అధికారులు శుక్రవారం కబ్జాకు గురైన స్థలాన్ని సర్వే చేసారు. దానికి సరిహద్దు ఏర్పాటు చేసిన అధికారులు. ఇలాంటి వార్తలు వెలుగులోకి తీసుకొచ్చిన నవ తెలంగాణ పత్రికని అభినందించారు.

రేపటి నుంచి 'పది' పరీక్షలు

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- మాస్ కాపీయింగ్ జరగకుండా నిఘా
- 231 కేంద్రాలు, 46,834 మంది విద్యార్థులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయి. పరీక్షలు పకడ్బందీగా, నిఘా పర్యవేక్షణలో జరిగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎక్కడా, ఎలాంటి పొరపాట్లు జరిగేందుకు అవకాశం లేకుండా చర్యలు చేపట్టారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాను 8 భాగాలుగా విభజించి ఒక్కో మార్గానికి ఒక్కో అధికారి పర్యవేక్షణ చేసేలా బాధ్యతలను ఇచ్చారు. ఎక్కడైనా లోటుపాట్లు ఏర్పడితే వెంటనే చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేశారు. మాస్ కాపియింగ్ జరగకుండా నిఘా నేత్రాలు, పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు.

231 పరీక్షా కేంద్రాలు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 62 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, ఇందులో 7,594 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారు. 834 ప్రయివేటు పాఠశాలలు ఉండగా, ఇందులో 39,240 మంది విద్యార్థులు ఉన్నారు. ఇక 572 మంది విద్యార్థులు ప్రయివేటుగా పరీక్షలు రాయనున్నారు. ఇందుకుగాను జిల్లా వ్యాప్తంగా 231 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 46,834 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో బాలురు 20,034, బాలికలు 22,800 మంది ఉన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించేలా ఏర్పాట్లు చేశారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. జిల్లాలో సమస్యాత్మక పరీక్షా కేంద్రాలు ఏమీ లేనట్టు డీఈఓ విజయకుమారి తెలిపారు.

సిబ్బంది ఇలా..

పరీక్షా కేంద్రాల వద్ద వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది అందుబాటులో ఉండేలా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయి. సిబ్బంది కూడా ఉంటారు. పరీక్షలు సాఫీగా సాగేందుకు 2,769 మంది సిబ్బందిని నియమించారు. జిల్లాలోని 30 పోలీస్ స్టేషన్లలో పరీక్షా పేపర్లను భద్రపర్చేందుకు ఏర్పాట్లు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. 10 మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఒక చీఫ్ సూపరింటెండెంట్, 20 మంది కస్టోడియన్లు, మరో 25 మంది అదనపు కస్టోడియన్లను నియమించారు. నిర్ణీత సమయానికి ఐదు నిమిషాల వ్యవధి వరకు అనుమతి ఉంటుంది. ఆ తర్వాత అనుమతించరు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి సెలఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు. స్పెషల్ నీడ్ విద్యార్థులకు లాంగ్వేజ్ ఎగ్జామినేటర్ అందుబాటులో ఉంటారు. వారికి అవసరమైన ఏర్పాట్లను కూడా చేశారు. దాదాపు విద్యార్థులందరికీ హాల్‌టికెట్లు అందించారు. హాల్‌టికెట్ తీసుకోలేకపోతే ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని గెజిట్ ప్రధానోపాధ్యాయుడితో సంతకం చేయిస్తే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు.


పరీక్షలకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు, సిబ్బంది...

పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలి



పరీక్షా కేంద్రాలకు ముందుగా విద్యార్థులు చేరుకోవాలి. ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్లానింగ్ చేసుకోవాలి. హాల్‌టికెట్లను మర్చి పోకుండా వెంట తెచ్చుకోవాలి. పరీక్షా కేంద్రాల గుర్తింపు కోసం ఒకటి లేదా రెండు రోజుల ముందే గుర్తించు కోవాలి. విద్యార్థులు హాల్‌టికెట్, పరీక్షా ప్యాడ్స్, పెన్సిల్, స్కేల్ ఎవరికి వారే వెంట తెచ్చుకోవాలి.

విజయకుమారి, డీఈఓ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా

పరీక్షలు ఇలా..

తేదీ	పరీక్ష	సమయం
మార్చి 18	ప్రథమ భాష	ఉ.9.30 నుంచి మ.12 : 30 గంటల వరకు
మార్చి 19	ద్వితీయ భాష	ఉ.9.30 నుంచి మ. 12 : 30 గంటల వరకు
మార్చి 21	ఆంగ్లం	ఉ.9.30 నుంచి మ. 12 : 30 గంటల వరకు
మార్చి 23	గణితం	ఉ.9.30 నుంచి మ. 12 : 30 గంటల వరకు
మార్చి 26	సామాన్యశాస్త్రం (భౌతికశాస్త్రం)	ఉ.9.30 నుంచి ఉ.11: 00 గంటల వరకు
మార్చి 28	సామాన్యశాస్త్రం (జీవశాస్త్రం)	ఉ.9.30 నుంచి ఉ.11 గంటల వరకు
మార్చి 30	సాంఘీకశాస్త్రం	ఉ. 9.30 నుంచి మ. 12 : 30 గంటల వరకు

ఏప్రిల్ 1 ఒకేషనల్ కోర్సు (సంస్కృతం, అరబిక్ పేపర్- 1)
ఏప్రిల్ 2 ఒకేషనల్ కోర్సు (సంస్కృతం, ఒకేషనల్ పేపర్-2)

కాంగ్రెస్ కండువా కప్పుకోనున్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక దాదాపుగా ఖరారైందని తెలుస్తుంది. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా ,ఆయన వెంటే తాము అంటున్నారు. ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ సైతం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టుగా సమాచారం. గత రెండు పర్యాయాలుగా ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్‌గా గెలుపొంది, నిరంతరం ప్రజా సేవలో నిమగ్నమై ప్రజా సేవకు అంకితమైన దొడ్ల వెంకటేష్ గౌడ్, ప్రజా సంక్షేమం కోసం, డివిజన్ అభివృద్ధి కై కాంగ్రెస్ పార్టీలో చేరి, ప్రజా సేవ చేయాలనే ఆలోచనలో ఉన్నట్టుగా తెలుస్తుంది. అందుకే తాను కాంగ్రెస్ పార్టీలో చేరితే అభివృద్ధి చేయగలం అనే ఉద్దేశ్యంతో, పార్టీలో చేరడానికి నిర్ణయం తీసుకున్నట్టుగా తెలిసింది. త్వరలోనే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని ప్రజా సేవలో ముందుకు సాగబోతున్నారని తెలుస్తుంది.

అల్లాపూర్ డివిజన్లో బీఆర్ఎస్ నేతల నిరసన



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుపై బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనలతో, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ పర్యావేక్షణలో అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్‌ల ఆధ్వర్యంలో శనివారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్ నగర్ ఆటో స్టాండ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, నాగుల సత్యం, సంపత్ రెడ్డి, జాహేద్ షరీఫ్ బాబా, జ్ఞానేశ్వర్, అబ్దుల్ హమీద్, సాంబయ్య గౌడ్, పార్వతి, పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత అక్రమ కేసుల్లో కావాలని ఇరికించారు : కార్పొరేటర్ నరసింహ యాదవ్

బాలానగర్ : కూకట్‌పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్‌లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశం మేరకు ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుపై బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళా నాయకురాలు పెద్ద సంఖ్యలో పాల్గొని అరెస్టును నిరసిస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుండి ఓల్డ్ బోయిన్ పల్లి చౌరస్తా వరకు అక్రమ అరెస్టును నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, మన్నే ఉదయ్ యాదవ్, ఏనుగుల తిరుపతి, హరినాథ్, ఖదీర్ బాయ్, మట్టి శ్రీనివాస్, పిట్ల రాజు, రాజు గౌడ్, సాదిక్, సునంద తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.



కాంగ్రెస్ చెల్లుబాటు కాదు

- బీఆర్ఎస్‌ను ఆదరించే పరిస్థితి లేదు
- బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్



నవతెలంగాణ-సిటీబ్యూరో/కూకట్‌పల్లి

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందడానికి కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేసినా చెల్లుబాటు కాదనీ, బీజేపీని ఆదరించే పరిస్థితి లేదని బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. కూకట్‌పల్లిలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఈటల మాట్లాడారు. మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపొందినా ప్రజలు వారి ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదనీ, ఓటేయడం ఎందుకు అని ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ మల్కాజిగిరిలో రూ.100 కోట్లు ఖర్చు పెట్టే నాయకుడి కోసం వెతుకుతుం దన్నారు. కూకట్‌పల్లి అనాదిగాబీజేపీకి పుట్టినిల్లు అనీ, ఇక్కడ చెక్కు చెదరని కార్యకర్తలు ఉన్నారన్నారు. మన మీద ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని పూర్తి స్థాయిలో ఓట్ల రూపంలో మలచుకోవడంలో కార్యకర్తలు నిమగ్నం కావాలన్నారు. బేదభావాలు, వైషమ్యాలేకుండా కలిసి మెలిసి పని చేయాలన్నారు. మల్కాజిగిరి సెగ్మెంట్ పరిధిలో ఉన్న 36 లక్షల ఓటర్లను కలిసే అవకాశం లేదనీ, కార్యకర్తలే కథానా యకులై ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్ రాకుండా పని చేయా లని కోరారు. తెలంగాణ గడ్డ మీద మొదటి ఎన్నికల శంఖారావం మల్కాజిగిరి గడ్డ మీదనే మొదలైందనీ, ఇక్కడ ఎగిరేది కాషాయ జెండా అనీ, గెలిచేది బీజేపీ అన్నారు. తెలంగాణలో 12 పార్లమెంట్ స్థానాలు గెలవబోతున్నా మనీ, ఇంకా కష్టపడితే మిగతావి కూడా గెలవగలం అనే భావన కేంద్ర మంత్రి అమిత్ షా వ్యక్తం చేసినట్టు గుర్తు చేశారు.

తెలంగాణ ఉద్యమ పోరాట యోధున్ని గెలిపించుకుందాం : వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

తెలంగాణ ఉద్యమ పోరాట యోధున్ని గెలిపించుకుందామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. శనివారం కూకట్‌పల్లిలోని రాజేశ్వర్‌రావు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఈటల రాజేందర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఈటల రాజేందర్‌ను ప్రకటించడం సంతోషకరమనీ, కార్యకర్త స్థాయి నుంచి ఇక్కడి దాకా వచ్చిన ఘనత ఈటలకే దక్కుతుందన్నారు. ఈ రెండు నెలల పాటు ప్రతి ఒక్కరూ ఈటల రాజేందర్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మాధవరం కాంతారావు, నాయినేని సూర్యప్రకాశ్ రావు, శ్రీకర్ రావు, రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్‌లో శనివారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మండవ.శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాసరావు పాల్గొని ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయడానికి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరీక్షల ఒత్తిడి భయాన్ని ఎలా అధిగమించాలో తక్కువ సమయంలో ఎలా సన్నద్ధం కావాలో, ఉదయానే ఎలా మేల్కొనాలి ఎన్ని గంటలు చదువుకోవాలి తదితరు విషయాలు విద్యార్థులకు వివరించారు. తదుపరి పాఠశాల ప్రధానోపాధ్యాయుడుతో క్యూఎంఆర్ఎస్ఎంఎ ప్రధాన కార్యదర్శి రవికుమార్‌తో కలిసి పరీక్ష సామాగ్రిని విద్యార్థులకు పంచిపెట్టారు. తర్వాత విద్యార్థులు అందరినీ ఆకర్షించే విధంగా నృత్యాలు చేశారు. ఇందులో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.సునీత, వైస్ ప్రిన్సిపాల్ పి.లత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్ఎంటీ ఖాళీ స్థలంలో బస్ డిపో ఏర్పాటు చేయాలి

- చాకలి ఐలమ్మ చౌరస్తా నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు రోడ్డు వెడల్పు
- సీపీఐ రాష్ట్ర నాయకులు కే.ఏసురత్నం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,హెచ్ఎంటి ఖాళీ స్థలంలో బస్ డిపో ఏర్పాటు చేయాలని, జగద్గిరిగుట్ట చాకలి ఐలమ్మ చౌరస్తా నుండి ఇందిరాగాంధీ విగ్రహం వరకు రోడ్డు వెడల్పు చేయాలని సీపీఐ రాష్ట్ర నాయకులు కే.ఏసురత్నం డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాప్‌లో సీపీఐ శ్రేణులతో కలిసి రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆయనతో పాటు ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షులు చర్లపల్లి రాములు, వి.హరినా థ్ రావు, వంగాల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ చౌరస్తా ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర నుంచి జగద్గిరిగుట్ట ఏరియాలో పూర్తిగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని ఉదయం సాయంత్రం వేళల్లో రోడ్లు కటకటలాడిపోతాయని అన్నారు. ట్రాఫిక్ సమస్య తీరాలంటే ఇరువైపున రోడ్డు అక్రమాలను తొలగించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని పాలుమార్లు మున్సిపల్ అధికారులను కలిసి వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని ఘాటుగా విమర్శించారు. జగద్గిరిగుట్టలోఇప్పుడు కొనసాగుతున్న ప్రజాప్రతినిధులు, ఆక్రమణదారులకు అండగా ఉంటూ ట్రాఫిక్ సమస్యను జటిలం చేస్తున్నారని ట్రాఫిక్ రాకపోకలకు పాదాచారులకు తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది ప్రజలు పరిశీలిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన సీపీఐ చేస్తున్న పోరాటాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ట్రాఫిక్ సమస్య తీరాలంటే అక్రమాలను తొలగించక తప్పదని ఈ ట్రాఫిక్ సమస్య పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయా విభాగాల ఉన్నతాధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు మా పోరాటం ఆగదని ఇది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా ప్రజలతో మమేకమై ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. సీపీఐ నాయకులు ఇమామ్ భాయ్, తదితరు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్టు బీజేపీ కుట్ర

● జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఎమ్మెల్సీ కవిత అరెస్టు బీజేపీ కుట్ర అని, ఇలాంటి అరెస్టులు ఎన్ని చేసినా భయపడమని, న్యాయపోరాటం చేస్తామని జూబ్లీహిల్స్ ఎమ్మెలే మాగంటి గోపీనాథ్ అన్నారు. బోరబండ బస్‌స్టాప్ సెంటర్‌లో నియోజకవర్గ నాయకులతో కలిసి సుమారు 200 మందితో బోరబండ బస్టాండ్ సెంటర్‌లో తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య రావు, విజయ్ కుమార్, యూసుఫ్ గూడా డివిజన్ అధ్యక్షుడు సంతోష ముదిరాజ్, రహమత్ నగర్ సీనియర్ నాయకుడు అరుణ్ ,నరసింహారెడ్డి, లియాకత్ అలీ, సంజీవ, ప్రదీప్, విజయ్, తదితరులు భారీగా పాల్గొని నిరసన తెలిపారు. బోరబండ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ భూపాల్ గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొని నిరసన ప్రశాంతంగా జరిగేటట్టు.. స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు, ఎలాంటి అసౌకర్యం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

నివేదిత ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరసిస్తూ దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత సోదరి నివేదిత మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్ఖానాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. మోడీ ప్రభుత్వం బీఆర్ఎస్ పై కక్ష గట్టిందని మండిపడ్డారు. ఒక తెలంగాణ ఆడబిడ్డను ఇంత దుర్మార్గంగా అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. మోడీ సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హోరెత్తించారు. కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు సభ్యులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, సభ్యులు మాజీ అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యాంకుమార్, లోకనాథం, పలు వార్డుల బీఆర్ఎస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఓయూ ఇన్‌స్పెక్టర్‌గా నేనావత్ రాజేందర్ బాధ్యతలు



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా నేనావత్ రాజేందర్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. 2007 బ్యాచ్ కి చెం దిన ఇన్‌స్పెక్టర్ రాజేందర్ ఎన్నికల నేపథ్యంలో మల్టీజోన్ - 2లో భాగం గా మరికల్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. గతంలో సైబరాబాద్, మహబూబ్‌నగర్, నారాయణ పేట్ తధితర ప్రాంతాలాలో విధులు నిర్వహించారు. ఓయూ ఏసీపీ జగన్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలువురు ఎస్సైలు ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో శాంతి భద్రతల సంరక్షణ కోసం కృషి చేస్తానని చెప్పారు. ఇక ఎన్నికల కోడ్ వచ్చిన సందర్భంగా అందరు కోడ్ పాటించాలని కోరారు. ఓయూలో విద్యార్థులతో మమేక మవుతూ ఓయూలో ఫ్రెండ్లీ వాతావరణం నెలకొల్పేందుకు పాటుపడతానన్నారు.

ప్రో.కోదండరాంకు కాంట్రాక్టు ఉద్యోగుల వినతిపత్రం



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ముగ్గురు సభ్యులతో కూడిన త్రిసభ్య కమిటీని నియమించిన విషయం తెలిసిందే. అట్టి కమిటీలో ఓయూ రిటైర్డ్ ప్రో.కోదండరామ్ ను సభ్యునిగా నియమించారు. శనివారం ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు కోదండరామ్ కు ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజ్, తదితర సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. అందుకు కోదండరాం సానుకూలంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు సూర్యచందర్, కట్టా వెంకటేష్, ఎడ్ల అంజయ్య, అరుణ్ కుమార్, రాము, చేతన్, శివ రాజ్ , దినకర్, పాల్గొన్నారు.

జేబీఎస్ వద్ద క్రిశాంక్ నిరసన



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఎమ్మెల్సీ కవితను అక్రమ అరెస్ట్ చేశారని నిరసిస్తూ కంటోన్మెంట్ బీఆర్ ఎస్ నాయకుడు మాజీ కార్పొరేషన్ చైర్మెన్ క్రిశాంక్ శనివారం జూబ్లీ బస్ స్టేషన్ వద్ద నిరసన ప్రదర్శించారు. కార్యకర్తలతో కలిసి మోడీ, బీజేపీకి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. నల్లజెండాలు పట్టుకుని మోడీ కటౌట్ ను ఏర్పాటు చేసి బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా క్రిశాంక్ మాట్లాడుతూ బీజేపీ రాజకీయాల కోసం పదేండ్లుగా అధికార దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వంలో అధికార దుర్వినియోగం సర్వ సాధారణమైపోయిందని, ఎమ్మెల్సీ కవిత అరెస్టు చట్టవిరుద్ధమని, న్యాయం కోసం అందరం కలిసి పోరాడుతామని క్రిశాంక్ చెప్పారు.

చండీగఢ్‌లో 19 నుంచి అఖిల భారత సివిల్ సర్వీసెస్ అథ్లెటిక్స్ టోర్నమెంట్

నవతెలంగాణ కంటోన్మెంట్

ఈ నెల 19 నుంచి 21 వ తేదీ వరకు చండీగఢ్‌లో అఖిల భారత సివిల్ సర్వీసెస్ అథ్లెటిక్స్ టోర్నమెంట్ నిర్వ హిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ కోఆర్డినేటర్ కమిటీ, రీజనల్ స్పోర్ట్స్ బోర్డు ఆర్ఎస్‌బీ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ డి.వెంకటేశ్వర రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ టోర్నమెంట్ కు సికింద్రాబాద్ ప్రధాన తపాల కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పోస్టల్ శాఖకు క్రీడాకారుడు టి.శ్రీనివాస్ రెడ్డి కోచ్‌గా అలాగే గుంటూరు డివిజన్ చెందిన క్రీడాకారుడు కె.ప్రదీప్ రెడ్డి మేనేజర్‌గా వ్యవహరిస్తారన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి చండీగఢ్‌లో జరుగనున్న అథ్లెటిక్స్ లో 33 మంది క్రీడాకారులు పాల్గొననున్నట్టు చెప్పారు. ఇరు రాష్ట్రాలలో గల కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న క్రీడాకారులు పాల్గొంటున్న ఈ టోర్నమెంట్‌లో సికింద్రాబాద్ ప్రధాన తపాల కార్యాలయం ఉద్యోగి టి.శ్రీనివాస్ రెడ్డి, గుంటూరు డివిజన్ కె.ప్రదీప్ రెడ్డి మేనేజర్ గా వ్యవహరించడం అభినంద నీయమని, పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు, నేషనల్ యూనియన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ జాతీయ సెక్రటరీ జనరల్ వాసిరెడ్డి శివాజీ హర్షం వ్యక్తంచేశారు.

2కే రన్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఓయూ

ఎఫ్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం ఆర్ట్స్ కళాశాల ఎదుట 2కే రన్ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి మాట్లాడుతూ భగత్ సింగ్ యువజన ఉత్సవాల్లో భాగంగా మార్చి 17(నేటి) నుంచి మార్చి 23 వరకు హైదరాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వ్యాసరచన, సాంస్కృతి, క్రీడలు,కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. దానిలో భాగంగా ఆదివారం ఉదయం 6 - 30 గంటలకు ఎన్సిసి గేట్ నుండి ఆర్ట్స్ కళాశాల వరకు 2కే రన్ నిర్వహిస్తారని.. ఉస్మానియా విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయలని కోరారు. ఈ రన్ లో పాల్గొనే విద్యార్థులకు టీ షర్టు పంపిణీ చేస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో మదకద్రవ్యాలను అరికట్టాలని, మద్యాన్ని నిషేధిం చాలని కోరారు. ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవి నాయక్ మాట్లాడుతూ.. భగత్ సింగ్ పేరు మీద నిర్వహించబోయే 2కె రన్ థీమ్ ముఖ్య ఉద్దేశం సే నో టూ డ్రగ్స్ అన్నారు. రాష్ట్రంలో యువత మదకద్రవ్యాలు, మద్యం సేకరించి బానిసలుగా మారి జీవితాన్ని కోల్పోతున్నారని తెలిపారు. దీన్ని నిర్మూలించడానికి అనేక సంవత్సరాల నుండి ఎస్ఎ ఫ్ఐ భగత్ సింగ్ యోజన ఉత్సవాల పేరుతో యువతకి, విద్యార్థులకు చైతన్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ అధ్యక్షులు లెనిన్, డివైఎఫ్ఐ అస్మి అలానే విద్యార్థులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఓ గుర్తు తెలియని వ్యక్తి కి రైలు ఢీ గాయాల య్యాయి. నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంఘటన గత రాత్రి తెల్లవారుజామున 3 గంటల సమయంలో నెక్లెస్ రోడ్డు హుస్సేన్ సాగర్ జంక్షన్ మధ్యన రైల్వే ట్రాక్ పై రైలు ఢీకొని గాయపడ్డాడు. సుమారు 30 - 35 ఏళ్ల వయస్సు ఉంటుంది నాంపల్లి రైల్వే పోలీసులు తెలిపారు. గాయపడిన సంఘటన తెలిసిన రైల్వే పోలీసులు చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్సలు పొందుతున్నారు.

మే 13న కంటోన్మెంట్ ఉపఎన్నిక

● పోటీలో ఉంటానని ప్రకటించిన దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత సోదరి

● ఏకగ్రీవమయ్యేనా



నవతెలంగాణ కంటోన్మెంట్

దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలకు, కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరుగనుంది. ఇటీవలే కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ ఉప ఎన్నిక జరుగనుంది. దాంతో ఉప ఎన్నికల నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు రంగం సిద్ధం చేశారు. మే 13న కంటోన్మెంట్ ఉప ఎన్నిక జరగనుంది. జూన్ 4న ఫలితాలు ప్రకటించనున్నారు.

ఇకపోతే దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత సోదరి నివేదిత తాను కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తానని శనివారం ప్రకటించారు. ఇతర పార్టీలు ఏకగ్రీవానికి సహకరించాలని కోరారు. దాంతో ఉప ఎన్నిక ఏకగ్రీవమవుతుందా అనేది చూడాలి. లాస్య నందిత చనిపోయిన తర్వాత బీఆర్ఎస్ నుంచి లాస్య నందిత సోదరి నివేదితను బరిలో ఉండాలని అప్పుడే పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పినట్టు పలువురు పార్టీ శ్రేణులు చెప్పారు. అలాగే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా లాస్య నందిత అంత్యక్రియలకు హాజరై కంటోన్మెంట్ నియోజకవర్గ ఉప ఎన్నికలను ఏకగ్రీవం చేస్తామని చెప్పారు. అయితే బీజేపీ, అలాగే కొంతమంది కాంగ్రెస్ నాయకులు బరిలో ఉండే ప్రయత్నాలు చేస్తున్నారు. దాంతో ఏకగ్రీవం ఉండదేమోనని అనుమానాలు తలెత్తుతున్నాయి.

అనివార్యమైన ఉప ఎన్నిక

కంటోన్మెంట్ నియోజకవర్గంలో 1969లో కాంగ్రెస్ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేగా రామారావు చనిపోవడంతో అప్పుడు ఉప ఎన్నికలు వచ్చాయి. ఆ ఎన్నికల్లో రామారావు సతీమణి మంకమ్మని బరిలో నిలవగా ఆమె గెలిచింది. తిరిగి ఇప్పుడు 2024లో ఉప ఎన్నికలు వచ్చాయి. 2023 లో ఎమ్మెల్యేగా ఉన్న సాయన్న ఎన్నికలకు ఆరు నెలల ముందు చనిపోవడం వల్ల సమయం తక్కువ ఉండటంతో అధికారులు ఉప ఎన్నికల నిర్వహించ లేదు. గెలిచిన 60 రోజులకే లాస్య నందిత చనిపోవడంతో ఇప్పుడు కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి తొలుత సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఒకే నియోజకవర్గంగా ఉండేది. 1957లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఏర్పడగా 1957, 1962లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నేత బీవీ గురుమూర్తి ఎమ్మెల్యేగా గెలిచారు. 1967లో వి.రామారావు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే ఆయన పదవిలో ఉండగానే మరణించ డంతో 1969లో తొలిసారిగా ఉపఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో రామారావు సతీమణి మంకమ్మ ఎమ్మెల్యేగా గెలిచారు. తిరిగి 1972 సాధారణ ఎన్నికలో మరోసారి ఎమ్మె ల్యేగా గెలిచిన మంకమ్మ, 1978లో ఓటమి పాలయ్యారు. 2023 ఫిబ్రవరిలో సిట్టింగ్ ఎమ్మెల్యే సాయన్న పదవిలో ఉండగానే మతి చెందారు. అయితే అసెంబ్లీ ఎన్నికలకు ఏడాదిలోపే గడువు ఉండటంతో ఉప ఎన్నిక జర గలేదు. గతేడాది డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో సాయన్న కుమార్తె లాస్య నందిత ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ, రెండున్నర నెలల్లోనే ఆమె రోడ్డు ప్రమాదంలో మతి చెందారు. దీంతో మరోసారి కంటోన్మెంట్‌లో ఉప ఎన్నిక అనివార్యమైంది. సార్వత్రిక ఎన్నికలతో పాటే ఉప ఎన్నికలు నిర్వ హించేం దుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తా

● ఏకగ్రీవానికి పార్టీలు సహకరించండి నివేదిత



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత సోదరి నివేదిత స్పష్టం చేశారు. శనివారం కార్ఖానాలో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గత సంవత్సరంలో తండ్రిని, ఈ సం వత్సరంలో చెల్లిని పోగొట్టుకుని తాను తీవ్ర డిప్రెషన్‌లో ఉన్నానని తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో కార్యకర్తల ఒత్తిడి మేరకు తాను ఉప ఎన్నికల్లో పోటీలో ఉంటున్నట్టు చెప్పారు. త్వరలో కేసీఆర్‌ను కూడా కలుస్తానన్నారు. ఇతర పార్టీలందరూ కూడా ఈ ఉప ఎన్నికను ఏకగ్రీవం చేయాలని ఆమె కోరారు. మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యులు, పలు వార్డుల కార్య కర్తలు పాల్గొన్నారు. అధ్యక్షత వహించిన మహేశ్వర్ రెడ్డి అంతకుముందు మాట్లాడు తూ తండ్రిని చెల్లిని పోగొట్టుకున్న బాధలో వాళ్ళ కుటుంబీకులు ఉన్నారని.. కార్యకర్తలు అందరూ సహకరించి ఈసారి నివేదిత గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం



నవతెలంగాణ, ఓయూ:

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా కార్పొరేటర్ సామల హేమ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు సీతాఫలమండి బీఆర్ఎస్ కార్యాలయం నుండి కేంద్ర ప్రభుత్వానికి, ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పాద యాత్రగా వెళ్లి సీతాఫలమండి చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ పరిణామాలు చూస్తే ఉద్దేశపూర్వకంగా చేసినట్టు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ పెద్దల డైరెక్షన్ లో కేంద్ర దర్యాప్తు సంస్థలు పని చేస్తున్నాయని ఆరోపించారు.

కార్పొరేటర్ ముద్దం ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-కంటోన్మెంట్

కవిత అరెస్టు నిరసిస్తూ పాత బోయిన్పల్లి చౌరస్తాలో కార్పొంటర్ నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కార్యకర్తలు రోడ్డుమీద బైఠాయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత అరెస్టు అక్రమమన్నారు. కార్యకర్తలు, నాయకులందరూ కవితకు అండగా ఉంటామని అన్నారు. కర జంగయ్య, బుర్రి యాదగిరి, మేకల శ్రీనాథ్, మహిళా నాయకురాలు నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్టు అక్రమం



నవతెలంగాణ-బేగంపేట్

కక్ష సాధింపు చర్యలలో భాగంగానే ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్ట్ చేశారని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. బీఆర్ ఎస్ రాష్ట్ర వ్యాప్త నిరసనల నేపథ్యంలో సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో పలువురు బీఆర్ఎస్ బేగంపేట నాయకులు శ్రీహరి, ఆరీఫ్, నరేష్, రాంగోపాల్ పేట డివిజన్ కు చెందిన సత్యనారాయణ, మల్లేష్, సతీష్ తదితరులను ముందస్తు అరెస్ట్ చేసి బేగంపేట, రాంగోపాల్ పేట పోలీసు స్టేషన్ లకు తరలించారు.

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు చోట్ల నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అమీర్ పేట డివిజన్‌లోని సత్యం థియేటర్ సర్కిల్ లో నిర్వహించిన కార్యక్రమంలో కూతురు నర్సింహ, ప్రవీణ్ రెడ్డి, సుమిత్ సింగ్, శ్రీనివాస్ గౌడ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రాంగోపాల్ పేట డివిజన్‌లోని ఎంజీ రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద రాంగోపాల్ పేట బన్సీలాల్ పేట డివిజన్ లకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. అలాగు అంబేద్కర్ నగర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లికార్జున్ గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, వెంకటరమణ, కోటేశ్వర్ గౌడ్, గణేష్, శ్రీనివాస్, శివ, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-ఓయూ

ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట బీఆర్ ఎస్వీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. బీ ఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లుశ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తుంగ బాలు మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలలో బీఆర్ఎస్‌ను బలహీన పర్చాలని కాంగ్రెస్, బీజేపీ కలసి చేసిన కుట్ర ఇది అన్నారు. ఆడ బిడ్డ అని చూడకుండా ముందస్తు సమాచారం లేకుండా ఒక తీవ్రవాదిని, దేశద్రోహిని అరెస్టు చేసినట్టు ఒక ప్రజా ప్రతినిధిని అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఇది చీకటి రోజు అని అన్నారు. పవిత్ర భారతదేశంలో స్త్రీలకు ఇచ్చే గౌరవం ఇదేనా మోడీ అని అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాలు చేపడతాం ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటాం అని తెలిపారు. రాజ్యాంగ సంస్థలన్నీటిని బీజేపీ తన జేబు సంస్థలు గా మార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. జంగం అవినాష్, కోఠి విజయ్, రఘురాం, బండారి వీరబాబు, చతరి దశరథ్,వేలుపు కొండా వెంకటేష్, జంగయ్య, హరిబాబు, కాటం శివ, రమేష్ గౌడ్ వల్లమల్ల సూర్యప్రకాష్, అవినాష్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సైన్సుపై ఆసక్తిని పెంపొందించేలా కృషి చేయాలి



నవతెలంగాణ-బేగంపేట్

విద్యార్థుల్లో సైన్సుపై ఆసక్తిని కలిగిస్తూ వారిలోని నైపుణ్యాలను పెంపొందిం చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని బేగంపేట సెయింట్ ఫ్రాన్సిస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమ జోసఫ్ అన్నారు. బేగంపేట్ సెయింట్ ఫ్రాన్సిస్ డిగ్రీ కళా శాలలో అమెరికన్ కార్నర్ రోబోటిక్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రెండు రోజుల పాటు రోబో క్రాఫ్ట్ ఒడిస్సీ వర్క్ షాప్ నిర్వహించారు. తెలస్య ఇన్నోవేటివ్ సొల్యూషన్స్ కంపెనీ వ్యవస్థాపకులు జీఎస్ఎల్ రవితేజ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించి విద్యార్థులకు రోబోలను తయారు చేయడంలో తర్ఫీదునిచ్చారు. ఈ సందర్భంగా సెయింట్ ఫ్రాన్సిస్ డిగ్రీ కళాశాల, సెయింట్ ఫ్రాన్సిస్ బాలికల ఉన్నత పాఠశాల, చిన్మయ విద్యాలయ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని చిన్న చిన్న రోబోలను తయారు చేసి ఆనందంలో మునిగిపోయారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విజ్ఞాన శాస్త్రం మరింత ఉన్నతస్థాయికి చేరుకోబోతుందని రోబోలే కీలకపాత్ర పోషించబోతున్నాయన్నారు. సైన్సులో ఇలాంటి ఆసక్తికరమైన వాటి గురించి విద్యార్థి దశలోనే వారికి ప్రాక్టికల్ గా బోధిస్తే సైన్సుపై మక్కువ పెంచుకుని మరెన్నో కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుడతారన్నారు. రెండు రోజుల పాటు విద్యార్థులు రోబోల నిర్మాణం పట్ల ఎంతో ఉత్సాహాన్ని చూపించారని, భవిష్యత్‌లో తలెత్తే సమస్యలను ఎదుర్కొనే నైపుణ్యం నేటి తరా నికి అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల భౌతికశాస్త్ర సహాయక అధ్యాపకురాలు డాక్టర్ ఉష ప్రవీణ్ తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు.

అపోలోలో డాక్టర్ మోసోభి 'ప్రత్యేక మాస్టర్‌క్లాస్'



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

యునైటెడ్ కింగ్‌డమ్‌లో తమ కెరీర్‌లో ముందుకు సాగాలని అనుకునే వైద్య నిపుణులు, విద్యార్థుల కోసం జూబ్లీహిల్స్ అపోలో మెడికల్ కాలేజీలో అపోలో ఎడ్యుకేషన్ యూకే ఆధ్వర్యంలో, శనివారం ప్రపంచ ప్రఖ్యాత ఉక్మాలా/ప్లాబ్ సీఈవో, ఫౌండర్ డాక్టర్ మో సోభి 'ప్రత్యేక మాస్టర్‌క్లాస్' తీసుకున్నారు. భారతదేశం, యూకే మధ్య వైద్య విద్య శిక్షణా అవకాశాలను మెరుగు పరచడానికి అపోలో ఎడ్యుకేషన్ యూకే అడుగులో ఇది ఒక భాగం. ఈ సందర్భంగా డాక్టర్ మో సోభి మాట్లాడుతూ ఇంగ్లాండ్‌లో ప్రాక్టీస్ చేయడానికి కావాల్సిన లైసెన్స్ పొందడానికి మూడు దశలు ఉన్నాయన్నారు. అందులో ఒకటి ఇంగ్లీష్ పరీక్ష అన్నారు. ఇంగ్లీష్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన రెండేండ్లలోపు ఉక్మాలా స్టెప్ 1, స్టెప్ 2 ఈ రెండు పరీక్షలను పూర్తి చేయాల్సి ఉందన్నారు. దీని కోసం మీరు మెడికల్ డిగ్రీ, ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి ఉండాలన్నారు. ఈ మాస్టర్‌క్లాస్ ఉక్మాలా / ప్లాబ్ పరీక్షకు సంబంధించిన వన్ డే ప్రోగ్రామ్ ఇది. సమగ్ర అభ్యాసానికి ఉన్న అవకాశాన్ని అందించింది. మరో మాస్టర్‌క్లాస్ చిత్తూరు లో ఈనెల 18న అపోలో నాలెడ్జ్ సిటీ ఆడిటో రియంలో నిర్వహించనున్నారు. ఈ సెషన్‌లు భారతీయ వైద్య గ్రాడ్యు యేట్‌లకు ప్రొఫెషనల్, లింగ్విస్టిక్ అసెస్‌మెంట్స్ బోర్డ్ ఎగ్జామినేషన్‌ను నావిగేట్ చేయడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను అందించడానికి వ్యూహాత్మకంగా రూపొందించారు. ఇది యూకేలో వైద్య విద్య అభ్యాసానికి కీలకమైన దశ. ప్రముఖ డాక్టర్ మో సోభి ఉక్మాలా / ప్లాబ్ పరీక్షలను క్లియర్ చేయడానికి, యూకే జనరల్ మెడికల్ కౌన్సిల్ (జీఎంసీ)లో నమోదు చేసుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా 3500 పైగా వైద్యులకు శిక్షణ ఇచ్చారు. డైనమిక్ టీచింగ్ విధానానికి, సమగ్ర శిక్షణా కార్యక్రమానికి ఆయన ప్రసిద్ధి చెందా రు. ఈ ఈవెంట్ అపోలో ఎడ్యుకేషన్ యూకే అంతర్జాతీయ వైద్య ప్రమాణాలను పెంపొందించడానికి, భారతీయ వైద్య నిపుణులు ప్రపంచ అవకాశాల కోసం సన్నద్ధమయ్యారని తెలియజేస్తుంది. ఉక్మాలా / ప్లాబ్ శిక్షణలో డాక్టర్ సోభీ అనుభవం, సమర్థవంతమైన వ్యూహాలు, పరీక్ష సూక్ష్మ నైపుణ్యాలను అర్థం చేసుకోవడం ద్వారా పాల్గొనేవారు ప్రయోజనం పొందుతారు. ఈ కార్యక్రమంలో ఉక్మాలా / ప్లాబ్ 2 శిక్షణతో పాటు భారతదేశంలో ఆంగ్ల భాషా శిక్షణ, ప్లాబ్ 1 శిక్షణ, యూకేలోని అపోలో క్రూ క్యాంపస్‌లో అందించబడిన నివాస వసతి సౌకర్యాలు వంటి ప్రయోజన కరమైన ఆఫర్‌లు కూడా ఉన్నాయి. డాక్టర్ మో సోభి యునైటెడ్ కింగ్ డమ్‌లోని క్రూలో అపోలో ఎడ్యుకేషన్ యూకే క్యాంపస్‌లో ఉక్మాలా / ప్లాబ్ 2 అకాడమీని నడుపుతున్నారు. ఈ క్యాంపస్ వైద్య విద్య, శిక్షణా కార్యక్రమాలను అందించ డానికి 45 ఎకరాలలో ఉంది. ఆసక్తి గల అభ్యర్థులు అపోలో టీమ్ సపోర్ట్ తో భారతదేశంలో ఆంగ్ల భాష, ప్లాబ్ 1 పరీక్షలను పూర్తి చేయవచ్చు. అపోలో ఎడ్యుకేషన్ యూకే క్యాంపస్‌లో ఉక్మాలా / ప్లాబ్ 2 శిక్షణ కోసం అభ్యర్థులకు సపోర్ట్ ఇవ్వనుంది. ప్లాబ్ పరీక్ష ఉక్మాలా అనే కొత్త ఫార్మాట్‌కి మారుతున్నం దున అభ్యర్థులు సపోర్ట్ కోసం వెతుకుతున్న సమయం ఇది. ఉక్మాలా కోసం అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడానికి సన్నద్ధమైన కొన్ని అకాడమీలలో డాక్టర్ మో సోబి ఒకరు. ఆయన ఈ పరీక్షపై తన పుస్తకాన్ని త్వరలో ప్రారంభించబోతున్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అద్భుతం

● సీపీ కే.శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-బంజారా హిల్స్

నిరుపేద చిన్నారుల జీవితాలలో మార్పే లక్ష్యంగా యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'మస్తీ'ని బంజారాహిల్స్‌లో రాష్ట్ర పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లో పోలీస్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి, ఎమర్జింగ్ టెక్నాలజీస్ డైరెక్టర్, ఐటీ అండ్ కమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ అండ్ తెలంగాణా స్టార్ట్ అప్ తెలంగాణ ఓఎస్డీ ఎల్ రమాదేవి శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఎంఏఎస్‌టీఐ అనగా మ్యూజిక్, ఆర్ట్స్, సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ (సంగీతం, కళలు, సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్) అని అర్థం. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఎఫ్టీసీసీఐ ప్రెసిడెంట్ మీలా జయదేవ్, ఫిక్కీ ఎఫ్ఎల్వో చైర్‌పర్సన్ రీతు షా, ఆడియో ఇంజనీర్ సాజిదా ఖాన్, సీసీఎంబీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సోమదత్తా కారక్, బచ్‌పన్ బచావో ఆందోళన్‌కు లీగల్ కన్సల్టెంట్ శ్రీహర్షిత చడా, ఫుడ్హాట్ సహ వ్యవస్థాపకుడు షెఫాలీ రావు హాజరయ్యారు. యశోద ఫౌండేషన్ తలపెట్టిన ఈ 'మస్తీ' నిరుపేద పిల్లల ఉన్నతికి తోడ్పడనుందనీ పైలెట్ ప్రాజెక్టుగా ఉన్న ఈ మస్తీ సెంటర్ల నుంచి వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రోఆర్చ్ సీఈవో అండ్ యశోద ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సంతోష్ కావేటి మాట్లాడుతూ మస్తీని ప్రారంభించడం అంటే కేవలం ఒక ప్రోగ్రామ్‌ను ప్రారంభించడం కాదని, దేశంలోని నిరుపేద పిల్లల జీవితాలను మార్చడానికి ఒక ఉద్యమాన్ని లేవదీస్తున్నామని చెప్పారు. సంగీతం, కళలు, సైన్స్, టెక్నాలజీ, ఆవిష్కరణలలో సంపూర్ణ అభ్యాస అనుభవాల ద్వారా ఈ యువ మనస్సుల విస్తారమైన సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఎవరైనా వారి నేపథ్యంతో సంబంధం లేకుండా గొప్ప భవిష్యత్తును సష్టించే దిశగా ఇది ఒక ముందడుగు అన్నారు. నెక్స్ జనరేషన్ లీడర్స్, ఆవిష్కర్తలు, చేంజ్ మేకర్స్‌ను ప్రోత్సహించడానికి ఈ ప్రయాణంలో తమతో కలిసి రావాలన్నారు.

శ్రమజీవులను ఆదుకోండి

● నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) పంజాగుట్ట హైదరాబాద్



నవతెలంగాణ-బంజారాహిల్స్

నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులకు బకాయి ఉన్న ఏరియర్స్ డబ్బులు వెంటనే ఇవ్వాలని నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు ఎం.వెంకటేష్ డిమాండ్ చేశారు. పంజాగుట్టలోని నిమ్స్ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు బకాయి ఉన్న 2023 అక్టోబర్, నవంబర్ రెండు నెలల పెరిగిన వీడీఏ ఏరియర్స్ డబ్బులను,అసెంబ్లీ ఎన్నికల రోజు చేసిన డ్యూటీ డబ్బులను వెంటనే ఇవ్వాలని కోరుతూ శనివారం నిమ్స్ డైరెక్టర్ బీరప్పను కార్యాలయంలో కలిశారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ.. రెండు నెలల ఏరియర్స్ డబ్బులు,ఎలక్షన్ డ్యూటీ డబ్బులు సోమవారం వరకు ఇస్తామని,రిటైర్మెంట్ అయిన కార్మికుల కుటుంబాలకు వైద్య సౌకర్యం కల్పించే విషయాన్ని ఎగ్జిక్యూటివ్ బోర్డు ఈబీలో పెట్టామని తొందర్లోనే దాన్ని అమలు చేస్తామన్నారు. కార్మికులకు వేతనాలు కూడా ప్రతినెల 2, 3 తేదీలలో వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎం. వెంకటేష్, యూనియన్ నాయకులు మాట్లాడుతూ 2023 అక్టోబర్‌లో పెరిగిన వీడీఏ పాయింట్లను వెంటనే అమలు చేయాలని కోరుతూ అక్టోబర్‌లోనే నిమ్స్ డైరెక్టర్‌కు సీఐటీయూ యూనియన్‌గా లెటర్ పెట్టామన్నారు. సీఐటీయూ చేసిన పోరాటం ఫలితంగానే నిమ్స్ హాస్పటల్ లో కాంట్రాక్ట్ కార్మికులకు వీడీయే పాయింట్లు అమలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రధాన కార్యదర్శి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



వర్గల్ సరస్వతి ఆలయం ఫౌండేషన్ చైర్మెన్ వై.చంద్రశేఖర్ సిద్ధాంతి శర్మ అయోధ్య నుంచి తెచ్చిన రాముడి ప్రతిమలు పంపిణీ చేశారు. బీజేపీ రాంగోపాల్ పేట డివిజన్ అధ్యక్షుడు ఆకుల ప్రతాప్, వజనాల దయానంద్ రావు, ఆనంద్ వ్యాస్, ఆకుల రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బేగంపేట

విశ్రాంత సహకార శాఖ అధికారుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కల్చరల్

రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో విశ్రాంత సహకార ఇన్‌స్పెక్టర్ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వివిధ జిల్లాల నుంచి 1979 బ్యాచ్ కి చెందిన జూనియర్ సీనియర్ విశ్రాంత ఇన్‌స్పెక్టర్ లు పాల్గొన్నారు. సహకార శాఖ లో వారి అనుభవాలు గుర్తు చేసుకొని ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులకు విధులలో మెళుకువలు సూచించారు. ముఖ్య అతిథిగా భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొని మాట్లాడుతూ విశ్రాంత అధికారులు సహకార శాఖలో మెరుగైన పనితీరు కు విధానాలు సూచనల రూప కల్పన చేయాలని కోరారు. కె.అనిల్ కుమార్, పీ.బిక్షపతి కార్యక్రమానికి సంధాన కర్తలుగా వ్యవహరించారు

ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

- బీఆర్ఎస్ సీనియర్ నేత నగేష్ ముదిరాజ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని బీఆర్ఎస్ సీనియర్ నేత, రాష్ట్ర నాయకుడు నగేష్ ముదిరాజ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ కుట్రలో బాగమే కవిత అరెస్ట్ అన్నారు. దేశవ్యాప్తంగా జరగ బోయే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ గ్రాఫ్ పెరిగిందని కుట్రతోనే బీఆర్ఎస్ పార్టీ ని దెబ్బతీసేందుకు బీజేపీ, కాంగ్రెస్ ల కుట్ర చేశాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ లేకుండా చేయాలని చూస్తున్నారన్నారు. ఉద్యమ పార్టీని తెలంగాణలో ఎవరూ ఏమీ చేయలేరు అని అన్నారు. మహిళా అని చూ డ కుండ వందల మంది పోలీసులు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో కవిత ను ఇబ్బంది పెట్టిన విషయం రాష్ట్ర ప్రజలు గమనించారని చెప్పారు.



పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. టాయిలెట్, తాగు నీరు, ఎలక్ట్రిసిటీ తప్పని సరిగా ఉండాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల సహాయ రిటర్నింగ్ అధికారులు తమ పరిధిలో గల పోలింగ్ స్టేషన్లను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.ఏ.ఎం.ఎఫ్ నోడల్ అధికారి కూడా అవసరమైన సదుపాయాలపై నివేదిక అందజేయాలన్నారు. శనివారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్, డీజీపీ రవిగుప్తాలతో కలిసి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల సందర్భంగా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి, నోడల్ అధికారులు, ఏ.ఈ.ఆర్‌లు, నియోజకవర్గ పోలీస్ నోడల్ అధికారులతోపాటు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్‌లతో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి టీమ్‌లు శనివారం నుంచే పనిచేస్తున్నాయని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు షిఫ్ట్‌లు, 24 గంటల పాటు పనిచేసే విధంగా ఏర్పాటు చేయాలని అవసరమైన సిబ్బంది నియమానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల నియమావళి శనివారం నుండి అమలులోకి వచ్చినందున ప్రభుత్వ కార్యాలయాలలో ప్రయివేటు ప్రాపర్టీ, వెబ్ సైట్‌లలో ఉన్న ప్రజా ప్రతినిధులకు సంబంధించిన ఫోటోలు, ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ నిర్దేశించిన పరిమితి కంటే ముందే తొలగించి నివేదిక ఇవ్వాలని ఏంసీసీ నోడల్ అధికారిని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొనే సిబ్బంది, అధికారులకు ట్రైనింగ్ ఇచ్చుటకు 10వ తరగతి పరీక్షలు పూర్తయిన తర్వాత ఏప్రిల్ మొదటి వారంలోఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేయాలని ట్రైనింగ్ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయాలని, ట్రైనింగ్ నోడల్ అధికారి ని ఆదేశించారు. ఎన్నికల ప్రచారం కోసం సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు ఆన్ లైన్ లో సువిధ ద్వారా నే అనుమతులు ఇవ్వాలని దీనికి సంబంధించిన నియమ నిబంధన పై త్వరలో జరిగే ఆల్ పార్టీ మీటింగ్ లో వివరించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) హేమంత్ కేశవ్ పాటిల్, ఈ.వి.డి.ఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, అసెంబ్లీ నియోజకవర్గం ఏ.ఆర్.ఓలు, జిల్లా నోడల్ అధికారులు నియోజకవర్గం పోలీస్ నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వండి

- హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఆయిల్ గోదాంలో జరిగిన అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రెవెన్యూ అధికారులను ఆదేశిం చారు. టోలిచౌకి లోని ఓల్డ్ బాంబే హైవే రోడ్డు యూసుఫ్ టేక్రి పెట్రోల్ బంక్ వెనకాల ఉన్న రోటెక్స్ బైక్ ఇంజన్ ఆయిల్ గోదాం ను కలెక్టర్ శనివారం ఉద యం 6 గంటలకు సందర్శించారు. శు క్రవారం రాత్రి ఆయిల్ గోదాంలో జరిగిన అగ్ని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఆయిల్ గోదాంలో అగ్ని ప్రమాదం ఎలా జరిగిందని, ప్రమాదంలో ఆస్తి, ప్రాణ నష్టం ఏమైనా జరిగిందా, తదితర వివరా లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ గోదాంలో సకాలంలో మంటలు ఆర్పినందుకు వాటర్ వర్క్స్, అగ్నిమాపక సిబ్బందికి కలెక్టర్ అభినందిం చారు. అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆర్డిఓ, తహసీల్దారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ దశరథ్ సింగ్, జీహెచ్ఎంసీ ఈఈ వెంకట శేషయ్య, వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ మహేందర్ నాయక్, షేక్ పేట్ తహసిల్దార్ అనిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు

మహతి నాట్యం నయనానందకరమ్

నవతెలంగాణ-కల్చరల్

భామనే సత్య భామనే సిద్దేంద్ర యోగి ప్రణీత భామా కలాపం లోని ప్రవేశ దరువును అభివ్యక్తి లో మెలుకువలతో పద ముద్రలలో లయ తో నర్తించిన మహతి ప్రేక్షకులను రంజింప చేశారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై అక్షద డాన్స్ అండ్ మూజిక్ అకాడెమీ నిర్వహణ లో ప్రముఖ నాట్య గురువు నిహంత్రి రెడ్డి శిష్యురాలు మహతి సూరి కూచిపూడి నాట్య రంగ ప్రవేశం చేశారు. తొలి అంశంగా సంప్రదాయ పద్ధతిలో అంబా పరాకు తో తన నర్తనం ఆరంభించి ప్రాణమామ్యహం అంశంలో భక్తి నీ అభివ్యక్తిలో చూపి, అఖిలాండేశ్వరి చాముండేశ్వరి పాలయ మాం గౌరీ అంశం ను మనోహరంగా నర్తించారు.చివరగా తిల్లన తో తన నాట్య ప్రదర్శన కు ముగిం పు పలికారు. నట్టువాంగం గురువు నిహంత్రి రెడ్డి చేయగా, శ్వేత ప్రసాద్ మధురం గా గాన సహకారం అందించారు. మృదంగం పై శ్రీధరా చార్య, వాయులినం పై సాయి కుమార్ వేణు వు పై ఉమా శంకర్ సహకరించారు అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథి గా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పన్నుల శాఖ ప్రిన్సి పల్ సెక్రెటరీ గిరిజా శంకర్ పాల్గొనగా నాట్య గురువు అరుణ బిక్షు అతిథిగా హాజరై మాట్లాడారు. మహతి నాట్యం లో పరిణత ఉందన్నారు గురువు నిహంత్రి ఉ త్తమ శిక్షణ ఇస్తున్నారని అభినందించారు.



IN THE COURT OF THE HON'BLE 1ST ADDITIONAL DISTRICT JUDGE,YADADRI-BHONGIR: AT BHONGIR
I.A.NO.244 OF 2020
IN
O.S.NO.50 OF 2020

BETWEEN:
Smt. Medi Sabitha and others ....Petitioners/Plaintiffs
AND
Akula Muralidhar Rao and others ....Respondents/Defendants

NOTICE

To,
2. Akula Dineesh, W/o T.Venkateshwar Rao, D/o late Venkateshwar Rao,R/o.H.No.1-8-1/MIG-11/B16/F ,Baghlingampally, Hyderabad.

That the above case is filed by the petitioners/plaintiffs for Partition and Separate Possession of the Suit Schedule Property and also for recovery of their share of compensation and Lease Amount from the person and properties of the respondent/ defendant no.1 and also to declare registered Lease Deed as null and void and not binding on the petitioners/plaintiffs and also the above IA the said case is posted on 22-04-2024 for your appearance and in case, if you the above addressee fail to attend before the above said court in the above said case on 22-04-2024 at 10.30AM, the matter will be decided exparte.

// BY THE ORDER OF THE HON'BLE COURT//
G. SREENIVAS REDDY
ADVOCATE: BHONGIR.

IN THE COURT OF THE HON'BLE PRINCIPLE JUNIOR CIVIL JUDGE, CUM XI ADDL. METROPOLITAN MAGISTRATE. R R DIST. AT: RAJENDRANAGAR
O.S.No.142 OF 2024

Between:
Smt P.Chandrakala & others ...Plaintiffs
And
The Tahsildar Rajendranagar, R.R.District & another ....Defendants

TO
All Concerned (Defendant No-2)

Please take Notice that the Plaintiffs filed the above Original suit to Declare the Plaintiffs as Plaintiffs as legal hairs of Late Pullari Nagesh. S/o P.Kondaiah, living behinds plaintiffs herein as a legal heirs the above case stands posted **to 15-4-2024**. in case anybody has any right or interest to objections or claims they may appear before the Hon ble court **on 15-4- 2024, at 10-30 AM,** either in person or through Counsel with all documentary evidence in support of their claim or objection failing which the matter will be decided by the Hon ble court in accordance with Law.

(BY ORDER OF THE COURT)
S.VENKATREDDY
Advocate
#H,No 7-1-95 Gaganpahad
Rajendra Nagar RR Dist.
PH NO 9391047712.

బహిరంగ ప్రకటన

ఇక్కడ ఇవ్వబడ్డ ప్రకటన ఏమనగా 1) అంకూర్ భరద్వాజ్ తండ్రి సుభాష్‌చంద్ర, వయస్సు: 39 ఏళ్లు, మరియు 2) మంజరీసింగ్ భర్త అంకూర్ భరద్వాజ్, వయస్సు: 38 ఏళ్లు, నివాసం: ఇంటి నెం.958, చోటూగలీ నెం.13,రామ్‌నగర్, రూర్కీ, హరిద్వార్, రూర్కీ, ఉత్తరాఖండ్-247667, ఇండియా అను వీరు పూర్తిగా మరియు సంయుక్తముగా స్థిరాస్తికి యజమానులు మరియు స్వాధీనత కలిగి ఉన్నారు అనగా ఇండియా, తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, రామచంద్రాపూర్ మండలం, తెల్లాపూర్ గ్రామం వద్ద అదిత్య సిలికాన్ హైట్స్ యొక్క మూడో అంతస్తులోని ఫ్లాట్ నెం.302లోని 1700 చ.అడుగుల విస్తీర్ణంగల మొత్తం, ఏదైతే సంగారెడ్డి జిల్లా వద్ద సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్‌లో తేది: 21-12-2019న ఫైల్ చేయబడి, రిజిస్ట్రేషన్ చేయబడినది, దాని రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్.నెం. 54197/2019. అంకూర్ భరద్వాజ్ తండ్రి సుభాష్‌చంద్ర 09-02-2024న బ్యాగుల్లో తన వస్తువులన్నిటితో హైదరాబాద్‌లోని నారాయణ గూడకు తన స్నేహితున్ని కలిసేందుకు వచ్చారు, ఏమనగా వాటిలోని ఓ బ్యాగులో ల్యాప్‌టాప్, మరో చిన్న బ్యాగులో రిజిస్టర్డ్ సేల్ డీడ్ ఉన్నది. తన స్నేహితున్ని నారాయణగూడలోని వైఎంసిఎ మైదానంలో కలిసిన తర్వాత నారాయణగూడ ప్రాంతం చుట్టూ కలియతిరిగారు, ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్.నెం. 54197/2019, తేది: 21-12-2019న పొందినది కలిగిన బ్యాగు పోయినట్లు గుర్తించడంతో అంకూర్ భరద్వాజ్ తండ్రి సుభాష్‌చంద్ర ఆందోళనకు గురయ్యారు. డాక్యుమెంట్ల కోసం ఎంతో వెతుకులాడినప్పటికీ అవి దొరకలేదు. పైన చెప్పబడిన ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల కింది చిరునామాకు తెలియజేసినచో వారికి బహుమతి ఇవ్వబడును.

మెసర్స్ ఆర్‌వీఆర్ అసోసియేట్స్,
మగ్గం మల్లికార్జున్‌రెడ్డి , న్యాయవాది
ఫ్లాట్ నెం. జి-4, 3-4-543 & 544,
లక్ష్మీ నిలయం అపార్ట్‌మెంట్స్,
వైఎంసిఎ గ్రౌండ్ పక్కన, నారాయణగూడ,
హైదరాబాద్-500027, తెలంగాణ రాష్ట్రం, ఇండియా.
మొబైల్ నెం: + 91-9100110066
ఇమెయిల్ ఐడి :rvrattorneysandadvocates@gmail.com
ప్రదేశం : నారాయణగూడ
తేది : 14-03-2024

IN THE HONOURABLE COURT OF THE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S No. 919 OF 2019

Between:
ICICI BANK LIMITED ...Plaintiff
AND
Thatikonda Yogeshwer ...Defendant

To
Thatikonda Yogeshwer
S/o Thatikonda Ashok,
Age Major,
Occ: Private Employee
H No 1237, Old MIG,
1st Floor, BHEL Town Ship,
Hyderabad-32 ...Defendant

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **15-04-2024** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//
B.PRAVEEN KUMAR,
Advocate
Office at 105, Plot 31,
Hanmanth Reddy Complex,
Chittareddy Colony, Tadbund
X Road, Secunderabad-09

IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE-CUM-PROH & SPECIAL EXCISE COURT AT SANGAREDDY
OS. NO. 776 OF 2021

Between:
Yerragolla @ Avula Veeranna ...Petitioner/Plaintiff.
AND
Yerragolla @ Avula Narsimulu & others ...Respondents/Defendents

NOTICE

To.
Koganti Aruna w/o K. Rama-krishna, aged about 57 years, Occ: Household, R/o H.No.34/10, SBH Colony, Srinagar Nagar Extension, Hyderabad-500073.

Where as the above plaintiff filed the above suit for partition and separate possession against you and others before the above mentioned court and the same stand posted dated 12/04/2024 at 10: 30 AM for appearance of you. If you fail to appear on the said date, the matter will be decided ex-party.

//BY ORDER OF THE COURT//
(A.M. JANARDHAN GOUD)
Advocate, Sangareddy
Cell No.9985659482.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/s Shriram Finance Ltd,** Branch: Metpally had agreed to accord Loan to Mohammad Qamaroddin S/o Mohammad Kaleemoddin, Occ:Business, R/o H.No.1-2-184, Muslimpura, Metpally Town and Mandal, Jagtial District by mortgage of the schedule referred property of Mohammad Kaleemuddin S/o MA.Kareem. The above prospective Loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

SCHEDULE OF THE FLAT No.301

All that the Flat No.301 on third floor of "Royal Suits" together with built-up area of 2000 Sq.fts (Including common area one car parking) and together with 42 Sq.yds undivided land out of total area of 267 Sq.Yds in premises bearing Municipal No.8-1-21, on Plot No.5 situated at Ali Bagh, Surya Nagar Colony, Tolichowki, Shaikpet, Hyderabad

Boundary as
North: Corridor, Staircase, Lift & Open to Sky
South: Open to Sky
East: Open to Sky (Road Side)
West : Open to Sky

SCHEDULE OF THE LAND

All that the Part of premises bearing MCH No.8-1-21 on Plot No.5 admeasuring 267 Sq.Yds or equivalent to 223.21 Sq.Mtrs (Out of 4550 Sq. Yds) in forming part of Sy Nos. 190, 192 & 193 situated at Ali Bagh, Surya Nagar Colony, Tolichowki, Shaikpet, Hyderabad

Boundary as
North: Plot No.4
South: Neighbor's Property
East: Road
West: Plot No.6

(R.JAGADISHWER RAO)
Advocate, Nizamabad

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII ADDL. MM RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
O.S.No.660 OF 2023

Between:
Sri.Nallabolu Balreddy ...Plaintiff
And
Smt.Udayasri Addala And 3 others ...Defendants

To,
1.Smt.Udayasri Addala W/o. Omprakash Addala Aged: 45 Yrs, Occ: Housewife R/o.H.No.37-16/21, Plot No.139, Defence Colony, Sainikpouri Medchal- Malkajgiri District-500094
2.Sri.Omprakash Nakka S/o.Pandu Ranga Rao Nakka Aged: 48 Yrs, Occ: Bsuiness R/o. H.No.37-16/21 Plot.No.139, Defence Colony, Sainikpouri Medchal- Malkajgiri District-500094 ...Defendant Nos.1 & 2

Please take notice that the plaintiff has filed the above suit bearing OS No.660/2023 on the file of Hon'ble Additional Junior Civil Judge cum VII Metropolitan Magistrate, Ranga Reddy District at Hayathnagar for Cancellation of Sale Deed bearing Nos.6568/2005, 6569/2005, 6570/2005 and 6571/2005 registered before SRO, Hyderabad East **on 20.09.2005** and consequently to declare AGPA Nos.3444/2017 and 3447/2017.
The matter stands posted **to 01.04.2024 at 10:30 hours** before the above Court for appearance of you either in person or through an advocate failing which you would be set ex-parte and the matter would be decided on merits as per records.

//By order of the Court//
G.NARASIMHA
ADVOCATE
H.No.4-13-73 & 73/1, Plot No.234,
HUDA Sai Nagar, Road No.9,
Vanasthalipuram, HYD-70
Cell No.9848217428
Counsel for the Plaintiff

SPECIMEN OF PUBLICATION MATTER

I **Minukuri Laxmi** W/o D/o **Minukuri Ramaiah** Qualification Designation. Shall henceforth be known as **Minukuri Devamma** S/o.D/o.W/o **Minukuri Rajaiah** for the purpose of correction of wrong entries occurred in Aadhar records due to parental mistakes
Station Hyderabad
Date
Signature
Minukuri Laxmi

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT JUDGE, R.R. DISTRICT, AT L.B. NAGAR
O.S. No. 1142 OF 2022

BETWEEN:
Smt. Surekha ... Plaintiff
AND
Smt. Uma Devi & others ... Defendants

To,
1. Smt. Uma Devi w/o Late Amarnath Trivedi, aged about 65 yrs, Occ: House hold,
2. Santosh Kumar Trivedi S/o Late Amarnath Trivedi, aged about 45 yrs, Occ; Pvt Employee, Both are R/o H.No.4-45, Janwada Village, Shankerpally Mandal, R.R.Dist.
3. Kummari Yadaiah S/o Late. Chennaiah aged about 46Yrs, R/o H.No.1-79, Kokapet Village, Rajendernagar Mandal, R.R.Dist.
4. P.Ramprasad S/o V.Chowdhry, aged about 65 Yrs, Occ; Agriculture.
5. Smt.Ravipati Kusuma W/o Ram prasad Prasad, aged about 60 yrs.
6. Smt.Ravipati Padmavathi W/o Shambu Prasad, aged about 50 yrs.
7. Smt.Maddipudi Shymala w/o Venkatagiri aged about 55Yrs. D5 to D7, are Housewives R/o H.No. 13/1, Balaji Nagar Guddi malkapur, Hyderabad-500006.
8. R & R Realtors Rep by managing Partner, Danthuluri Ravi Varma Raju R/o Flat No.103 Micasa Royal Oaks, plot No.C-39-40, Ganga Enclave Pet Basheerabad, Quthbullapur, Medchal-Malkajgiri District. Malkajgiri District.
...Defendants No.1 to 8

Please take notice that the above named Plaintiffs filed suit for PARTITION & SEPARATE POSSESSION in respect of suit schedule property and the same is stand posted to 26-03-2024 if anybody having any objection in the above suit, appear at 10:30 a.m. before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law.

//BY ORDER OF THE HON'BLE COURT//
K. PRADEEP KUMAR
Advocate
Office at Plot No.42
Flat No.309, CSR Estates
Kothapet, Saroornagar,
RR District.
Cell No.9966803866

IN THE COURT OF THE HON'BLE Ist ADDITIONAL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI, DISTRICT, AT: MALKAJGIRI
E.P. No.101 OF 2023
IN
O.S.NO.248 OF 2015

Between:
Smt.Shashikala Jadhav and others ....Decree-Holders
AND
Mrs.Mary Princy Beena Meyers & others. ....Judgment-Debtors

To,
JD1. Mrs.Mary Princy Beena Meyers W/o.Jr.A.B. Meyers R/o.37-93/24/3, 1st floor Mathura Nagar, Neredmet, Sec'bad.
JD2. Mrs.Christal Angel Saxby W/o Mr.Saxby R/o.Plot No.42, Ashok Colony Kapra, Hyderabad-62.
JD3. Mr.Alfred Bernard Meyers (Jr) S/o Late A.B.Meyers R/o.Plot No.5, Bhavana Housing Coop. Society Risala Bazar, Sec'bad.
JD4. Mrs.Elizabath Susan Sekhar W/o.I.R.V.Sekhar R/o.Plot No.5, Bhavana Housing Coop. Society Risalabazar, Sec'bad.
JD5. Mrs.Ruth Ursula Ernest W/o P. Raja Ernest R/o.1-11-52,Ananda Nilayam Temple Alwal, Sec'bad.
JD6.N.Madan Murthy, S/o Late Sri N.N.Murthy R/o H.No.396,Defence Colony,Sainikpuri Post Sec'bad-94

NOTICE

Please take notice that in the above said EP No.101/2023 has filed in OS No.248 of 2015 on the file of **HON'BLE Ist ADDITIONAL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT MALKAJGIRI.** The Decree Holders/plaintiffs has filed EP and that the said above EP is posted **on 23-04-2024** and you are the Judgement Debtors No.1 to 6 in main EP and as per the Hon'ble court has directed to issue paper publication in Nava Telangana Daily News Paper (City Edition). Therefore, the Judgement Debtors No.1 to 6 may require to appear before the Hon'ble Court **on 23-04-2024 at 10.30 A.M** either in person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

// BY ORDER OF THE HON'BLE COURT //
M/s.Suresh Shiv Sagar,
Advocate,
(Off: 5-9-58, Gupta Estates,
Ground Floor, Basheer Bagh 'X'
Roads, Hyderabad.)

CHANGE OF NAME

I, **SAMALA HARANI KIRAN** (After Marriage), **REENA MURLIDHAR TANDRA** (Before Marriage) W/O.SAMALA KIRAN KUMAR, R/O. 24-46/S1 SRI VIGNESHWARA APARTMENTS SHIVAPURI COLONY ANANDBAGH MALKAJGIRI-500047, HAVE CHANGED MY NAME TO **REENA MURLIDHAR TANDRA** HEREINAFTER MY NAME is know as **REENA MURLIDHAR TANDRA** AS PER EDUCATION CERTIFICATES (Before Marriage Name).

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No.1054 OF 2024

BETWEEN:
1)Smt.Kataram Narsamma, W/o. Late.Sri.Kataram Krishna,
2)Mrs.KataramVanishree, W/o.Late Sri KaaramRaju@K.Raju Daughter-in-Law of late Sri.Kataram Krishna
3)Kum.Kataram PriyankRaju, D/o. Late Sri.KaaramRaju@ K.Raju Grand Daughter of lateSri.Kataram Krishna, Plaintiff No.3 being Minor Represented by her Natural Guardian Mother Mrs.Kataram Vanishree, (Plaintiff No.2 herein) Plaintiff No.1,2,3 all Are R/o.H.No. 2-3-531/16/16A, Plot.No.17, DV Colony, Opposite St.Mark School, Secunderabad, Hyderabad,
4)Mrs.Kothalapuram Jayalaxmi, W/o.Kothalapuram Durga Prasad D/o.Late Sri.Kataram Krishna, R/o. H.NO.8-3-110/D, Keshavanagar Colony, Srinagar Colony, Panjagutta Colony, Hyderabad, T.S.
5).Mrs.Raparthy Himabindu, W/o. Mr.RaparthyBalaNarsimha Murthy, D/o.LateSri.Kataram Krishna, R/o. H.No.7-1-80, Flat No-301, Anand Nilayam, Ameerpet, Hyderabad, T.S.-500016., ...Plaintiffs
AND
1.The Tahsildar, AmberpetMandal, Hyderabad
2.All Concerned ...DEFENDANTS

To.
ALL CONCERNED

Whereas the above named Plaintiffs filed the above suit, praying the Hon'ble Court to declare them as the only legal heirs of Late Sri. Kataram Krishna(expired **on 28-03-2023**), and to pass decree in their favor. That the above suit is posted **to 04.04.2024** in the captioned court of law for all concerned individuals' appearance **at 10:30 A.M.** for objections/claims, if any. If no objections are received on the said date, the matter will be decided on merits and according to law.

//BY ORDER OF THE COURT//
M/s.Uzair Ahmed Khan,
Advocate
#1602, Babukhan Estates,
BasheerBagh, Hyderabad.

IN THE COURT OF Ist SENIOR CIVIL JUDGE : CITY CIVIL COURT AT HYDERABAD
O.S.No.310 OF 2023

Between:
Smt.Uma Bai W/o.Late Pavan Kumar.D/o.Late Fakeer Chand Yadav, Aged about 42 years, Occ: Home Maker, R/o.H.No.15-4-103/1, Osman Shahi, Gowliguda, Hyderabad-500012, T.S., ...Plaintiff
And
1.Manawale Harichand Yadav
2.Manawale Bhimsen Yadav
3.Manawale Gajanand Yadav
4.Smt. Janaki Bai
5.Smt. Nirmala Bai
6.Smt. Anuradha Bai Bhagat
7.Smt. B.Radhika

To
4.Smt.Janaki Bai D/o.Late.Fakeer Chand Yadav, Aged about37 years, R/o.H.No.15-4-164/1, OsmanShahi, Hyderabad-500 012.
5.Smt.Nirmala Bai D/o.Late Fakeer Chand Yadav, W/o.Jagan Lal Yadav Aged about37 years, R/o.H. No 15-4-164/1, Osman Shahi, Hyderabad-500 012.
6.Smt.Anuradha Bai Bhagat D/o.Late Fakeer Chand Yadav, W/o.Omkar Bhagat Aged about37 years, R/o.H.No.15-4-164/1, Osman Shahi, Hyderabad-500012. ...Defendants

Please take notice that the above named plaintiff has filed the above suit O.S.No.310 of 2023 for partition and separate possession of part A and part B in Schedule of property i.e PART A OF SCHEDULE PROPERTY(Shed constructed area) H.No.15-4-164/1 area admeasuring le. property 150,88 Sq Yards out of the extent of area admeasuring 297 Sq.yards, situated at Osman Shahi, near Jangli Vitobha Mandir, Hyderabad and bounded as follows:**NORTH:** Neighbours premises 15-4-164/, **SOUTH**: 8 feet Road,**EAST:** Estern side part H.No.15-4-164/1 Road **WEST:** H.No 15-4-169 And PART B OF SCHEDULE PROPERTY (Commercial purposes are) H.No 15-4-164/1 area admeasuring i.c. 146.11.Sq.Yards out of the extent of an area admeasuring 297 Sq yards, situated at Osman Shahi, near Jangli Vitobha Mandir, Hyderabad and bounded as follows: **NORTH:** Neighbours premises 15-4-164/B, **SOUTH:** 8 feet Road **EAST:**Road, **WEST:** Western side part H.No 15-4-164/1
That the above O.S.No 310 of 2023 is posted **to 3-4-2024 at 10.30 AM** for your appearance/through Advocate and if you do not appear on the above said date, the matter will be decided exparte as per law.

//BY ORDER OF THE COURT//
Sri.M/s.P.Santosh Kumar,
Advocates
having office at Flat No 501, H.No 11-6-856-9,Arunodoyen Apartment , Red Hills, Hyderabad-500 004:
Cell No 9246370464

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.No.1157 /2024

Between:
1)Sri.Kumaravelu Shanmugam S/o.Late Sri.C.B.Shanmugam Aged about 71 years, R/o.G-103 Causa Rouge Apts Plot No:82-93 Jubilee Garden Kondapur, K.V. Rangareddy Dist.
2)Sri.Shanmugam Gopal Krishna S/o.Late Sri.C.B.Shanmugam Aged about 70 years, R/o. Plot No.252, Road No.78 Near Central Bank Jubilee Hills Hyd 500033
3)Sri.Shanmugam Dayanand S/o.Late Sri.C.B.Shanmugam Aged about 63 years, R/o.Plot No.831, Road No.41 Jubilee Hills Hyderabad 500033
4)Sri.Krepanand Jai Shanmugam S/o.Late Sri.C.B.Shanmugam Aged about 58 years, R/o Plot No.831, Road No.41 Jubilee Hills, Hyderabad 500033 ..... Plaintiffs
AND
1.The Tahsildar,Shaikpet Mandal Road No.2, Shaikpet, Hyderabad
2.To All Concerned ...Defendants

NOTICE

Whereas the above suit is filed by the plaintiffs named above for declaration of legal heirs of Late Smt Meera Bai Shanmugam and the said case is posted **to 15/04/2024** for your appearance **at 10.30 am** in person or through advocate, otherwise the matter will be heard in your absence.

//By order of the court//
Smt.Anita Ahuja &
Ms Shradha Ahuja
Advocates
#6-3-1219/3, Street No.2
Umanagar, Begumpet, Hyd-16
Cell: 9440055845, 9849012656

IN THE COURT OF THE HON'BLE VI ADDL.DISTRICT JUDGE & SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT: AT: KUKATPALLY.
O.S.No.28 of 2024

Between:
1.Mrs.Mamdekar Nirmala, W/o. Late Mamdekar Devidas, Age: 45 yrs, Occ: House wife R/o.H.No.1-3 3/3/3/9, Kailash Nagar Colony, Chandanagar, Serilingampalli Mandal, Ranga Reddy District Hyd-50, Telangana State.
2.Ms.Mamdekar Srilakshmi, D/o. Late Mamdekar Devidas,
3.Mr.Mamdekar Shivanand, S/o. Late Mamdekar Devidas,
4.Ms.Mamdekar Shailaja, D/o. Late Mamdekar Devidas, ...Plaintiffs
And
1.The Tahsildar Serilingampally Mandal, Ranga Reddy Dist.
2.The Tahsildar Ameenpur Mandal, Sanga Reddy Dist.
3.The Tahsildar Ibrahimpatnam Mandal, Ranga Reddy Dist.
4.All Concerned ...Defendants

To,
ALL THE CONCERNED.

The above named Plaintiffs have filed the above Original Suit bearing O.S.No.28 of 2024 on the file of the **HON'BLE VI ADDL. DISTRICT JUDGE & SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT: AT KUKATPALLY**, under Suit for declaration to declare the plaintiffs 1 to 4 as legal heirs of the deceased i.e., **Late Mamdekar Devidas** , in respect of Suit Schedule Properties;

SCHEDULE "A" PROPERTY

All that the Plot bearing No.17 in Survey No.209, admeasuring 266 Square Yards equivalent to 22.37 Squared Meters, Consisting of Ground Floor, First Floor and Second Floor with Total built up area 5,565.20 Sq.fts, bearing HouseNo.1-33/3/3/9,Kailash Nagar Colony, Chandanagar, Serilingampally Municipality, Ranga Reddy District.

SCHEDULE "B" PROPERTY

All that the Open Plot bearing No.3, in survey No.259,263 and 264 and admeasuring 194 Sq.Yards or 162.20 Sq. Meters, situated at Chandanagar Village, Seri Lingampally Mandal and Municipality, Ranga Reddy District.

SCHEDULE "C" PROPERTY

All that piece and parcel of Open Unit No.HDL-188, measuring area 360 Sq. Yards or 301 Sq.Meters, in H-Phase, Sy.No.490, Dream City-II (Sagar Block), situated at RAIPOLE Village, Ibrahimpatnam Mandal, Ranga Reddy District.

SCHEDULE "D" PROPERTY

All that having share in Having share in Developing property: bearing Flat G-10, having plinth area of 922 Sq. ft. in Ground Floor together with an undivided share of land admeasuring 25 Sq. Yards and Flat No.308, having plinth area of 922 Sq. ft. in Third Floor together with an undivided share of land admeasuring 25 Sq. Yards, Totally admeasuring 1844 Sq. ft, which has fallen to the share of my father through Development Project at the Plot No.98, area 275 Sq. Yards, in Survey No's 138 to 142 and Plot No's 99 & 100 area 1000 Sq. Yards (each plot admeasuring area 500 Sq. yards), in survey No.139, respectively thus total admeasuring area comes to 1275 Sq. Yds or 1065.9 Sq. Mtrs, situated at "DURGA NAGAR" of KISTAREDDYPET Village & G.P., Ameenpur Mandal, Sangareddy District.

Please take notice that the above original suit stands posted to **on 18-03-2024** for appearance of interested persons and please take notice that concerned are required to appear before the Hon'ble Court on or before **18-03-2024** and in case of default to appear either in person or through counsel and the above suit will be heard and determined in absence.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/-
G.MURALI MOHAN
CH.VENKAT
Advocates
Flat No.G-6, Vivekananda Towers,
Sumithra Nagar, Kukatpally,
Hyderabad -500072
Cell :7993031568 & 9866196909

IN THE COURT OF THE HON'BLE AJCJ CUM VII AMM, R.R. DISTRICT, AT: HAYATNAGAR
O.S.NO.434 OF 2021

BETWEEN:
B.Naveen Sharma ...Plaintiff.
AND
P.Jaipal and others ...Defendants.

To
D1.P.Jaipal S/o.Late Govinda Swamy Aged: about 57 years, Occ: Business R/o H.No.1-8-844/A, Sairam Nagar, Nallakunta, Musheerabad, Hyd-500 020.
D2.Smt.K.Aruna W/o K.Ramesh Aged: about 49 years, Occ: House wife R/o.H.No.16-4-777, Chanchalguda Hyderabad-500 024.
D6.M.Ramesh Kumar S/o M.Lingaiah Aged: about 44 years, Occ: Business R/o.H.No.2-1-117/1 Plot No.44, Srinivasanagar Colony Nagole, Hyderabad.
D7.Smt.M.Jyothi W/o M.Satya narayana Aged: about 43 years, Occ: Housewife R/o.H.No.12-1-23, Krushinagar Colony, Bandlaguda. Nagole, Hyderabad-500068.

Take notice that the plaintiff has filed the above suit for Declaration of Title and to declare registered sale deeds as null and void and for consequential perpetual injunction against you and this Hon'ble Court was pleased to order for steps by way of paper publication for your appearance before the above court **on 01.04.2024, at 10:30 AM** either in person or through an authorized advocate and answer the claim of the plaintiff, failing which the above suit will be heard and decided as per material available on record..

//BY ORDER OF THE HON'BLE COURT//
J.VENKAT RAM REDDY
ADVOCATE
Flat No.301,Veenusvilla Apts,,
Srilaxminagar,LB Nagar,
Hyd-68 Mobile: 9849702358
Counsel for the Plaintiff

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT : AT: AMANGAL
O.S.No.1420 of 2022

BETWEEN:-
Sri Ghouseuddin & another ...Plaintiffs
AND
Mr.SHaik Haji &Anr ...Defendants

To,
1.Mr.Shaik Haji S/o Shaik Mehaboob R/o Benny vissantha Villa, H-No:-9-4-121/1N/34, Lane no.1, Neeraja colony,Toli Chowki, Hyd Telangana, Pincode-502295,
2.Mr.Syed Faisal Ali S/o Syed Wajid Ali R/o.H-No:- 8-14-146/167 7/3, Rizwan Colony, Sastripuram, Shivarampally, Hyd,Telangana, Pincode-500077
4.MohdAsad Ali,S/o Late Mohd Saber R/o.H-No:- 20-2-630/2, Husaainialam, Hyd,Telangana, Pincode-500064.
5.Khaled Mohiuddin Quadri,S/o Ahmed Mohiuddin Quadri R/o. H-No:-19-1-436/A/5, Kamatipura, Osmanbagh, Bahadurpura, Hyd, Telangana, Pincode- 500064,
6.Mohd.Abdul Khaleel,S/o Mohd Abdul Waheed R/o.H-No:-20-3-56 4, Tara Maidam, Hussaini ALam, Hyd, Telangana, Pincode-500064,
7.Mohd Fahad Sofi,S/o.Mohd Sofi R/o.H-No:-19-2-27/A/137/2, Phool bagh,Bahadurpura Hyd,Telangana,
9.MohdAfroz., S/o Late Nazeer Mohd R/o.H.no:-11-4-281, Bazar Guard, Red Hills, Hyd,Telangana, Pincode-500004,
10.Syed Naseer S/o Late Syed Miya R/o.H.no:-2-341, PalemRoad, Kamatipura,Telangana, Pincode-500064,
11.Abdul Irfan,S/o Abdul Saleem R/o.H-No:-4-1-793, Tuljaguda, Mojamjahi Market, Nampally, Telangana,Pincode-500001,
12.Mohdazeem,S/o Mohd Naseer uddin, R/o.4-16-83/2, Kishan Bagh Hyd,
13.Tahera Begum,W/o.Gouse Pasha R/o.Husaainialm, Hyd Telangana,
14.Mohd Pasha,S/o Mohd Shah Alam, R/o.19-1-436/1, Osmanbagh Kamatipura, Hyd, Telangana,
15.Mohd Abid,S/oLateMohdSaber
16.MohdAfsaruddin,S/o Mohd Naseeruddin
17.MohdArshaduddin,S/o Naseruddin, C/o MohdAfsaruddin
18.Afreen Thabassuim,S/o Mohd Abiruddin, ,C/o MohdAfsaruddin
19.Mohd Aleem ,C/o MohdAfsaruddin
20.Mrs.Shaeeda,C/o MohdAfsaruddin D.No.15 to D.No.20 all are R/o 20-2-630/2. HusaianiAlam, Hyd, Telangana, Pincode-500064
21.Mohd Ismail Ali Khan ,S/o Mohd Ibrahim, R/o.H.no:13-1-431/C/41, Moghal Nagar, Ringroad, Hyd, Telangana,
22.Nadim Raza,
23.Yasmin Fathima,C/oNadim Raza
24.Taivar,C/o Nadim Raza
25.Alamdar Baby,C/o NadimRaza
26.Razia Khanam,C/o NadimRaza D 22 to D 26 all R/o.H.no: 22-2-549, Darushifa, Oldcity, Hyd, Telangana, Pincode-500053,

Whereas the plaintiff has instituted a suit for Declaration against all of you along with other Defendants, whereas the court is satisfied that it is not possible to serve the summons in the suit on all of you in the ordinary course, since all of you are avoiding the same, the court has ordered that substituted service of the summons be caused on you. You are therefore hereby summoned by order of court to appear before the Honourable court and answer all material questions relating to the suit **on the 22 nd Day of March 2024 at 10.30 a.m.** in the forenoon either in person or through a pleader duly instructed in that regard. In the event of your failure to appear before the court on the said day, the court may proceed against you ex-parte. Hence the notice by order of the court..

For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate &CEO
C-701Skyline & Sterling
Residency,
Basheerbagh, Hyderabad 29.

జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

నవతెలంగాణ-బంజారాహిల్స్

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల మేరకు శనివారం మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్ట్ పరిధిలో గల అన్ని కోర్టు ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్‌ను ప్రారంభించారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీకి ఆమోదయోగ్యమైన 1,02,556 క్రిమినల్ కేసులు.. కంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ఎక్సయిజ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, విద్యుత్ చోరీ కేసులు, ఈ-పెట్టి కేసులు 3,63,8380 ట్రాఫిక్ చాలాన్ కేసులు పరిష్కరించబడ్డాయి. ఈ కేసులు పరిష్కరించుట వలన కక్షిదారులకు ఊరట లభించింది. ఉదయం నుంచి రాత్రి వరకు నాంపల్లి మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్ట్ ఆవరణలో గల లీగల్ సర్వీసెస్ వారి మీటింగ్ హాల్ లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఎస్.ప్రేమాపతి మాట్లాడుతూ... ప్రతి లోక్ అదాలత్ లో పోలీస్ వారు, అడ్వొకేట్లు కక్షిదారులకు తమ కేసులను పరిష్కరించుకోవడంలో వారి వంతు సహాయ సహకారాలను అందించి లోక్ అదాలత్‌ను విజయవంతం చేయవలసిందిగా కోరుతూ అలాగే ఇక ముందు కూడా కక్షిదారులను ప్రోత్సహించి పెండింగ్ లో ఉన్న కేసులను కూడా పరిష్కరించుకునేలా చూడాలన్నారు.

ప్రజలను చైతన్యం చేయడంలో డప్పు రమేష్ కృషి మరువలేనిది

- ప్రముఖ సినీ దర్శకులు నర్సింగ్ రావు



నవతెలంగాణ-ముషీరాబాద్

తన ఆటపాట, డప్పు కళ ద్వారా ప్రజలను చైతన్యం చేయడంలో డప్పు రమేష్ చేసిన కృషి మరువ లేనిదని ప్రముఖ సినీ దర్శకులు బి.నర్సింగ్ రావు అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జన నాట్య మండలి (జేఎన్ఎం) రమేష్ మిత్రులు ఆధ్వర్యంలో డప్పు రమేష్ ద్వితీయ సంస్మరణ సభ ఘనంగా జరిగింది. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న నర్సింగ్ రావు మాట్లాడుతూ రాజ్యం పెట్టే హింసలను, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల్లోకి తీసుకుపోయిన గొప్ప కళాకారుడు రమేష్ అన్నారు. అరుణోదయ సంస్కృతిక సమైఖ్య అధ్యక్షురాలు విమలక్క ఆలపించిన పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విరసం నేత ప్రొఫెసర్ సి. కాసీం, రచయిత జి.అనురాధా, జేఎన్ఎం రమేష్ మిత్రులు భూపాల్, మాభూమి సంధ్య, రాజనర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.



చెన్నకేశవ అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ మెహిదీపట్నం

గుడిమల్కాపూర్ సత్యనారాయణ నగర్ కాలనీలోని చెన్నకేశవ అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రంను అసోసియేషన్ సభ్యులు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మాజీ జాయింట్ డైరెక్టర్ సర్వయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అని అంటారు కానీ అన్ని దానాల కంటే నీటి దానం మిన్న" అని అన్నారు. ఆకలి వేసిన వారికి అన్నం పెట్టడం ఎంత ముఖ్యమో దప్పిక వేసిన వారికి దాహం తీర్చడం అంతకన్నా ముఖ్యమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సెక్రటరీ వసంత మాట్లాడుతూ తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తమ అసోసియేషన్ గత రెండు సంవత్సరాలుగా తమ సభ్యుల సహకారంతో ప్రతి వేసవిలో చలివేంద్రం నిర్వహిస్తూ ప్రజల దాహార్తిని తీరుస్తుందని తెలిపారు. ఈ సంవత్సరం మూడవసారి ఈ చలివేంద్రం ఏర్పాటు చేసామని భవిష్యత్తులో కూడా ప్రతి సంవత్సరం చలివేంద్రం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవ అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దశరథ్, సిండికేట్ బ్యాంక్ మాజీ మేనేజర్ రాధాకృష్ణ, సభ్యులు ప్రకాష్, ఆనంద్, రాజేందర్, భాను, సుజాత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి, డ్రయినేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ దోమలగూడలోని దేవి ప్రసాద్ బాగ్ లో రూ.13 లక్షల వ్యయంతో, జ్యోతి నగర్ రూ.20 లక్షలు వ్యయంతో, గంగానగర్ రూ.34 లక్షల వ్యయంతో, బండ మైసమ్మ నగర్ రూ.10 లక్షల వ్యయంతో మంచి నీటి పైప్‌లైన్ డ్రయినేజీ పనులను స్థానిక కార్పొరేటర్ రచన శ్రీతో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రయినేజీ పైప్‌లైన్ శిథిల వ్యవస్థలో చేరడం వలన డ్రయినేజీ నీరు మంచినీరుతో కలిసి బస్తీల్లో కలిసి కలుషిత నీరు వస్తుందన్నారు. అత్యధిక నిధులతో ప్రతి బస్తీలో నూతన డ్రయినేజీ పైప్‌లైన్ మంచినీటి పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామచందర్, రాజశేఖర్ గౌడ్, మీడియా ఇన్‌చార్జ్ ముచ్చ కుర్తి ప్రభాకర్, శ్రీకాంత్, రమణ, జలమండలి అధికారి డీజీఎం కార్తీక్ రెడ్డి, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఎమ్మెల్సీ కవిత అరెస్టు

- భారతీయ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు



నవతెలంగాణ-ముషీరాబాద్

బీజేపీ కక్ష సాధింపు చర్యలో భాగంగానే ఎమ్మెల్సీ కవిత ను అరెస్టు చేశారని భారతీయ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు విమర్శించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడంపై బాగ్‌లింగంపల్లిలోని భారతీయ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అధ్యక్షులు రాంబాబు మాట్లా డుతూ పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందాలని బీజేపీ కుటిల రాజకీయాలు పన్నిందన్నారు. ఎప్పటికప్పుడు విచారణకు సహకరిస్తానని అందుబాటులో ఉంటానని తెలిపిన ఎమ్మెల్సీ కవితను కక్ష సాధింపు చర్యలో భాగంగానే అరెస్టు చేశారన్నారు. కేసు కోర్టు విచారణలో ఉండంగానే వందలాది మంది పోలీసులతో ఏ విధంగా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. ప్రధాని మోడీ నిరంకుశ పాలనను ప్రజలు గమనిస్తున్నారని రాబోవు కాలంలో తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టును యావత్ కార్మిక సంఘం ఖండిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో భారత ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- పార్లమెంట్ నియోజకవర్గంలో 15 అసెంబ్లీ సెగ్మెంట్లు
- జిల్లాలో 45,70,138 మంది ఓటర్లు
- 1675 లోకేషన్స్‌లో 3,986 పోలింగ్ కేంద్రాలు
- అందుబాటులోకి సీ-విజిల్ యాప్
- రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్తే పత్రాలు తప్పనిసరి
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పూర్తిచేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో, వెలుపల సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన సందర్భంగా శనివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా ఎన్నికల అధికారి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి నేటి (శనివారం) నుండి అమలులోకి వచ్చిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతవాతావరణంలో పూర్తి చేసేందుకు భద్రతను కట్టుదిట్టం చేస్తున్నామన్నారు. తెలంగాణలో ఏప్రిల్ 18న నోటిఫికేషన్ వెలువడుతుందన్నారు. ఏప్రిల్ 25 వరకు నామినేషన్లు స్వీకరిస్తారని, 26న స్క్రూటిని, 29న విత్ డ్రా, మే 13న పోలింగ్ జరుగుతుందని వివరించారు. జూన్ 4న కౌంటింగ్ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. హైదరాబాద్ పార్లమెంట్‌కు ఆర్.ఓగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సికింద్రాబాద్ పార్లమెంట్‌కు హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ పాటిల్ ఆర్.ఓ లుగా వ్యవహరిస్తారని తెలిపారు. జిల్లాలో రెండు (హైదరాబాద్, సికింద్రాబాద్) పార్లమెంట్ నియోజకవర్గాల్లో 15 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయని వివరించారు. జిల్లాలో రెండు పార్లమెంట్ నియోజకవర్గాలకు గానూ మేడ్చల్ పార్లమెంట్ పరిధిలో ఉన్న హైదరాబాద్ జిల్లాలో ఉన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నికలు నోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యంలో ఉప ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. రెండు నియోజకవర్గాలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, వీడియో సర్వేలెన్స్ బృందాలు పని చేస్తాయన్నారు. జిల్లాలో మొత్తం 45,70,138 మంది ఓటర్లున్నారని, 1675 లోకేషన్స్‌లో 3,986 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. మొత్తం ఓటర్లలో 22,39,240 మంది మహిళా ఓటర్లుండగా, 23,30,574 పురుష ఓటర్లున్నారని, 324 మంది థర్డ్ జెండర్ ఓటర్లు, 402 సర్వీసు ఓటర్లు, 846 ఎన్.ఆర్.ఐ ఓటర్లు ఉన్నారని తెలిపారు. 18 -19 సంవత్సరాల వయస్సు కలిగిన యువ ఓటర్లు 65,595 మంది, ఎనభై ఐదు ఏళ్ళు పైబడిన ఓటర్లు 36,664 మందితోపాటు 22,995 మంది దివ్యాంగ ఓటర్లున్నారని తెలిపారు. కోడ్ ఉల్లంఘన చేసినట్టు గుర్తించినా, ఓటరు జాబితా పేరు పరిశీలనకు కూడా ప్రజలు నేరుగా 1950 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎన్నికల సంఘం సీ-విజిల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ యాప్ ద్వారా కోడ్ ఉల్లంఘన అంశాలు లైవ్ ఫోటోలు, వీడియోలు తీసి జిల్లా ఎన్నికల అధికారి దష్టికి తేవచ్చని సూచించారు. 85 ఏళ్ళు పైబడిన వద్ధులు, దివ్యాంగ ఓటర్లు ఇంటి నుండి ఓటు వేసే వెసులుబాటు కల్పిస్తూ ఈ.సీ నిర్ణయం తీసుకుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలన చేసుకోవాలన్నారు.

భద్రత మరింత కట్టుదిట్టం: సీపీ

పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తున్నామని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమావళి కింద ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీఆర్‌పీఎఫ్, కేంద్ర బలగాలు ఆరు కంపెనీలు ఇప్పటికే రంగంలోకి దించామని, బైండోవర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బందాలు పని చేస్తాయని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేదుకు నోడల్ అధికారులు, పోలీస్ అధికారులను, సర్వేలెన్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, సిబ్బందిని ఉపయోగిస్తున్నామని తెలిపారు. అధికారులకు కేటాయించిన విధులపై ఇప్పకే శిక్షణ, సమావేశాలు నిర్వహించామన్నారు. నగరంలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే వాతావరణం కల్పిస్తామన్నారు. ఎవరైనా రూ.5వేలకు మించి నగదును తీసుకెళ్లొద్దని, ఆ పై నగదు తీసుకెళ్తే సరైన ప్రతాలుండాలన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ హేమంత్ పాటిల్, ఈ.వీ.డి.ఎం ప్రకాష్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ ఎలక్షన్ మంగతాయారు, చీఫ్ పీఆర్ఓ మహమ్మద్ ముర్తుజా, ఏసీపీ సుదర్శన్‌తోపాటు ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అఖిల గాండ్ల తెలికుల దేవతిలకుల ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

అఖిల గాండ్ల తెలికుల దేవతిలకుల ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని అఖిల గాండ్ల తెలికుల దేవతిలకుల సంఘం అధ్యక్షులు బిక్కుమళ్ల రామచందర్ రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నాలుగు లక్షల జనాభా ఉన్న గాండ్ల తెలికుల దేవతిలకుల కులస్థులున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు, స్థానిక శాసన సభ్యులకు, రాష్ట్ర మంత్రులకు కార్పొరేషన్ కొరకు వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గానుగ దీపాలకు ప్రతి దేవాలయాల్లో నూనె పోసే రిజర్వేషన్‌ను గాండ్ల తెలికుల దేవతిలకులకు ఇవ్వాలన్నారు. త్వరలో కార్పొరేషన్ గురించి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.

రాజకీయ కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కవిత అరెస్ట్



నవతెలంగాణ-ముషీరాబాద్

రాజకీయ కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేశారని తెలంగాణ రాష్ట్ర దళిత్ సీల్ట్ వెహికిల్స్ యూనియన్ అసోషియేషన్ కార్య నిర్వాహక కార్యదర్శి బాషపాక శ్రీనివాస్ అన్నారు. ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మాజీ సీఎం కేసీఆర్‌ను దెబ్బకొట్టాలనే దురుద్దేశ్యంతో కవితను అరెస్ట్ చేశారన్నా రు. ఇన్ని రోజులుగా జరుగుతున్న లిక్కర్ స్కాం విచారణ అకస్మాత్తుగా ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కవితను అరెస్ట్ చేయడం వెనక రాజకీయం ఉందన్నారు. కవితపై వేసిన అక్రమ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

- బీఆర్ఎస్ సీనియర్ నేత నగేష్ ముదిరాజ్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఇటీవల దేశవ్యాప్తంగా జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ గ్రాఫ్ పెరిగిందని కుట్రతోనే బీఆర్ఎస్‌ని దెబ్బతీసేందుకు బీజేపీ, కాంగ్రెస్ కుట్రలో భాగమే కవిత అరెస్టు అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ లేకుండా చేయాలని చూస్తున్నారని తెలిపారు. రాష్ట్ర సాధన కోసం పుట్టిన ఉద్యమ పార్టీ, బీఆర్ఎస్‌ను ఎవరూ ఏమీ చేయలేరన్నారు. మహిళా అని కూడా చూడకుండా వందల మంది పోలీసులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కవితను ఇబ్బంది పెట్టారని బీజేపీ కక్ష సాధింపు చర్యలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకీ ఓటమి తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

అధికారుల పేరుతో ఆన్‌లైన్ మోసాలను అరికట్టాలి

- సీపీఐ(ఎం) సౌత్ జిల్లా నాయకులు కృష్ణ నాయక్



నవతెలంగాణ-ధూల్‌పేట్

డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను జీహెచ్ఎంసీ అధికారుల పేరుతో ఆన్‌లైన్‌లో డబ్బులు కట్టాలని చేస్తున్న మోసలను అరికట్టాలని సీపీఐ(ఎం) పార్టీ సౌత్ జిల్లా నాయకులు కృష్ణ నాయక్ అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ చార్మినార్ సౌత్ జోన్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత కొన్ని రోజుల నుంచి డబుల్ బెడ్ రూమ్ లబ్ధి పొందిన వారికి మంచినీళ్ల సౌకర్యం, కరెంట్ సౌకర్యం కల్పిస్తామని అధికారులు డబ్బులు వసూళ్లు చేస్తున్నారన్నారు. వాటి పేరుతో ఆన్‌లైన్ ఫీజులు చెల్లించాలని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఫోన్ కాల్ చేసి మరీ ఆన్‌లైన్ ద్వారా డబ్బులు తీసుకుంటున్నారన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అసలు లబ్ధిదారుల వివరాలు మోసగాళ్లకు ఎలా తెలిసిందనే విషయంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే చాలామంది లబ్ధిదారులు భయాందోళనకు గురై ఆన్‌లైన్ ద్వారా వేల రూపాయలు అందించిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దాచి పెట్టాల్సిన రికార్డును ఇలాంటి ఫేక్ జీహెచ్ఎంసీ మోసగాళ్ల దగ్గర లిస్టు ఎలా వెళ్ళిందో తెలియడంపై అధికారుల పూర్తి బాధ్యత వహించాలన్నారు. ప్రజలకు మోసం చేయడం, పేదల వద్ద డబ్బులు లాక్కోవడం దుర్మార్గమన్నారు. ఈ విషయాన్ని ప్రజల దృష్టికి వెంటనే తీసుకెళ్లాలని, ప్రజలకు వెంటనే తెలియాలని సీపీఐ(ఎం) పార్టీ జీహెచ్ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్నకి ఫోన్ ద్వారా తెలిజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వర్య రామ్ కుమార్, కిషన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మూసీ అభివృద్ధిని స్వాగతిస్తున్నాం..

- పేదలకు నష్టం జరగకుండా ప్రణాళికలు చేయాలి
- సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కార్యదర్శి ఎండి.అబ్బాస్



నవతెలంగాణ-ధూల్‌పేట్

మూసీ అభివృద్ధిలో పేదలకు నష్టం జరగకుండా ఉండేలా ప్రణాళికలు చేయాలని సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కార్యదర్శి ఎండి.అబ్బాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూసీ నదిని శుభ్రంచేసి, అభివృద్ధి చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అయితే వీటిలో 8,500 ఇళ్ళు కూల్చివేయాల్సి ఉంటుందని గతంలో అధికారులు తెలిపారన్నారు. అదే కనుక జరిగితే ఎన్నో ఏండ్లుగా ఇక్కడ నివాసం ఉంటున్న పేదలు వీధుల పాలౌవుతారన్నారు. నివాసాలు కోల్పోతున్న పేదకు ప్రత్యామ్నాయం చూపించాలని సీపీఐ(ఎం) పార్టీ బృందం కిషన్‌బాగ్, అసద్ బాబా నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆ బస్తీ వాసులతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మూసీ నది పరివాహక ప్రాంతాల అభివృద్ధి గురించి, కొత్త వాణిజ్య, కొత్త నివాస భవనాల ఏర్పాటు చేయడం మంచి పరిణామన్నారు. అంతేకాక కాలుష్యం నివారణతో పాటు వరదల నుండి రక్షణ, పర్యావరణ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టి టూరిస్ట్ కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ ప్రణాళికలు తయారు చేస్తున్నారన్నారు. కానీ బస్తీ ప్రజల గురించి ఆలోచించాలని బస్తీవాసులతో చర్చించాలన్నారు. పేదలకు ప్రత్యామ్నాయం చూపించకుండా ముందుకెళ్లడం పేదలకు అన్యాయం చేసినట్టేనన్నారు. మూసీ పరివాహక ప్రాంత సమస్యలను కూలంకషంగా చర్చించడానికి, భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించడానికి ఈ నెల 18న రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని దానికి మూసీ పరివాహక ప్రాంత ప్రజలు హాజరై తమ సమస్యలు విన్నవించాలని కోరారు. ఈ సందర్భంగా బస్తీవాసులు మాట్లాడుతూ.. గత 40 ,50 సంవత్సరాలుగా ఇక్కడే జీవనం సాగిస్తున్నామని తెలిపారు. పైసా పైసా కూడా పెట్టి 20, 40 గజాల స్థలం కొని, ఇళ్లను నిర్మించుకుని బ్రతుకుతున్నామన్నారు. ప్రభుత్వం మా కష్టాలను, పేదరికాన్ని గుర్తించాలని, ప్రత్యామ్నాయం చూపించాలని కోరారు. లేనిచో ప్రతిఘటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీ. విఠల్, జోన్ నాయకులు అబ్దుల్ సత్తార్, మీనా, గులాం నసీర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్టు అప్రజాస్వామికం..





నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రతిపక్ష పార్టీలపై బీజేపీకి అనుకూలంగా లేని పార్టీలపైకి ఉసిగొలిపి అక్రమ అరెస్టులు చేస్తున్నాయని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా అంబర్‌పేట లోని ఆలీకేఫ్ కూడలిలోని పూలే విగ్రహం ముందు బీఆర్ఎస్ పార్టీ అంబర్ పేట ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మోడీ, ఈడీలు ఈ అక్రమ అరెస్టులు ఆపాలంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, పద్మా వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మావతి దుర్గ ప్రసాద్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, చంద్ర మోహన్, మేడి ప్రసాద్, సీనియర్ నాయకులు డాక్టర్ శిరీష ఓం ప్రకాష్ యాదవ్, ఎర్రబోలు నరసింహారెడ్డి, అడ్వకేట్ మధు సూదన్ రెడ్డి, అనిల్, బాబు, రాము, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-ముషీరాబాద్

అక్రమ అరెస్టులతో బీజేపీ రాజకీయా లబ్ధి పొందాలని చూస్తుందని ఈడిని అడ్డు పెట్టుకొని బీఆర్ఎస్ నాయకులను ఇబ్బందులకు గురి చేస్తుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బీఆర్ఎస్ నేత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ ముషీరాబాద్ నియోజకవర్గంలోని రాంనగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన మహిళ నేతను అక్రమంగా అరెస్టు చేసి బీజేపీ రాజకీయంగా లబ్ధి పొందా లని చూస్తుందని మండిపడ్డారు. ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ, గాంధీనగర్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ నరేష్, ముషీరాబాద్ నియోజకవర్గ వివిధ డివి జన్‌ల అధ్యక్షులు, శ్రీధర్ రెడ్డి, వై శ్రీనివాస్, రాకేష్ కుమార్, కార్యదర్శులు ఆకుల అరుణ్ కుమార్, సురేందర్, శ్రీకాంత్, మచ్చ కృతి ప్రభాకర్, శ్రీధర్ చారి, కరిక కిరణ్, శంకర్ ముదిరాజ్, శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ధూల్‌పేట్

ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అప్రజాస్వామికమని బీఆర్ఎస్ బహదూర్ పురా ఇన్‌చార్జీ మీర్ ఇనాయత్ అలీ, నియోజకవర్గం యూత్ వింగ్ ఇన్‌చార్జీ, కిషన్ బాగ్ అధ్యక్షులు సిఎస్ సాయి కిరణ్ లు అన్నారు. సాయి కిరణ్ ఆధ్వర్యంలో బహదూర్ పురా చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కవితక్క అక్రమ అరెస్టు వల్ల మోడీ ప్రభుత్వం మా పైన బురద జల్లాలని చూస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు నవాబ్ సాహెబ్ కుంట కంటేస్టెడ్ కార్పొరేటర్ సమీన బేగం, రహన బేగం, రషీద్ ఖాన్, మహమ్మద్ అక్రమ, మహమ్మద్ ఇస్మాయిల్, సయ్యద్ ఖైసర్, తబసుం, అహ్మద్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఎమ్మెల్సీ కవిత అప్రజాస్వామిక అరెస్ట్‌కి నిరసనగా బీఆర్ఎస్ నాయకులు ఆశిష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మోహంజాహి మార్కెట్ దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశిష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కవితక్క అక్రమ అరెస్ట్ వల్ల మోడీ ప్రభుత్వం మా పైన బురద జల్లాలని మమ్మల్ని మా పార్టీ నీ దెబ్బతీసే ప్రయత్నం ఫలించదన్నారు. ఈ కార్యక్రమంలో గోషామహల్ నియోజకవర్గ ముఖ్య నాయకులు బేగం బజార్ డివిజన్ ప్రెసిడెంట్ సునీల్ సహు, గన్ ఫౌండ్రి డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్, జంబాగ్ డివిజన్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, వినోద్ యాదవ్, సంతోష్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ రవి, బీసీ సెల్ ప్రెసిడెంట్ శైలేష్ కుర్మా దశరథ్, అనిల్, సాయిబాబా, ముకేష్, రాజు , బాబూ సుధాకర్, గోషామహల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కులాంతర మతాంతర వివాహాలను ప్రభుత్వం ప్రోత్సహించాలి

- వారికి ప్రత్యేక రక్షణ కల్పించాలి
- విజ్ఞాన దర్శిని ఫౌండర్ రమేష్
- దాసరి శశాంకర్, యువరాణి జంటకు ఆదర్శ వివాహం



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం కులాంతర మతాంతర వివాహాలను ప్రోత్సహించాలని విజ్ఞాన దర్శిని ఫౌండర్ రమేష్ తెలిపారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రేమ జంట అయినటువంటి దాసరి శశాంకర్, యువరాణి లకు ఆదర్శ వివాహం నిర్వహించారు. ఈ వివాహానికి విజ్ఞాన దర్శిని ఫౌండర్ రమేష్, కోర్ కమిటీ మెంబర్ శోభారాణి, టీపీఎస్ కే అధ్యక్షులు భూపతి వెంకటేశ్వరరావు, ఎస్‌వి ఫౌండేషన్ నేషనల్ కన్వీనర్ వెంకట్ రెడ్డి కులనిర్మూలన సంఘం అధ్యక్షులు వాహబ్, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కులాంతర మతాంతర వివాహాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించి రక్షణ కల్పించాలన్నారు అదేవిధంగా వారికి ఉపాధి అవకాశాలు కూడా కల్పించాలని కోరారు. దేశంలో కులాంతర మతాంతర వివాహాలకు రక్షణ లేకుండా పోయిందని ఒకవైపు విందులు వినోదాలు జరిగేటప్పుడు అన్ని మతాల, కులాల వారు సామూహికంగా కలిసి భోజనం చేస్తారని తెలిపారు. కానీ కులాంతర మతాంతర వివాహాలు జరిగినప్పుడు సనాతన ధర్మం హిందూ ధర్మం ప్రభావం ముందుకు వస్తు అడ్డంకులు సృష్టిస్తుందన్నారు. పాలకులు కులాలను మతాలను పెంచి పోషిస్తున్నారని తెలిపారు. కులాంతర వివాహాలలో శాస్త్రీయ దృక్పథం ఆలోచనలు ఉన్నాయని యావత్ ప్రపంచం కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తుంటే మన తెలంగాణలో కులాంతర వివాహాలు చేసుకున్నందుకు ఎంతోమంది జంటలను చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. కులాంతర వివాహాలు చేసుకున్నందుకు కన్నబిడ్డలను చంపుతున్నారని తెలిపారు. ఇటువంటి సంస్కృతిని రూపుమాపి కులాంతర మతాంతర వివాహాలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించి వారికి రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుల నిర్మూలన సంఘం వైస్ ప్రెసిడెంట్ జ్యోతి, కెవిపిఎస్ స్టేట్ సెక్రటరీ స్కైలాబ్ బాబు, భూమిక ఉమెన్స్ కలెక్టివ్ సత్యవతి, తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

చామగడ్డలతో ప్రయోజనాలెన్నో..

దుంపల్లో కొన్నింటిని పచ్చిగానే తినొచ్చు. కొన్నింటిని వండుకొని తినగలం. చామ గడ్డల్ని వండుకొని మాత్రమే తినగలం. ఇవి జిగురుగా ఉంటాయని చాలా మంది వీటిని తినేందుకు ఇష్టపడరు. నిజానికి వీటిలో చాలా పోషకాలు ఉంటాయి. చేమ దుంపల్ని ఉడికించి, వేయించి, కాల్చుకుని తినొచ్చు. ఇవి మంచి రుచిని, పోషకాలను ఇస్తాయి. 100 గ్రాముల చామగడ్డల్లో దాదాపు 120 కేలరీల శక్తి ఉంటుంది. వీటిలో ఎక్కువ కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్ దొరుకుతాయి. పీచు పదార్థాన్ని నెమ్మదిగా జీర్ణం చేస్తూ రక్తప్రసరణలోకి గ్లూకోజ్‌ను స్థిరంగా విడుదల చేస్తాయి. అందువల్ల షుగర్ లెవెల్స్ సడెన్‌గా పెరగవు. పైగా వీటివల్ల బాడీలో ఎనర్జీ ఎక్కువసేపు ఉంటుంది.



గుండెను కాపాడతాయి : చామగడ్డలు బరువు తగ్గడానికి ఉపయోగపడతాయి. మిగతా దుంపల లాగే వీటిలో కూడా పిండి పదార్థాలు ఎక్కువే. ఐతే ఇవి గుండెకు చాలా మంచివి. వీటిలోని పీచు, యాంటీ యాక్సిడెంట్ల కాంబినేషన్ ధమనులలో కొవ్వు నిల్వ ఉండకుండా చేస్తుంది. అరుదుగా లభించే విటమిన్ బి-6 చేమ దుంపలు తింటే వస్తుంది. గుండెజబ్బులకు, హైపర్ టెన్షన్‌కు కారణమయ్యే బ్లడ్ హెూమోసిస్టిన్ స్థాయిలను తగ్గించడానికి అవసరమైన 'ఇ' విటమిన్‌ను ఈ దుంపలు అందిస్తాయి. బీపీని సెట్ చేసే పొటాషియం వీటిలో పుష్కలంగా ఉంటుంది. అంతేకాదు వీటిలో ఉండే డియోస్కోరిన్ అనే ప్రోటీన్ గుండె జబ్బులూ, హార్ట్ ఎటాక్ రాకుండా కాపాడుతుంది.

జీర్ణం సంపూర్ణం : చేమ దుంపలు జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి. వీటిలోని డైటరీ ఫైబర్ మలబద్ధకాన్ని తగ్గించి, విష పదార్థాలు పేరుకుపోకుండా కాపాడుతుంది. కొలన్ క్యాన్సర్, ఇర్రిటబుల్ బవెల్ సిండ్రోమ్‌ల నుంచి చాలా వరకు ఉపశమనం లభిస్తుంది.

మెనోపాజ్ సమస్యలకు చెక్ : చామ దుంపల వల్ల మహిళల ఎండోక్రైన్ వ్యవస్థ చక్కగా పనిచేస్తుంది. మెనోపాజ్ తర్వాత ఈ దుంపలు మంచి ప్రభావం చూపిస్తాయి. రాత్రివేళ చెమట, తడి ఆరటం, హాట్ ఫ్లషెస్ వంటి లక్షణాలు చేమదుంపల వల్ల తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. హార్మోన్ రిప్లేస్‌మెంట్ థెరపీకి ఇవి ప్రత్యామ్నాయం. డియోజెనిన్ అనే కెమికల్‌లో ఉండే యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ-స్పాజ్మాడిక్, యాంటీ-ఆక్సిడెంట్ గుణాలు ఈ దుంపల్లో లభిస్తాయి. ఋతుసంబంధిత క్రాంప్స్, ఆర్థరైటిస్ నొప్పులు, కండరాల అలసట తగ్గించడానికి, ఉత్తమ నెర్వ్‌ట్రాన్స్‌మిషన్‌కు సహకరిస్తాయి. గర్భిణీలకు నీరు పట్టడం, ఉదయం వేళ వికారం వంటి లక్షణాలను చామదుంపలు తగ్గిస్తాయి.

ఇన్ని ప్రయోజనాలున్న చేమ దుంపల్ని మనం తినాల్సిందే. ఈసారి కూరగాయల మార్కెట్‌కి వెళ్లినప్పుడు వీటిని కూడా మీ లిస్టులో పెట్టుకోండి మరి.



విశ్వాసాన్ని నింపే బ్రాండ్ సృష్టిస్తా..

యాషి ట్యాంక్... ఒక వ్యవస్థాపకురాలు. డిజిటల్ కంటెంట్ సృష్టికర్త. విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చే కుటుంబంలో పుట్టింది. కానీ అందం, ఫ్యాషన్ పట్ల ఉన్న ప్రేమ ఆమెను వేరే మార్గంలో తీసుకువెళ్లింది. చిన్నతనం నుండి యూట్యూబ్ చూస్తూ దాని నుండి ఎన్నో నేర్చుకుంది. అందమైన దుస్తులతో పాటు మేకప్‌తో ఆడుకుంది. సివిల్ సర్వీస్ చేయాల్సిందిగా కోరిన తల్లిదండ్రులకు తన కోరిక చెప్పి ఒప్పించింది. ఇలా తనకు నచ్చిన రంగంలో కొనసాగేందుకు కొన్ని అవాంతరాలు వచ్చినా వాటిని ఎదుర్కొంది. ఇప్పుడు పాశ్చాత్య, భారతీయ అందాల మధ్య ప్రత్యేకతను చాటి చెబుతూ ఎంతో మందికి దగ్గరయింది. మరెన్నో బ్రాండ్‌ను సృష్టించాలని ఆమె కలలు కంటోంది. అందం మనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని తన పనితో నిరూపించాలనుకుంటున్న ఆమె పరిచయం ఆమె మాటల్లోనే...

మీ కుటుంబ నేపథ్యంతో పాటు ఈ రంగాన్ని ఎంచుకోవడానికి మిమ్మల్ని ప్రేరేపించిన విషయాలు చెబుతారా?

నేను దిగువ మధ్యతరగతి కుటుంబంలో పుట్టాను. కెరీర్ అంటే విద్యారంగంలోనే ఉండాలని భావించే కుటుంబం మాది. అయినప్పటికీ నేను మాత్రం మొదటి నుండి అందం, ఫ్యాషన్‌కే ప్రాధాన్యం ఇచ్చాను. దీన్నే నా వృత్తిగా కొనసాగించాలని కోరుకున్నాను. చిన్నప్పటి నుండి యూట్యూబ్ బాగా చూస్తూ చాలా నేర్చుకున్నాను. అందంగా మేకప్ వేసుకోవడంతో పాటు దుస్తులతో కొత్త ప్రయోగాలు చేస్తుండేదాన్ని.



కంటెంట్ సృష్టికర్తగా మీ పనిని తీర్చిదిద్దుకొనేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేశారు..?

నేను నా మొదటి బ్రాండ్‌ను విడుదల చేసినప్పుడు చిత్తుగా ఓడిపోయాను. అయితే దీని నుండి చాలా నేర్చుకున్నాను. కాబట్టి నా మొదటి బ్రాండ్‌కు నేనెప్పుడూ కృతజ్ఞతగా ఉంటాను. ఆ అనుభవం నేర్పిన పాఠాలతో ఇప్పుడు చాలా మంది నా పనిని మెచ్చుకునేలా ఎన్నో బ్రాండ్‌లతో పని చేస్తున్నాను.

మీ కంటెంట్‌ను మెరుగుపరుచుకునేందుకు మీకు సాయపడిన అంశాలు?

చిన్నప్పటి నుండి నా ఆలోచనలన్నీ కళాత్మకంగా ఉండేవి. వివిధ రకాల మేకప్‌లు వేస్తూ ప్రయోగాలు చేస్తుంటాను. తర్వాత యూట్యూబ్‌లో ట్యుటోరియల్స్ కూడా చేశాను. కాలక్రమేణా నా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం, మెరుగుపరచుకోవడం ప్రారంభించాను. అదే రంగంలో కొనసాగాలని కలలు కన్నాను కాబట్టి నేర్చుకునేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాను.

మీ కెరీర్‌లో సవాలుగా అనిపించిన విషయాలను పంచుకుంటారా..?

నేను సివిల్ సర్వీసెస్‌లో చేరాలని నా తల్లిదండ్రులు కోరుకున్నారు. నేను దాని కోసం చదివి పరీక్షలు కూడా రాశాను. చివరకు నా చేతిలో అపాయింట్‌మెంట్ లెటర్ ఉంది. అయితే ఆ సమయంలోనూ నేను వీడియోలు చేస్తూనే ఉన్నాను. ఏది ఏమైనా దానితో మాత్రమే కొనసాగాలనుకున్నాను. సివిల్ సర్వీస్ జాబ్‌లో కంటెంట్ క్రియేషన్‌ను కొనసాగించడం గురించి నా తల్లిదండ్రులను ఒప్పించడం, ఇది ఎలా మంచి కెరీర్ ఎంపికో వారికి అర్థమయ్యేలా చేయడం నాకు అత్యంత పెద్ద సవాలుగా చెప్పుకోవచ్చు.

మీ కంటెంట్ ద్వారా మీరు తెలియజేయాలనుకుంటున్న నిర్దిష్ట సందేశాలు ఏమైనా ఉన్నాయా?

నా సృజనాత్మక ప్రక్రియ పాశ్చాత్య సౌందర్య ధోరణులను, సాంప్రదాయ భారతీయ అంశాలతో మిళితం చేస్తుంది. బహుళ సాంస్కృతిక సౌందర్యాన్ని తెలియజేస్తుంది. ప్రపంచ ప్రభావాలను ప్రోత్సహిస్తుంది. అందంతో పాటు సాంస్కృతిక దృక్పథం కలిగిన ప్రేక్షకులను కలవాలని నేను లక్ష్యంగా పెట్టుకున్నాను.

ఎప్పటికప్పుడు మారుతున్న ట్రెండ్‌లకు అనుగుణంగా మీ కళాత్మక దృష్టిని ఎలా సమతుల్యం చేసుకుంటున్నారు?

పాశ్చాత్య సౌందర్య పోకడలను సమగ్రపరిచే భారతీయ సృష్టికర్తగా, నా ప్రేక్షకుల్లో వస్తున్న మార్పులకు నా కళాత్మక దృష్టిని నింపడం ద్వారా సమతుల్యతను సాధిస్తున్నాను. నా సృజనాత్మకతకు కట్టుబడి ఉంటూనే నా ప్రేక్షకులు కోరుకునే సౌందర్య ప్రభావాలను చేర్చడం ద్వారా నేను మారుతున్న ట్రెండ్‌లకు అనుగుణంగా ఉంటాను. గ్లోబల్ బ్యూటీ యొక్క డైనమిక్ ల్యాండ్‌స్కేప్‌ను ఆలింగనం చేసుకుంటూ ఇది ఒక ప్రామాణికమైన కళాత్మక దృష్టిని నిర్వహించడానికి నన్ను అనుమతిస్తుంది.



ఫీల్డ్‌లో ఇతరుల నుండి మీ పనిని ప్రత్యేకంగా చూపించే అంశం..?

సాంప్రదాయ భారతీయ సౌందర్యంతో పాశ్చాత్య పోకడల కలయికలో నా పని ప్రత్యేకంగా నిలుస్తుంది. ప్రేక్షకులు కోరుకునే ప్రత్యేక సమ్మేళనాన్ని అందిస్తోంది. ఈ క్రాస్-కల్చరల్ అప్రోచ్ నా కంటెంట్‌ను ఇతరులతో వేరు చేస్తుంది. వైవిధ్యం, బహుళ సాంస్కృతిక అంద సారాంశాన్ని అర్థం చేసుకుంటుంది. నా దృష్టిలో అందం కూడా సాధికారతపై ప్రభావం చూపుతుంది.

మీ భవిష్యత్ లక్ష్యాలు?

పాశ్చాత్య, భారతీయ సౌందర్య ప్రభావాల సామరస్య కలయికను పొందుపరిచే వ్యక్తిగత బ్రాండ్‌ను నిర్మించడం నా లక్ష్యం. వైవిధ్యంగా కనిపించే ప్లాట్‌ఫారమ్‌ను సృష్టించాలని కోరుకుంటున్నాను. వ్యక్తులు వారి ప్రత్యేక సౌందర్యాన్ని స్వీకరించడానికి, అందం ధోరణులపై ప్రపంచ దృక్పథాన్ని అందిస్తుంది. నా ఉత్పత్తులు, ట్యుటోరియల్స్ సమగ్ర సౌందర్య బ్రాండ్‌గా అభివృద్ధి చెందుతుందని నేను నమ్ముతున్నాను. ఇవన్నీ బహుళ సాంస్కృతిక సౌందర్య వేడుకల చుట్టూ కేంద్రీకృతమై ఉన్నాయి. అంతిమంగా నేను ట్రయిల్‌బ్లేజర్‌గా మారాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. క్రాస్-కల్చరల్ బ్యూటీ ల్యాండ్‌స్కేప్‌ను సూచిస్తూ విశ్వాసం, సమగ్రతను ప్రేరేపించే బ్రాండ్‌ను సృష్టించాలనుకుంటున్నాను. ■

బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇసుర్రాళ్ల మధ్య నలుగుతున్న తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)

పార్లమెంటరీ నియోజకవర్గాల బీజేపీ అభ్యర్థులు పి.భరత్, డీకే అరుణ, సైదిరెడ్డి గెలుపును కాంక్షిస్తూ నిర్వహించిన విజయసంకల్ప యాత్రలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో అన్ని సీట్లను గెలిపించి గిఫ్టుగా ఇస్తే పగలూ, రాత్రి ప్రజల కోసం పనిచేస్తామని హామీనిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు దశాబ్దాలుగా దేశాన్ని లూటీ చేసిందని ఆరోపించారు. పేదల జీవితాల కోసం ఆ పార్టీ చేసిందేమీ లేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను ఓటుబ్యాంకుగా వాడుకుంటున్నదని ఎండగట్టారు. ద్రౌపది ముర్మును రాష్ట్రపతి కాకుండా అడ్డుకోవాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ చూశాయని విమర్శించారు. దళితబంధు ఇస్తామనీ, దళితున్ని సీఎం చేస్తానని కేసీఆర్ మోసం చేశారన్నారు. ఇప్పుడు ఆయన రాజ్యాంగాన్ని మార్చాలంటూ అంబేద్కర్‌ను అవమానపరుస్తున్నారని విమర్శించారు. యాదగిరి గుట్టలో సీఎం, ఇతర మంత్రులు పెద్ద పీట మీద కూర్చుని దళితుడైన డిప్యూటీ సీఎంను చిన్న పీటపై కూర్చోబెట్టి అవమానపరిచారన్నారు. దళితులకు న్యాయం చేస్తానని హామీనిస్తున్నానన్నారు. తాము మాత్రం ఈ పదేండ్ల కాలంలో పేదలకు విద్యుత్, నీళ్లు, ఇండ్లు, ఉపాధి, వ్యాక్సినేషన్, ఇలా పేదల కోసం ఎన్నో చేశామని తెలిపారు. మీరు మెజార్టీ ఇవ్వడం వల్లనే మార్పు వచ్చిందన్నారు. తాను 140 కోట్ల ప్రజల కోసం రేయింబవళ్లు ప్రజల కోసం పనిచేస్తున్నాననీ, ఏనాడూ తన కోసం పనిచేయలేదని తెలిపారు. ఆర్టికల్ 370 రద్దుచేశామనీ, రామమందిరాన్ని కట్టించామని చెప్పారు. తెలంగాణలో ప్రజల కోసం కోటి ఖాతాలను తెరిచాం, చాయ్‌కి పెట్టే ఖర్చుతో కోటిన్నర మందికి బీమా కల్పించాం. 67 లక్షల మంది చిరువ్యాపారులకు ముద్రా లోన్లు ఇచ్చాం. 80 లక్షల మంది ఆయుష్మాన్ భారత్ కింద లబ్ది పొందేలా చేశాం అని వివరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో అవినీతిలో భాగస్వామ్యులని అని విమర్శించారు. అవినీతి, కుటుంబ పార్టీలకు ఇంటికి సాగనంపేందుకు తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కావాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓట్ షేరింగ్‌ను డబుల్ చేశారనీ, ఇక్కడి ప్రజల ఆశీస్సులు చూస్తుంటే కచ్చితంగా ఎంపీ సీట్లు డబుల్ డిజిట్ దాటుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

చందా..దందా..

న్యూఢిల్లీ : కేంద్రంలోని బీజేపీ సర్కారు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల పథకం ఆ పార్టీకి భారీగా విరాళాలను మోసుకొచ్చింది. 2019 నుంచి 2024 మధ్య అన్ని పార్టీల కంటే ఆ పార్టీకే ఎన్నికల బాండ్ల ద్వారా ఎక్కువ విరాళాలు వచ్చాయి. బాండ్లను బ్యాంకులలో నగదుగా మలుచుకోవటం (ఎన్‌క్యాష్‌మెంట్)లోనూ బీజేపీనే ముందున్నది. గత ఐదేండ్లలో రాజకీయ పార్టీలు ఎన్‌క్యాష్ చేసిన రూ.12,769 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లలో దాదాపు సగభాగాన్ని బీజేపీ కైవసం చేసుకున్నది. ఈ చందాతో ఎన్నికల్లో కాసులు గుమ్మరించి..ఓట్లు దండుకుంటోంది. ఇందులో మూడింట ఒక వంతు 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో వచ్చింది. ఇక కీలకమైన 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ ఏడాది జనవరిలో పార్టీ ఇప్పటికే రూ.202 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లను క్యాష్ చేసింది.భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన ఎలక్టోరల్ బాండ్ డేటా ప్రకారం.. రాజకీయ పార్టీలలో అత్యధిక మొత్తంలో ఎలక్టోరల్ బాండ్లను (మొత్తం రూ.6,060.52 కోట్లు) బీజేపీ ఎన్‌క్యాష్ చేసింది. 2019 లోక్‌సభ ఎన్నికలు, 2023 నవంబర్‌లో తెలంగాణతో సహా మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో జరిగిన ఎన్నికల సమయంలో ఆ పార్టీ అత్యధికంగా ఎలక్టోరల్ బాండ్లను ఎన్‌క్యాష్ చేసుకున్నది.ఏప్రిల్ 12, 2019 నుంచి ఈ ఏడాది జనవరి 24 వరకు ఆ పార్టీ విడిపించుకున్న మొత్తం సొమ్ములో మూడింట ఒక వంతు.. 2019లోని ఏప్రిల్, మే నెలల్లోనే (ఏప్రిల్ 2019లో రూ.1,056.86 కోట్లు మరియు మే 2019లో రూ.714.71 కోట్లు) కావటం గమనార్హం. నవంబర్ 2023లో జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సమయంలో అది రూ.702 కోట్లుగా ఉన్నది. యూపీ, ఉత్తరాఖండ్, పంజాబ్, మణిపూర్, గోవా అసెంబ్లీలకు ఎన్నికలు జరుగుతున్నప్పుడు జనవరి 2022లో (రూ.662.20 కోట్లు) ఎలక్టోరల్ బాండ్లను నగదుగా మలుచుకోవటం పెరిగింది. మళ్లీ నవంబర్ 2022లో గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలు ఎన్నికలు జరిగినపుడు ఇది పునరావృతమైంది.బీజేపీ, తణమూల్ కాంగ్రెస్ తర్వాత పార్టీలలో మూడో అత్యధిక మొత్తాన్ని పొందిన కాంగ్రెస్.. ఐదేండ్ల కాలంలో మొత్తం రూ. 1421.87 కోట్లను ఎలక్టోరల్ బాండ్ల ద్వారా అందుకున్నది. అక్టోబర్ 2023లో తెలంగాణతో సహా ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిజోరాం అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆ పార్టీ రూ.401.91 కోట్లతో మూడు రెట్లు అధికంగా ఎలక్టోరల్ బాండ్లను నగదుగా మలుచుకున్నది. 2019 లోక్‌సభ ఎన్నికల ముందు కంటే (ఏప్రిల్ 2019లో రూ. 118.56 కోట్లు) ఇది ఎక్కువ కావటం గమనార్హం. ఈ ఏడాది జనవరిలో బాండ్ల ఎన్‌క్యాష్ ద్వారా కాంగ్రెస్ రూ.35.9 కోట్లను ఆర్జించింది.

ఏప్రిల్ 25 నుంచి టెన్త్, ఇంటర్ దూరవిద్య పరీక్షలు : షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పదో తరగతి, ఇంటర్మీడియెట్ దూరవిద్య పరీక్షలు వచ్చేనెల 25 నుంచి మే రెండో తేదీ వరకు జరుగుతాయి. ఈ మేరకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) డైరెక్టర్ పివి శ్రీహరి శనివారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ పరీక్షలు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు విడతల్లో జరుగుతాయని వివరించారు. జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు మే మూడు నుంచి పదో తేదీ వరకు ఎనిమిది రోజులపాటు నిర్వహిస్తామని తెలిపారు.

బీఎస్పీకి ఆర్ఎస్ బైబై

(మొదటిపేజీ తరువాయి)

తెలిసిందే. ఆ వెంటనే శనివారానికి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ ఆపార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించి, మాజీ సీఎం కేసీఆర్‌తో భేటీ కావడం చర్చనీయాంశమైంది. "బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తు ఒప్పందంలో భాగంగా ఎన్ని ఒడుదొడుకులు వచ్చినా ముందుకు సాగాల్సిందే. ఇదే నేను నమ్మిన నిజమైన ధర్మం. మా పొత్తు గురించి వార్త బయటకు వచ్చిన వెంటనే బీజేపీ దాన్ని భగ్నం చేయాలని కవిత అరెస్టుతో సహా విశ్వప్రయత్నాలు చేస్తున్నది. ఈ కుట్రలకు భయపడి నేను నమ్ముకున్న విలువలను వదిలేయలేను. నా ప్రస్థానాన్ని ఆపలేను. చివరి వరకు బహుజన వాదాన్ని నా గుండెల్లో పదిలంగా దాచుకుంటా" అంటూ 'ఎక్స్'లో రాసుకొచ్చారు. తెలంగాణలో భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ఇక బీఎస్పీదే అని ఆయన అన్నారు. అయితే నాగర్‌కర్నూల్ లోక్‌సభ స్థానం నుంచి ప్రవీణ్‌కుమార్‌ను బీఆర్ఎస్ అభ్యర్థిగానే బరిలోకి దింపాలని మాజీ సీఎం కేసీఆర్ భావిస్తున్నట్టు సమాచారం.

వడగండ్ల వర్షం

(మొదటిపేజీ తరువాయి)

ఆరబెట్టిన ధాన్యం తడిచి కొట్టుకుపోయింది. వరి పైరు నేలవాలింది. గింజ రాలిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఏపీ భవన్ విభజన

(మొదటిపేజీ తరువాయి)

ఎకరాలు, పటౌడి హౌస్‌లో 2.396 ఎకరాలు కేటాయిం చారు. తెలంగాణకు కేటాయించిన 8.245 ఎకరాల్లో శబరి బ్లాక్ లో 3 ఎకరాలు, పటౌడి హౌస్ లో 5.245 ఎకరాలు ఉన్నాయి. ఈ ప్రతిపాదనకు రెండు రాష్ట్రాలు అంగీకరించాయి.

ఎన్నికల వేళ కరీంనగర్‌లో కలకలం

బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ హోటల్‌లో రూ.6.65కోట్లు పట్టివేత

విశ్వసనీయ సమాచారం మేరకు అర్ధరాత్రి పోలీసుల రైడ్

- అకౌంట్స్ రూమ్‌లో దాచిన డబ్బు కార్టన్ల వెలికితీత
- ఎన్నికల ఫండేనంటూ పొలిటికల్ వర్గాల్లో చర్చ
- సొంత పార్టీ మనిషి నుంచే ఇన్‌ఫర్మేషన్ లీకైందంటూ గుసగుస
- నగదును ఐటీ అధికారులకు అప్పగించిన పోలీసులు
- విచారణ తరువాతే విషయాలు వెల్లడిస్తామని ప్రకటన

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన రోజునే కరీంనగర్‌లో భారీ నగదు పట్టివేత సంచలనం రేపింది. అందులోనూ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌కు చెందిన ప్రతిమా హోటల్‌లో పోలీసులు దాడులు చేసి రూ.6.65కోట్లు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకే 30మంది పోలీసులు శుక్రవారం అర్ధరాత్రి ఒక్కసారిగా హోటల్‌లో రైడ్‌కి దిగడం, వెనువెంటనే అకౌంట్స్ గదిలోని పేపర్‌కాటన్ బాక్స్‌ల్లో దాచిన నగదును పట్టుకోవడం సినిమా ట్విస్ట్‌ను తలపించింది. పార్టీ ముఖ్యుల నడుమే ఉండాల్సిన ఇంత పెద్ద మొత్తంలో నగదు రూపంలో ఉన్న ఎన్నికల ఫండ్ విషయం బయటకు పొక్కడం, ఇదీ పార్టీలోని సొంత మనిషి నుంచే ఇన్‌ఫర్మేషన్ లీక్ అయిందనే చర్చ ఇప్పుడు రాజకీయవర్గాల్లో సాగుతోంది. ఏదేమైనా ఇంత మొత్తం నగదును ఐటీ అధికారులకు అప్పగించిన పోలీసులు విచారణ అనంతరం విషయాలు వెల్లడిస్తామని ప్రకటించడం కొసమెరుపు.

కరీంనగర్ నడిబొడ్డున గల ప్రతిమా మల్టీప్లెక్స్, హోటల్‌లో పెద్ద మొత్తంలో అన్ అకౌంటబుల్ నగదు ఉన్నదనే విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం అర్ధరాత్రి 30మంది పోలీసులు రైడ్ చేశారు. కరీంనగర ఏసీపీ నరేందర్ ఆధ్వర్యంలో ఇద్దరు ఏసీపీలు, ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు, ఐదుగురు సబ్ ఇన్‌స్పెక్టర్లు, స్పెషల్ యాక్షన్ టీమ్, టాస్క్‌ఫోర్స్, స్పెషల్‌బ్రాంచి పోలీసులు సంయుక్తంగా హెూటల్ పై మెరుపు దాడి చేసి తనిఖీలు చేపట్టారు. దాదాపు 8 గంటలపాటు హోటల్‌లోని అన్ని చోట్లా





క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో సెల్లార్లో గల అకౌంట్స్ ఆఫీస్ రూమ్ నందు రూ.6కోట్ల 67 లక్షల 32వేల 50 ఉన్నట్టు ఏసీపీ నరేందర్ తెలిపారు. ఈ నగదుకు సంబంధించి ప్రతిమ హోటల్ జనరల్ మేనేజర్ పి.రాఘవేంద్రబాబును వివరణ కోరగా, సరైన సమాధానం చెప్పలేదని చెప్పారు. దీంతో పట్టుబడిన నగదును వీడియో చిత్రీకరణ ద్వారా పంచనామా నిర్వహించారు.

తదుపరి ప్రక్రియ కోసం శనివారం ఐటీ అధికారులకు సమాచారం ఇచ్చి.. నగదును సంబంధిత శాఖ అధికారులకు అప్పగించారు. అయితే, ఇది ఎన్నికల కోసం డంప్ చేసిన నగదా? లేక హోటల్ నిర్వహణ, ఇతర ఏదైనా లావాదేవీలకు సంబంధించినదా? అనే విషయాలు విచారణ అనంతరం వెల్లడిస్తామని ప్రకటించారు.

విశ్వసనీయ సమాచారమిచ్చిందెవరూ..?

ఇంత పెద్దమొత్తంలో నగదును పట్టుకోవడంలో ఓ అజ్ఞాత వ్యక్తి ఇచ్చిన విశ్వసనీయ సమాచారమేనని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. సాధారణంగా ఎన్నికలకు సంబంధించిన డబ్బే అయితే ఆ విషయాలు సంబంధిత అభ్యర్థి, తన నమ్మకస్తుల నడుమే ఉంటాయి. సరిగ్గా ఎన్నికల షెడ్యూల్ వచ్చే రోజుకు ముందు రోజు అర్ధరాత్రి పోలీసులకు సమాచారం ఇచ్చిన వ్యక్తి ఎవరై ఉంటారా? అనే ప్రశ్న రాజకీయవర్గాల్లో తలెత్తుతోంది. ఈ నెల 12న కరీంనగర్‌లో జరిగిన బీఆర్ఎస్ కదనభేరి సందర్భంగానే పార్టీ నుంచి ఎన్నికల ఫండ్ వచ్చి ఉంటుందన్న అనుమానాలు వ్యక్తం చేస్తూనే దాన్ని అభ్యర్థికి చెందిన హోటల్‌లో దాచారన్న వార్తలూ వినిపిస్తున్నాయి. ఏదేమైనా ఈ లీక్ వ్యవహారం కచ్చితంగా బీఆర్ఎస్‌లో కీలకమైన నేత నుంచే పోలీసులకు చేరిందన్న చర్చ కూడా పొలిటికల్ సర్కిల్‌లో సాగుతుండటం గమనార్హం.

తొలి టైటిల్ వేట!

• నేడు ఫైనల్లో ఢిల్లీ, బెంగళూర్ ఢీ • మహిళల ప్రీమియర్ లీగ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)కు కొత్త చాంపియన్ ఖాయమే. ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ నేడు టైటిల్ పోరులో అమీతుమీకి సిద్ధమయ్యాయి. ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇది రెండో ఫైనల్స్ కాగా.. రాయల్ చాలెంజర్స్ బెంగళూర్‌కు ఇదే తొలి టైటిల్ పోరు. గత సీజన్ ఫైనల్లో ఢిల్లీ క్యాపిటల్స్ రన్నరప్‌గా నిలిచింది. బెంగళూర్, ఢిల్లీలలో ఎవరు నెగ్గినా డబ్ల్యూపీఎల్‌కు కొత్త చాంపియన్ రానుంది. డబ్ల్యూపీఎల్ ఫైనల్ నేడు రాత్రి 7.30 నుంచి ఆరంభం కానుంది. మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ నాలుగు మ్యాచుల్లో తలపడగా.. నాలుగింటా ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించటం గమనార్హం. ఈ గణాంకాలను బెంగళూర్ అమ్మాయిలు నేడు టైటిల్ పోరులో సరి చేస్తారేమో చూడాలి.





డిఫెండింగ్ చాంపియన్ ముంబయి ఇండియన్స్‌ను ఓడించి ఫైనల్‌కు చేరుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూర్.. ఆత్మవిశ్వాసంతో కనిపిస్తుంది.

ఎవరు నెగ్గినా చరిత్రే! :

మహిళల ప్రీమియర్ లీగ్‌లోనే కాదు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోనూ ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ ఫ్రాంచైజీలకు టైటిల్ విజయం లేదు. డబ్ల్యూపీఎల్‌లో టైటిల్ నెగ్గితే ఐపీఎల్‌లో మెన్స్ జట్టుకు ఈ విజయం గొప్ప ప్రేరణగా నిలువనుంది. దీంతో ఇరు జట్లు ఈ మ్యాచ్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. దిగ్గజ సారథి మెగ్ లానింగ్ ఢిల్లీ క్యాపిటల్స్‌ను నడిపించటం ఆ జట్టుకు అదనపు అనుకూలత. అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైనా మెగ్ లానింగ్ గొప్పగా రాణిస్తుంది. కెప్టెన్‌గా పదునైన వ్యూహాలు, బ్యాట్‌తో విలువైన పరుగులు సాధిస్తుంది. మెగ్ లానింగ్‌కు యువ బ్యాటర్ షెఫాలీ వర్మ తోడవటంతో పవర్‌ప్లేలో ఢిల్లీ క్యాపిటల్స్ విధ్వంసం చెప్పనవసరం లేదు. రాధ యాదవ్, జెస్ జొనాసెన్‌లు బంతితో ఢిల్లీ క్యాపిటల్స్‌కు కీలకంగా ఉన్నారు. ఇక రాయల్ చాలెంజర్స్ బెంగళూర్‌కు కెప్టెన్ స్మృతీ మంధాన సహా ఆల్‌రౌండర్ ఎలిసీ పెర్రీ ప్రధానం. పెర్రీ వరుస మ్యాచుల్లో స్ఫూర్తిదాయక ప్రదర్శనలు చేసింది. ఓటమి ఖాయం అనుకున్న మ్యాచుల్లో గొప్పగా పుంజుకుని విజయాలు సాధించటం బెంగళూర్ జట్టుకు అదనపు బలం. టైటిల్ పోరులోనూ ప్రతికూల పరిస్థితులు ఎదురైనా ఆ జట్టు అవకాశాలను అప్పుడే కొట్టిపారేయలేం. ఆషా శోభన, శ్రేయాంక పాటిల్‌లు బంతితో ఆర్‌సీబీకి కీలకంగా ఉన్నారు.

భారత్‌లోనే ఐపీఎల్

• విదేశీ ఊహాగానాలకు చెక్
• త్వరలోనే పూర్తి షెడ్యూల్



ముంబయి : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజన్ పూర్తిగా భారత్‌లోనే జరుగనుంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఐపీఎల్ రెండో దశ మ్యాచులను విదేశాల్లో నిర్వహించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. సార్వత్రిక ఎన్నికల్ షెడ్యూల్ విడుదల కావటంతో ఐపీఎల్ పూర్తి షెడ్యూల్‌పై భారత క్రికెట్ వర్గాలు కసరత్తు చేయనున్నాయి. ఈ మేరకు బీసీసీఐ కార్యదర్శి జై షా తెలిపారు. ఐపీఎల్ 17పై స్పందించిన జై షా 'ఈ సీజన్ ఐపీఎల్ పూర్తిగా భారత్‌లోనే జరుగుతుంది. విదేశాల్లో నిర్వహించే ఆలోచన బోర్డుకు లేదు' అని స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికలు ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు జరుగనుండగా.. జూన్ 4న ఫలితాలు వెల్లడించనున్నారు. ఐపీఎల్ 17 సీజన్ తొలి దశ షెడ్యూల్ ఇప్పటికే విడుదల చేశారు. మార్చి 22న ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్‌కింగ్స్‌తో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ ఆడనుంది. మార్చి 22 నుంచి ఏప్రిల్ 7 వరకు 22 మ్యాచులకు షెడ్యూల్ ప్రకటించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావటంతో త్వరలోనే పూర్తి షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉంది. ఐపీఎల్ టైటిల్ పోరు మే 26న జరిగే అవకాశం ఉంది. బీసీసీఐ గతంలోనే తాత్కాలిక పూర్తి స్థాయి షెడ్యూల్‌ను ఫ్రాంచైజీలతో పంచుకున్నట్టు తెలుస్తోంది. దీంతో కోల్‌కత నైట్‌రైడర్స్ మెంటార్ గౌతం గంభీర్ టీమ్ ప్రాక్టీస్ సెషన్లో ఆటగాళ్లతో మాట్లాడుతూ ఫైనల్ మే 26న ఉంటుందని తెలిపాడు. జూన్ 2 నుంచి ఐసీసీ టీ20 ప్రపంచకప్ ఆరంభం కానుండగా కనీసం వారం పది రోజుల ముందే ఐపీఎల్‌ను ముగించేందుకు బీసీసీఐ కసరత్తు చేస్తుంది.

18 నుంచి టికెట్లు : ఐపీఎల్ ఆరంభ మ్యాచ్ టికెట్లు ఈ నెల 18 నుంచి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతున్నారు. చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్, క్రికెట్ దిగ్గజం ఎం.ఎస్ ధోనికి ఇది ఆఖరు సీజన్ అని అభిమానులు భావిస్తున్న తరుణంలో చెపాక్‌లో జరుగనున్న సీజన్ ఆరంభ మ్యాచ్ టికెట్లకు భారీగా డిమాండ్ ఉండనుంది. కనీస టికెట్ ధర రూ.1700, గరిష్ట టికెట్ ధర రూ.7500గా చెన్నై సూపర్‌కింగ్స్ యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా టికెట్ల ధరలను, ఆన్‌లైన్ భాగస్వామి వివరాలను వెల్లడించింది.

లక్ష్యసేన్ ఓటమి

• పోరాడి ఓడిన యువ షట్లర్ • ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్



బర్మింగ్‌హామ్ : ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ చాంపియన్‌షిప్స్‌లో భారత బ్యాడ్మింటన్ యువ కెరటం లక్ష్యసేన్ పోరాటానికి తెరపడింది. పురుషుల సింగిల్స్‌లో టైటిల్‌పై కన్నేసిన లక్ష్యసేన్ శనివారం జరిగిన సెమీఫైనల్లో పోరాడి ఓడాడు. ఇండోనేషియా షట్లర్ జొనాథన్ క్రిస్టీ చేతిలో 1-2తో పరాజయం పాలై టోర్నీ నుంచి నిష్క్రమించాడు. మూడు గేముల పాటు సాగిన హోరాహోరీ సెమీఫైనల్లో 12-21, 21-10, 15-21తో నిరాశపరిచాడు. గంటకు పైగా సాగిన ఉత్కంఠ మ్యాచ్‌లో లక్ష్యసేన్ అంచనాలను అందుకోలేదు. తొలి గేమ్‌లో వెనుకంజ వేసిన లక్ష్యసేన్ 12-21తో ఆధిక్యం కోల్పోయాడు. కానీ రెండో గేమ్‌లో లక్ష్యసేన్ బలంగా పుంజుకున్నాడు. జొనాథన్‌కు ఎటువంటి అవకాశం ఇవ్వలేదు. ఏకపక్షంగా పాయింట్లు సాధించిన లక్ష్యసేన్ మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లాడు. డిసైడర్ గేమ్ ఆరంభంలో లక్ష్యసేన్ ఆకట్టుకున్నాడు. 3-0తో అదిరే ఆరంభం సాధించాడు. కానీ ఇండోనేషియా షట్లర్ వేగంగా పుంజుకున్నాడు. లక్ష్యసేన్ దూకుడు సైతం క్రిస్టీకి కలిసొచ్చింది. విరామానికి ముందే ముందంజ వేసిన క్రిస్టీ.. ఆ తర్వాత జోరు కొనసాగించాడు. 20-12తో సేన్ ఆశలు ఆవిరి చేశాడు. ఆఖర్లో వరుసగా మూడు పాయింట్లతో మెరిసినా.. లక్ష్యసేన్ అద్భుతానికి అడుగు దూరంలో ఆగిపోయాడు.

జకోవిచ్ దూరం

మియామీ ఓపెన్ 2024



మియామీ : వరల్డ్ నం.1, సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్ మియామీ ఓపెన్‌కు దూరమయ్యాడు. మియామీ ఓపెన్ ప్రధాన టోర్నీ ఈ నెల 19 నుంచి ఆరంభం కానుండగా.. టైటిల్ పోరు 30న జరుగుతుంది. టోర్నీ ఆరంభం ముంగిట జకోవిచ్ ఈ నిర్ణయం సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. 'ఈ వయసులో (36) వ్యక్తిగత, ప్రొఫెషనల్ షెడ్యూల్‌ను సమన్వయం చేసుకుంటున్నాను. మియామీ ఓపెన్‌లో పోటీపడలేక పోతున్నందుకు అభిమానులను క్షమాపణలు కోరుతున్నాను. భవిష్యత్‌లో మళ్లీ ఇక్కడ ఆడటం కోసం ఎదురుచూస్తాను' అని జకోవిచ్ తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశాడు. ఈ వారంలో ఇండియన్‌వెల్స్ ఓపెన్‌లో ఇటలీ కుర్రాడు లూకా నార్డి చేతిలో అనూహ్య పరాజయం చవిచూసిన జకోవిచ్.. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లోనూ జానిక్ సిన్నర్ చేతిలో కంగుతిన్నాడు. యూరోపియన్ సీజన్‌లో ఫ్రెంచ్ ఓపెన్, పారిస్ ఒలింపిక్స్ కోసం జకోవిచ్ త్వరలో మట్టికోర్టుపై దృష్టి సారించనున్నట్టు తెలుస్తుంది.

ఫైనల్లో స్వైటెక్

ఇండియన్‌వెల్స్ ఓపెన్




ఇండియన్‌వెల్స్ : మహిళల సింగిల్స్‌లో వరల్డ్ నం.1, టాప్ సీడ్ ఇగా స్వైటెక్ సత్తా చాటింది. ఇండియన్‌వెల్స్ ఓపెన్ మహిళల సింగిల్స్ ఫైనల్లోకి స్వైటెక్ ప్రవేశించింది. శనివారం జరిగిన సెమీఫైనల్లో 31వ సీడ్ మార్టాపై 6-2, 6-1తో స్వైటెక్ విజయం సాధించింది. ఐదు బ్రేక్ పాయింట్లతో చెలరేగిన స్వైటెక్ వరుస సెట్లలో విజయం సాధించింది. మరో సెమీఫైనల్లో అమెరికా యువ క్రీడాకారిణి కొకొ గాఫ్ నిరాశపరిచింది. 9వ సీడ్ మరియ సక్కరి చేతిలో మూడు సెట్ల పోరులో పరాజయం పాలైంది. 4-6, 7-6(7-5), 2-6తో గాఫ్ ఓటమి చెందింది. నేడు టైటిల్ పోరులో స్వైటెక్‌తో మరియ తలపడనుంది. పురుషుల సింగిల్స్‌లో ఫైనల్లో బెర్త్ కోసం జానిక్ సిన్నర్, కార్లోస్ అల్కరాస్.. పాల్, డానియల్ మెద్వదేవ్ పోటీపడుతున్నారు.

పీఈటీలకే ఎస్‌ఏ పదోన్నతులు

హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక తీర్పు



హైదరాబాద్ : వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సుదీర్ఘ సమస్యకు పరిష్కారం లభించింది. స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) పోస్టులను పీఈటీలకు మాత్రమే ఇవ్వాలని హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక తీర్పు వెలువరించింది. గతంలో 1849 పీఈటీ పోస్టులను ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్‌ఏ పోస్టులుగా రాష్ట్ర ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసింది. అయితే, ఈ పోస్టులకు బీపీఈడీ అర్హత కలిగిన ఎస్‌జీటీలను సైతం పరిగణనలోకి తీసుకోవాలని వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఏకసభ్య ధర్మాసనం ఎస్‌జీటీలకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం డివిజన్ బెంచ్‌లో సవాల్ చేసింది. తాజాగా 1849 పోస్టులను పూర్తిగా పీఈటీలకే పదోన్నతులు కల్పించాలని డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. దీంతో ఎనిమిదేండ్ల పీఈటీల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. 'పీఈటీలకే ఎస్‌ఏ ఫిజికల్ ఎడ్యుకేషన్ పదోన్నతులు ఇవ్వాలని హైకోర్టు తీర్పు హర్షణీయం. వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎంతోమంది ఎటువంటి ప్రమోషన్లు లేకుండా అదే పోస్టులో రిటైర్‌మెంట్ తీసుకున్నారు. ఈ తీర్పుతో దశాబ్దాలుగా పీఈటీలుగా పని చేస్తూ పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నవారికి న్యాయం చేకూరుతుంది. ప్రభుత్వం తక్షణమే పీఈటీలను ఎస్‌ఏ ఫిజికల్ ఎడ్యుకేషన్‌గా పదోన్నతులు కల్పించాలి' అని పెటా టిఎస్ ప్రధాన కార్యదర్శి పొన్నగాని కృష్ణమూర్తి గౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోమశేఖర రావు, దినేశ్ గౌడ్‌లు కోరారు.



విశ్వక్‌సేన్

సామాన్యుడి విశ్వరూపం

విశ్వక్ సేన్ నటించిన తాజా చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'. తాజాగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఈ చిత్రాన్ని మే 17న వేసవి సెలవులకు ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని చిత్ర బృందం నిర్ణయించింది.

ఈ చిత్రంలో అందాల నటి నేహా శెట్టి కథానాయికగా నటిస్తుండగా, అంజలి కీలక పాత్ర పోషిస్తున్నారు. 1960లలో గోదావరి జిల్లాలలో చీకటి ప్రపంచంలో సామాన్యుడి నుంచి అసామాన్యుడిగా ఎదిగిన హింసాత్మక పాత్రలో విశ్వక్ సేన్ కనిపిస్తారు. సంగీత దర్శకుడు యువన్ శంకర్ రాజా ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే ఆయన స్వరపరిచిన ఆల్బమ్ నుండి విడుదలైన 'సుట్టంలా సూసి' మెలోడీ సాంగ్ విశేషంగా ఆకట్టుకుంది. ఈ పాట యూట్యూబ్‌లో 48 మిలియన్‌కి పైగా వ్యూస్ సాధించి, సినిమా పట్ల ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగేలా చేసింది. విశ్వక్ సేన్ అభిమానులు ఈ సినిమా విడుదల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ సినిమాకి వెంకట్ ఉప్పుటూరి, గోపీ చంద్ ఇన్నమూరి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. కృష్ణ చైతన్య ఈ చిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తున్నారు.

అనిత్ మధాడి కెమెరా బాధ్యతలు నిర్వహిస్తుండగా, గాంధీ నడికుడికర్ ప్రొడక్షన్ డిజైన్‌ను నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా, పృథ్వీ యాక్షన్ సీక్వెన్స్‌ల బాధ్యత చూస్తున్నారు.

ప్రేమలో సమస్యలకు పరిష్కారం



విజయ్ ఆంటోని, మృణాల్ సేన్

విజయ్ ఆంటోనీ తొలిసారి రొమాంటిక్ ఎంటర్‌టైనర్ జోనర్‌లో నటిస్తున్న సినిమా 'లవ్ గురు'. ఈ సినిమాలో మృణాళిని రవి హీరోయిన్‌గా నటిస్తోంది. విజయ్ ఆంటోనీ ఫిలిం కార్పొరేషన్ బ్యానర్ పై మీరా విజయ్ ఆంటోనీ సమర్పణలో విజయ్ ఆంటోనీ నిర్మిస్తున్నారు. వినాయక్ వైద్యనాథన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను రంజాన్ పండుగ సందర్భంగా ఏప్రిల్ 11న విడుదల చేయబోతున్నారు.

హీరో విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ, 'దాదాపు 95 శాతం మందికి లవ్ ప్రాబ్లమ్స్ ఉంటాయి. ముఖ్యంగా అబ్బాయిలకు. గర్ల్స్‌ను హ్యాండిల్ చేయడం అనేది అబ్బాయిలకు పెద్ద సమస్య. ఈ సినిమా చూస్తే గర్ల్స్‌ను ఎలా హ్యాండిల్ చేయాలో తెలుస్తుంది. నేనే లవ్ గురులా ఆ పరిష్కారాలు చెబుతాను. ఈ సినిమాలో లీలా అనే అమ్మాయితో నేను ఎన్నో ప్రాబ్లమ్స్ ఫేస్ చేస్తుంటాను. ఆ సమస్యలను ఎలా ఎదుర్కొన్నాను అనేది ఫన్నీగా దర్శకుడు చూపించాడు. ఏప్రిల్ 11న రంజాన్ సందర్భంగా తెలుగు స్టేట్స్‌లో సుమారు 500 నుంచి 600 థియేటర్స్‌లో సినిమాను విడుదల చేయబోతున్నాం. ఈ సినిమాలో సిస్టర్ సెంటిమెంట్ కంటే లవ్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. ప్రేమ అనేది యూనివర్సల్‌గా ఎక్కడైనా ఒక్కటే. లవ్ గురు చూసిన తర్వాత పెళ్లైన వాళ్లు, కాని వాళ్లు తమ జీవితాల్లోని లేడీస్‌ను అర్థం చేసుకోవడం ప్రారంభిస్తారు' అని తెలిపారు. 'బిచ్చగాడు సినిమా తర్వాత అంతలా ఈ సినిమా కూడా ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోయే మూవీ అవుతుంది' అని డైరెక్టర్ వినాయక్ వైద్యనాథన్ అన్నారు.



మా నమ్మకాన్ని నిజం చేశారు

చైతన్య రావ్, భూమి శెట్టి జంటగా నటించిన సినిమా 'షరతులు వర్తిస్తాయి'. కుమారస్వామి(అక్షర) దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు.

శుక్రవారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చి సక్సెస్ ఫుల్ టాక్ తెచ్చుకుని, విజయవంతంగా ప్రేక్షకాదరణతో ప్రదర్శింప బడుతోంది. ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన సక్సెస్ మీట్‌లో హీరో చైతన్య రావ్ మాట్లాడుతూ, 'నాకు మంచి క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్, ప్రొడ్యూసర్‌కు థ్యాంక్స్. ఇదొక మంచి సినిమా. ఈ సినిమా చూసేందుకు ఎలాంటి షరతులు లేవు. మీ దగ్గర్లోని థియేటర్‌కు వెళ్లి చూడండి. రెండు గంటలు ఎంగేజ్ అవుతారు' అని అన్నారు. 'మా సినిమాకు రిలీజైన అన్ని చోట్ల నుంచీ మంచి రెస్పాన్స్ వస్తోంది. ప్రేక్షకులు తమ ఆదరణ చూపిస్తున్నారు. మంచి సినిమాకి సక్సెస్ తప్పకుండా దక్కుతుందనే మా నమ్మకం నిజమైంది' అని దర్శకుడు అక్షర కుమార్ చెప్పారు.

నిర్మాత డా. కృష్ణకాంత్ చిత్తజల్లు మాట్లాడుతూ, 'ఒక మంచి సినిమా చేశామనే సంతృప్తి నిర్మాతలుగా మాకు దక్కింది. అన్ని చోట్ల నుంచి మంచి స్పందన రావడం మరింత ఆనందంగా ఉంది' అని తెలిపారు.

నవచిత్రం

డోంట్ వర్రీ రా చిచ్చా ..



విశాల్, డైరెక్టర్ హరి కాంబోలో రాబోతున్న యాక్షన్ మూవీ 'రత్నం'. జీ స్టూడియోస్‌తో పాటు స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. దీనికి కార్తికేయన్ సంతానం నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కళ్యాణ్ సుబ్రహ్మణ్యం అలంకార్ పాండియన్ కో-ప్రొడ్యూసర్. ఈ మూవీలో విశాల్ హీరోగా, ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్‌ను అందిస్తున్నారు.

ఈ చిత్ర ఫస్ట్ షాట్ టీజర్, పాటలు ఇలా ఇప్పటికే అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా ఈ మూవీ నుంచి 'డోంట్ వర్రీ..' పాటను రిలీజ్ చేశారు. కాలేజ్‌లో విద్యార్థుల మధ్య రిలీజ్ చేసిన ఈ పాట ఇప్పుడు వైరల్ అవుతోంది. విశాల్ మాట్లాడుతూ,'డోంట్ వర్రీ మచ్చి.. ఎగ్జామ్స్ కోసం డోంట్ వర్రీ మచ్చి.. కష్టాలు వస్తుంటాయ్ పోతుంటాయ్.. అన్నింటికీ ఆ దేవుడే ఉన్నాడు. ప్రతీ హీరోకి దేవీ శ్రీ ప్రసాద్ అదిరిపోయే పాట ఒకటి ఇస్తాడు. నాకు కూడా అలాంటి పాటను ఇవ్వమని అడిగాను. హరి నా జీవితాన్ని చూసి ఈ పాటను రాయించాడా? అని అనిపిస్తుంది' అని అన్నారు. శ్రీమణి రాసిన ఈ 'డోంట్ వర్రీ రా చిచ్చా' పాటను దేవీ శ్రీ ప్రసాద్ ఆలపించారు. ఇప్పటికే ఈ సినిమా చిత్రీకరణ పూర్తయినట్టుగా మేకర్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 26న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నట్టుగా నిర్మాతలు ప్రకటించారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. విశాల్, హరి కాంబినేషన్‌లో ఇప్పటికే వచ్చిన సినిమాలు విశేష ప్రేక్షకాదరణ పొందాయి. వాటికి మించి ఈ సినిమా పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా అలరించనుంది అని మేకర్స్ తెలిపారు.

న్యూ ఏజ్ ఎంటర్‌టైనర్

తులసీవనం

దర్శకుడు తరుణ్ భాస్కర్ సమర్పణలో అక్షయ్, ఐశ్వర్య, వెంకటేష్ కాకమాను, విష్ణు ప్రధాన పాత్రధారులుగా అనిల్ రెడ్డి దర్శకత్వం వహించిన న్యూ ఏజ్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'తులసీవనం'. ఈటీవీ విన్ ఓటీటీ వేదికగా ఈనెల 21 నుంచి ప్రసారం కానున్న నేపథ్యంలో యూనిట్ గ్రాండ్‌గా ట్రైలర్‌ని లాంచ్ చేసింది.డైరెక్టర్ తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ, 'అనిల్, తులసి 'పెళ్లి చూపులు' నుంచి నాకు సహాయ దర్శకులుగా ఉన్నారు. మాది విడదీయలేని ఓ అనుబంధం (నవ్వుతూ). తులసి అనే పేరు పెట్టాడు కానీ ఇది అనిల్ పిక్చరే. చాలా మంది ఫిల్మ్ మేకర్స్‌కి సొంత గొంతుక చెప్పాలనే తాపత్రయం ఉన్నప్పటికీ మార్కెట్ దృష్ట్యా కొన్ని భయాలు ఉంటాయి. ఇలాంటి ప్రాజెక్ట్ చేయడం వెనుక అందరి కృషి ఉంది. క్లారిటీ థీం అనేది చాలా ముఖ్యం. ఇందులో ఆ క్లారిటీ ఉంటుంది. ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు' అని తెలిపారు. 'ఇదొక క్యూట్ రొమాంటిక్ కామెడీ. స్మరన్ అద్భుతమైన మ్యూజిక్‌తో వేరే లెవల్‌కి తీసుకెళ్లారు. ఇది అందరూ రిలేట్ చేసుకునే కథ. ప్రేమ్ సాగర్ చాలా అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు.

అమాయకంగా హడావుడేమి లేక..

మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా 'ఆరంభం'. ఈ సినిమాను ఏవీటీ ఎంటర్ టైన్‌మెంట్ బ్యానర్ పై అభిషేక్ వీటీ నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్ వి దర్శకత్వం వహిస్తున్నారు. ఎమోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి శనివారం ఫస్ట్ లిరికల్ సాంగ్ 'అమాయకంగా..'ను మేకర్స్ రిలీజ్ చేశారు.

సింజిత్ యెర్రమిల్లి సంగీతాన్ని అందించిన ఈ పాటకు శ్రీకాంత్ అల్లపు లిరిక్స్ రాశారు. ఇటీవల "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ శివాని నాగరం ఈ పాటను పాడటం విశేషం. 'అమాయకంగా హడావుడేమి లేక..తార చేరుకుందా ఇలా. అయోమయంగా తలాడించులాగ, నేల మారుతుందే ఎలా..కాలానికే కొత్త రంగు పూసే, మాయతార సొంతమేగా, హాయి సంతకాలు చేసేనా..' అంటూ లవ్ ఫీల్‌తో బ్యూటిఫుల్ కంపోజిషన్‌తో సాగుతుందీ పాట. ఈ పాటకు శివాని నాగరం వాయిస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.

బిజినెస్

చితికిన చిన్న షేర్లు

- మధ్యస్థ స్టాక్స్‌లోనూ అమ్మకాల వెల్లువ
- వారంలో రూ.3.90 లక్షల కోట్లు ఫట్
- సెబీ చీఫ్ వ్యాఖ్యల ఎఫెక్ట్



ముంబయి:దేశీయ స్టాక్ మార్కెట్లలో చిన్న, మధ్యస్థ షేర్లు అమ్మకాల ఒత్తిడితో చితికి పోతున్నాయి. గడిచిన ఒక్క వారంలోనే స్మాల్, మిడ్ క్యాప్ స్టాక్స్ విలువ దాదాపు రూ.3.90 లక్షల కోట్లు (47 బిలియన్ డాలర్లు) హరించుకుపోయింది. గడిచిన 15 నెలల్లో ఇదే అత్యంత పేలవ ప్రదర్శన. మార్కెట్ రెగ్యూలేటర్ అయినా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) ఛైర్మన్ మాధుబి పురి బచ్ ఇటీవల స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ స్టాక్స్‌పై ప్రతికూల ప్రకటన చేయడంతో ఆ రంగాల సూచీలు తీవ్ర నష్టాలను చవి చూస్తున్నాయి. గత కొన్ని నెలలుగా స్మాల్, మిడ్ క్యాప్ ఫండ్ల విలువ వేగంగా పెరగడంపై మాధుబి పలు అనుమానాలు వ్యక్తం చేశారు. చిన్న, మధ్యతరహా సంస్థల విభాగంలో చోటు చేసుకుంటున్న ధరల అవకతవకలను గమనిస్తున్నామన్నారు. ధరల తారుమారుకు సంబంధించిన సంకేతాలను సాంకేతిక సాయంతో గుర్తిస్తున్నామని చెప్పారు. నిపుణులతో పూర్తి స్థాయిలో విశ్లేషణ చేసే పనిలో ఉన్నామన్నారు. లోపాలు గుర్తిస్తే చర్యలు తీసుకుంటా మన్నారు. మాధుబి చేసిన ప్రకటన ఆయా స్టాక్స్‌లో అమ్మకాల వెల్లువ చోటు చేసుకుంటుంది. నిఫ్టీలో 52 వారాల గరిష్ఠ స్థాయి నుంచి స్మాల్ క్యాప్ సూచీ 10 శాతం, మిడ్ క్యాప్ సూచీ 11 శాతం చొప్పున పడిపోయాయి. కొన్ని షేర్లు 20-25 శాతం వరకు నష్టపోయాయి. 243 స్టాక్స్ ఏకంగా 20-30 శాతం విలువ కోల్పోయాయి. 275 సూచీలు 10-20 శాతం వరకు పతనమయ్యాయి. మరో 81 స్టాక్స్ అయితే ఏకంగా 52 వారాల గరిష్ట స్థాయి నుంచి ఏకంగా 30-40 శాతం క్షీణించాయి. ఇంకో 30 షేర్లు ఏకంగా 40 శాతం పైనా హరించుకుపోయాయి.

నిలిచిన ఇండియా- బ్రిటన్ వాణిజ్య చర్చలు

- ఇప్పట్లో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం లేనట్లే
- ఎన్నికల కోడ్ ఎఫెక్ట్



న్యూఢిల్లీ : భారత్ - బ్రిటన్ మధ్య జరిగిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చలు నిలిచి పోయాయి. శనివారం ఎన్నికల కోడ్ రావడమే ఇందుకు ప్రధాన కారణం. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ) కోసం 14 దఫాలుగా చర్చలు జరిగాయి. ప్రస్తుతం తుది దశలో ఉన్నాయి. చివరి సారిగా శుక్రవారం ఇరు దేశాల అధికారులు చర్చల్లో పాల్గొన్నట్లు సమాచారం. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల అనంతరమే మళ్లీ భేటీ కావాలని నిర్ణయం తీసుకున్నారని జాతీయ మీడియాలో రిపోర్టులు వస్తున్నాయి. బ్రిటన్ కూడా ఈ ఏడాదే సాధారణ ఎన్నికలకు వెళ్లనుంది. బ్రిటన్‌లోనూ 2024 ద్వితీయార్థంలో అక్కడ ప్రధానిని ఎన్నుకునేందుకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎఫ్‌టిఎపై చర్చలను నిలిపివేయాలని ఇరు దేశాలు సూత్రప్రాయంగా అంగీకారానికి వచ్చినట్లు సమాచారం. చర్చల నుంచి ఇరు వర్గాలు తప్పుకోవడం లేదని.. అయితే ఒప్పందంపై ఏకాభిప్రాయం ఇంకా రాలేదని ఓ బ్రిటిష్ అధికారి తెలిపారు. గత రెండేళ్లుగా దీనిపై 14 విడతల్లో చర్చలు జరిగాయి. ఎఫ్‌టిఎల్లో భాగంగా వస్తువులకు సుంకం మినహాయింపుతో పాటు ఐటి, వైద్య రంగాల్లో ఎక్కువ అవకాశాలను భారత్ ఆశిస్తోంది. అదే సమయంలో స్కాచ్ విస్కీ, ఆటోమొబైల్స్, గొర్రె మాంసం, చాక్లెట్లు వంటి ఉత్పత్తులపై దిగుమతి సుంకంపై బ్రిటన్ మినహాయింపులు అడుగుతోంది. భారత ప్రతినిధి బృందానికి వాణిజ్య సెక్రటరీ సునీల్ కుమార్ బర్త్వాల్ నాయకత్వం వహిస్తున్నారు.

ఎయిరిండియాలో 180 ఉద్యోగులపై వేటు

న్యూఢిల్లీ : టాటా గ్రూపునకు చెందిన ఎయిరిండియా 180 ఉద్యోగులను ఇంటికి పంపించింది. పొదుపు చర్యల్లో భాగంగా గత కొన్ని వారాల్లో నాన్ ఫ్లయింగ్ సిబ్బందిపై వేటు వేసింది. ఈ ఉద్యోగులు స్వచ్ఛంద పదవీ విరమణ పథకాలు, పునర్ నైపుణ్య అవకాశాలను వినియోగించుకోలేరని ఆ వర్గాలు తెలిపాయి.

సామ్‌సంగ్ హోలీ ఆఫర్లు

న్యూఢిల్లీ : సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ హోలీ పండగ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్లు పేర్కొంది. తమ వెబ్‌సైట్, సామ్‌సంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్లలో ఎంపిక చేసిన గాలక్సీ స్మార్ట్‌ఫోన్‌లపై 60 శాతం వరకు తగ్గింపు, టివిలపై 48 శాతం వరకు తగ్గింపును అందిస్తున్నట్లు పేర్కొంది. గెలక్సీ టాబ్లెట్‌లు, ఉపకరణాలు, బ్యాండ్‌లపై 55 శాతం వరకు డిస్కౌంట్ కల్పిస్తున్నట్లు తెలిపింది. రిఫ్రిజిరేటర్ మోడళ్లపై రూ.15,125 వరకు ఎక్స్ఛేంజీ ప్రయోజనాలు, 49 శాతం వరకు తగ్గింపు అందిస్తున్నట్లు పేర్కొంది.

క్యాన్సర్‌పై 'టుగెథెర్ ఫర్ హర్' క్యాంపెయిన్

- ప్రారంభించిన అపోలో క్యాన్సర్ సెంటర్



హైదరాబాద్ : మహిళల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడం కోసం ప్రత్యేకంగా "టుగెదర్ ఫర్ హర్" కాంపెయిన్‌ను ప్రారంభించినట్లు అపోలో క్యాన్సర్ సెంటర్ వర్గాలు తెలిపాయి. శనివారం హైదరాబాద్‌లో దీనిపై ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఐపిఎస్ అధికారి విజయ్ కుమార్, వైద్య ,ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా, అపోలో క్యాన్సర్ సెంటర్ వైద్యులు సర్జికల్ గైనిక్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సాయి దయానా పాల్గొని మాట్లాడారు.

మహిళల ఆరోగ్యం, భద్రత ఒకదానితో ఒకటి అనుసంధానిం చబడి ఉన్నాయని విజయ్ కుమార్ అన్నారు. సమస్యను ముందస్తుగా గుర్తించడాన్ని ప్రోత్సహించడం ద్వారా మహిళలు తమ ఆరోగ్యం పట్ల పూర్తి నియంత్రణ సాధించగలుగుతారని అన్నారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను పొందడం ప్రతి మహిళ హక్కు. అని క్రిస్టినా పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన మహిళలు బలమైన సంఘాలను తయారు చేయగలుగుతారని చబ్ సంస్థ హెచ్‌ఆర్ హెడ్ స్వ సారిపల్లి అన్నారు.

పలు రాష్ట్రాల్లో బీజేపీ నేతల దాడులు

- కర్నాటక బీజేపీ నేత ఈశ్వరప్ప తిరుగుబాటు

న్యూఢిల్లీ : పలు రాష్ట్రాల్లో బీజేపీ సీనియర్ నాయకులు ఆ పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ బయటకు వస్తున్నారు. కర్నాటకకు చెందిన ఆ పార్టీ సీనియర్ నేత కెఎస్ ఈశ్వరప్ప తిరుగుబాటు చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో శివమొగ్గ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని శుక్రవారం ప్రకటించారు.

తన మద్దతుదారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మేరకు ప్రకటన చేశారు. తన కుమారుడికి హవేరీ నియోజకవర్గం టికెట్ నిరాకరించడానికి మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడియూరప్ప కారణమని అన్నారు.

మధ్యప్రదేశ్‌లో రాజ్యసభ సభ్యుడు అజయ్ ప్రతాప్ సింగ్ రాజీనామా

మధ్యప్రదేశ్‌లో బీజేపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు అజయ్ ప్రతాప్ సింగ్ పార్టీకి రాజీనామా చేశారు.

పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్టు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు.

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాకు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విడి శర్మకు తన రాజీనామా లేఖలు పంపించారు. 2018 మార్చిలో బీజేపీ ఆయనను రాజ్యసభకు నామినేట్ చేసింది.

పని పరిస్థితులు కఠినం



- గిగ్ వర్కర్లపై తీవ్ర ప్రభావం
- మానసికంగా, శారీరకంగా పలు సమస్యలు
- 99 శాతం మంది క్యాబ్, డ్రైవర్లు, సిబ్బందిది ఇదే పరిస్థితి
- తాజా సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ :

భారత్‌లోని కఠిన, పేలవ పని పరిస్థితులు ఇక్కడి గిగ్ వర్కర్లపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. తక్కువ జీతం, ఎక్కువ పని గంటలు, సామాజిక భద్రత, సరైన నిబంధనలు లేకపోవటం వంటి కారణాలు వారిని ఆరోగ్యంగా కుంగదీస్తున్నాయి. ఇటు మానసికంగా, అటు శారీరకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. దేశంలో దాదాపు 99 శాతం మంది క్యాబ్, డ్రైవర్లు, డెలివరి సిబ్బందిది ఇదే బాధ. ఒక తాజా సర్వేలో ఈ విషయం వెల్లడైంది.

అశాస్త్రీయ పని సంస్కృతి కారణంగా భారత్‌లోని ఎనిమిది ప్రధాన నగరాల్లోని గిగ్ వర్కర్లు ఎదుర్కొంటున్న కఠినమైన పని-సంబంధిత సవాళ్లతో 99.3 శాతం మంది క్యాబ్ డ్రైవర్లు, 98.5 శాతం మంది డెలివరీ సిబ్బంది ఆందోళన, ఒత్తిడి, దీర్ఘకాలిక నొప్పి కారణంగా వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి.

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్ బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్ సహకారంతో పీపుల్స్ అసోసియేషన్ ఇన్ గ్రాస్‌రూట్స్ యాక్షన్ అండ్ మూవ్‌మెంట్ (పైగామ్) నిర్వహించిన సర్వేలో చాలా మంది కార్మికులు రోజుకు 10 గంటలకు మించి పనిచేస్తూ నెలకు రూ.15,000 కంటే తక్కువ సంపాదిస్తున్నారని తేలింది. క్యాబ్ డ్రైవర్లలో దాదాపు సగం మంది (47.1 శాతం), 41 శాతం మంది డెలివరీ సిబ్బంది పనిలో హింసను ఎదుర్కొంటున్నట్టు నివేదించారు. ట్రాఫిక్ నావిగేట్ చేయటం, కఠినమైన గడువులను చేరుకోవటం వంటి ఒత్తిడితోపాటు ఎక్కువ గంటలు శారీరక ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని 'ప్రిజనర్స్ ఆన్ వీల్స్?' పేరుతో రూపొందించిన నివేదికలో భారత్‌లోని యాప్ ఆధారిత కార్మికుల పని, జీవన పరిస్థితులపై వివరించారు. ఈ సర్వేలో భాగంగా హైదరాబాద్‌తో సహా ఢిల్లీ, లక్నో, జైపూర్, ఇండోర్, ముంబయి, కోల్‌కతా, బెంగుళూరు వంటి ఎనిమిది ప్రధాన నగరాల్లో 10,000 మంది నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ సర్వే నివేదిక మార్చి 11న విడుదలైంది. భారత్ అంతటా యాప్ ఆధారిత క్యాబ్ డ్రైవర్లు, డెలివరీ సిబ్బంది పని, జీవన పరిస్థితులు, ఆర్థిక, సామాజిక, మానసిక, ఆరోగ్య సంబంధిత అంశాలపై దృష్టిని సారించటం ఈ నివేదిక లక్ష్యమని పైగామ్ వివరించింది.

31 శాతం మంది క్యాబ్ డ్రైవర్లు, 78 శాతం మంది డెలివరీ సిబ్బంది రోజుకు 10 గంటలకు మించి పని చేస్తున్నారని నివేదిక తేల్చింది. 14 గంటలకు పైగా పని చేసే వారి సంఖ్య కూడా గణనీయంగా ఉన్నది. 63 శాతం మంది ఎస్సీ, ఎస్టీ డ్రైవర్లు రోజుకు 14 గంటలకు పైగా పనిచేస్తున్నారని, సాధారణ డ్రైవర్లలో 16 శాతం మంది మాత్రమే పనిచేస్తున్నారని కూడా ఇది వివరించింది.

జాతి వ్యతిరేక ముద్ర వేసి...

- ప్రభుత్వ టీచర్‌ను తొలగించిన కాశ్మీర్ గవర్నర్
- కాశ్మీరీల జీవనోపాధులను లాక్కుంటున్నారంటూ మెహబూబా విమర్శ

శ్రీనగర్ : వీధి నిరసనల్లో పాల్గొన్నారంటూ జాతి వ్యతిరేక ముద్ర వేసి ప్రభుత్వ టీచర్‌ను విధుల నుండి తొలగిస్తూ జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం తీసుకున్న చర్యను మాజీ ముఖ్యమంత్రి, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తి శనివారం తీవ్రంగా విమర్శించారు. 'జాతి వ్యతిరేక' ముద్రతో మరో ఉద్యోగి బలయ్యాడు' అని ఆమె వ్యాఖ్యానించారు. తొలగించబడిన ఉద్యోగి కుల్గామ్ జిల్లాకు చెందిన మంజూర్ అహ్మద్ లావే విద్యా శాఖలో టీచర్‌గా చేస్తున్నారు. 2016లో ఆయన ఆందోళనల్లో పాల్గొన్నారనే ఆరోపణలపై సవరించిన ఆర్టికల్ 311ను ఉపయోగించి ఆయను తొలగించారు. జాతి వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని ఆయనపై ముద్ర వేశారు. ఈ నిబంధనలను ఉపయోగించి ఇప్పటివరకు మొత్తంగా 56మంది ప్రభుత్వ అధికారులను లెఫ్టినెంట్ గవర్నర్ పాలనా యంత్రాంగం తొలగించింది.

2019 నుంచి కుంభకోణాలు, పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ప్రతి రిక్రూట్‌మెంట్‌ను రద్దు చేస్తున్నారు. ఒకవైపు యువతకు ఉపాధి దొరక్కుండా చేస్తున్నారు. మరోపక్క ఉద్యోగుల నుంచి ఉద్యోగాలను లాక్కుంటున్నారు. ఇలా మొత్తంగా కాశ్మీరీల జీవనోపాధులను హరించివేస్తూ, వారి చర్యలను నేరపూరితం చేయడమంటే వారికి ఇది సమిష్టి శిక్ష తప్ప మరొకటి కాదు." అని మెహబూబా ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

ప్రభుత్వ ప్రయోజనాలకు విరుద్ధమైన చర్యల్లో సదరు ఉద్యోగి పాల్గొంటున్నట్లు లా ఎన్‌ఫోర్స్‌మెంట్, ఇంటెలిజెన్స్ సంస్థల దృష్టికి వచ్చిందని ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు. 2016లో ఒక అల్లరి మూకను రెచ్చగొట్టిన ఘటనలో లావే పై రెండు ఎఫ్ఐఆర్‌లునమోదయ్యాయని చెప్పారు.

సామాజిక న్యాయానికి పెద్ద పీట

వైసీపీ జాబితా ప్రకటనలో సిఎం జగన్

- మహిళా ప్రాతినిధ్యం మరింత పెంచుతాం
- అభ్యర్థుల పేర్లు ప్రకటించిన ధర్మాన, నందిగం సురేష్



అభ్యర్థుల ప్రకటనలో ముఖ్యమంత్రి జగన్,మంత్రి ధర్మాన ప్రసాదరావు, బాపట్ల ఎంపి నందిగం సురేష్ తదితరులు

కడప : వైసిపి అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేసినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చెప్పారు. శనివారం ఇడుపుల పాయలో రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు, బాపట్ల ఎంపి నందిగం సురేష్‌తు వైసిపి అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. అంతకుముందు జగనమోహన్‌రెడ్డితో పాటు వైసిపి నేతలు వైఎస్ఆర్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం . ధర్మాన ప్రసాదరావు, సురేష్ మాట్లాడుతూ 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో వైఎస్ఆర్ ఘాట్‌లోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తమను పక్కన కూర్చోబెట్టుకుని అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థిత్వాలను తమతోనే ప్రకటింపజేశారని గుర్తు చేశారు. ఈసారీ తామే ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల బరిలోకి దిగే అభ్యర్థుల పేర్లను వారు ప్రకటించారు. అనంతరం జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయాన్ని చేతల్లో చూపించామని అన్నారు. రాష్ట్రంలో 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాల్లో ఎస్‌సిలకు 33, ఎస్‌టిలకు 8, బిసిలకు 59 కేటాయించామని చెప్పారు. మొత్తం సీట్లతో వీరికి 50 శాతం ఇచ్చామని తెలిపారు. గతం కంటే 11 సీట్లు అదనంగా కేటాయించామని చెప్పారు. ఒక అనకాపల్లి లోక్‌సభ అభ్యర్థిని మాత్రం పెండింగ్‌లో ఉంచినట్లు చెప్పారు. మహిళలకు సముచిత స్థానం కల్పించామన్నారు. అయినా తనకు సంతృప్తి కలగడం లేదని, భవిష్యత్తులో వారి ప్రాతినిధ్యాన్ని మరింత పెంచడానికి కృషి చేస్తామన్నారు. ఈ స్థాయిలో మార్పులు చేయగలిగిన ధైర్యం మరెవరికీ ఉండకపోవచ్చన్నారు. లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలకు కలిపి 22 స్థానాలను మహిళలకు కేటాయించినట్లు చెప్పారు. ఇది 12శాతమని తెలిపారు. అభ్యర్థులలో 77 శాతం మంది గ్రాడ్యుయేట్లు, ఆ పైన చదివినవారని తెలిపారు. మైనార్టీలకు గతంలో ఐదు స్థానాలిస్తే ప్రస్తుతం ఏడు స్థానాలకు పెంచినట్లు తెలిపారు. టికెట్లు రాని వారికి భవిష్యత్తులో ఏదో రూపంలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు.

మహిళల జోలికి వస్తే తాట తీస్తాం

15 రోజుల్లో 117 మంది ఆకతాయిలను పట్టుకున్నాం :రాచకొండ సీపీ తరుణ్ జోషి

నవతెలంగాణ-హాయత్ నగర్

బాలికలు, యువతులు, మహిళల జోలికి వస్తే ఎవరైనా ఉపేక్షించేది లేదని, తాట తీస్తామని రాచకొండ సీపీ డాక్టర్ తరుణ్ జోషి అన్నారు. 15 రోజుల్లో 117 మంది ఆకతాయిలను పట్టుకున్నామని తెలిపారు. షీ టీమ్స్ అరెస్టు చేసిన 117 మంది (మేజర్స్-47, మైనర్స్-70) ఆకతాయిలకు శనివారం రంగారెడ్డి జిల్లా ఎల్‌బీనగర్‌లో ఉన్న సీపీ క్యాంప్ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. భూమిక ఉమెన్స్ కలెక్టివ్ (ఎన్‌జీఓ) ఆధ్వర్యంలో నిందితుల కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. గతేడాది నవంబర్ 16 నుంచి ఆకతాయిలపై 135 ఫిర్యాదులు అందాయని.. వాటిపై విచారణ చేపట్టి దర్యాప్తు పూర్తి చేశామన్నారు. ఫోన్ల ద్వారా వేధించినవి 24.. వాట్సాప్, మెసేజ్‌ల ద్వారా వేధించినవి 30, సోషల్ మీడియా యాప్స్ ద్వారా వేధించినవి 18, నేరుగా వేధించిన వాటికి సంబంధించి 63 ఫిర్యాదులు అందాయని వివరించారు. 4 క్రిమినల్ కేసులు, 47 పెట్టి కేసులు నమోదయ్యాయన్నారు. బాలికలను, మహిళలను వేధించే పోకిరీలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాల్లో షీ టీమ్స్ పోలీసులు మఫ్టీలో తిరుగుతూ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారన్నారు. మహిళలను వెంబడిస్తూ వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇస్తున్నారని తెలిపారు.



మహిళల రక్షణకు రాచకొండ పోలీసులు 24 గంటలూ అందుబాటులో ఉంటున్నారని సీపీ తెలిపారు. పురుషులు ఆడవారి పట్ల బాధ్యతగా, మర్యాదగా నడుచుకోవాలని, వారికి అండగా నిలవాలని సూచించారు. స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులూ కలిగించకూడదన్నారు. స్త్రీలను గౌరవించడం వారి వ్యక్తిత్వంలో భాగం కావాలన్నారు. మహిళలు వేధింపులకు గురైతే వెంటనే షీ టీమ్స్‌ను సంప్రదించాలని కోరారు. రాచకొండ వాట్సాప్ నెంబర్ 8712662111 ద్వారా, లేదా ప్రాంతాల వారీగా భువనగిరి ఏరియా- 8712662598, చౌటుప్పల్ ఏరియా- 8712662599, ఇబ్రాహీంపట్నం -8712662600, కుషాయిగూడ -8712662601, ఎల్‌బీనగర్ -8712662602, మల్కాజిగిరి -8712662603 వనస్థలిపురం-8712662604 నెంబర్ల ద్వారా సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా రక్షణ విభాగం డీసీపీ ఉషా విశ్వనాథ్, ఏసీపీ వెంకటేశం, ఇన్‌స్పెక్టర్ పి.పరశురాం, అడ్మిన్ ఎస్ఐ రాజు, కౌన్సిలర్లు శాంతిప్రియ, రమ్య, శ్యామల గౌరి, షీ టీమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో దేన్నీ దాచివుంచలేం!

- దాతల గోప్యతకై వ్యవస్థాగత యంత్రాంగం రూపొందించాలి : సిఇసి రాజీవ్ కుమార్ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : ప్రజాస్వామ్యంలో దేన్నీ దాచిపెట్టడానికి ఎలాంటి అవకాశం వుండదని చీఫ్ ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వ్యాఖ్యానించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల బాండ్ల విక్రయాలు, కొనుగోళ్ల వ్యవహారానికి సంబంధించిన వివరాలన్నీ బహిర్గతమవుతున్న నేపథ్యంలో ఆయన శనివారం ఈ వ్యాఖ్యలు చేశారు. రాజకీయ పార్టీలకు ఇచ్చిన విరాళాలకు సంబంధించి దాత గోప్యతతో పారదర్శకతను సమతుల్యం చేసుకోవాల్సిన అవసరం వుందన్నారు. దాతల గోప్యతకు ఒక వ్యవస్థాగత యంత్రాంగాన్ని రూపొందించాల్సిన అవసరాన్ని కూడా పరిశీలించాల్సి వుందని సిఇసి నొక్కి చెప్పారు. "మొదటినుండి పారదర్శకత వుండాలనే కమిషన్ చెబుతూ వస్తోంది. సుప్రీంకోర్టులో ఇందుకు సంబంధించి మా వైఖరి కూడా తెలియచేశాం. అన్ని విషయాలు అందరికీ తెలియడమే ప్రజాస్వామ్యం" అని అన్నారు. దాతల గోప్యతను పాటించేందుకు ఒక వ్యవస్థాగత యంత్రాంగాన్ని ఇప్పుడు దేశం రూపొందించాల్సి వుందన్నారు. రాజకీయ పార్టీలు తమ వార్షిక ఖర్చులు, విరాళాల వివరాలను అందజేయాలని, వాటిని ఇసి వెబ్‌సైట్‌లో ప్రచురిస్తామని తెలిపారు. లెక్కకు రాని రూపాల్లో వచ్చే విరాళాలను కూడా ఎలా నియంత్రించాలనేది దేశం మొత్తం కలిసి పనిచేయాల్సిన విషయమన్నారు. దాతల గోప్యతను కాపాడడం, వారు వేధింపులకు గురి కాకుండా చూడడం, ఆ నిధులు ఏ ఏ మార్గాల ద్వారా రావాలి వంటి అంశాలన్నింటినీ కలిసికట్టుగా పనిచేసి నిర్ణయించాల్సి వుందన్నారు. ఈ డిజిటల్ యుగంలో నగదు రూపాన్ని తగ్గించాల్సి వుందన్నారు. ఇంతకంటే మెరుగైన వ్యవస్థ కచ్చితంగా వస్తుందని అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చినట్టుంది!



- వైసీపీకి కౌంట్‌డౌన్ మొదలైంది
- కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వాలే : టీడీపీ లీగల్ సెల్ సదస్సులో చంద్రబాబు నాయుడు

అమరావతి : సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో స్వాతంత్రం వచ్చినట్టుందని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. టీడీపీ లీగల్‌సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సార్వత్రిక ఎన్నికల సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కోడ్ అమలులోకి రావడంతో వైసీపీ పాలనకు కూడా కౌంట్‌డౌన్ ప్రారంభం అయిందని చెప్పారు. ఇక ఎవరికి భయం లేదని, అందరూ బయటకు రావచ్చని చెప్పారు. ఫించనులు కట్ అవుతాయని, కేసులు పెడతారన్న భయం ఇక అవసరం లేదని అన్నారు. ప్రజలు గెలవాలి...రాష్ట్రం నిలవాలన్నది తన నినాదమని చెప్పారు. ఎన్నికల తరువాత కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్‌డిఎ ప్రభుత్వాలు రానున్నాయని చెప్పారు. కేంద్రంలో 400 సీట్లతో రాష్ట్రంలో ఎప్పుడూ లేని మెజార్టీతో గెలవబోతున్నట్లు తెలిపారు. జగన్‌కు దిమ్మతిరిగే ఫలితం ఎన్నికల్లో రాబోతోందన్నారు. 57 రోజుల తరువాత చరిత్ర తిరగరాయబోతున్నామని చెప్పారు. ఇప్పటిదాకా అన్ని ఎన్నికల్లో తన నామినేషన్‌ను కార్యకర్తలు, న్యాయవాదులే వేసేవారని, తాను కేవలం డిక్లరేషన్ పత్రంపైనే సంతకం చేసేవాడినని చెప్పారు. ప్రస్తుతం సాంకేతిక కారణాలతో నామినేషన్ల విషయంలో ఇబ్బందులు పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. తనపైన ఎన్ని దొంగ కేసులు పెట్టారో తెలియదని, అందుకు తనపై ఉన్న కేసుల వివరాలు తెలపాలని డీజీపీ ని కోరానని చెప్పారు. టీడీపీ నుండి పోటీ చేస్తున్న మిగిలిన అభ్యర్థుల పరిస్థితి కూడా ఇదే అన్నారు. లాయర్లకు వైసిపి ప్రభుత్వం ఏమీ చేయలేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 3,500 మంది జూనియర్ లాయర్లకు రూ.7వేల గౌరవ వేతనం ఇస్తామని హామీ ఇచ్చారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దుచేస్తామని చెప్పారు.

గ్రూప్-1కు ముగిసిన గడువు

- వచ్చిన దరఖాస్తులు 4.03 లక్షలు
- 23 నుంచి ఎడిట్ ఆప్షన్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గ్రూప్-1 సర్వీసుల దరఖాస్తుల స్వీకరణకు గడువు ముగిసింది. మొత్తం 4.03 లక్షల దరఖాస్తులు వచ్చినట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి డాక్టర్ ఇ నవీన్ నికోలస్ శనివారంనాడొక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు ఱఱఱ.ందజూంఞ.ు్‌రూ.ఱశ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తుల్లో తప్పుల సవరణ కోసం ఎడిట్ ఆప్షన్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. 27వ తేదీ గడువు ముగిశాక దరఖాస్తుల్లో సవరణలకు ఎలాంటి అనుమతులు ఇవ్వబోమని స్పష్టం చేశారు.

సోమాలీ సముద్రపు దొంగల పంజా

- యత్నాలను భగ్నం చేసిన భారత యుద్ధనౌక

న్యూఢిల్లీ : గత డిసెంబరులో హైజాక్ చేసిన ఓడ రూయిన్‌ను ఉపయోగించి సోమాలీ సముద్రపు దొంగలు చేస్తున్న దాడుల యత్నాలను భారత నావికాదళానికి చెందిన యుద్ధ నౌక భగ్నం చేసింది. సోమాలియా తూర్పు తీరంలో నట్టనడి సముద్రంలో ఓడలను హైజాక్ చేసేందుకు పాల్పడుతున్న సముద్రపు దొంగల గ్రూపు యత్నాలను ఓడించామని తెలిపింది. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా తాము తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకించిన వారు భారత యుద్ధనౌకపై కాల్పులు జరిపారని నేవీ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. వెంటనే ఆత్మరక్షణార్థం తాము కూడా ఎదురు చర్యలు తీసుకుని వారిని లొంగదీశామని తెలిపింది. నౌకలోని సముద్రపు దొంగలను వెంటనే లొంగిపోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశామని తెలిపింది. డిసెంబరు 14న మాల్టా పతాకంతో వున్న ట్యాంకర్ నుండి కాపాడాల్సిందిగా ఎస్ఓఎస్ సందేశం భారత నేవీకి అందింది. దాంట్లో 18మంది సిబ్బంది కూడా వున్నారు. ఆ తర్వాత నుండి ఆ నౌకను సముద్రపు దొంగలు తమ చౌర్య కార్యకలాపాలకు వాడుతున్నట్లు తెలుస్తోందని నేవీ తెలిపింది.

'హీట్ ఐలాండ్ ఎఫెక్ట్' ప్రధానమైన కారణం?



డాక్టర్ కె. శశిధర్
పర్యావరణ నిపుణులు
94919 91918

మానవ సమాజాన్ని అత్యంత ప్రభావితం చేసే కాలుష్యాల్లో వాయు కాలుష్యం ప్రధానమైనది. ప్రపంచవ్యాప్తంగా ప్రజారోగ్యం, పర్యావరణ వ్యవస్థలు మరియు ఆర్థిక అభివృద్ధిని గణనీయంగా ప్రభావితం చేసే పర్యావరణ సమస్యల్లో వాయుకాలుష్యం ఒకటి. భారత దేశం కూడా ఈ వాయు కాలుష్యం నుండి అనేక తీవ్రమయిన సమస్యలు ఎదుర్కొంటుంది. వేగవంతమైన పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, జనాభా పెరుగుదల మరియు పెరిగిన వాహనాల రద్దీ, తయారీ ప్రక్రియలు, శక్తి ఉత్పత్తి మరియు వ్యర్థాల తొలగింపు మొదలుగునవి భారతదేశం ఎదుర్కొంటున్న సంక్లిష్టమైన గాలి నాణ్యత సమస్యలకి ప్రధాన కారణం. రసాయన కర్మాగారాల నుండి విద్యుత్ ఉత్పత్తి సౌకర్యాల వరకు, పరిశ్రమలు సల్ఫర్ డయాక్సైడ్ (SO2), నైట్రోజన్ ఆక్సైడ్లు (NOx), అస్థిర కర్బన సమ్మేళనాలు (VOCలు), పార్టిక్యులేట్ పదార్థం (PM), భారీ లోహాలు మరియు గ్రీనౌస్ వాయువులు వంటి కాలుష్య కారకాలను విడుదల చేస్తాయి. ఈ ఉద్గారాలు గాలి నాణ్యతను దిగజార్చడమే కాకుండా సమీపంలోని కమ్యూనిటీలు మరియు కార్మికులకు గణనీయమైన ఆరోగ్య ప్రమాదాలను కూడా కలిగిస్తాయి. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా మరియు చెన్నై వంటి నగరాలు పారిశ్రామిక వాయు కాలుష్యం వల్ల ఎక్కువగా ప్రభావితమయ్యాయి, అధిక స్థాయిలో పర్టిక్యులేట్ మ్యాటర్, సల్ఫర్ డయాక్సైడ్ మరియు నైట్రోజన్‌ఆక్సైడ్‌లను ఎదుర్కొంటున్నాయి. ఇంకా, అనేక పరిశ్రమలలో సరిపడని నియంత్రణ అమలు, కాలం చెల్లిన సాంకేతికత మరియు తగినంత కాలుష్య నియంత్రణ చర్యలు దేశవ్యాప్తంగా గాలి నాణ్యత అధ్వాన్నంగా మారడానికి దోహదం చేస్తున్నాయి. దేశంలో మిలియన్ల మంది ప్రజలు శ్వాసకోశ వ్యాధులు, హృదయ సంబంధ వ్యాధులు మరియు ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. భారత దృష్టాంతంలో వాయు కాలుష్యాన్ని పరిష్కరించడానికి విధానపరమైన జోక్యాలు, సాంకేతిక ఆవిష్కరణలు, ప్రజా అవగాహన ప్రచారాలు మరియు ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు, పౌర సమాజ సంస్థలు మరియు ప్రజల మధ్య సహకార ప్రయత్నాలను కలిగి ఉండే బహుముఖ విధానం అవసరం. కఠినమైన ఉద్గార ప్రమాణాలు, క్లీనర్ ప్రొడక్షన్ టెక్నాలజీలలో పెట్టుబడి, పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడం మరియు స్థిరమైన పట్టణ ప్రణాళికలు పారిశ్రామిక వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి మరియు దేశవ్యాప్తంగా గాలి నాణ్యతను మెరుగుపరచడానికి అనుసరించదగ్గ కీలకమైన వ్యూహాలు.



1. ఈ కింది వాటిలో ఏది పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా వాయు కాలుష్యాన్ని కలిగిస్తుంది ?
ఎ) పారిశ్రామిక ఉద్గారాలు బి) వాహన ఉద్గారాలు
సి) వ్యవసాయ కార్యకలాపాల నుండి విడుదలయ్యే ఉద్గారాలు
డి) సహజ వనరుల నుండి విడుదలయ్యే ఉద్గారాలు

2. ఈ కింది వాటిలో ఆమ్ల వర్షానికి ప్రధానంగా కారణమయ్యే కాలుష్య కారకం ఏది?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) నైట్రోజన్ ఆక్సైడ్లు
సి) కార్బన్ డయాక్సైడ్ డి) మీథేన్

3. గ్లోబల్ వార్మింగ్‌కు దోహదపడే ప్రధాన గ్రీన్‌హౌస్ వాయువు ఏది?
ఎ) కార్బన్ డయాక్సైడ్ బి) మీథేన్
సి) నైట్రస్ ఆక్సైడ్ డి) క్లోరోఫ్లోరో కార్బన్‌లు

4. స్ట్రాటో ఆవరణలోని ఓజోన్ క్షీణతకు కారణమయ్యే కాలుష్య కారకం ఏది?
ఎ) సల్ఫర్ డయాక్సైడ్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) క్లోరోఫ్లోరో కార్బన్‌లు (CFC\T) డి) పర్టిక్యులేట్ పదార్థం

5. ఈ కింది వాటిలో ఏ ఆరోగ్య సమస్యకి వాయు కాలుష్యంతో సంబంధం లేదు ?
ఎ) శ్వాసకోశ వ్యాధులు బి) కార్డియోవాస్క్యులర్ వ్యాధులు
సి) ఊబకాయం డి) ఊపిరితిత్తుల క్యాన్సర్

6. పట్టణ ప్రాంతాల్లో అస్థిర కర్బన సమ్మేళనాలు (VOC\T) యొక్కప్రధాన మూలం ఏమిటి?
ఎ) పారిశ్రామిక ఉద్గారాలు బి) సహజ వనరులు
సి) ఆటోమొబైల్స్ డి) పవర్ ప్లాంట్లు

7. 'హీట్ ఐలాండ్ ఎఫెక్ట్'కి ప్రధాన కారణం ఏమిటి?
ఎ) వాయు కాలుష్యం బి) అటవీ నిర్మూలన
సి) పట్టణీకరణ డి) వ్యవసాయ కార్యకలాపాలు

8. ఈ కింది వాటిలో దేని నుండి సల్ఫర్ డయాక్సైడ్ కాలుష్యకాలు విడుదలవుతాయా?
ఎ) ఆటోమొబైల్స్ బి) బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లు
సి) సహజ వాయువు దహనం డి) వ్యవసాయ కార్యకలాపాలు

9. ఇండోర్ వాయు కాలుష్యానికి కారణమయ్యే రాడాన్ వాయువు ఎక్కువగా వేటి నుండి విడుదల అవుతుంది ?
ఎ) పారిశ్రామిక ప్రక్రియలు బి) నిర్మాణ వస్తువులు
సి) పొగాకు పొగ డి) అగ్నిపర్వత విస్ఫోటనాలు

10. ఈ కింది వాటిలో దేని ద్వారా పాదరసం ఉద్గారాలు వాతావరణంలోకి ఎక్కువగా విడుదల అవుతాయి ?
ఎ) పారిశ్రామిక ప్రక్రియలు బి) ఆటోమొబైల్స్
సి) బొగ్గు దహనం డి) వ్యవసాయ కార్యకలాపాలు

11. పొగమంచుని గోధుమ రంగుకు మార్చే కాలుష్య కారకం ఏది?
ఎ) సల్ఫర్ డయాక్సైడ్ బి) నైట్రోజన్ డయాక్సైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఓజోన్

12. సిగరెట్ పొగలో అధికంగా ఉండే వాయు కాలుష్యకం ఏది ?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) నైట్రోజన్ డయాక్సైడ్
సి) లీడ్ డి) బెంజీన్

13. పరిశ్రమల్లో దహన ప్రక్రియల ద్వారా ఏ కాలుష్య కారకం అధికంగా విడుదలవుతుంది?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) నైట్రోజన్ ఆక్సైడ్లు
సి) సల్ఫర్ డయాక్సైడ్ డి) పర్టిక్యులేట్ పదార్థం

14. ఈ కింది వాటిలో ఏ రంగం నుండి అస్థిర కర్బన సమ్మేళనాల (VOC\T) ఉద్గారాలు ఎక్కువగా విడుదలవుతాయి?
ఎ) టెక్స్‌టైల్ తయారీ బి) వ్యవసాయం
సి) నిర్మాణం డి) మైనింగ్

15. లోహ శుద్ధి కర్మాగారాల నుండి విడుదలయ్యే కాలుష్యకారకం ఏది ?
ఎ) హైడ్రోకార్బన్లు బి) లెడ్
సి) రాడాన్ వాయువు డి) మెర్క్యూరీ

16. ఈ కింది వాటిలో హైడ్రోజన్ సల్ఫైడ్‌ను అధికంగా విడుదల చేసే పరిశ్రమ ఏది?
ఎ) టెక్స్‌టైల్ తయారీ బి) పెట్రోలియం శుద్ధి
సి) ఫార్మాస్యూటికల్ తయారీ డి) ఫుడ్ ప్రాసెసింగ్

17. సిమెంట్ బట్టీల నుండి సాధారణంగా విడుదలయ్యే కాలుష్యం ఏది?
ఎ) నైట్రోజన్ ఆక్సైడ్లు బి) కార్బన్ డయాక్సైడ్
సి) లెడ్ డి) హైడ్రోకార్బన్లు

18. కాడ్మియం మరియు క్రోమియం వంటి భారీ లోహ ఉద్గారాల ఏ పారిశ్రామిక కార్యకలాపాలు వల్ల విడుదలవుతాయి?
ఎ) ఎలక్ట్రానిక్స్ తయారీ బి) గాజు ఉత్పత్తి
సి) మైనింగ్ మరియు స్మెల్టింగ్ డి) ఆటోమోటివ్ తయారీ

19. చమురు మరియు గ్యాస్ వెలికితీత కార్యకలాపాల వల్ల వాతావరణంలోకి విడుదలయ్యే కాలుష్యకం ఏది?
ఎ) బెంజీన్ బి) సల్ఫర్ డయాక్సైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఓజోన్

20. ఈ కింది వాటిలో ఏ కాలుష్యకం బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్ల నుండి ఎక్కువగా వెలువడుతుంది ?
ఎ) నైట్రోజన్ ఆక్సైడ్లు బి) లీడ్
సి) హైడ్రోకార్బన్లు డి) సల్ఫర్ డయాక్సైడ్

21. వైద్య రంగం నుండి విడుదలయ్యే వ్యర్థాలను కాల్చడం వల్ల సాధారణంగా విడుదలయ్యే కాలుష్యకం ఏది?
ఎ) డయాక్సిన్లు బి) క్లోరోఫ్లోరో కార్బన్‌లు (CFC\T)
సి) నైట్రోజన్ ఆక్సైడ్లు డి) కార్బన్ మోనాక్సైడ్

22. కింది వాటిలో దేని నుండి హెక్సావాలెంట్ క్రోమియం కలుషితాలు ఎక్కువగా విడుదలవుతాయి?
ఎ) టెక్స్‌టైల్ డైయింగ్ బి) మెటల్ ప్లేటింగ్
సి) సెమీకండక్టర్ తయారీ డి) సిమెంట్ ఉత్పత్తి

23. బొగ్గు గ్యాసిఫికేషన్ ప్లాంట్ల నుండి సాధారణంగా విడుదలయ్యే కాలుష్యకం ఏది?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) హైడ్రోజన్ సల్ఫైడ్
సి) బెంజీన్ డి) మీథేన్

24. కింది వాటిలో టోలున్ ఉద్గారాలను గణనీయంగా విడుదల చేసే పరిశ్రమ ఏది?
ఎ) మెటల్ వర్కింగ్ బి) పెట్రోలియం శుద్ధి
సి) సిమెంట్ ఉత్పత్తి డి) సెమీకండక్టర్ తయారీ

25. ఈ కింది వాటిలో ఏ కాలుష్యకం డ్రై క్లీనింగ్ కార్యకలాపాల నుండి అధికంగా విడుదలవుతుంది ?
ఎ) క్లోరోఫ్లోరో కార్బన్‌లు (CFC\T) బి) సల్ఫర్ డయాక్సైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) పెర్క్లోరెథిలిన్

సమాధానాలు

1. బి	2. బి	3. ఎ	4. సి	5. సి
6. సి	7. సి	8. బి	9. బి	10. సి
11. బి	12. ఎ	13. బి	14. ఎ	15. బి
16. బి	17. ఎ	18. సి	19. ఎ	20. డి
21. ఎ	22. బి	23. డి	24. బి	25. డి


ఉద్యోగుల వృత్తి నిబద్ధత - పాలకుల చిత్తశుద్ధి లోపం!



మేకిరి దామోదర్
9573666650

ప్రభుత్వాల పాలనను ప్రజల చెంతకు చేర్చుకుంటూ అభివృద్ధి, సంక్షేమ పాలనా విధానాల అమలులో కీలక భూమిక పోషిస్తూ, పారదర్శక పనితీరుకు ఈ సమాజమనే శారీరక వ్యవస్థకు గుండెకాయ లాంటి వారుగా వ్యవహరిస్తారు ఉద్యోగులు. వారి సమస్యలను గత ప్రభుత్వం హామీ ఇచ్చి కూడా, ఏ ఒక్కటి పరిష్కరించకుండా అణచివేత, ఒత్తిడి పెంచింది. అంతేకాదు ఉద్యోగులను ప్రజల నుంచి వేరుచేసి ప్రజల్లో ఉద్యోగులకు ఎక్కువ జీతాలు ఇస్తున్నామని దుర్మార్గంగా దుష్ప్రచారానికి తెరలేపింది. ఆ వేళ ప్రతిపక్షంగా ఉన్న నేటి పాలకులు ఉద్యోగుల అన్ని సమస్యలు మేము అధికారం చేపట్టిన వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారం చేపట్టగానే ప్రభుత్వ ఉద్యోగులందరికీ, పెన్షనర్లు అందరికీ నాలుగేళ్ల తర్వాత ఫిబ్రవరి నెల వేతనాలను ఒకటో తారీకు చెల్లించడం అభినందనీయం. అయినప్పటికీ ఇంకా ఉద్యోగుల చాలా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో సతమతమవుతున్నారు. జనవరితో కలిపితే నాలుగు(4)కరువు భత్యం (డి ఏ)లు పెండింగ్లో ఉన్నాయి. వాటి కోసం ఏడాదికి పైగా ఎదురు చూస్తున్నారు. అదేవిధంగా ట్రెజరిల్లో ఆమోదం పొంది రెండేళ్లుగా ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న జీపిఎఫ్, టిఎస్జిఎల్ఐ, పిఆర్సి బకాయిలు, మెడికల్ రియంబర్స్మెంట్, పెన్షన్ తదితర బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాల్సి ఉంది. పెండింగ్లో ఉన్న మూడు డీఏ లతో పాటు ఇకపై డీఏ సకాలంలో ప్రకటించి నేరుగా చెల్లిస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మాట నిలుపుకోలేకపోతున్నారు.

మరోవైపు ఉద్యోగుల సమస్యలు అసలు సమస్యలే కావనట్టుగా, ఇది ప్రభుత్వాలకు ప్రజలకు చెందిన సమస్య కాదన్నట్టు వ్యవహరిస్తున్నారు. ఉద్యోగుల సేవలను తక్కువ చేసి చూపించడం, సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల ఊసెత్తకుండా వాటి పరిష్కారం పట్ల నేటికీ ఉలుకు పలుకు లేదు. నిత్యావసర ధరలు పెరిగిన దరిమిలా యథాలాపంగా రావలసిన డిఏలు నాలుగు ఇవ్వకుండా ప్రభుత్వం ఇంకా కాలాయాపన చేయడం సబబు కాదు. ప్రభుత్వానికి సంఘాలు విన్నవించినప్పుడు.. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసింది. మాకు కొంత సమయం ఇవ్వండి అంటూ సాగదీస్తుంది. ఎన్నికల హామీలు ఇచ్చేముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మేరకు హామీలు ఇవ్వాలి కదా!. ఉద్యోగుల సమస్యల పరిష్కారమనగానే బడ్జెట్ లోటు గుర్తుకొస్తుంది. ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించండి. వీరి సేవలే లేకపోతే దేశం, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం స్థానం ఎక్కడ? పాలకుల ప్రతిష్ట ఏమౌతోంది. ఫ్రెండ్లీ గవర్నమెంట్ అనే కల్లబొల్లి మాటలు కాదు, సమాజంలో ఉద్యోగుల పనితీరు వల్లనే పాలకుల విలువ మెరుగుపడుతుంది. కానీ గత కొన్నాళ్లుగా పాలకుల నిర్లక్ష్యంతో ఉద్యోగ,ఉపాధ్యాయుల అంటేనే! జీతాలు సకాలంలో రావని సమాజంలో చులకన భావం ఏర్పడి రుణాలు పొందలేని దీన పరిస్థితి, వారి పిల్లలకు



> సేవ చేస్తామనే పేరుతో వచ్చిన ప్రజాప్రతినిధులకు అయ్యే ఖర్చు ఎంతో?. వారి జీత భత్యాలు, అలవెన్స్‌లు, పెన్షన్లు ఇష్టానుసారంగా పెంచుకుంటున్నారు ప్రజా ప్రతినిధులు. ఇది నిజం కాదా! ఉద్యోగుల సేవలు, ప్రజా ప్రతినిధుల సేవలు ఒక ప్రత్యేక సంస్థతో అంచనా వేయిస్తామా! ఎవరిది సేవ.. ఎవరిది త్యాగం.. ధనం ఎవరికి పోతుంది.. ప్రజల్లో బదనాం చేసేది ఎవరిని? ఇది ధర్మమా.. ఉద్యోగులకు హక్కుగా రావలసిన జీతాలు, డిఏ లు, పెండింగ్ బిల్లుల విషయానికి వచ్చేసరికి బడ్జెట్ లేదనడం ఎంతవరకు సమంజసం? ఇలా ప్రజలను తప్పుదోవ పట్టించడం మంచి పద్ధతి కానేకాదు. వాస్తవాలు గుర్తించి ఉద్యోగుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

సంబంధాలు కుదరడం లేదు, సొంతంగా ఒక ఇల్లు కట్టుకోలేకపోతున్నారు. పరపతి పోయి, పరువు పోయి ఇటు కుటుంబంలో అటు సమాజంలో ఉద్యోగులను తక్కువచేసి చూడటానికి ముమ్మాటికి ఈ ప్రభుత్వాల దుష్ప్రచార విధానాలే కారణం. నిష్టూరం అయినా యదార్థాన్ని పరిశీలించండి..

సేవ చేస్తామనే పేరుతో వచ్చిన పజాప్రతినిధులకు అయ్యే ఖర్చు ఎంతో?. వారి జీత భత్యాలు, అలవెన్స్‌లు, పెన్షన్లు ఇష్టానుసారంగా పెంచుకుంటున్నారు ప్రజా ప్రతినిధులు. ఇది నిజం కాదా! ఉద్యోగుల సేవలు, ప్రజా ప్రతినిధుల సేవలు ఒక ప్రత్యేక సంస్థతో అంచనా వేయిస్తామా! ఎవరిది సేవ.. ఎవరిది త్యాగం.. ధనం ఎవరికి పోతుంది.. ప్రజల్లో బదనాం చేసేది ఎవరిని? ఇది ధర్మమా.. ఉద్యోగులకు హక్కుగా రావలసిన జీతాలు, డిఏ లు, పెండింగ్ బిల్లుల విషయానికి వచ్చేసరికి బడ్జెట్ లేదనడం ఎంతవరకు సమంజసం? ఇలా ప్రజలను తప్పుదోవ పట్టించడం మంచి పద్ధతి కానేకాదు. వాస్తవాలు గుర్తించి ఉద్యోగుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ఉద్యోగ(కొన్ని) సంఘాలు పాలకుల భజనలు చేస్తూ పదవి కోసమో, పైరవీ కోసమో బానిసలైన్లు. ఎన్నో ఏండ్లుగా పోరాడి సాధించుకున్న హక్కులు పాలకుల వద్ద తాకట్టు పెట్టిన (భజన సంఘాల) తీరుతో ఒక్కొక్కటిగా హక్కులను కోల్పోతున్నారు. చివరకు ఉద్యోగులు జీవిత కాలం పొదుపు చేసుకున్న డబ్బులు నిత్యావసరాలకో, కష్టకాలంలోనో, ఆడపిల్ల పెళ్లికో అక్కరకొస్తాయన్న ఆశతో పెట్టుకున్న బిల్లులు కూడా మంజూరు చేయ పెండింగ్ పెడుతూ గత ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించింది. నేడు కూడా విడుదల కావడం లేదు.

ఇలా చెప్పుకుంటూ పోతే ప్రభుత్వాలు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోవడంతో గుట్టలుగా పేరుకుపోతున్నాయి. అయినా ప్రభుత్వాలకు పరిష్కరించాలనే చిత్తశుద్ధి ఉంటేనే కదా? సమస్యలు తగ్గేది. ఈ నెల 15న తర్వాత పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యింది. ఈ సమస్యలు మళ్లీ అపరిష్కృతంగా మిగిలిపోతాయని ఆందోళన చెందుతున్నారు.

అంతేకాకుండా సిపిఎస్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యవస్థకు గుదిబండగా మారిన నేపథ్యంలో ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దాన్ని కూడా పరిష్కరించాల్సి ఉంది. ఆరు నెలల్లో పిఆర్సి సిఫారసులు అమలు చేస్తామన్న హామీలు కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంది. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి. సిపిఎస్ రద్దు చేస్తామన్న మాట నిలబెట్టుకోవాలి.

ఉద్యోగ సంఘాలు మొద్దు నిద్ర వీడి ప్రభుత్వాలను నిలదీయాలి. ఇవి ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు మాత్రమే కావు, ప్రభుత్వాల, ప్రజల సమస్యల పరిష్కారానికి గుండెకాయలాంటి ఉద్యోగుల పాలన వ్యవస్థకు సమస్యలు వస్తే ఆ సమాజం కూడా సమస్యల్లో ఉండి పోతుందనే సామాజిక స్పృహతో.. ప్రభుత్వ విధానాల అమలులో, పాలనలో వేగము, పారదర్శకత అందించి ప్రభుత్వాలకు పేరు ప్రతిష్టలు తెచ్చే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది... "ఉద్యోగుల వృత్తి నిబద్ధత- పాలకుల చిత్తశుద్ధి, పారదర్శకత- పాలితుల ప్రశ్నించే స్వేచ్ఛను" బాధ్యతతో కూడిన హక్కుగా భావించాలి".

"విచ్ఛిన్నమవుతున్న ఉమ్మడి కుటుంబాలు"



గడప రఘుపతిరావు
9963499282

కుటుంబ వ్యవస్థ మన సమాజం మనకు ఇచ్చిన ఒక గొప్ప అరుదైన కానుకగా భావించవచ్చు.కుటుంబం అనేది సమాజంలో ఒక ముఖ్యమైన భాగం. ఈ ప్రత్యేకత కారణంగా, కుటుంబం వ్యక్తిని జాతికి అనుసంధానం చేస్తూ వసుధైక కుటుంబము అనే దిశలో ప్రయాణానికి తోడ్పడుతున్నది.సామాజిక, ఆర్థిక భద్రతకు ఒక సంపూర్ణ వ్యవస్థ కావడంతో పాటు, కొత్త తరానికి సంస్కారాలు, విలువలు నేర్పే ముఖ్యమైన మాధ్యమంగా కూడా కుటుంబం వ్యవహరిస్తుంది.కుటుంబ వ్యవస్థ వల్ల సమాజానికి మనం ఇచ్చే సందేశం ఎంతో గొప్పది.ప్రపంచదేశాల్లో భారతదేశ కుటుంబ వ్యవస్థలా మరెక్కడా లేకపోవడం అనేది కూడా మన గొప్పతనంగా భావించవచ్చు.ఉమ్మడి కుటుంబం, చిన్న కుటుంబం గురించి చర్చిస్తున్నప్పుడు రెండింటి మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం చాలా అవసరం.పవిత్ర భారతదేశానికి సాంస్కృతిక వారసత్వానికి ,అత్యుత్తమ విధానమైన మన "కుటుంబ వ్యవస్థ" గురించి ఎంత గొప్పగా చెప్పినా కుడా తక్కువే.అయినప్పటికీ అక్కడక్కడ కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నట్లు కనిపిస్తోంది. భారతదేశంలోని కుటుంబ వ్యవస్థలో ఏండ్లుగా చాలా మార్పులు వచ్చాయి.గత రెండు దశాబ్దాలుగా చూస్తే అనేక పాత ఉమ్మడి కుటుంబాలు చిన్న కుటుంబాలుగా విడిపోవడానికి ఇష్టపడుచున్నాయని విషయం అర్థం అవుతుంది.ఇది కొంత విచారకరం.

కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కావడానికి కారణాలలెన్ని ఉన్నప్పటికీ ముఖ్య కారణం స్వార్థం, స్వార్థ పూరితమైన ఆలోచనలు, విపరీతమైన వింత ప్రవర్తన, అదుపులేని అనుచుకొని కోరికలు, దురాశ, ఒత్తిడి, స్వేచ్ఛను కోరుకోవడం, ఒంటరిగా ఉండడానికి ఇష్టపడడం,పెద్దల జోక్యం అంగీకరించక పోవడం ఇలా ఎన్నో కారణాలు ఉన్నాయి. ఇలాంటి కారణాలవల్ల మన ఉమ్మడి కుటుంబాలు చిన్న కుటుంబాలుగా మారిపోతున్నాయి. అతిచిన్న వయసులోనే పిల్లలను హాస్టల్‌లో వదిలిపెట్టే ధోరణి పెరిగి పోవడం వల్ల, పెద్దలతో కలిసి లేకపోవడం, వారితో సాన్నిహిత్యాన్ని పెంచలేకపోవడంతో పెద్ద కుటుంబం విలువ తెలియడం లేదు. కుటుంబం నుంచి సరియైన సంబంధాలు లేక పోవడం వల్ల భద్రత కరువై విడాకులు తీసుకోవడానికి ఈనాటి యువత సిద్ధంగా ఉందంటే వారి ఆలోచన విధానం ఎలా ఉందో తెలుస్తోంది. వారికున్న కారణాలతో విడిపోవడం వల్ల సమాజములో ఒంటరితనం పెరిగిపోతోంది. దీని కారణంగా మత్తు పదార్థాలకు అలవాటు పడడం, హింస, నేరాలు, పెద్దలంటే గౌరవం లేకపోవడం లాంటి అంశాలు పెరిగి ఆందోళనకరమైన స్థాయికి చేరుకున్నాయి. కుటుంబ పెద్దలకు,వయస్సు మళ్ళిన వారికి రక్షణ లేక పిల్లలు విదేశాల్లో ఉండడం వల్ల వఅద్ధాశ్రమాలలో చేరుచున్న వారి సంఖ్య పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తుంది.మన కుటుంబ వ్యవస్థలో చైతన్యవంతమైన, విలువలతో కూడిన ప్రవఅత్తిని కాపాడేందుకు సమగ్రమైన, పటిష్టమైన ప్రయత్నం జరగాలని,అందుకు రోజువారీ ప్రవర్తన, నడవడిక ద్వారా మన కుటుంబ జీవనం వ్యక్తిత్వాన్ని, జీవన విలువలను పెంపొందించి, పరస్పర సంబంధాలను పటిష్ట పరచేలా చూసుకోవాలి.

సామూహిక సమ్మేళనాలు,ఆత్మీయ సమ్మేళనాలు,సహపంక్తి భోజనాలు, పండుగలు, తీర్థయాత్రల ద్వారానూ, మాతృభాష వాడకం, స్వదేశీ ఉత్పత్తుల వినియోగం, కుటుంబ సామాజిక సంప్రదాయాలను కాపాడడం ద్వారా కుటుంబ జీవనం మనకు ఆనందాన్ని ఇస్తుంది.ప్రతి ఒక్కరినీ సామాజిక బాధ్యత ఉండేలా ప్రేరేపించడం, సామాజిక, ధార్మిక, విద్యా కార్యక్రమాలకు విరాళాలు ఇచ్చేలా ప్రోత్సహించడం, అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడం, ఖాళీ సమయాల్లో అందరూ కలిసి మనసులో మాటలు పంచుకోవడం లాంటి అంశాలు కుటుంబ వ్యవస్థ ప్రవృత్తిగా మారాలి.ఇంట్లో మన బాగోగులు,ఇష్టమైన ఆహారం చూసే భాధ్యత తల్లిది.మన కుటుంబ వ్యవస్థకు కీలకం తల్లే,కాబట్టి మాతృశక్తిని మరియు మహిళా శక్తిని గౌరవించడం, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ చూపెట్టడం ప్రతి కుటుంబ సభ్యుడికి నేర్పించాలి. సమిష్టిగా నిర్ణయాలు తీసుకోవడం కుటుంబంలో అలవాటు కావాలి.ప్రతి కుటుంబ సభ్యుడు హక్కులు కాక బాధ్యతలు,విధులు ప్రాధాన్యంగా భావించి కుటుంబములో చర్చలు జరగాలి. మన విధులను మనం నిర్వర్తిస్తేనే ఇతరుల హక్కులను గుర్తించగలం.కాబట్టి చర్చలో పాల్గొని,పెద్దల మాటలు,వారి అనుభవంలోని మంచిని గ్రహించేలా చూడాలి.



> కాలం గడుస్తున్న కొద్ది మన సమాజంలోకి కొన్ని అననుకూల పరిస్థితులు, కొంత ప్రతికూలత వచ్చి చేరింది. వరకట్నం, అంటరానితనం, దుబారా ఖర్చు, మూడనమ్మకాలు మొదలైనవి మన సమాజం అభివృద్ధికి అప్పుడప్పుడు ఆటంకంగా మారుచున్నాయి.ఇలాంటి సందర్భములో కూడా ఉమ్మడి కుటుంబ వ్యవస్థ వల్ల సామాజిక లాభం జరగవచ్చు.సమాజానికి విలువలు నేర్పడంలో "ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా" మంచి సాధనాలు.కుటుంబ వ్యవస్థ గురించి మంచి కథనాలు ప్రచురించడం, అలాగే స్ఫూర్తిదాయకంగా చిత్రాలు తీయడం,ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించడం,చట్టాల రూపకల్పన చేసేటప్పుడు ప్రభుత్వాలు కుటుంబ వ్యవస్థ పటిష్టపరిచే విధంగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల కొంతైనా మార్పు వస్తుంది.

కాలం గడుస్తున్న కొద్ది మన సమాజంలోకి కొన్ని అననుకూల పరిస్థితులు, కొంత ప్రతికూలత వచ్చి చేరింది. వరకట్నం, అంటరానితనం, దుబారా ఖర్చు, మూడనమ్మకాలు మొదలైనవి మన సమాజం అభివృద్ధికి అప్పుడప్పుడు ఆటంకంగా మారుచున్నాయి.ఇలాంటి సందర్భములో కూడా ఉమ్మడి కుటుంబ వ్యవస్థ వల్ల సామాజిక లాభం జరగవచ్చు.సమాజానికి విలువలు నేర్పడంలో "ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా" మంచి సాధనాలు.కుటుంబ వ్యవస్థ గురించి మంచి కథనాలు ప్రచురించడం, అలాగే స్ఫూర్తిదాయకంగా చిత్రాలు తీయడం,ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించడం,చట్టాల రూపకల్పన చేసేటప్పుడు ప్రభుత్వాలు కుటుంబ వ్యవస్థ పటిష్టపరిచే విధంగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల కొంతైనా మార్పు వస్తుంది.

తప్పని పరిస్థితుల కారణంగా చిన్న కుటుంబాల్లో ఉండేవారు కూడా తమ పూర్వీకుల కుటుంబంలోని అందరితో సంబంధాలు పెట్టుకుని, వీలైనప్పుడు జిల్లా ఉమ్మడిగా వారితో సమయం గడిపి, పూర్వీకుల స్థలంతో సంబంధం కలిగిఉండేలా చూసుకోడం వల్ల బంధాలు బంధుత్వాలు బలపడే అవకాశం ఉంది. అంటే మన మూలాలను మరవకుండా, కుటుంబంగా అందరం కలిసి సామూహిక కార్యక్రమాలు నిర్వహించడం కొంత తోడ్పడుతుంది. కుటుంబ సామాజిక బంధాలను పెంచేది పిల్లలు. పిల్లల ప్రాథమిక విద్య స్థానిక ప్రాంతంలో పూర్తిచేయడం, మన పరిసర ప్రాంతాల్లో పండుగల, జాతరలు, సమిష్టి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల, అందులో చురుకుగా పాల్గొవడం వల్ల పిల్లలకి కూడా పెద్ద కుటుంబంలో భాగం అన్న భావన కలుగుతుంది. గౌరవం,త్యాగం, సంయమనం, ప్రేమ, ఆత్మీయత, ఓర్పు, ఒకరికొకరు సహకరించుకోడం, సంతోషకరమైన ఉమ్మడి కుటుంబానికి మార్గాలుగా భావించి ఈ లక్షణాలను కుటుంబ సభ్యులందరు కలిగివుండేలా కృషిచేస్తే, ఆనంద జీవనం అందించవచ్చు.అత్యంత విలువైన కుటుంబ వ్యవస్థను మరింత విలువలతో కూడుకున్న చైతన్యవంతమైన ముందు తరాలకు అందించేలా కృషిచేసే భాధ్యత ప్రతి ఒక్కరికీ ఉంది.